ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 30

17-3-1989

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారు
సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్ (1938 - 1972)

శ్రీ విభవ నామ సం.
మాఘ శు. దశమి

రాష్ట్రంలో నేరాలు! నేరాలు!!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాత్రిపూట రైలు ప్రయాణాలు, రోడ్డు ప్రయాణాలు– అసలు ప్రయాణాలు చేయాలంటేనే భయం! రైలుబండ్ల మీద దా డులు, టాక్సీలమీద దాడులు లేదా టాక్సీలే మాయం – పట్నణ శివారులలో 'స్వర్గధామాలు', 'శాంతి నిలయాలు', 'ఆలీషాన్ బంగళాలు' కట్టుకున్న శ్రీమంతులు అక్కడ ప్రశాంత జీవనానికి గాక నిద్రపట్టని రాత్రులతో గడుపుతున్నారు బందిపోట్లు లేదా బందిపోట్లు లాంటివాళ్ళు దాడులుచేసి, యిండ్లమీదబడి దో చుకుంటున్నారు! నేరాల సంఖ్య, హత్యల అంకె, మానభంగాల జో రు యివన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ యేడాదికా యేడాది పెరుగుతున్నవనటానికి వేరే దాఖలాలు అక్కరలేదు – మనం 'ఆరా'లు తియ్యనక్కరలేదు మొన్న అంసెంబ్లీలో హో ంమంత్రి యిచ్చిన జవాబు చూస్తేనే చాలు! 1987 జనవరి నుంచి 1988 జూ న్ నెలాఖరుదాకా రాష్ట్రంలో 2844 హత్యలు, 23,133 దొ ంగతనాలు జరిగాయి! ఇవి యింతకు క్రితం సంవత్సరంకన్న యెక్కువేనని హో ంమంత్రే ఒప్పుకున్నారు కూడా! నేర పరిశోధన మెళుకువలు; పోలీసు డిపార్టుమెంట్ సదుపాయాలు, పటిష్టత పెరిగిన తరువాత యిట్టి నేరాలు ఎందుకు పెరుగుతున్నట్లు?

సాంఘిక సంస్కరణలు కాలక్రమంగా పెరగవలసిన ఆధునిక కాలంలో వరకట్నం చావులు సంఖ్య తగ్గకపోగా పోయినేడాది 50కి పెరిగింది. (పాత అంకె 36 మాత్రమే) మానభంగాల సంఖ్య కూడా సగటున రోజుకు మూడు వంతున వున్నదంటున్నారు?! రాజకీయ హత్యలు కక్షల వలన హత్యలు; ఆడ తగాదాలలో జరిగే హత్యలు యిట్లా రకరకాల హత్యలు మొత్తంమీద 1988లో 1073 అసహజ చావులు రికార్డు కాగా వాటిలో 283 కేసులలో మాత్రమే ఛార్జిషీటు దాఖలు అయిందంటున్నారు! దొంగతనాలు కూడా ముందుటేడుకన్నా, పోయి నేడాది ఎక్కువే – 1987లో 25 వేల 532 దొ ంగతనాలను పోలీసులు రికార్డు చేయగా, 1988లో 25238 దొ ంగతనం కేసులు నమోదైనాయి!

అధికార లెక్కలే యిట్లా వుంటే, వాస్తవంలో వీటి సంఖ్య యింకాఎక్కువగానే వుంటుంది మన పోలీసు డిపార్టుమెంటువారు రాష్ట్రంలో "శాంతిభద్రతల" విషయంలో ఆనవాయితీగా విఫలమవుతారు – నక్సలైట్ల విషయంలో తమకున్న బలగం చాలదంటారు! దొ ంగతనాల విషయంలో మరేదో కారణం చెపుతారు. రాజకీయ హత్యల విషయం సరేసరి!

ధరలు, నేరాలు రెండూ అదుపుతప్పి పెరిగిపోతూవుండటమే ప్రజాస్వామ్య లక్షణమని ఎవరైనా రాజకీయవేత్త వ్యాఖ్యానిస్తేమన మింకేమీ అనలేంగాని, యీ రెండిటిని అదుపు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీదనే వున్నది అని అందరు అనుకునేమాట– స్త్రీలకు రాత్రిపూట ఒంటరి ప్రయాణ అవకాశం ఎట్లాగూ లేదు యిక రాదు కూడా కాని పురుషులకిమాత్రం – వొక్క మానభంగ భయంలేదు కాని తతిమ్మా భయాలు లేకుండా వున్నదా? మన రాష్ట్రంలో'! మిగతా రాష్ట్రాలలో నేరాల సంఖ్య తగ్గుతున్నదని కూడా యిదే సందర్భంలో గౌ రవ సభ్యు లొకరు అన్నారు – అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సందర్భంగా యీ విషయం మీద వచ్చిన ప్రస్తావన చాలదు ఈ అభిప్రాయాన్ని సభాపతి అంగీకరించి – ప్రతిపక్షనాయకులతో ప్రభుత్వం యీ "నేరారోహణపర్వం" మీద చర్చలు జరపాలని ఆదేశపూర్వకంగా సూచన చేయటం – హర్షించదగ్గ విషయం! ఆ సూచనను హో ంమంత్రి వెంటనే తీసుకొని – అటువంటి సమావేశం యేర్పాటు చేస్తామని ప్రకటించడం కూడా సంతోషపడవలసిన సంగతి! నేరాలు మితిమీరిపోవటానికి అనేకానేక సాంఘిక సాంఘికేతర కారణాలతో పాటు – రాజకీయాలు ముఖ్య కారణం కనుక దానితో సంబంధంవున్న నాయకులు – "తలలు వొకటి" చేసి వాటిని తగ్గించేటందుకు అవసరమైన చర్యలను రూపొందించుకుని వాటి అమలుకు పూనుకోడం ఎంత త్వరగా చేస్తే, వారు అంతమంచివారని ప్రజలు అనుకుంటారు!


ఇకమీదట 18 సం లు నిండిన యువతీ యువకులకి కూడా వోట్లు వున్నాయి జాగ్రత్త!

ముఖ్య సంపాదకుడు: శివలెంక రాధాకృష్ణ | అడ్వైజరీ సంపాదకుడు: వీరాజీ

ముద్రాపకుడు, ప్రచురణకర్త: శివలెంక నాగేశ్వరరావు

ఆంధ్రపత్రిక ప్రెస్; గాంధీనగరం, విజయవాడ 3. ఫోన్‌లు: 75667, 61247, 61248, 75569

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం



బ్రహ్మర్షి విశ్వామిత్ర పాటల రికార్డింగ్‌ను పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు ఇటీవల బొంబాయి సందర్శించినప్పటి చిత్రం ఈ చిత్రంలో గాయకుడు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం, సంగీత దర్శకుడు రవీంద్రజైన్, నటుడు ధర్మేంద్ర, గాయని లతామంగేష్కర్‌లను కూడా చూడవచ్చు

'అసమ్మతీ'యులు

అస్మదీయులు తస్మదీయులు లాగేయా 'అసమ్మతీయు' లు అన్న మాట కూడ యిప్పుడు వాడుకలోకి వచ్చింది ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని కాపాడటం కోసం వచ్చిన తెలుగుదేశంపార్టీ యిటీవల వరకు– ఆ పార్టీ నిరంకుశ నాయకుడు ఆరు కోట్లమంది అభిమాన నటుడు ఎన్ టి ఆర్ మాట మీద– ఆడిందే ఆటగా పాడిందే పాటగా మూడు పూలూ ఆరు కాయలుగా సాగింది! ఇప్పుడు దేశంలో ని కాంగ్రెసు సహా తతిమ్మా అన్ని పార్టీలలో గానే అక్కడ కూడా పదవీచ్యుతుల వర్గమొకటి లోపల లోపల కత్తులు నూరుతున్నది

1983 జనవరి 5న జరిగిన ఎన్నికలలో – ప్రపంచాన్ని ఒక వూపు వూపిన విధంగా ఎన్నికలలో గెల్చిన తెలుగుదేశం అనే ప్రాంతీయ పార్టీ – దాని నాయకుడు కూడా దేశవ్యాప్తంగా ఒక భూకంపంలాంటి సంచలనం తీసుకు వచ్చారు

కాని ఆ పార్టీలో అగ్రశ్రేణి నాయకత్వమే కాని ద్వితీయశ్రేణి నాయకత్వంలేదు. అన్నీ అన్నే అన్న అన్ని స్థానాలలోనూ అన్న 'అన్నమాట శిలాక్షరమై పోయింది! గల్లివర్‌ను బంధించే లిల్లీపుట్‌ల మాదిరి మిగతా కార్యకర్తలంతా ఎదుగూ పొదుగూ లేనివాళ్ళైనారు నాదెండ్ల పొడిచిన వెన్నుపోటు మినహా ఎన్ టి ఆర్ కిది నల్లేరు మీద బండే అయిపోయింది.

అదే ధీమా తో అఖిలభారత స్థాయి రాజకీయాలలో అడుగు పెట్టిన తారకరాముడు – అపర విశ్వామిత్రుడే అయినాడు ఫ్రంట్ ఆవిర్భావానికి కారణమైన అసంతృప్తులు అనేకం కాని తన పార్టీలో ఎటువంటి అసంతృప్తి లేని– ఎన్ టి ఆర్ కి రొట్టె విరిగి నేతిలో పడ్డట్లయింది ఫ్రంట్ ఏర్పాటు!


ఈ నేపథ్యంలో రామరాజ్యం లో నుంచి శ్రీనివాసులురెడ్డి అదిగో కొందరు అతిరథులు గిరి దాటి ఐరి దాటి బాహాటంగా బయటికి వచ్చి ఎదురు జెండా ఎగరేసినా పార్టీని ప్రభుత్వాన్ని రెండు గుర్రాల స్వారీగా లాగిస్తున్న శ్రీరామారావుకి ఏమీ దెబ్బ తగల్లేదు– కాని రామరాజ్యం లో యిప్పుడు ప్రజాస్వామ్యం కావాలన్న దుగ్ధ కొందరిలో ప్రారంభమైంది

అసంతృప్తి అసూయ యివి నిప్పు రవ్వలాంటివి అవి రాజుకుంటే దవానలంగా తప్పదు 31 మందిని హుష్ మంతర్ కాళీ అన్న రోజున అన్న యిటువంటి ప్రమాదాన్ని వూహించ లేకపోవడంతో – 66 సం ల పెద్ద మనిషికి - ఆరు సంవత్సరాల



Venkateswara Ayurveda Nilayam

CHINTALURU 533232 Telegrams 'VENKATESWAR' ALAMURU Phone: 29 ALAMURU



కృతజ్ఞతాంజలి

ఆయుర్వేదం ఋషులు ప్రసాదించిన ఒక అద్భుతమైన వరం. ఆయుర్వేద ప్రశస్తిని గుర్తించి ప్రభుత్వం ఇతోధికంగా ప్రోత్సాహం అందించడానికి సంకల్పించింది. దాన్ని పురస్కరించుకొని అరవై సంవత్సరాలుగా మా సంస్థ చేస్తున్న ప్రజాసేవా మహోద్యమాన్ని గురించి దూరదర్శన్ 7-2-89 తేదీ వార్తలలో 9-2-89వ తేదీ "వికాస్ దర్శన్"లో ప్రసారాన్ని అందించింది. ఆ కార్యక్రమాలపైన ప్రతిస్పందిస్తూ, అభినందిస్తూ ఉత్తరాలు వ్రాసిన మా ఖాతాదారులు, శ్రేయోభిలాషులు, ప్రోత్సాహకులు, వైద్య మిత్రులు అందరకు ఇదే మా హృదయ పూర్వక కృతజ్ఞతాంజలి!

ఇట్లు

ద్విభాష్యం వెంకట సూర్యనారాయణ మూర్తి

మేనేజింగ్ పార్టనర్

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు-533232 తూ॥గో॥ జిల్లా.



TARA•VAN•685•89



రాజకీయ అనుభవం చాల లేదే అని అనుకోవలసి వస్తున్నది యివాళ!

మాజీ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి యివాళ ఒక్కడు కాదు– అతని వెనుక చిన్న బలగమున్నది!– పదవి పోగొట్టుకున్న దుఃఖం, కోపం, యివి మనిషిని పడగ ఎత్తమని ప్రేరేపిస్తాయి పైగా శ్రీ ఎన్. టి ఆర్ తన అనుచరులని వెలికి నెట్టడం అంతా ఒక అత్యున్నత స్థాయి "డ్రామా"గా నిర్వహించడం అతని కిరీటంలో కలికితురాయిగా గాక; గానామృత ధారలో అపశ్రుతి అయ్యింది.

దగ్గుబాటి, చంద్రబాబు, ఉపేంద్రల విషయంలో కూడా అన్నగారు అడపా తడపా మాట తూలినా, ఛలోక్తులు విసిరినా యివాళ ఆ ముగ్గురి 'రాయబార' సామర్థ్యానికి తలవొగ్గే పరిస్థితి వచ్చింది! పొంచి వున్న కాంగ్రెసు కన్నా యిప్పుడు యూ. టి. డి. పి "లుకలుకలు" రాష్ట్రంలో దాని తాబేదారీ పార్టీలైన బి. జె. పి మున్నగు అఖిలభారత స్థాయి పార్టీలకే గొంతులో పచ్చి వెలక్కాయలాగా పడ్డాయి!

అన్నగారు "ప్రజాస్వామ్యం" పార్టీ స్వామ్యం రెండూ ఎలా కాపాడుకుంటారో వేచి చూసే పరిశీలకులకి యిప్పటికీ "బంతి" అన్నగారి కోర్టులోనే వున్నట్లు కనపడుతున్నది!– ఎందుకంటే "ఆల్ ఫూల్స్ డే" నాడు అన్నగారు "అసెంబ్లీ"ని ఆంఫట్ అంటాడేమోనన్నది భయం....

అవిశ్వాస తీర్మానం అనే "గుర్రపుడెక్క" చేత పట్టుక్కూర్చున్న కాంగ్రెసు (ఐ) కి తమ మీద "తెరచి రాజు" ఎత్తు పడుతుందేమోనన్న భయాన్ని కలిగిస్తున్నదీ ఒక్క భయమే!

"ఆరు కోట్ల మంది ఆంధ్రులకి యీ వ్యవహారం అప్పగించేస్తానంటే, విశ్వామిత్రుడు?– టిక్కెట్ల కోసం యిక్కట్లు పడగలమా? అన్న భయం అసమ్మతీయులకి వున్నది. 'తీన్ తేరాగా' వున్న రాష్ట్రం పార్టీ నాయకులకి కూడా భయమే. "ఫంట్

తాజాకాలమ్


ఏకోన్ముఖ ప్రచారానికి తట్టుకో గలమా? అన్న భీతీ కాంగ్రెస్ (ఐ) కి బాగా వున్నది

ఎన్. టి. ఆర్. జాతకంలో వున్న తమాషాయే యిది– ఏదో ఒకపై "ఎత్తు" అతని "చేతి మడతలో" దానంతటే అదే వచ్చి కూర్చుంటూ వుంటుంది!

ఈ నెలాఖరు దాకా యీ 'సస్పెన్సుతో' డ్రామా ఆడి రామారావుగారు చేజారి పోతున్న పార్టీ ఐక్యతని కూడగట్టుకోగలడా? అన్నదే– ప్రశ్న.

★ ★ ★

రామకృష్ణ హెగ్డే ముఖ్యమంత్రి పదవి వొదులుకున్నా, సుబ్రహ్మణ్యస్వామి ఆయన్ని నిద్రపోనివ్వటం లేదు– అంచేత ఆయన తన



వర్షాలులేక; కరెంటు కోత ఎక్కువయింది! పోనీ, మేఘాలయా నుంచి మేఘాల్ని తెప్పించ కూడదా?

ప్రతిష్ఠని కాపాడుకోవటం కోసం మహరాష్ట్ర హైకోర్టు ఎక్కాడు "స్వామి 1990 నాటికి దేశంలో జనసంఘం పార్టీ రూల్" వస్తుందని కొంతకాలం క్రితం జోస్యం చెప్పిన పెద్ద మనిషి– తాను దేశ ప్రధానమంత్రినవుతానని కూడ లోగడ ఆయన "భవిష్యద్వాణి"గా వినిపించారు కాని ప్రస్తుతం– హెగ్డేగారిని రచ్చకీడ్చడంలోనే "స్వామి" తన తపోబలాన్ని వినియోగిస్తున్నారు–

కోర్టుకెక్కిన రాజకీయాలు

అందుకనే రెండు కోట్ల రూపాయల నష్ట పరిహారానికి రామకృష్ణ హెగ్డే దావా వేశారు! రాజకీయ పక్షాలు, నాయకులు పరస్పరం దుమ్ము జల్లుకోవడం కలాపీ విసురుకోడం మన దేశానికి కొత్త కాదు కాని యిప్పుడు యీ రాజకీయ కక్షలు "ఒక లిటిగేషన్ మలుపు" తిరిగాయన్న మాట! రామకృష్ణ హెగ్డేగారు యిచ్చిన "వార్నింగ్"ని సుబ్రహ్మణ్యస్వామి వినలేదు. అయితే మాజీ కర్నాటక ముఖ్యమంత్రి– యీ దావా బొంబాయిలో వేయడం చాలా విచిత్రమైన సంగతి. కన్నడీగుల తీర్పు కోసం రేపు తానూ, పార్టీ కూడా ఎన్నికలలో నిలబడవలసినదే కదా యీ కర్నాటక నాయకుడు– తనకి కర్నాటక హైకోర్టు న్యాయమూర్తుల మీద నమ్మకంలేదు అనడం ఒక్కటే విడ్డూరంగా వుంది!–

ఏది ఏమైనా ఎన్నికలలోగా యీ "దావా" తాడో, పేడో తేలుతుందా? లేక కోర్టు వెలుపల యీ నాయకులు రాజీపడతారా? అన్నదే మరో ప్రశ్న.

ఈ రెండు ప్రశ్నలతో యీ వారం తాజాకాలమ్‌కిక్కడ ఒక కామా,

(9–3–'89)




పదేండ్ల తరువాత వాళ్ళు ఎలా ఉంటారో ఊహించండి.

ఆరోగ్యం రూపం దాల్చినట్టు ఉంటారు. వాళ్ళని చూసి మీరు గర్వపడతారు ఎందుకంటే ఒక తల్లిగా వాళ్ళకి ఉజ్వలమైన భవిష్యత్తు ఉండేటట్టు చూడటానికి మీరు ఇప్పటి నుంచే చేయవలసినదంతా చేస్తున్నారు


వారి పట్ల మీ అపారమైన ప్రేమలో ఒక ముఖ్యమైన భాగం, వారికి సరైన పోషణ శక్తి లభించేటట్టు చూడటం

హార్లిక్స్ యొక్క పోషణ ఎదిగే కాలంలో వాళ్ళకి అవసరమైన పోషణ



"ఆరోగ్యం, పెరుగుదల కోసం హార్లిక్స్‌లో కీలకమైన పోషకాలు ఉన్నాయి–ప్రొటీన్స్, విటమిన్స్, మినరల్స్, కార్బొహైడ్రేట్స్

ఇంకా, పండ్లు గట్టిగా ఉండటానికి, ఎముకలు ఆరోగ్యంగా ఉండటానికి అదనపు కేల్షియం పిల్లలు పెరిగే కాలంలో వారి సర్వతోముఖ ఆరోగ్యానికి, సత్తువకి"



మంచి పుష్టికరమైనది

HTA 6223 TEL

మొగుడా? - శాడిస్టు మొద్దా?

జి.ఎస్.దీక్షిత్



విజయనగరంనించి రాజమండ్రి వెళ్ళే బస్సులో నేను ప్రయాణం చేస్తున్నాను. జగ్గంపేటలో బస్సు ఆగింది. జనం దిగుతున్నారు. నేను కిటికీలోంచి బయటకు చూస్తూ ఉండిపోయాను.

హఠాత్తుగా, "అంతా ఖాళీగానే వున్నాదండోయ్., రండి, రండి" అన్న ఆడమనిషి హడావుడి కేకతో నేను డోర్ వైపు చూసాను సూట్‌కేస్ మోసుకుంటూ ఒక ముప్ఫయ్యేళ్ళ స్త్రీ ఆదరాబాదరా లోపలకెక్కుతోంది.

కంగారు కంగారుగా ఆమె కండక్టర్ని దాటి, నా వెనకాల ఖాళీగా ఉన్న త్రీసీటర్‌లోకి నడిచి, సూట్‌కేసును అటకమీద పెట్టింది. సర్రున కూలబడింది. బిగిసి పోయున్న కిటికీ తలుపుల్ని గాలికోసం శ్రమపడి నెట్టింది. నుంచుని, గిలక లాగా గిర్రున వెనక్కి తిరిగి, వెనకనించి నా భుజం మీద చెయ్యేసి, "అక్కడ కూర్చున్నారేంటీ? యిక్కడ ఖాళీగా వుంటేనూ, రండి" అంది.

నేను చటుక్కున పూర్తిగా వెనక్కి తిరిగి చూసాను.

ఆమె తెల్లబోయింది! "అహఁహఁ, మీరా మా వోరనుకున్నాను"– అంటూ పాలిపోయిన మొహంతో వెనక్కి తగ్గించి మరుక్షణంలో "డోర్" కేసి చూసింది.

ముప్ఫయ్యే అయివెళ్ళ వాడొకాయన అప్పుడే కండక్టరును దాటుకుంటూ ఆమె వంకా నావంకా చురచుర చూసుకుంటూ, వెనకాల ఎగబడుతున్న జనాన్ని ఒక విధంగా ఆపుకుంటూ, తాపీగా వస్తున్నాడు.

అతను తన దగ్గరికి రాంగానే ఆమె నిరుత్సాహంగా "అంతెనకబడ్డారేటి? నా యెనకాలే వొస్తున్నారనుకున్నాను రండి" అంటూ లోపలికి దారి తీసింది.

ఆ భర్తేం మాట్లాళ్ళేదు. కిటికీకానుకొని ఆమె కూర్చుంటే, ఆమె పక్కన అతను కూర్చున్నాడు.

బస్సు బయల్దేరింది. రెండు మూడు నిముషాలు గడిచాయి.

"నీ కాడికి రమ్మనమని ఆయన్ని పిలుస్తున్నావేంటి?" –నా వెనకాల నించి భర్త భార్యతో అంటున్న మాటలు నాకు వినిపించాయి. శబ్దం లేకుండా బస్సు మెత్తగా నడుస్తూండటం చేత ఈ మాటలే కాక తర్వాతి వాళ్ళ సంభాషణలు కూడా నాకు చాలా మటుకు వినిపిస్తూనే వచ్చాయి. నేను మధ్య మధ్య క్రీగంట వాళ్ళని చూస్తూ వచ్చాను కూడా.

కిటికీలోంచి చూస్తున్న ఆమె చటుక్కున తల తిప్పి అంది . "అహఁహఁ, మీరే వొచ్చి అక్కడ కూర్చున్నారను కున్నాను...... పాపం, ఆయనేటనుకున్నాడో ఏటో!"

"ఏమోలే, నీ పక్కన ఆయన కూర్చోవాలని మనసు పడ్డావేమోనని అడిగాను".

'ఛి ఛి అదేం మాట! హడావిడిలో పొరబాటయిపోయినాది.... సర్లెండి. ఇక్కడ బంగాళా పెంకు ఫాక్టరీలు ఎక్కువగా కనిపిస్తున్నాయి గదా? ఈ చుట్టు పక్కల్దంతా బంగాళా పెంకెక్కువగా వాడతారేటండీ, లాపోతే ఎగుమతవుద్దా?"

అతనేం మాట్లాడలేదు.

బస్సు ఇంకొంచెం దూరం నడిచింది సగ్గుబియ్యం ఫ్యాక్టరీ వచ్చింది.

ఆమె అంది : "సగ్గుబియ్యం ఫాక్టరీ అండోయ్! ఎప్పుడో ఓ పాలి తీసుకొచ్చి చూపిచ్చురూ! సగ్గుబియ్యం యేయించి పోస్తే తెల్లని పాలల్లో

ఎఱ్ఱని చుక్కలు తేలిపోతున్నట్టుగా చూట్టానికి బావుంటాది కదూ పాయసం!"

"అవునవును, తెలుపు మీద ఎఱ్ఱచుక్కలున్నట్టు, ముందున్న సన్నాసాయన చొక్కాలాగ, కదూ!" నవ్వాడు భర్త.

అది జీవం లేని విలన్ నవ్వు. అది, నా చొక్కాగురించేనని గ్రహించాను.

చిరాగ్గా ఆమె అంది : "ఎవరి చొక్కా యిసయమో మనకెంతుకు, పోల్చటానికింకెయ్యీ లేనట్టు!"

"అదేమరి?"

గండేపల్లి ఊరు దగ్గరయింది రోడ్డు పక్కనే చెరువు గట్టునున్న రెండుమూడు నిలువుల బ్రహ్మాండమైన ఆంజనేయస్వామి విగ్రహం వచ్చింది

నా వెనకాల్నుంచి ఆమె అంది :"అబ్బ ఎంత పెద్ద యిగ్రహమో. చూస్తేనే పాపాలు పోతయ్యి! చెరూలో స్నానం చేసొచ్చి సామికాళ్ళకి దణ్ణం పెట్టుకొనెదతారనుకుంటానే!"

భర్త అన్నాడు : "అవునవును, కాళ్ళేం ఖర్మ, కొంచెం కష్టంగా భుజాలే పట్టుకోవచ్చు, నువ్విప్పుడు పట్టుకోలా, ఆ "ఆవారా"గాడి భుజాలు, అట్టాగ!"


గొంతు హెచ్చించి ఆమె కస్సుమంది · "పిచ్చి పిచ్చిగా మాటాడకండి! పొరబాటయిపోనాదని ఇందాక టేల్సుంచి చెబుతన్నాను– యింకా యింకా అవే సాగదీస్తారేటి!"

"ఏపనైనా ముందర కావాలని చెయ్యొచ్చు, ఆ తర్వాత పొరబాటయి పోయిందని చెప్పుకోవచ్చు!"

ఆ తర్వాత నిశ్శబ్దం చోటు చేసుకుంది.

మురారి వచ్చింది. తమకు ఉచితంగా దొరికే కాఫీ టిఫిన్లకోసం డ్రైవరూ కండక్టరూ బస్సు ఆపి, హోటల్లో కెళ్ళారు. వాళ్ల వెనకాలే వెళ్లిన ప్రయాణీకుల్లో ఆ భర్త ఒకడు. నేను కూడా బస్సుదిగి డోర్ పక్కనే నుంచుని అతన్ని పరిశీలించి చూసాను. అతను చాలా ఆధునికంగా ఉన్నాడు. లోపల భార్య కూడా అందంగానే ఉంది 'ఇంత ఆధునికంగా ఉన్న ఈ దంపతుల మధ్య ఈ పొరపొచ్చాలేమిటి! తను చేసింది పొరబాటని ఆమె చెబుతున్నప్పటికీ అతగాడు దాన్నే రాపాడతాడేమిటి? చూపులు కలవటాలూ ఒళ్ళు తగలటాలూ నేరాలా! ఈ మాత్రానికే అపవిత్రులయిపోతారా! ఇవ్వి లేకండా ఎవరికైనా అసలు ప్రయాణం సాగుతుందా? ఇది ఈ దంపతుల మధ్య సరాగమా, విరాగమా? అద్సరే, నన్ను గురించి ఇందాకేమిటి కామెంట్ చేసాడు, "ఆవారా గాడనా' రాస్కెల్, ఎందుకైనా మంచిది ఈ కేసుని స్టడీ చేయాలి' – నేనిట్లా అనుకొంటూండగా హోటల్లోకని అప్పుడే బస్సు దిగుతున్నాడు కాలేజీ కుర్రాడొకడు

ఆ కుర్రాడితో నేను, "చూడు మిస్టర్, అదుగో ఆ కౌంటర్ దగ్గర కూర్చొనున్న ఆయన లేడూ, ఆయన



పేరూ, వృత్తీ, కనుక్కొస్తావా, నేను అప్పు తీర్చ వలసిన మనిషి ఆయనవునో కాదో తెలుసుకోవాలి, ప్లీజ్!" అన్నాను.

అతను అట్నే వెళ్ళి ఇట్నే వచ్చాడు. అన్నాడు : "శాంతిమూలం సౌశీల్యం గార్టండి– బారేజి సూపర్వైజర్ట. దానవాయి పేటలో ఉంటున్నార్ట. ఆయనేనా?"

"ఐ సీ. కాదులే. థాంక్స్!"

అరగంట తర్వాత అందరూ వచ్చి బస్సెక్కారు. బస్సు బయల్దేరింది.

ఈసారి సౌశీల్యమే – ఆ భర్తే – మాట్లాడాడు : "నిన్నటి పెళ్ళిలో నీ అసలు రంగు తెలిసిపోయిందిలే!"

"ఏటి తెలిసినాది?" – భార్య అంది.

"ఏం తెలిసిందా. పెళ్లి పందిట్లో పబ్లిగ్గా మీ బావతో చెయ్యి చెయ్యి కలిపి పకపకలాడ్డం!... తెలీకుండా ఇంకేం జేసావో లే! దొంగ..."

చటుక్కున కసిగా అందామె. "నోటికొచ్చినట్టు మాటాడకండి. కాఫీ గ్లాసు క్రింద పడితే నేనూ మా బావ ఒకసారి దాన్ని తియబోయాం. అది సరసాలాడ్డమా? అయినా మా బావ ఎంత నిప్పులాంటోడో అందరికీ తెల్సు. ఆ మాటకొస్తే మీరు.... మీరు అన్నమానం ఆ నీళ్ళ గదికాడ తారట్లాడేరేటి? అంతకన్నా చెడిపోయినా దేటిది?... ఆవొళ్ళంతరూ ఎంత అసహ్యంగా చెప్పుకున్నారో నే గురించి. దీ సిగ్గుమాలిన పని."

"ఓహో అదా, వాచీ. వాచీ మర్చిపోయాను లోపల!.... అంతేగాని నేన్నీలాగ ఎవరితోనూ సరసాలాళ్ళేదే!.... అసలయినా నేను మగాణ్ని! మొగుణ్ని! మొగుడివల్ల ఇబ్బందేం ఉండదు. ఎంతకయినా తెగించేది పెళ్ళామే! ఇప్పుడు సన్నాసి గాడి బుజాలు పట్టుకుని వేలాడింది నువ్వు కాదూ!"

ఇంచుమించు ఏడుస్తున్నట్టుగా ఆమె అంది : "అవును. నువ్వు మొగుడివి. మొగమారాజువి. నువ్వెప్పుడూ మంచోడివే! ఆడపుటక పుట్టాను కనక నేనెప్పుడూ తప్పుడు పన్లు చేసేదాన్నే! చెడిందాన్నే!" – వెంటనే సన్నగా ఏడుపు మొదలైంది.

"ఏడిస్తే కుదర్దు. ఆ గొట్టంగాడి బుజాలెందుకు పట్టుకున్నావో చెప్పమంటున్నాను..... ఊ ‹ చెప్పు.... ....!" – అతనేం చేసాడో తెలీదు.

ఆమె హఠాత్తుగా అంది : "స్స్, అమ్మాహ్! .... ఇట్టా కొద్ది కొద్దిగా దేనికి పాణం తీసెయ్యటం, ఒకే మట్టు పీక పిసికేసెయ్యండి. పీడ యిరగడైపోద్ది! ఛీ. దిక్కుమాలిన బతుకు. ఏ నూతిలోనయినా పడి చస్తే మంచిది!"

"అది నీ యిష్టం.... అదీ నువ్వు కలిసి చెయ్యాలి! అయినా అప్పుడే చేస్తావా ఏంటి!.... ముందిది చెప్పు!"

ఆమె ఏడుస్తూనే అంది : "యెందుకు చెయ్యనూ. యింటికెళ్ళంగానే నేను చేసే పని యిదే! (ఎక్కిళ్ళు) పదేళ్ళ మట్టి పాపాలు తొడేస్తున్నావు. తిన్నియ్యవు. తొంగోనియ్యవు మొదనష్టవు పెళ్లి యెందుకు

చేసాడో మా నాయన. నాకు పెళ్ళొద్దయ్యా నేను సదూకుంటానయ్యా అంటే యిన్నాడు గాదు. నన్ను నరకంలోకి తోసేసి తను పోయి సొర్గంలో కూచున్నాడు. (ఎక్కిళ్ళు) యీ పెళ్ళిలో అందర్నీ ఆకరి సూపుసూసేసానుగా, యింకెంతుకు బతకటం, యెదవ బతుకు! పిల్లలికింత నేనింత తిని చస్తాను (ఎక్కిళ్ళు). యీ రేత్రికేలే (ఎక్కిళ్ళు)' యిప్పుడెల్లాంగానేలే (ఎక్కిళ్ళు, ఏడుపు)")

నాకర్థమై పోయింది 'ఏదొక భయంకరమైన హింసానందం గాడు అంటే, శాడిస్టు! శాడిస్టు పుండాకోర్ కొడుకులంతరికి తెలిగ్గా దొరికేది వాళ్ళ పెళ్ళాలే ముందర పెళ్ళాల మిద ప్రయోగాలు చేసి ఆ తర్వాత లోకంమీద పడతారు వీళ్ళు! కనకనే, భార్యల్ని అవలీలగా అనుమానించే భర్తలంటే నాకు చచ్చే ఎలర్జీ అనుమానించటమనే మాటనే ఏవగించుకుంటాన్నేను.

'అయితే ఇక్కడొక సందేహం రావచ్చు. మొగుణ్ణి నలిపి నల్లేరుకాడ చేసే చంటకలుందరా అని. అరుదు! ప్రకృతి సహజంగా స్త్రీ మృదు స్వభావం కలది తను తల్లిని కావాలనే వాంఛా, తన పిల్లల సంరక్షణ పట్ల తపనా– ఇవ్వి ఆమెను ముక్కుకు సూటిగా నడిచేట్టు చేస్తాయి పంకర దోవలు పట్టనివ్వవు. ఆమెలో దాగున్న ఒక మహాశక్తిని ఒహపట్టాన బయటికి రానివ్వవు కూడా. కనకనే ఇట్లాంటి 'అశాంతి మూలం దుశ్శీలం' లాంటి స్కౌండ్రల్స్ తగిలినప్పుడు ఒక్కొక్క స్త్రీ కృశించిపోతూంటుంది. అది నాకు రుచించదు. ఆమె, తానొక శక్తి స్వరూపిణిని అని జ్ఞాపకం తెచ్చుకొని, వాడికి బుద్ధిశుద్ధో, అవసరమైతే దేహశుద్ధో రోజుకొకసారైనా చెయ్యాలని నా 'అభిప్రాయం. అందుకు ఆమెకు సాటి స్త్రీలూ, ఇరుగుపొరుగు వాళ్ళూ సహకరించాలనేది నాకోరిక. అట్లా సహకరించకండా మనకెందుకులేఅని వాళ్ళు తప్పుకుపోవటాన్ని సాంఘికమైన నేరంగా నేను భావిస్తాను! అది, తెలిసి చేసే పాప మంటాను!"

–ఇట్లా నా ఆలోచనలు సాగుతూండగా అత్రాష్టుడు, ఆ శాంతిమూలం సౌశీల్యం, ఆ తల్లిని ఏం చేసాడో తెలీదుగాని, ఆమె తన నోటికి కొంగు అడ్డం పెట్టుకుని మరికొంచెం గట్టిగా ఏడవటం మొదలు పెట్టింది ఆమె నిజంగా ఇంటికెళ్ళాక తన పిల్లల్ని చంపి తను చావదుగదా అని నాకనిపించింది. ఒక్క సారిగా నాలో రక్తపీడన పెరిగినట్టయింది. నాలుగైదు క్షణాలాలోచించాను. నా డ్యూటీలోకి నేనింక దిగక తప్పదనే నిర్ణయాని కొచ్చేసాను.

బయటికి చూసాను. రాజానగరం పొలిమేరలో ఉంది బస్సు.

నేను చటుక్కున మంచున్నాను. వెనక్కి చూస్తూ, అతన్తో, "ఏంటి, ఎందుకేడుస్తోందావిడ?" అన్నాను.

"ఆc, కంట్లో నలక పడింది లెండి" అన్నాడు సౌశీల్యం.

"నలక పడితే ఏడవట మెందుకు?... అయినా మీరిందాకట్నుంచీ వాదన పడుతున్నారేంటి? ఆవిడ చచ్చిపోతానంటోంది. ఇదేనా భర్తగా మీ బాధ్యత?"

సౌశీల్యంలో కోపం తన్నుకొచ్చింది. అతను చటుక్కున మంచున్నాడు. అన్నాడు : "ఇదిగో మిస్టర్. నా భార్య నా ఇష్టం. తన్నుకుంటాను, చంపుకుంటాను. మధ్యలో అనవసరంగా కల్పించుకోకు"

"అదే, అదే, మీ పొరబాటు! భార్య అనేది వస్తువు కాదు, మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోవటానికి! ఆమెను ప్రేమించటానికే గాని చంపటానికి మీకు ఏ హక్కూ లేదు. మీరిప్పుడీమాట అన్నారు కాబట్టి, రేపు ఆవిడ ఏకారణం చేతనైనా మరణిస్తే కేసుమీ మీదికే వస్తుంది. మేమంతా సాక్షులమవుతాం"

గట్టిగా అరిచాడు సౌశీల్యం : "ఏంటీ, కేసా! నీకెన్ని గుండెల్రా!" – ఇలా అంటూ అతను ముందుకొంగి నా కాలరు పట్టుకున్నాడు.

నా చేత్తో కొట్టి అతని చేతిని విడిపించుకున్నాను

ఈ గోలకి కండక్టరు, "ఏంటండీ అది?" అంటూ బస్సుని ఆపించాడు చుట్టు పక్కల జనమంతా లేచినుంచున్నారు. అదిగో నాక్కావలసింది ఈ సాక్షులే!

నేనన్నాను : "వీళ్ళెవరో నాకు తెలీదు. జగ్గం పేటలో వీళ్ళెక్కుతున్నప్పుడు ఈమె పొరపాటున నేనే తన భర్తననుకొని నా భుజంమీద చెయ్యేసి పిలిచింది. అప్పట్నుంచీ ఈయనగారు నాకూ ఆవిడకూ లేనిపోని సంబంధం పెట్టి మాటల్తో ఆవిణ్ణి తెగ నలిపేస్తున్నాడు ఆవిడ తన పిల్లల్ని చంపి తను చచ్చిపోతానంటోంది. ఇది న్యాయమేనా?"

సౌశీల్యం ఆవేశంగా అన్నాడు : "అది మేమూ మేమూ చూసుకుంటాం మధ్యలో నీకేంటి సంబంధం?"

వెనకాల సీట్లోంచి ఎవరో అన్నారు "అవునయ్యా, అది ఆళ్ళూ ఆళ్ళూ చూసుకునే యిసయం మద్దిలో మీకేంటండీ?"

అందరి వైపూ ఒక సారి చూసాను శాంతంగా అన్నాను

'నాకేం సంబంధమా, ఒక ఆడపడుచుకూ తోబుట్టువుకూ ఉన్న సంబంధం! ఇంకో సంబంధం కూడా ఉంది. ఇందాకట్నుంచీ ఆయన, నన్ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నాడు. నేను సన్నాసినిట, అవారానిట, గొట్టాంగాణ్ణిట ఇంత వరకూ సహించాను కానీ ఈమెని 'చస్తే వాడితో కలిసిచావు' అన్నాడు .. అడగండి, ఆమెనడగండి, కాదంటుందేమో!"


సౌశీల్యం ఇబ్బందిలో పడిపోయాడు!

అందరూ ఆమె వైపు చూసారు ఆమె భళ్ళున ఒక్కసారి ఏడు పంతనీ పైకి కక్కేసింది. పమిట కొంగులో మొహం దాచుకుంది.

నేను, ఆవెనకాల సీట్లో కూర్చొనున్న ఇందాకటి స్టూడెంటుని "ఏం బాబూ నువ్వేమంటావ్?" అనడిగాను

అతను చురుగ్గా "ఈయన మాటలు నిజమేనండి. నేనూ వింటున్నాను వీళ్ల సంభాషణ" అన్నాడు జనం వైపు చూస్తూ.

సౌశీల్యం, తోక తొక్కిన త్రాచయిపోయాడు! "అబద్ధం, కుట్ర! ఈళ్ళిద్దరూ కలిసి నన్ను అల్లరి జెయ్యాలని చూస్తున్నారు. ఏమయ్యోయ్, ఏంటి విషయం? రాజమండ్రిరా చెబుతా నీ పని! మా మనుమల్తేత అక్కడికక్కడే మక్కిలిరగదీయించి గోదాట్లో విసిరేయిస్తాను. దొంగ రాస్కెల్,



శ్రీరస్తు - శ్రీ త్రిపుర సుందరి పరశివభ్యాంనమః

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో అతి త్వరలో వెలువడుతుంది

శ్రీ శుక్ల నామ సంవత్సర పూర్ణ శాస్త్రీయ పంచాంగమ్



'దైవజ్ఞ చిన్తామణి' శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తి శాస్త్రి. 'భాషా ప్రవీణ' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణించబడినది.

ఆంధ్రపత్రికా కార్యాలయము

గాంధనగరం - విజయవాడ-3, దోమల్‌గూడ, హైదరాబాద్-29.

ప్రతి 1-కి రూ. 6.00 రిజిష్టరు బుక్ పోస్టులో రూ. 13-00

అబద్ధాలు చెప్పి అల్లరి పెడతావంట్రా! నేన్నీ కేవయినా బాకీ ఉన్నానేంట్రా? – ఇట్లా అంటూ మళ్ళీ నా కాలరు పట్టుకోబోయాడు

పాసెంజర్లలో రకరకాల విమర్శలు మొదలయ్యాయి ఆ స్టూడెంటు వాళ్ళందరికీ ఎడమరచి జరిగిన సంభాషణ చెబుతున్నాడు

కండక్టరు, ఇదేం గోల! రాజమండ్రిలో దిగాక మీరూ మీరూ చూసుకోండి" అంటూ బస్సును బయల్దేరనివ్వబోయాడు.

హఠాత్తుగా నేన్నే అరిచాను : "కండక్టర్, బస్సు ఆపు! ఇప్పుడు చెబుతున్నాను నేనెవర్నో. నేను సి. బి. సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ని. భార్యల్ని చంపే భర్తల్ని పట్టుకోడానికే నన్ను జిల్లాకి పంపించారు. ఇదుగో నా ఐడెంటిటీ కార్డు! – ఇట్లా అంటూ ఒకపక్క ఫోటో అంటించి రెండో పక్క ముద్ర వేసున్న మడతకార్డును నా జేబులోంచి తీసి చూపించాను అందరికీ ఒక్కసారి చూపించి చటుక్కున జేబులో పెట్టేసుకున్నాను

మళ్ళీ గట్టిగా అరిచాను కండక్టర్ ఈ పెద్దమనిషి ఇందాకట్నుంచీ ఆమెను చంపుతానంటున్నాడు నన్ను తిడుతున్నాడు ఇంకా చాలా కేసులున్నాయి ఈయన మీద పోనీయ్ బస్సు రాజానగరం పోలీస్ స్టేషనుకు పోనీయ్!

అంతా అవాక్కయి పోయారు!

వెనకాల్నుంచి ఎవరో ఒకాయన ఏది బాబూ మీ కార్డొకసారి చూపిస్తారా? అన్నాడు

ఆ ప్రశ్నలో నా అధికారాన్ని ప్రశ్నిస్తున్న వెటకారం ధ్వనించింది ఒళ్ళు మండిపోయింది నాకు మళ్ళీ అరిచాను ఏంటయ్యా చూసేది పదపద నువ్వు కూడా స్టేషనుకు పద అన్నీ చూద్దువుగాని పోనివ్వయ్యా డ్రైవరూ స్టేషనుకు పోనీ! అన్నట్టు డ్రైవరూ నీ నెంబరెంత?

డ్రైవరు కంగారు పడిపోయాడు అంత పెద్ద సౌశీల్యమూ నోరెళ్ళ బెట్టి కూలబడిపోయాడు నాలుగు క్షణాల పాటు బస్సంతా నిశ్శబ్దమైపోయింది

నెమ్మదిగా ఎవరో అన్నారు ఆఁ స్టేషనూ కేసులూ ఎందుకు లెండి లేనిపోని గోల! ఈయనగారికి బుద్ధిచెబితే పోలా! ఏవయ్యా ఆవిణ్ణి హత్య చేసి చంపటానికయ్యా పెళ్ళిచేసుకుంది! నువ్వెక్కడి మొగుడివయ్యా! చూస్తే పెద్దమనిషిలాగున్నావ్!

ఇంకొకళ్ళందుకున్నారు ఆద్సరే యస్సయి గారిని ఇరికించట మెందుకంట మద్యలో బుర్రలేగ్గాని!

ఇంకోరు ఈయన గారేవఁయిన సత్య హరిశ్చంద్రుడా ఏ ఆడదాన్నీ తగలకుండానే బస్సులెక్కుతన్నాడా యెదవబుద్ధి గాని! గుడిసేటి మేళం !

ఇప్పటి కందుకున్నారు నావెనకాల్నించి ఆడవాళ్ళు ఏటీ పెళ్ళాన్ని సావమంటన్నాడా సంసారం శాతకాపోతే తనే పడి సావరాదూ!

కొజ్జా వోడేమోనే!

అసలీయనెక్కడో సూసినట్టుగుందే ఆఁ మా పక్కీదిలోనే ఉంటున్నాడు దవిళేశ్వరంలోనే ఉద్యోగవఁనుకుంటా! అయమ్మ ఎంత మంచిదో పాపం! సీతమ్మోరే!

సౌశీల్యంతో డ్రైవరన్నాడు, "మాష్టారూ మీరు నోరు జారటం వల్ల ఎంత వరకొచ్చిందో. బండి అసలే లేటు రన్నింగులో ఉంది. స్టేషనూ గీషనూ అంటే డేటు మారిపోద్ది మా బాపు లేచిపోద్ది! యస్సయి గారిని క్షమాపణ అడగండి."

ఇంక అందరూ అమాటే అనటం మొదలెట్టారు.

వాళ్ళని అననిచ్చి అననిచ్చి గంభీరంగా నేనన్నాను సరే నాకు క్షమాపణ అక్కర్లేదు ఇంకెప్పుడూ ఆ ఆడకూతుర్ని అరడి పెట్టనని మాటిమ్మనండి చాలు

శవాకారమై పోయి సౌశీల్యం తలొంచుక్కూర్చున్నాడు!

నేను నా ఎటాచీ బాగ్‌లోంచి నోట్‌బుక్కూ పెన్నూ తీసాను నీ పేరేంటయ్యా అనడిగాను సౌశీల్యాన్ని అతను మాట్లాళ్ళేదు మళ్ళీ రెట్టించాను మాట్లాళ్ళేదు

వెంటనే స్టూడెంటన్నాడు ఇందాకన నేనడిగితే చెప్పాడు గదండీ శాంతిమూలం సౌశీల్యం బారేజిలో సూపర్‌వైజర్ దానవాయిపేట అని

నేను అది రాసుకున్నాను దాన్ని పైకి చదివాను ఏం ఇంతేనా? అనడిగాను మళ్ళీ సౌశీల్యం మాట్లాళ్ళేదు

అందరి వైపూ చూస్తూ అన్నాను ఈ ఆడపడుచు ఎప్పుడైనా ఆత్మహత్య చేసుకున్నట్టో హఠాత్తుగా మరణించినట్టో తెలిస్తే రానక్కర్లేదు, పేపర్లో పడ్డా చాలు. నేనే వస్తాను. ఈయనమీద కేసు పెడతాను. మరి మీ అడ్రసులు కూడా ఇవ్వాలి.- ఇట్లా అంటూ డ్రైవరూ, కండక్టరూ, సౌశీల్యాన్ని గుద్దుపట్టిన ఆడవాళ్ళూ, మరి కొందరు ప్రయాణికులూ– వీళ్ళందరి అడ్రసులు తీసుకున్నాను

బస్సు పోనిమ్మన్నాను బస్సు బయల్దేరింది

అంతే ఇహనా వెనకాల్నించి శబ్దం వస్తే ఒట్టు! పాపం ఆ బార్య ఎట్లా అవుకుందో ఏమో ఏడుపును ఆపుకుంది

రాజమండ్రిలో కంబాల చెరువు సెంటర్లో దిగిపోతూ దిగిపోతూ సౌశీల్యం నన్ను చూసిన చూపు మామూలు చూపుకాదు మావాఁ బోడు గుళ్ళ పిస్తోలు లా! చూపు! నాకు తెలుసు అతని బుద్ధి పుడకల్తో గాని పోదని! కానీ ఆ భార్యకి లోకం పట్ల విశ్వాసమూ జనంలో జాగరణా కలిగించాను కదా!

స్టూడెంటు కూడా నాతో బాటే బస్సు కాంప్లెక్స్‌లో దిగాడు అన్నాడు : మురారిలో ఆయన అడ్రస్సు కనుక్కోమని మీరు అన్నప్పుడే అనుకున్నాను సార్ మీరు మామూలు మనిషి కాదని మీరాయన్ని అరెస్టు చేసుండాల్సిందిసార్ గొప్పగా ఉండేది!

నేను నవ్వాను అన్నాను వద్దులే మరీ పేట్రేగి పోతాడు కానీ నీ సహకారం మాత్రం గొప్పగా ఉందయ్యా! అందుకే మీ స్టూడెంటు కుర్రాళ్ళంటే నాకు మోజు! సమాజంలో జరుగుతున్న అన్యాయాలపట్ల మీరు ఈ మాత్రం స్పందన చూపిస్తే చాలు మన హిందూదేశం ఇట్టే బాగుపడుతుంది

నమస్కారం పెట్టి అతను వెళ్ళిపోయాడు

నేను ఏలూరెళ్ళాలి కనక రాజమండ్రి స్టేషనుకు ఆదరాబాదరా చేరుకున్నాను బయల్దేరుతున్న తిరుమల్లోకి ఒక్క గంతుతో వెళ్ళి పడ్డాను జరిగిందంతా నెమరేసుకుంటూ జేబులోంచి ఐడెంటిటీకార్డు తీసాను అందులో ఉన్న ఫోటోను ముద్దు పెట్టుకున్నాను అది ఏలేశ్వరం ప్రాజెక్టులో పని చేస్తున్న ఇంజనీరు నా స్నేహితుడిది ఆ కార్డు అతనిది! సంస్కరించుకొని సంస్కరించటం' అనే వృత్తిలో ఉన్న నేను నా కాలేజీ వదిలి పెట్టగానే అతనోతో కలిసి జీపులో ఏలేశ్వరం నించి ఎర్రవరం వరకూ ప్రయాణం చెయ్యటంలో పొరబాటున అది నా జేబులో ఉండిపోయింది!

●

పాంచాలి
పంచభర్తృక
ఎలా అయింది?
ఆమె పూర్వజన్మ
గాథ ఏమిటి?
"వే ప్రా" గారి
టి. వి.
మహాభారత్
ఇవ్వని కథలు
త్వరలో!

ఫోటో వ్యాఖ్య — 10 పోటీ ఫలితాలు



బహుమతి పొందిన వ్యాఖ్య

కుక్కపిల్లకు సూది పొడిస్తే చిన్నారి రోదన
గుక్కపెట్టి ఏడ్చే నిన్ను చూస్తే నా మూగ వేదన

జోగారావ్ గుండాన (ఖరగ్‌పూర్)

బహుమతిగా వీరికి రెండు మాసాలు ఆంధ్ర సచిత్ర వారపత్రిక పంపిస్తాము.

—సం

టా మీకి గ్రుచ్చారు సూదులు!
బాబుకి దించారు బాకులు!!!
కపటము లేనిది పసిప్రేమ...
కాదని అనగలమా ఎవరైనా??"

మంచెం నాగశైలి (సామర్లకోట)

రోగం ' ఒకరిది,
రాగం ' మరొకరిది

కూనల రామకృష్ణ (రాజమండ్రి)


గిజగిజ లాడింది పసివాడి ప్రాణం,
అర్థంకాక అయోమయంలో పడింది శునకం

కోవూరి రవికుమార్ (తెనాలి)

లక్కీ పేర్లు :

ఏ. ఆర్. కంకిపాడు, చీరాల— పోలాని రమేష్‌బాబు, హైదరాబాద్— రాజ్ శ్రీనివాస్, శ్రీకాకుళం— సిరిపురపు సంపూర్ణ చంద్రిక, ఎనికేపాడు— జి. పద్మజ, కావలి— మాకాని రంగయ్య, జాంగ్రపేట— బొడ్డిలి శ్రీనివాస రావు, ద్రాక్షరామ— బత్తుల బాలకృష్ణ, సోంపేట— ఋంకర ఇందిరాదేవి, తుని— ఎస్. సరస్వతి, గంగావతి.

ఉచితం!
ఉచితం!
ఉచితం!




విజయ్
వాటర్
హీటర్

ప్రత్యేకతలు

- నేడినీటి ప్రెషర్‌ను అరికట్టి సురక్షితంగా అందించేందుకు శక్తివంతమైన థర్మోస్టాట్ మరియు ప్రెషర్ రిలీజ్ వాల్వ్
- ISI వివరణల ప్రకారం ప్రత్యేకంగా తయారు చేయబడిన నాణ్యతగల హీటింగ్ ఎలిమెంట్ మన్నికకు ఎంతో తోడ్పడుతుంది.
- అధిక ఉష్ణోగ్రతకు తట్టుకొనుటకై శ్రేష్ఠమైన దళసరి రాగిరేకుతో తయారైన స్టోరేజ్ ట్యాంక్.
- హీటర్‌ను ఆఫ్ చేసినప్పటికీ వేడినీటి ఉష్ణోగ్రత తగ్గకుండా ఉంచగల శ్రేష్ఠమైన గ్లాస్‌వూల్
- అందమైన రంగులతో ఆకర్షణీయంగా తయారు చేయబడిన అనేక మోడల్స్ మరియు వివిధ సైజులలో లభిస్తున్నాయి.


Vijay® - a friend of your family

JAISONS AMA 2589


కొత్త సీరియల్
ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?
కె. గోదావరి శర్మ

తెలతెలవారుతూంది. క్రమంగా సముద్రం మీద, బీచ్‌లో ఇసకమీద, ఇళ్ళమీద, ఆఫీసులమీద, ఫ్యాక్టరీల మీదా తెల్లటి వెలుగు పరుచుకుంటూంది. విశాఖపట్నంలో చెట్లమీద పిట్టలూ లేవు, చల్లా చిలికే భామలూ లేరు. మహాపట్టణాల్లో మహా బద్ధకంగా తెల్లవారుతుంది. చలికాలంలో మరీను.

తూర్పు సముద్రం లోంచి కపిశ వర్ణ వస్త్రాలతో ఉషాసుందరి బయలు దేరి బాలార్కుడికి



బహుపరాక్ చెప్పి వెళ్ళిపోయింది. తరవాత ఆదివారం నాడు కాన్వెంటు పిల్లల్లా తాపీగా, బద్ధకంగా లేచాడు ఉదయ సూర్యుడు ఆ రోజు నిజంగా ఆదివారమే మరి!

ఆకాశం అంతా దాదాపు శుభ్రంగా వుంది పడమట మాత్రం కెంపు రంగు మబ్బులు వెడల్పుగా సాగి వేవతలు ఆరవేసుకున్న పట్టుబట్టల్లా వున్నాయి క్షితిజరేఖ మీద ఫ్యాక్టరీ గొట్టాలనుండి తెల్లగా నీలంగా దూమరేఖలు పైకి సాగి మేఘాల దూమ్రవర్ణంలో కలిసిపోతున్నాయి సిటీబస్సులు క్రమక్రమంగా ఒక్కొక్కటీ మేలుకుంటున్నాయి సిటీ పోలీసులు ఇంతకుముందే మేలుకున్నారు

ఫిబ్రవరి నెలాఖరు అయినా ఇంకా చలిచలిగానే వుంది గాలి బాగా పొద్దెక్కితేగాని సూర్యోదయం కావడం లేదు

దుప్పటి ముసుగు తీసి కిటికీలో అలారం టైమ్‌పీస్ కేసి చూశాడు ప్రసాద్ ఆరూ యిరవై ఇంతేనా అనుకుని మళ్ళీ ముసుగు కప్పేసుకోబోయి పక్క మంచం మీద పడుకున్న కృష్ణ కేసి చూశాడు

కృష్ణ ఎప్పుడు నిద్రలేచాడో కళ్ళు తెరిచి నిశ్చలంగా గది పైకప్పుకేసి చూస్తున్నాడు మంచం మీద పడుకునే

ఎమిటోయ్ అంత దీర్ఘాలోచన? ఎంతసేపైంది నిద్రలేచి? అనడిగాడు ప్రసాద్

కృష్ణ తల తిప్పి చూసి తెలివొచ్చేసింది తెల్లవారు ఝామునే ఊరికే ఎదో ఆలోచిస్తూ పడుకున్నాను అన్నాడు

ఇవాళ ఆదివారం తొందరలేదు మరో గంట పడుకోవడానికి ప్రయత్నించు అని చెప్పి మళ్ళీ ముసుగులో దూరబోయాడు ప్రసాద్

ఊహు మరి నిద్ర రాదు బాగా తెలిపోయింది లే మొహం కడుక్కుని కాఫీ తాగొద్దాం అన్నాడు కృష్ణ తను లేస్తూ

ప్రసాద్ ఇబ్బందిగా చూశాడు గాని లేవక తప్పలేదు

ఎడిపించేస్తున్నావయ్యా! రాత్రి సెకెండ్ షో చూశామన్న కనికరమ్మైనా లేదేమోయ్ నీకు? ఇవాళ ఆదివారం హాయిగా లేటుగా లేవచ్చనేకదా రాత్రి సెకండ్ షో కెళ్ళేం? ఇవాళ కూడా రోజులాగే త్వరగా లేస్తే సండే పవిత్రత చెడిపోతుంది నాయనా సబ్బాత్ డే నాడు సృష్టికర్తే రెస్టు తీసుకుంటాడుకదా సణుగుతూ అన్నాడు

ప్రసాద్ ఉపన్యాసాన్ని వింటూనే పట్టించుకోకుండా బ్రష్‌మీద పేస్టు వేసుకుని బాత్‌రూమ్ వైపు వెళ్ళేడు కృష్ణ

ఎడిఎంచేస్తున్నావు కదయ్యా అని నిట్టూర్చి అనుసరించేడు ప్రసాద్

అప్పటికింకా పనిమనిషి రాకపోవడం వల్ల వాళ్ళే బట్టలు వేసుకుని దగ్గర్లోవున్న హొటల్ కెళ్ళి కాఫీ తాగేరు

ఎడయింది ఇప్పటినుంచి ఎం చేస్తాం? రోజంతా ఎలా గడుపుతాం? అసలు నీ ప్రోగ్రాం ఎమిటి? నీ ఉద్దేశ్యం ఎమిటసలు? కాఫీ కాగానే హొటల్‌లోనే నిలదీశాడు ప్రసాద్

రూమ్‌కు పోదాం తాపీగా అన్నాడు కృష్ణ

పోయి? ఎమీ చెప్పకుండా ఏడిఎంచేస్తున్నావు కదయ్యా! అన్నాడు ప్రసాద్

కృష్ణ నవ్వి ఊరుకున్నాడు ఇద్దరూ రూమ్‌కి నడిచారు దార్లో పేపరు కొనుక్కుని

చలి విరిగి ఎండెక్కుతూంది రోడ్డుపక్క టీ బడ్డీలు బిజీగా వున్నాయి రోడ్డుమీద జనసాంద్రత పెరుగుతూంది

తాళం తీసి రూమ్‌లో కొచ్చాక షర్టు విప్పి హేంగరుకి తగిలించి నువ్వు నా కో సాయం చెయ్యాలోయ్ అన్నాడు కృష్ణ మంచం మీద కూర్చుంటూ

పేపరు చూస్తున్న ప్రసాద్ తలెత్తి ఆశ్చర్యంగా

ఎమిటీ! అంత పార్మల్‌గా అడుగుతున్నావ్? అన్నాడు కృష్ణ జాగ్రత్త అయిన మనిషి తెలివైనవాడు అతనికి తను చేసే సాయం ఎమిటో తెలియలేదు ప్రసాద్‌కి

నా కో మాంచి ప్రేమలేఖ రాయాలోయ్ అన్నాడు కృష్ణ ఇంకేం చెప్పకుండా

నీకా? ప్రేమలేఖా? నేను రాయడమేమిటి? ఎవరైనా అందమైన అమ్మాయిచేత రాయించుకో అన్నాడు ప్రసాద్ చేతిలో పేపరు పక్కనపెట్టి

నా కంటే నా క్కాదోయ్ నేను ఓ అమ్మాయికి రాయాలి ప్రేమ లేఖంటే మామూలు ప్రేమలేఖకాదు నీకు చెప్తానుగా ఎవరాలు! నువ్వు నాకు డ్రాఫ్టింగ్‌లో సాయం చెయ్యాలి అన్నాడు కృష్ణ

ప్రసాద్ రెడీ అయిపోయాడు అదయ్యా! చక్కటి ఆదివారంపూటా అలాంటి హుషారైన పని చెప్పు ఇక చూడు నా పనితనం అన్నాడు ఉత్సాహంగా

తాపీగా అసలు విషయం అప్పుడు చెప్పేడు కృష్ణ

నిన్న పనేదో వుండి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆపీసు కెళ్ళేను కదా! అక్కడ ఆ అప్పలస్వామి వున్నాడు – క్లర్కు – నీకు తెలుసు అతనితో మాట్లాడుతూ అతని టేబుల్‌మీదున్న కాగితాల కేసి చూస్తున్నాను కేజువల్‌గా అవి ఎవరివో ఎగ్జామినేషన్ అప్లికేషన్సు వాటితో పాటో లు కూడా పెడతారు కదా! వాటిలో పైనున్న అప్లికేషన్‌మీద ఒక పాటో వుంది ఎందుకో ఆ ముఖం వాలా ఆకర్షణీయంగా వున్నట్టనిపించింది అంతసేపూ అతనితో మాట్లాడుతూనే వున్నాను గాని ఏమిటో మనసంతా ఆ పాటో మీదె వుంది వచ్చేటప్పుడు ఆ అప్లికేషన్‌మీద వున్న ఎడ్రసు తీసుకుని వచ్చాను కొంచెం ఉత్సాహంగాను కొంత మొహమాటంగానూ చెప్పేడు

ప్రసాద్ ఆశ్చర్యంగా విన్నాడు నీ మనసుని అంతగా దోచుకుందంటే నిజంగా అందమైనదే అయివుండాలి ఎడ్రసు కూడా వుందికదా మరెందుకు కానియ్ తయారుచెయ్యి బాణసంచా! అన్నాడు ఉత్సాహపరుస్తూ



రచయిత పరిచయం

ఆంధ్ర సచిత్ర వార పత్రికకి సుపరిచితులైన నవలా రచయిత శ్రీ కె. గోదావరిశర్మ 1954 ఆగస్టు 18న శ్రీకాకుళం జిల్లా చాపర గ్రామంలో జన్మించారు. శ్రీకాకుళంలో హైస్కూలు, కాలేజీ చదువు పూర్తి చేసిన శ్రీ శర్మ ఆంధ్ర విశ్వ విద్యాలయంనుంచి ఎం. ఎ. పి హెచ్‌డి. పట్టం పొందారు. ప్రస్తుతం కాకినాడలోని ఆంధ్ర విశ్వ విద్యాలయం పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రంలో ఇంగ్లీషు లెక్చరరుగా వుంటున్నారు. వీరివి అనేక కవితలు, వ్యాసాలు, దాదాపు 60 కథలు వివిధ తెలుగు పత్రికలలో వెలుగు చూశాయి. అనువాద-ప్రక్రియలో యిప్పుడు ప్రత్యేక కృషి సల్పుతున్న శ్రీ శర్మ కవితలు అనేకం వ్రాశారు. "గోదావరి గలగలలు" అనే కవితా సంపుటం కూడా వెలువడ్డది.

కృష్ణ తటపటాయించాడు. "రాసెయ్యొచ్చునుకో! కాని, ఎలా రాస్తే బాగుంటుందా అని...."

"అదేమిటోయ్! నీ కీ విద్య కొత్తకాదు కదా! అనుభవం లేని వాడిలా మాట్లాడుతున్నావేమిటి?" అన్నాడు ప్రసాద్ ఇంకా ఆశ్చర్యంగా.

కృష్ణ కొంచెం సిగ్గుపడ్డాడు నిజమే ఇంతకుముందు ఇద్దరూ కలిసి పత్రికల్లో పెన్ పాల్స్ కాలమ్స్‌లోని మంచి పేరూ వయసు గల అమ్మాయిల్ని ఎంచుకుని విడివిడిగాను జమిలిగానూ కూడా నవరసభరితంగా ఉత్తరాలు రాసేరు కృష్ణ అంతో ఇంతో చిన్నసైజు కవి బావుకుడు కావడంవల్ల అందమైన పత్రలేఖనానికి ఈ ఉత్తరాలు అవకాశమిచ్చేవి అయితే అన్నీ సరదగా ప్రెండ్లీగా మాత్రమే వాటిలో దేనికీ జవాబు మాత్రం రాలేదు

ఇది పూర్వం లాంటి ఉత్తరం కాదోయ్ కొంత డిపరెంట్‌గా రాద్దామని అన్నాడు నానుస్తూ

అంటే?

అదే అదీకాక ఇంతకుముందు మనం లెటర్స్ రాసనపద్ధతి మనకి బాగా నచ్చినా అదంత సవ్యమైనది కాదేమో! మనం పద్ధతి మారిస్తే తప్ప జవాబులు రావు అన్నాడు కృష్ణ

ప్రసాద్ ఆ మాటకి అంగీకరించాడు కాని ఇదికాక ఇంకేదో కారణం వున్నట్టుంది అన్నాడు ఉత్సుకత కనబరుస్తూ

కృష్ణ కొంత సీరియస్‌గా చెప్పేడు అవును ఈ లెటర్ కేవలం సరదాకి కాక కొంత సీరియస్‌గా రాద్దామనుకుంటున్నాను

ప్రసాద్ కొంత గ్రహించాడు పెన్ ఫ్రెండ్‌గానే కాక ఇంకా ప్రమోషన్ను పొందే అర్హతలు వున్నాయన్నమాట ఆ అమ్మాయికి అన్నాడు

అదింకా తెలీదు ఏదీ పాటో? ఎడ్రసు తప్ప ఇంకేం తెలుసు మనకి అన్నాడు కృష్ణ సాలోచనగా

ఇప్పటి కంతే అనుకో కాని ఆ ఫేస్‌లో ప్రామిస్ కనిపిస్తూందన్నమాట! లేకపోతే నువ్వు ఆ డైరెక్షన్‌లో ఆలోచించవుకదా! అన్నాడు ప్రసాద్

కృష్ణ అవునన్నట్టు తల వూపేడు

ఊఁ! ఇంతకీ సదరు సుందరి పే రేమిటి? ఊరేమిటి? రూపవయోలావణ్య యౌవన గాంభీర్యాదు లెట్టివి? డీటెయిల్స్ చెప్పవయ్యా ఏడిపించేస్తున్నావు కానీ అన్నాడు ప్రసాద్

కృష్ణ నవ్వేడు చిన్న పాస్‌పోర్ట్ సైజు పాటో లో

పురుగు మందులు చల్లిన ఆహార పదార్థాలు పురుగులు కూడా తినవు

యన్.సి.యల్. ఇండస్ట్రీస్ లిమిటెడ్

ఇవన్నీ ఎలా తెలుస్తాయ్? అన్నాడు

ఔన్నే అయితే యూనివర్సిటీ వాళ్ళకి ఓ సలహా ఇద్దాం ఇకనుంచి పరీక్షలకి దరఖాస్తు పెట్టేవాళ్ళు సినిమా ఛాన్సుకోసం పంపించినట్టు వివిద స్టైజుల్లో పోజల్లో ఫొటోలు పంపించాలని రూలు పెట్టమందాం ఫేస్ ఈజ్ ది ఇండెక్స్ ఆఫ్ ది మైండ్ కదా! మొహం చూసి తెలివితేటలు గ్రహించేసి మార్కులు వేసెయ్యొచ్చు పేపర్లు దిద్దడం అదీ ఆ పితలాటకం అంతా పెట్టుకో నక్కర్లేదు యూనివర్సిటీ వాళ్ళకి పని తగ్గుతుంది కనక ఈ సలహాకి వెంటనే అంగీకరిస్తారేమో! అన్నాడు ప్రసాద్

కష్టం నువ్వు రిజిస్ట్రారు వైనప్పుడు అలాంటి సంస్కరణలన్నీ తీసుకొద్దువుగాని అన్నాడు కృష్ణ

"ఏదో నీ నోటి వాక్యాన అలాగే జరగనీ" అన్నాడు ప్రసాద్ వినయం అభినయిస్తూ.

"మరి కూచుందామా పనిమీద? అనడిగేడు కృష్ణ

మహా తొందరగా వున్నట్టుందే కానీ – పట్టు అన్నాడు ప్రసాద్

కాని ఉత్తరం జాగ్రత్తగా రాయాలి మనం సింపుల్‌గా వుండాలి క్లుప్తంగా వుండాలి కేజువల్‌గా వుండాలి ఆకర్షణీయంగా వెంటనే జవాబు తెప్పించేదిగా వుండాలి మన ఇమేజ్ బాగా కనపడాలి కోరికలన్నీ వెల్లడించాడు కృష్ణ

ఏడిపించేస్తున్నావుకదయ్యా! పూర్వం హిరణ్యాక్షుడని ఒక డుండేవాడట వాడి బాబులా వున్నావు నువ్వు! ఇంత పకడ్‌బందీగా వుండాలంటే కరుసవుద్ది మరి అన్నాడు ప్రసాద్

నీ ఫీజు నేను చెల్లించుకుంటాను లేవోయ్! అని హామీ ఇచ్చాడు కృష్ణ

ఇద్దరూ సుమారు రెండున్నర గంటలపాటు శమించి అనేక చిత్తుప్రతుల తర్వాత సాఫు ప్రతి తయారు చేశారు

హమ్మయ్య! ఆదివారం అని కనికరం అయినా లేకుండా ఏడిపించేశావు కదయ్యా! అన్నాడు ప్రసాద్ లేచి ఒళ్ళు విరుచుకుంటూ

కృష్ణ పావుతావు తెల్లకాగితం మీద ఆ ఉత్తరానికి మరో ఫెయిర్‌కాపీ రాస్తూవుం డిపోయాడు మరేమి మాట్లాడకుండా

1

సాయం సమయం దానికి సాయం సన్నగా సన్నజాజి పూ రేకుల్లా కురిసే వానజల్లు పందిరి మీదే విచ్చుకుంటున్న పూల పరిమళం శైలజకి ఇలాంటి వాతావరణం ఎంతో ఇష్టం ఏ వేవో ఆలోచనల్లో తడుస్తూ చినుకుల్లో నడుస్తూవుంటే ఇల్లిప్పటికీ రాకూడదని వుంటుంది రోడ్డే గమ్యం అయితే ఎంత హాయి!

మరీ పల్లెటూరయితే ఈ సమయాన్ని గోధూళి వేళ అంటారు మహా పట్నమైతే ఈ సరికి రోడ్లన్నీ గృహాభిముఖంగా ఒరిగిపోతూ వుంటాయి – అనవచ్చు అటు పల్లెటూరూ ఇటు పెద్ద పట్నమూ కాని ఈ ఊళ్ళో ఈవేళని ఏమనాలో! ఈ సమయం ఇక్కడ కూడా కొన్ని అందాలని సంతరించుకోక పోలేదు క్రమంగా వెలిసిపోతున్న నులివెచ్చని నీ రెండ పలచగా తార్రోడ్డుమీద పరుచుకుంటూ వుండగా లేడిని తరిమే వేటగాడిలా వెయ్యి బాణాలతో గాలిని తరుముతూంది వాన ఆ గాలి వాన వల్లో పడక తప్పించుకు తిరుగుతుంది గాలి తప్పించుకున్నా ఊతు మాత్రం వలలో చిక్కుకుంటుంది మేడలూ ఇళ్ళూ కాలు కదపలేక ఊరుకున్నా చెట్లు మాత్రం పక్షుల్లా తలలు విదిల్చి గింజుకుంటాయి. ఎప్పటికోగాని ఎడతెగదీ గాలి, వానల దాగుడు మూతలాట

శైలజకి ఉత్సాహంగా వుంది గబగబ అడుగులు వేస్తూంది అప్పుడప్పుడు తల పైకెత్తి ఆకాశంకేసి ఆనందంగా చూస్తూ తలంతా దాదాపు తడిసిపోయింది చల్లటి నీటి చినుకులు ముఖంమీద నుంచి మెడమీద నుంచి జారుతూవుంటే చక్కిలిగింతలు పెట్టినట్టు ఏదో అనుభూతి తడిసిన చీర కుచ్చెళ్ళు కాస్త ఎత్తి పట్టుకుని మరో చేత్తో పుస్తకాలు తడిసిపోకుండా గుండెలకు హత్తుకుని స్లిప్పర్స్ తపతప చప్పుడు చేస్తూంటే అలా ఎంతదూరమైనా నడవొచ్చు

అప్పుడే మార్కెట్‌లోకి వచ్చేసింది వాచీ చూసుకుంది శైలజ కాలేజీ దగ్గర బయలుదేరి అయిదు నిముషాలైనా కాలేదు అంటే తను దాదాపు పరుగులాంటి నడకతో నడుస్తూందన్నమాట సిగ్గుపడి చుట్టూ చూసింది నయమే తనని ఎవరూ గమనించడంలేదు ఒక్కర్తీ నడుస్తున్నప్పుడు ఆలోచనల తీవ్రతలో తన్మయత్వంలో చాలా తొందరగా నడుస్తుంది తను స్నేహితురాళ్ళు చాలాసార్లు వెక్కిరించారు కూడా

నీ రెండ నిముషాలమీద నలుపు రంగుకి తిరిగిపోయింది పడమట మబ్బులవతల సూర్యాస్తమయమే అయిందో మబ్బులు మరీ చిక్కబడి వెలుగుని అటకాయిస్తున్నాయో గాని సాయంకాలం రాత్రిగా మారి పోవడానికి తొందరపడుతూంది చినుకులు తగ్గేయికాని తెరలు తెరలుగా అప్పుడప్పుడు పడుతూనే వున్నాయి రోడ్డుపక్కనే వెదురు చాపలమీద గుట్టలుపోసి అమ్ముతున్న ఆపిల్ పళ్ళు, బత్తాయి పళ్ళు వానలో కడుక్కుపోయి స్వచ్ఛంగా మెరుస్తున్నాయి పళ్ళ పిరమిడ్ల వెనక తాటాకు గొడుగుల్లో అమ్మకందార్లు వెచ్చగా చుట్టలు తాగుతూ కూర్చున్నారు పెద్ద దుకాణాల్లో గ్యాస్‌లైట్లు వెలిగిస్తున్నారు ఊళ్ళో అంతా కరంటు పోయినట్టుంది

మరీ చీకటి పడకుండా ఇంటికి వెళిపోతే ఆలస్యమైనందుకు సంజాయిషీలు ఇచ్చుకో నక్కర్లేదు 'సరి అయిన కారణమే ఉన్నా, అవన్నీ చెప్పడం కొంచెం ఆలస్యంగా రావడమే దోషంలా తల్లి అడగడం– అంతా చికాకుగా ఉంటుంది దానికన్న వానలో నడిచే సరదా చంపుకుని అయినా త్వరగా ఇల్లు చేరుకోవడమే నయం

కాలేజీ అయిపోయాక రోజూ వెంటనే

బిడ్డమీద తీపితో.....



మృత్యువు ఒడిలోకి వెళ్ళనీకుండా చేసిన తన పాప తన జీవితం అంటోంది ప్రముఖ నటి నీనాగుప్తా.

ఇటీవల మైసూరు స్టూడియోలో 'టిప్పు సుల్తాన్' టి. వి. సీరియల్ చిత్రీకరణ సందర్భంగా జరిగిన ఘోర అగ్ని ప్రమాదం నుంచి బ్రతికి బయట పడటానికి కారణం తన పాపేనంటోంది ఆమె.

ఆ ప్రమాదం జరిగే కొద్ది నిముషాల ముందే 'నీనా' సెట్ వదలి అస్వస్థతగా వున్న తన పాపను చూసేందుకు బయటకు వెళ్ళిందట. అలా వెళ్ళిందో లేదో ఆ సెట్ దగ్ధం కావటం అక్కడి వారు కాలిన శరీరాలతో హాహాకారాలు చేసుకుంటూ బయటకు పరుగు తీయటం జరిగిపోయిందట. 'తాను బయటకు రాకపోతే తనూ వాళ్ళతో పాటే మాడి మసైపోయుండేదాన్ని. అప్పుడు మా పాప తల్లిలేనిబిడ్డ అయ్యేది. తన కోసమే కాబోలు పాప నన్ను సజీవురాలిగా వుంచిందంటోంది' ఆ షాక్ నుంచి తేరుకున్న నీనాగుప్తా.

ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?

ఇంటికొచ్చేసేది శైలజ ఆ రోజు స్నేహితురాళ్ళతో మర్నాటి డిబేట్ విషయాలు మాట్లాడుతూ కొంతసేపు ఉండిపోవాల్సి వచ్చింది ఎంత త్వరగా బయటపడదామన్నా వాదనలో దిగాళ. అందులోనూ తనకిష్టమైన స్త్రీ స్వేచ్ఛా సమస్య అయినప్పుడు అలా అలా నిముషాలు దొర్లిపోయాయి 'వానలో ఏం వెళ్తాం? కొంచెం తగ్గనీ అని స్నేహితురాళ్ళు అంటున్నా వినిపించుకోకుండా బయలుదేరి వచ్చేసింది

తనకి కొన్ని ప్రత్యేకతలున్న సంగతి శైలజకి తెలుసు అయితే అవి ఆమె తెచ్చి పెట్టుకున్నవి కావు ఆమెలో అలాంటి భావాలు, అలవాట్లు ఏర్పడ్డాయని ఆమెకే తెలియదు కాని వాటిని గుర్తించిన తరవాత వాటిని వదిలించుకోవడానికి ఏమాత్రమూ ప్రయత్నించలేదు

తనకి తెలుసు తనకి స్నేహితురాళ్ళ నుండి టీచర్ల నుండి వచ్చే గౌరవమూ, ఆదరమూ ఇంకే అమ్మాయికి , రావడం లేదు కారణం తెలివితేట లేకాదు తన ప్రవర్తన తన ప్రత్యేకతలు తను చాలా తెలివైనదంటారు అందరూ! ఏమో మరి! శైలజ చిరునవ్వు నవ్వుకుంది తనలో తనే

ఈ తెలివితేటలు ఈ అందం ఈ భావాలు- ఇవన్నీ తన భవిష్యత్తులో ఏమైనా ఉపకరిస్తాయా తనకి? తనపెళ్ళి విషయంలో?

పెళ్ళి! ఎవరితో జరుగుతుందో తన పెళ్ళి? ఎవరో? ఎక్కడో ఉండే ఉంటాడు

నవ్వు వచ్చింది శైలజకి ఎక్కడా లేకపోతే ఆ క్షణాన హఠాత్తుగా ఆకాశం నుంచి ఊడిపడతాడా ఏమిటి? గొలుసు లాకెట్ మునిపళ్ళ మధ్య కొరుకుతూ నవ్వు అవుకుంది ఎవరైనా చూస్తే బాగుండదని ఛీ ఛీ రోడ్డు మీద ఏమిటి తనకీ పరధ్యానం? ఎవరినైనా గుద్దేస్తే? ఏమమ్మా ఏమిటంత పరధ్యానం అనడిగితే పెళ్ళి గురించి పగటి కలలు కంటున్నానండీ అని చెపుతుందా? సిగ్గు ముంచుకొచ్చింది శైలజకి ఒక్కసారి తల విదిలించి ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ తమ ఇల్లున్న సందులోకి తిరిగింది

ఆ సందు తిరగ్గానే ఎందుకో ఎక్కడ లేని నిరుత్సాహమూ ఆవహిస్తుంది ఇంకో రెండు నిముషాలలో ఇల్లు వచ్చేస్తుంది తమ ఇంటి వాతావరణం ఏమంత నచ్చదు శైలజకి అమ్మ నాన్న తను అంతే నాలుగేళ్ళ క్రిందటి వరకు అన్నయ్య ఉండేవాడు ఆ తరవాత యూనివర్సిటీకి వెళ్ళిపోయేడు ఎమ్మెస్సీ చదవడానికి అదయ్యాక హైదరాబాదులో ఉద్యోగం వచ్చి వెళ్ళిపోయాడు

అన్నయ్య ఉన్నప్పుడు ఎంత బాగుండేది! ఒక్క క్షణం తనని వదిలి ఉండేవాడు కాదు! శైలజకి కళ్ళంట నీళ్ళు తిరిగాయి ఆ రోజుల్ని తలుచుకుంటే మనసంతా అదోలా అయిపోతుంది అన్నయ్యకి తనంటే ఎంత ఇష్టం! వాడిని చూసి అప్పుడే నాలుగు నెలలవుతూంది ఎలా ఉన్నాడో! ఈ నెలలో వస్తానని రాశాడు ఎప్పుడో మరి!

గేటు తీసుకుని లోపలికి వెళ్ళేసరికి తండ్రి వరండాలోనే కూర్చుని ఏదో చదువుకుంటున్నాడు తలెత్తి తడిసి వచ్చిన కూతురి వైపు ఒక్క క్షణం చూసి ఓసారి వీది చీకట్లో వెలిసిపోయిన వానకేసి చూసి మళ్ళీ పుస్తకంలో మునిగిపోయాడు శైలజ లోపలికి వెళ్ళి పుస్తకాలు టేబుల్ మీద విసిరేసి దీర్ఘంగా నిట్టూర్చింది పైట కొంగుతో ముఖం తల తుడుచుకుంటూ వంటింటి గుమ్మం దగ్గరకి వెళ్ళి నిలుచుంది, తనొచ్చానని తల్లికి తెలియజెయ్యడానికి

వచ్చావా తల్లీ! వానా చీకటీ ఎలా వస్తావా అని అనుకుంటున్నాను అదేమిటే మళ్ళీ తడిసి వచ్చావా? రిక్షాలో రమ్మంటే మాట వినవు కదా! అంది కూతుర్ని మందలిస్తూ సర్లే వెళ్ళి బట్టలు మార్చుకొని మొహం కడుక్కో కాఫీ తాగుదువు గాని అంది

శైలజ ఏమీ మాట్లాడలేదు రేడియో గదిలోకొచ్చి కూచుంది ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది చల్లగా చీకటిగా ఉంది ఎప్పుడూ ఇలాగే ఉంటుంది

దూలపు కొక్కెం నుండి కిందికి దిగిన ఇనప గజానికి హరికేన్ లాంతరు వేళ్ళాడుతూంది అదీ నీరసంగానే వెలుగుతూంది సందు వైపు కిటికీ ఓ రెక్క తీసి రేడియో ఆన్ చేసింది శైలజ శ్రీలంక స్టేషన్ నుండి తమిళ పాటలు కట్టేసింది కిటికీ లోంచి చల్లటి గాలి వస్తూంది

తల్లి స్టీలు గ్లాసుతో కాపీ తెచ్చి ఇచ్చింది బట్టలు మార్చుకోలేదేమే అనడిగి జవాబు రాక ఏదో గొణుక్కుంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది శైలజ మెల్లగా గ్లాసు చేతిలోకి తీసుకుని టేబుల్‌కి ఆనుకుని కూచుని కాఫీ తాగడం ప్రారంభించింది దూరంగా ఎక్కడో మైక్‌లో వెలిగించవే చిన్ని వలపు దీపం ఘంటసాల ప్రైవేట్ రికార్డు వినిపిస్తూంది పరద్యానంగా ఎడమ చేతి వేళ్ళతో టేబుల్ మీద లయ వేస్తూంది శైలజ

పాట అయిపోయింది కాపీ అయిపోయింది ఇంక బోర్ రేపు ఉదయం మళ్ళీ కాలేజీకి వెళ్ళే దాకా బోర్ కరెంట్ లేకపోవడం వల్ల ఏమీ చదవాలనీ అనిపించడం లేదు మనసంతా హఠాత్తుగా ఏదో దిగులూ శూన్యమూ ఆవరించుకున్నాయి ఏదో అసంతృప్తి ఉత్సాహం కొత్తదనం అడ్వెంచర్ జీవితంలో అడుగడుగునా ఆశించే తనకి రోజూ దాదాపు ఒకేలా గడవడం వల్ల అప్పుడప్పుడు ఇలాంటి నిరాశ అసంతృప్తి కలుగుతూ ఉంటాయి ఓ పెసిమిస్టిక్ వీచి వీచి మనసంతా బరువెక్కించేస్తుంది కాని ఇదంతా కొద్ది సేపే మళ్ళీ ఏ చిన్న సంఘటన జరిగినా ఉత్సాహం ఉరకలు వేస్తుంది చిరు గాలికే కంపించే చివురుటాకులా మనసు కంపిస్తుంది అప్పుడప్పుడు వచ్చే ఆ కొద్ది నిరాశామయ క్షణాలూ మాత్రం చాలా బరువుగా సాగుతాయి శూన్యంగా దీపంకేసి చూస్తూ చాలాసేపు కూర్చుండిపోయింది శైలజ

(ఇంకా ఉంది)



విద్యార్థులలో అశాంతి ఎందుకు?

ప్రిన్సిపాల్స్ అంటున్న మాటలు

నిజానికి విద్యార్థులు అమాయకులు ఆందోళనకు పూనుకొనే ముందు విద్యార్థులకు వారి సమస్యలేమిటో పూర్తిగా తెలియవు ఆందోళనకు ఇష్టపడని విద్యార్థులే ఎక్కువ అయితే విద్యార్థులది తెలిసీ తెలియని మనస్తత్వం అంటే నలుగురితో నారాయణ అనుకుంటారు

ఒకసారి ఆందోళన లేదా సమ్మె ప్రారంభమయితే చాలు - రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు తమ స్వార్థం కోసం విద్యార్థుల్ని ఆటబొమ్మలుగా చేసి ఆడిస్తారు రాజకీయ పార్టీలకు అనుగుణంగా ఉండటంవల్ల రాజకీయ నాయకుల జోక్యం పరోక్షంగానూ- కొన్ని చోట్ల ప్రత్యక్షంగానూ తప్పనిసరి అవుతుంది అందువల్ల అశాంతికి ప్రోత్సాహం లభిస్తోంది ఉపాధ్యాయుల్లో కూడా కొంత మంది స్వార్థమైన సంకుచితమైన బుద్ధితో విద్యార్థుల్ని రెచ్చగొడుతూ ఉంటారు రాజకీయ నాయకుల, ఉపాధ్యాయుల స్వార్థబుద్ధి వలన



శ్రీ ఎమ్ యస్ ఎన్ మూర్తి
ప్రిన్సిపాల్
కోనసీమ భానోజీ రామర్స్ కాలేజీ, అమలాపురం

విద్యార్థులలో ఆలోచన తగ్గి ఆవేశం పెరుగుతుంది యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోతారు తత్ఫలితమే విద్యార్థి లోకంలో అశాంతి! అసలు కులతత్వమే ఈ విద్యా రంగంలోని అశాంతికి ప్రాతిపదిక అనవచ్చు ఈ కులతత్వాన్ని విద్యార్థుల అమాయకమైన మనసులలోకి ప్రవేశ పెట్టేవారు కూడా రాజకీయ నాయకులూ, ఉపాధ్యాయులే అని చెప్పాలి విద్యాశాఖ, విశ్వవిద్యాలయాల్లో వుండే కొంత మంది సిలబస్ నిర్మాణంలో చూపిస్తున్న అశ్రద్ధ, నిర్లక్ష్యధోరణులు కూడా విద్యార్థులలో అశాంతికి కొంత దోహదం చేస్తున్నాయని చెప్పవచ్చు

గడుసులోకం —బాబు



మన శాస్త్రవేత్తలు

మొక్కల "నాడి" తెలిసిన జగదీశ్ చంద్రబోస్!



మొక్కలకు కూడా జంతువుల మాదిరి మనుషుల మాదిరి ప్రాణం ఉంటుందని – వేడికి చలికి కాంతికి శబ్దానికి గాయానికి ఈ మొక్కలు స్పందిస్తాయని – ఈ లోకానికి శాస్త్రపరంగా తొలిసారిగా వెల్లడి చేసినవాడు సర్ జగదీశ్ చంద్రబోస్ ఈయన వాస్తవానికి బౌతిక రసాయనిక శాస్త్రాలను వదువుకున్నవాడు. అయినప్పటికీ వృక్షశాస్త్రంలో మైలురాయి లాంటి పరిశోధనను ఆవిష్కరింపజేసాడు ఒకరకంగా ప్లాంట్ ఫిజియాలజీ కి శ్రీకారం చుట్టాడు

జగదీశ్ చంద్రబోస్ 1858 నవంబర్ 30వ తేదీన ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో వున్న మైమెన్‌సింగ్‌లో జన్మించాడు విజ్ఞాన శాస్త్ర విషయాలనే కాదు – చిన్ననాటి నుంచీ రామాయణ బారత బాగవతాలంటె కూడా ఎంతో ఆసక్తిని కనబరచేవాడు కర్ణుడు అంటే ఈయనకు ఎంతో ఇష్టం

కలకత్తాలోని గ్లవియర్ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేసిన బోస్ 1884లో కేంబ్రిడ్జి నుండి పట్టా పుచ్చుకున్నాడు కలకత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో లెక్చరర్‌గా జీవితం ప్రారంబించాడు ఆ రోజుల్లో ఒకే చదువు చదువుకున్నప్పటికీ యూరోపియన్‌లకే మర్యాద ఎక్కువగా వుండేది జగదీశ్ చంద్రబోస్‌కు యూరోపియన్ లెక్చరర్‌కు ఇచ్చే జీతంలో 66 6 శాతం మాత్రమే జీతంగా ఇస్తామని కళాశాల నిర్వాహకులు అంటే ఆయన ఒప్పుకోలేదు అసలు జీతమే తీసుకోకుండా మూడు సంవత్సరాల పాటు బోదించి యూరోపియన్ లెక్చరర్‌లకు తాను ఏవిదంగానూ తీసిపోనని నిరూపించి నిర్వాహకుల చేత శబాష్ అనిపించుకున్నాడు మొత్తం జీతాన్ని కళాశాలలో చేరినప్పటినుంచీ పొందగలిగాడు ఆయన ఆత్మగౌరవం అట్టిది

ఈయన రూపొందించిన క్రెస్కోగ్రాఫ్‌కు ప్రపంచం నలుమూలల నుంచీ ప్రశంసలు వచ్చాయి మొక్కలు ప్రదర్శించే వివిధరకాల జీవన ధర్మాలను కూలంకషంగా పరిశోదన చేయడంలో ఈ క్రెస్కోగ్రాఫ్ పరికరం బోస్‌కు ఎంతగానో ఉపయోగపడింది మొక్కల మీద ఎరువులు కాంతికిరణాలు వైర్‌లెస్ కిరణాలు విషపదార్థాలు – ఇలాంటివాటి ప్రబావం ఏవిదంగా వుంటుందో ఈయన వివరించిన తీరు ఎంతోమందిని మంత్రముగ్ధుల్ని చేసింది మే 10 1901న రాయల్ సొసైటీ ఆఫ్ లండన్‌లో మొక్కలు బ్రోమైడ్ విష ప్రబావం వల్ల ఏవిదంగా చనిపోతాయో ఈయన ప్రయోగ పూర్వకంగా నిరూపించాడు ఒక ఎలుక ఏవిదంగా అయితే విషప్రబావం వల్ల కొట్టుకుంటూ చనిపోతుందో అదేవిదంగా మొక్క కూడా కొట్టుకుంటూ ప్రాణాలు విడుస్తుందని ఈయన రుజువు చేసాడు

ఈయన వెలువరించిన ది లివింగ్ అండ్ నాన్–లివింగ్ (1902) ది నెర్వస్ మెకానిజమ్ ఆఫ్ ప్లాంట్స్ (1926) పుస్తకాలు ప్రపంచ ప్రసిద్ధి పొందుతాయి ఈయన పరిశోదనలు మొక్కలకే పరిమితం కాలేదు రేడియో తరంగాల మీద ఈయన వెలువరించిన అంశాలు ఎన్నో వున్నాయి వీటిని గుర్తించడానికి వీలుపడే కొహెరర్ అనే పరికరాన్ని బోస్ స్వయంగా రూపొందించడం విశేషం దీని గురించి ఇప్పటికీ ఎంతో మంది మెచ్చుకోలుగా చెబుతూ వుంటారు

1920లో ఈయనను పెలో ఆఫ్ రాయల్ సొసైటీగా ఎన్నుకున్నారు కలకత్తాలో ఈయన చనిపోబోయే ముందు బోస్ ఇన్‌స్టిట్యూట్‌ను వ్యవస్థాపించాడు నవంబర్ 23 1937 నాటి నుంచి ఈయన బౌతికంగా కనుమరుగైపోయినా ఈయన కొనసాగించిన పరిశోదనలు మాత్రం అనంతంగా ఎదుగుతూ ఎంతోమందికి స్ఫూర్తిని కలిగిస్తూనే వుంటాయి


– డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు



"దీప్తి నావల్ 'చక్కర్లు'?"

భార్యాభర్తల మధ్య దూరం వుంటే ఎప్పుడెప్పుడు కలుసుకుందామా అన్న ఆరాటాన్ని ఎవరి విషయంలోనైనా ఎక్కువ చేస్తుందేమో కాని దీప్తి నావల్ అమె భర్త ప్రకాష్‌ఝా విషయంలో కాదట.

ప్రకాష్‌ఝా ఢిల్లీలోను, దీప్తి నావల్ బొంబాయిలోను వుంటారు. ఇంతకంటే మంచి ఛాన్సు రాదని కాభోలు నానాపతేకర్‌తో చక్కర్లు ప్రారంభించిందట దీప్తి. అతను పెళ్ళి అయిన వ్యక్తి కాబట్టి యిదేమంత తీవ్రంగా తీసుకొనవలసిన విషయమేం కాదు గాని ఇద్దరి కాపురాలు కొల్లేరు కాకుండా వుండాలి కదా అంటున్నారు సినీ సి. ఐ. డి. లు. ఈ విషయమే దీప్తి నడిగి తెలుసుకుందామంటే పెదవి విప్పటం లేదట. ఈ వ్యవహారం యిలా వుంటే పెళ్ళి కాని తల్లి నీనాగుప్తా వెంబడి సతీష్‌కౌశిక్ ఎస్కార్ట్‌గా వుంటున్నాడట. వీరిద్దరి గురించీ 'కథలు' వినబడుతున్నాయి.



లిటిల్ స్టార్

నెల్లుట్ల రమాదేవి

"మీకు పుత్తరం వచ్చింది మేష్టారూ' అన్న పోస్టుమాన్ పిలుపుతో దొండ తీగెకు పందిరి సరిజేస్తున్న రామారావు పరుగు పరుగున నీళ్ళ తొట్టి దగ్గరికి వెళ్ళి చేతులు కడుక్కుని వచ్చి అతని చేతిలోంచి పుత్తరాన్ని అందుకున్నాడు

రెండు నిమిషాల్లో గబగబా పుత్తరాన్ని చదివేసిన రామారావు ముఖంలో సంతోషానికి అంతులేదు "జానకీ! జానకీ!" అంటూ తన ఆనందాన్నంతా ఆ పిలుపులో వ్యక్తం చేస్తూ వంటింట్లోకి వెళ్ళాడు

ఆ పూట వంట కోసం వంకాయలు తరుగుతున్న జానకి పొంగిపోతున్న భర్త ముఖం చూసి "ఏమిటండీ! అమ్మాయి దగ్గర్నుంచి పుత్తరం వచ్చిందా?" అంది ముసిముసిగా నవ్వుతూ

"అమ్మ దొంగా' కోస్సేపు ఏడిపిద్దామని నేననుకుంటే కనిపెట్టేశావే' అన్నాడు రామారావు

ఇంతకీ ఏం విశేషాలు రాసిందో చెప్పరాదూ అలా వూరించక పోతే! అంది జానకి

స్వాతి పదహారో తారీఖున వస్తోందోయ్! రవి కూడా వస్తున్నాడు, అతనికి ఢిల్లీలో ఎనిమిది నెలల పాటు ట్రైనింగుందట అమ్మాయిని ఇక్కడ దించేసి వెళ్తాడట స్వాతి పురుడు పోసుకునే వరకూ ఇక్కడే వుంటుంది"

అయ్యయ్యో! అప్పట్నుంచీ చెప్పరేమిటండీ!అమ్మాయి నీళ్ళోసుకుందా? పాపం! వేవిళ్ళతో ఎంత బాధ పడ్తోందో ఏమిటో ?కన్నతల్లిని . నేనేమో ఇంత దూరాన ఉన్నానాయె! ఏం తింటోందో ఏమో ! ఏదీ ఆ పుత్తరం ఇలా ఇవ్వండి! గబగబా అంది జానకి

"అమ్మమ్మ నవబోతున్నానని కంగారు ఎక్కువయ్యిందా? అమ్మాయి వచ్చి ఇక మన దగ్గరే వుంటుందిగా! ఏం కావాలో అడిగి మరీ చేసి పెట్టు సరేనా?" లాలనగా అన్నాడు రామారావు

ఏమిటో నండీ! ఒక్కగానొక్క పిల్ల ఎప్పుడయినా వెళ్ళి చూసొద్దామన్నా అది వుండేది బొంబాయి మహానగరమాయె కబురు తెలవాలన్నా కనీసం వారం రోజులు పడ్తుంది దగ్గరి సంబంధాలు చేయాలని పెద్దవాళ్ళు ఊరికే అన్నారా? కనీసం మన పిల్లల్ని మనం కళ్ళెదురుగా చూసుకోవడానికయినా వీలుంటుంది

"ఇక చాల్లే నీ ఛాదస్తం ఉద్యోగ రీత్యా అక్కడ వుండాల్సి వచ్చింది గానీ రవి మనకేమైనా కొత్తవాడా? వాళ్ళు దూరంగా వున్నా సంతోషంగా వున్నారనే తృప్తి చాలు గాద్గదికంగా అన్నాడు రామారావు

జానకి పమిట కొంగుతో కళ్ళు తుడుచుకుంది

"సర్లే! తర్వాత మాటాడుదాం ట్యూషన్‌కు పిల్లలు వచ్చినట్లున్నారు అంటూ బయటకి వెళ్ళాడు రామారావు

పిల్లలంటే ఎంతో ఇష్టపడే రామారావు జానకి దంపతులకి స్వాతి ఒక్కతే సంతానం అతి గారాబంగా కాకపోయినా స్వాతిని ముద్దుగానే పెంచారు రామారావు. స్కూల్ మేష్టరుగా పల్లెటూళ్ళే తిరిగినా స్వాతి చదువుకు ఏ మాత్రం ఆటంకం కలుగ నీయలేదు చివరకు రిటైరయ్యే ముందు ఇప్పుడుంటున్న వూళ్ళో స్థిరపడినా మరికొందరు అమ్మాయిలతో కలిసి జట్కాలో రోజూ దగ్గరున్న సిటీలో కాలేజీకి వెళ్ళే ఏర్పాటు చేసి డిగ్రీ దాకా చదివించాడు ఎందరో విద్యార్థులకు రామారావు ఆదర్శ ఉపాధ్యాయుడు కాగా మరికొందరికి ఆర్థికంగా కూడా తనకు తోచిన సహాయం చేసేవాడు అలా సహాయం పొంది ఆ తరువాత స్కాలర్ షిప్‌లతో ఇంజనీరింగ్ చదివిన విద్యార్థే రవి రవికి తల్లి తండ్రి లేరు ఉన్న మేనమామ అంతంత మాత్రమే చదువులో అతని చురుకుదనాన్ని గ్రహించి రామారావు రవిని ప్రోత్సహించి సహాయం చేసాడు

ఇంజనీరింగ్ కాగానే ఉద్యోగం వచ్చిన రోజే రవి వచ్చి స్వాతిని పెళ్ళి చేసుకోవడానికి రామారావు అంగీకారం కోరాడు రామారావు సంతోషంగా ఒప్పుకున్నాడు జానకి మొదట అతనికి తల్లీతండ్రీ లేరని అభ్యంతర పెట్టినా తండ్రి కూతుళ్ళ ఇష్టాన్ని కాదనలేక పోయింది

రవికి బొంబేలో పోస్టింగ్ రావడంతో వాళ్ళిద్దరూ బొంబేకు వెళ్ళిపోయారు రవి స్వాతి ఇద్దరూ రామారావు జానకిలను తమతో వచ్చి వుండమన్నారు కానీ రామారావు అందుకు ఒప్పుకోలేదు ఆ ట్రాఫిక్ ఆ వేగం ఆ చప్పుళ్ళు పొద్దున లేస్తూనే దేనికో దానికి పరిగెత్తడాలూ ప్రశాంతత లోపించిన ఆ జీవితం ఇద్దరికీ నచ్చలేదు చివరి జీవితం ప్రశాంతంగా ఆ పల్లెటూళ్ళోనే గడపాలని వాళ్ళ కోరిక పైగా మొదట్నుంచి ఒకళ్ళకు పెట్టడమే తప్ప తీసుకునే అలవాటు లేని రామారావుకు కూతురు దగ్గర వుండాలంటే మనస్సు అంగీకరించలేదు

వాళ్ళ ఒంటరి జీవితంలో స్వాతి వచ్చి వున్న వారం పది రోజులే సందడి మళ్ళీ కూతురు వెళ్ళిపోగానే స్తబ్దత దిగులు ఆవరించుకుంటాయి వాళ్ళని కానీ ఏం చేస్తారు? కూతురుకు పెళ్ళి చేసాక భర్తతో వుండక తమ దగ్గర వుండాలంటే కుదురుతుందా?

జానకి,రామారావు ఆతృతగా చూస్తున్న పదహారో తారీఖు రానే వచ్చింది జానకి ఆ సరికే రకరకాల పిండి వంటలు తయారు చేసింది రామారావు సిటీకి వెళ్ళి రైల్లో వచ్చిన రవిని స్వాతిని రిసీవ్ చేసుకుని తీసుకొచ్చాడు ఆ మర్నాడే రవి వెళ్ళిపోయాడు స్వాతి వున్నన్ని రోజులూ కాలు కింద పెట్టకుండా అపురూపంగా చూసుకున్నారు రామారావు

లిటిల్ స్టార్

దంపతులు నెలలు నిండగానే దగ్గర్లో వున్న ఎటీలో నర్సింగ్ హోమ్‌లో పండంటి మగబిడ్డను ప్రసవించింది స్వాతి

ఊళ్ళో వాళ్ళందరినీ పిల్చి వున్నంతలో బారసాల ఘనంగానే చేసారు రామారావు జానకిల కోరిక మీద స్వాతిని వుంచి రవి వెళ్ళిపోయాడు బాబు సంరక్షణ బారం అంతా జానకే చూసుకునేది పేరుకు స్వాతి తల్లే అయినా వాడికి స్నానం పోయడం బట్టలు మార్చడం నిద్ర పుచ్చడం లాంటి పనులన్నీ జానకి చేస్తే వాడిని ఎత్తుకుని తిప్పడం ఆడించడం రామారావు చేసేవాడు నాలుగు నెలలు దాటేసరికి బాబు బొద్దుగా తయారయాడు రామారావును గుర్తుపట్టి నవ్వడం జానకిని చూడగానే కేరింతలు కొట్టి చేతులు చాపడం చేయసాగాడు అయిదో నెల రాగానే రవి వచ్చాడు స్వాతిని తీసుకెళ్ళడానికి

ఇదివరకు మిమ్మల్నిద్దర్నీ చూడకుండా వుంటామా అనుకునే వాళ్ళం ఇప్పుడు వీడిని చూడకుండా ఎలా వుండాలి రవీ' అన్నాడు రామారావు ఊయల్లో పడుకున్న బాబుకేసి తదేకంగా చూస్తూ

మీ అభిమానం ప్రేమ నాకు తెలియందా మామయ్యా' మీరు మా దగ్గరికి రారు మేము వచ్చి ఇక్కడ వుండలేం! ఎలా మరి?

పోనీలే బాబూ' వుత్తరాలు రెగ్యులర్‌గా రాస్తూ వుండండి'

రాయకుండా వుంటామా నాన్నా' అంది స్వాతి

జానకి బాబుని వదల్లేక వదిలింది వాళ్ళు వెళ్ళిపోయాక నెల్రోజుల వరకూ మామూలు మనుషులు కాలేక పోయారిద్దరూ స్వాతి వుత్తరాల్లో వాడి గురించి రాసినప్పుడల్లా బాబును చూడలేక పోతున్నామనే బెంగ కలిగేది వాళ్ళకు

ఓ రోజు స్వాతి దగ్గర్నుంచి ఓ వుత్తరం వచ్చింది దాని సారాంశం ఏమిటంటే తను బాబు పుట్టక ముందు అప్లై చేసిన ఉద్యోగం వచ్చిందనీ బొంబే లాంటి మహానగరంలో భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తే తప్ప బ్రతకడం కష్టం పైగా మంచి వుద్యోగం వదులుకుంటే మళ్ళీ దొరకదనీ కన్నతల్లిగా బాబును కేర్ సెంటర్లో చేర్పించడానికి మనసొప్పడం లేదనీ బాబుని తీసుకు వస్తాననీనూ

ఉత్తరం చదివి నవ్వుతున్నాడు రామారావు తల్లినీ బిడ్డనూ దూరం చేస్తున్న ఈ నాటి నాగరికతను చూసి విచారించాలో ఆ విదంగానయినా బాబును దగ్గరగా వుంచుకోవచ్చని సంతోషించాలో అర్థం కాలేదు ఆయనకు

స్వాతి రవి ఇద్దరూ వచ్చి బాబును దింపేసి నాలుగు రోజులుండి విడవలేక విడిచి వెళ్ళారు వాళ్ళ బాద చూస్తుంటే రామారావు జానకిలకు కూడా బాధ కల్గింది పది రోజుల్లో బాబు తల్లిని కొద్దిగా మరిచి జానకికి చేరువయ్యాడు

మూడు నెలలకోసారి సెలవు దొరికినప్పుడు స్వాతి వచ్చి బాబును చూసి వెళ్ళేది అప్పుడప్పుడూ రవి కూడా వచ్చి వెళ్ళేవాడు బాబు జానకిని అమ్మా అని స్వాతిని మమ్మీ అని పిలవడం అలవాటు చేసుకున్నాడు

★ ★ ★ ★

గేటు తీసుకుని పూల మొక్కల మధ్య నించి నడిచి వస్తున్న స్వాతిని చూడగానే గబగబా ఎదురు వెళ్ళి బ్యాగు అందుకుంది జానకి

ఇదేమిటే' ఉత్తరం ముక్కైనా రాయకుండా వచ్చావు? ఓ కార్డు రాస్తే నాన్నగారు స్టేషన్‌కు వచ్చేవారుగా' అంది గబగబా

సడెన్‌గా చూడాలన్పించి వచ్చానమ్మా' ఉత్తరం రాసే వ్యవది లేకపోయింది అంది స్వాతి జవాబుగా

ముందు గదిలో బొమ్మలన్నీ చుట్టూ పెట్టుకుని ఆడుతున్న బాబు తలెత్తి జానకిని చూసి అమ్మా' చిన్న కారు చూలు ఎత్తపోతుందో' అన్నాడు వెనుకనున్న స్వాతిని చూడకుండా

నానీ' ఇదిగో – మీ మమ్మీ వచ్చింది చూద్దూ గానీ రా' అని పిల్చింది జానకి

వాడు బొమ్మల మధ్య నించి లేచి వచ్చి స్వాతిని చూడగానే సిగ్గుగా జానకి కుచ్చెళ్ళలో తల దాచుకున్నాడు

ఇలారా నాన్నా'!చూడు నీ కోసం ఏం తెచ్చానో' అంటూ స్వాతి తను తెచ్చిన బ్యాగులోంచి బొమ్మలూ బిస్కట్లూ బయటికి తీసింది

అయినా బాబు జానకి దగ్గర్నుంచి అంగుళం కూడా కదల్లేదు స్వాతిని మధ్య మధ్య చూసినా వాడికి ఆమె దగ్గర ఎక్కువ చనువు లేదు

మమ్మి పిలుస్తోంది వెళ్ళు నాన్నా' అదిగో నీ కోసం చాక్లెట్ తెచ్చింది చూడు' అంది జానకి

స్వాతి రెండు సార్లు పిల్చిన మీదట వాడు వెళ్ళి క్యాడ్ బరీస్ చాక్లెట్ అందుకుని థాంకూ అన్నాడు ముద్దుగా వాడి బుగ్గలు రెండూ ముద్దు పెట్టుకుని ఎత్తుకుంది స్వాతి

స్వాతీ! స్నానం చేసిరా! అన్నం వడ్డిస్తాను మీ నాన్నగారు వచ్చే వేళయింది అని జానకి అంటూండగానే రామారావు బయటి నుంచి వచ్చాడు

అరె' స్వాతీ! ఎప్పుడొచ్చావమ్మా? కబురయినా చేయలేదే? రవి రాలేదా? అన్నాడు రామారావు

ఆయనకు లీవ్ దొరకలేదు నాన్నా! మిమ్మల్ని చూడాలనిపించి నేనే వచ్చాను అంది స్వాతి

భోజనాల దగ్గర బాబుకి చిన్నపీట చిన్న కంచం చిన్న చెంబు పెడితే చూసి నవ్వింది స్వాతి

అమ్మా! నాకు పప్పేచి అన్నం పెట్టు అన్నాడు బాబు జానకి నుద్దేశించి

ఈ రోజు పప్పు లేదు నాన్నా' మరేం! పెరుగన్నం తింటావుగా? మా బాబు బంగారు కొండ అంటూ బుజ్జగించింది జానకి

అదేమిటి జానకీ' వాడికి పప్పెందుకు వండలేదు? అన్నాడు రామారావు


గురవయ్య కొట్లో లేదటండీ' ఇవాళ వస్తుందన్నాట్ట! అంది జానకి

పోనీలే నాన్నా' ఒక్కరోజు లేకపోతే ఏమయింది వాడికి? అంది స్వాతి

అలాగనకమ్మా' వాడు సంతృప్తిగా తినకపోయినా ఏదైనా నలతగా వున్నా మాకు అన్నం సయించదు ముందు అన్నాడు రామారావు

భోజనాలయ్యాక స్వాతి ఏదో పుస్తకం పట్టుకుని కూచుంటే జానకి కొంగు పర్చుకుని కాసేపు పడుకుంది బాబు రామారావు పైకెక్కి గుర్రం ఆట ఆడాడు కాసేపు ఆ తరువాత దాగుడు మూతలాట ఆడాడు నాలుగ్గంటలకు రామారావు మొక్కలకు నీళ్ళుపెడుతుంటే కూడా బాబు వెళ్ళాడు

అమ్మా! నేను నీళ్ళు పెడతాను చూద్దూ రా'





ధర్మపథం

వాగ్దానాలు

"వాగ్దానాలు చాలా సందర్భాలలో కానవస్తాయి. ఇవి చాలావరకూ స్వప్రయోజనాలకే ఉపయోగించ బడడం జరుగుతుంది. స్వార్థపరులు కొందరికి ఇది ఒక వృత్తి. ఉద్యోగాన్వేషియై తిరుగుతున్న వారిని కనిబెట్టిన స్వార్థపరులు "మీకు మంచి ఉద్యోగం ఇప్పిస్తాము. ఆ అధికారులతో మంచి పరిచయం ఉంది. అయితే, వారు స్వయంగా ధనాన్నపేక్షించరు. సన్నిహితుల ద్వారా, రహస్యంగా కొంత ముట్టజెప్పితే పని వెంటనే జరుగుతుంది" అని చెప్పి నమ్మించి, కొంత డబ్బు వసూలు చేసి, అలాటి డబ్బుతో జీవయాత్ర సాగిస్తారు. వాస్తవానికి వారికి అధికారుల పరిచయం ఉండనే ఉండదు. తర్వాత "ఇదిగో, అదిగో" అంటూ కాలయాపన చేసి, ఆ తర్వాత మధ్యవర్తి పయి మోసాన్ని ఆరోపించి, వానిని నానా తిట్లు తిట్టి చల్లగా తప్పుకుంటారు. కొందరు అధికారులపైనే మోసాన్ని ఆరోపించి, ద్రోహం చేసినట్లు తెలుపుతారు.

పదవుల కోసం, అధికారం కోసం పాకులాడుతూ ఎన్నికలలో నిలిచి, వేదిక పైకెక్కి, "మేం అధికారంలోకి వస్తే ఎన్నో విధాలుగా ప్రజలకు సౌకర్యాలు కలిగిస్తా"మని ఎన్నికలలో నెగ్గిన తర్వాత తాము చేసిన వాగ్దానాలను పూర్తిగా మరచిపోతారు.

పరీక్షలకు వ్రాసి, ప్యాసవడానికి మార్గాలను అన్వేషిస్తున్న మంద బుద్ధులను– ధనం వ్యయం చెయ్యగల వారిని కనిపెట్టి, ఎగ్జామినరు తమకు మిత్రుడనీ, కొంత డబ్బు యిస్తే మార్కులు వేసి ప్యాసు చేయిస్తాడనీ గట్టిగా నమ్మించి, డబ్బు వసూలు చేసి, మాయమవుతారు. ఇలాటి వింకా ఎన్నో ఉండవచ్చు.

స్వార్థంలేక పరోపకారమే ప్రధానంగా గల కొందరు, తాము చేసిన వాగ్దానాలను సఫలం చెయ్యడానికి ఎన్ని శ్రమలయినా పడిసాధించేవారూ ఉన్నారు. కాని, అలాటివారు నూటికీ, కోటికీ ఒక్కరు కానవస్తారు. స్వార్థపరు లెవ్వరో, మాట నిలబెట్టుకొని, వాగ్దానాన్ని సఫలం చేసే వారెవ్వరో తెలుసుకోవటం కష్టం. అందువల్ల వాగ్దానాలు నమ్మి మనం మన ప్రయత్నంలో ఎంతమాత్రం అశ్రద్ధ చూపకూడదు. ప్రయత్నం విఫలమైనప్పుడు నిరుత్సాహపడక, తిరిగి ప్రయత్నం కొనసాగించడమే మేలు. మనోధైర్యం ఉంటే ప్రయత్నంలో అశ్రద్ధ ఉండదు.

– బులుసు వేంకటరమణయ్య

మమ్మి– నువ్వు కూలా రా!" అంటూ పిల్చాడు

జానకి చేస్తున్న పనాప వచ్చి బాబును చూస్తూ రోజూ ఇంతేనే స్వాతీ! ఎన్ని ముద్దులు చేస్తాడో చిన్న కొండ ఇంతున్నాడు గానీ పొట్ట నిండా బుద్ధులే అని పరవశంగా చెప్తోంది

చిన్ని కృష్ణుని లీలలు వర్ణించి చెప్తున్న యశోదలా అనిపించింది జానకి స్వాతికి

రాత్రి కాగానే ముగ్గురూ అరుబయట మంచాలు వేసుకున్నారు

మమ్మికి నువ్వు నేర్చుకున్నవి వినిపించరా నాన్నా! అని రామారావు అనగానే స్వాతి బాబుని ఎల్చింది

వాడు వచ్చి స్వాతి మంచంలో కూర్చోకుండా ఛెంగున రామారావు ఒళ్ళో కూర్చున్నాడు

తాతయ్యా! నీ దద్దరే కూచుంటా అన్నాడు

మరి నీకొచ్చినవన్నీ చెప్పు

ఏం తెప్పను? జానీ జానీ తెప్పనా?

ఊఁ

జానీ జానీ వాట్ పప్పా! ఈటింగ్ షుగర్ నో పప్పా ఓపెన్ యువర్ మౌత్ హాఁ హాఁ హాఁ!

తర్వాత

చందమామ రావే జాబిల్లి రావే కొండెక్కి రావే వచ్చీ రాని మాటల్తో ముద్దుగా అప్పజెపుతున్నాడు బాబు

స్వాతికి తను చెప్పాలనుకున్నది ఎలా చెప్పాలో అర్థం కాకుండా వుంది బాబుకు మూడు సంవత్సరాలు వెళ్ళాయి ఇక తనతో తీసికెళ్ళి బాంబేలో మంచి కాన్వెంట్‌లో వేద్దామని వచ్చింది తను కానీ ఇక్కడికి వచ్చాక తెలిసింది వాడి జీవితం తన తల్లి దండ్రులతో ఎంతగా ముడిపడి వుందో! వాడు ఒక్క పూట అన్నం తినకపోతే తల్లడిల్లే అమ్మా నాన్నా వాడిని పూర్తిగా ఇక్కడి నుంచి తీసికెళితే ఎలా వుంటారు? అయినా వాడితో వాళ్ళకు ఈ అనుబంధం ఏర్పడడానికి కారణం తనే ముందు నించీ బాబు తన దగ్గరుంటే ఎలా ఉండేదో? తనే తన అవసరం కొద్దీ బాబుని బాగా చూసేవాళ్ళు వుండాలనీ ఇక్కడ వుంచి ఇప్పుడు తీసుకెళ్ళాలనుకోవడం ఏం బావ్యం? ఈ వృద్ధాప్యంలో బాబును చూసుకుని బ్రతుకుతున్న తన తల్లిదండ్రులు వాడు దూరం అయితే తట్టుకుంటారా?

స్వాతీ! వింటున్నావమ్మా వీడి మాటలు? అన్న తండ్రి మాటలకు తెప్పరిల్లి చూసింది స్వాతి

చిత్తి చిలకమ్మా! అమ్మ కొత్తిందా? అంటూ పాడుతున్న బాబు జానకి కేసి తిరిగి అమ్మా! నువ్వు నన్ను కొత్తవు గదమ్మా అంటున్నాడు

వీడివన్నీ బాగానే నేర్చుకున్నాడు గదమ్మా! ఎవరు నేర్పారివన్నీ? అంది స్వాతి కుతూహలంగా

ఇంకెవరు? నేనూ నాన్నే! వాడు ఎది రాకపోయినా మీ మమ్మి మమ్మల్ని తిట్టుకుంటుందిరా బాబూ అంటారు మీ నాన్న అలాగని తెలుగూ ఇంగ్లీషూ రెండూ నేర్పుతున్నాం అంది జానకి

బలేవారే! నేనెందుకు తిడ్తాను నాన్నా! అంది స్వాతి అలాగని కాదు తల్లీ! నువ్వు మాకిచ్చిన వరమమ్మా వీడు! వృద్ధాప్యంలో మనమల కోసం ఎందుకు తపిస్తారో నాకిప్పుడు అర్థమవుతోంది వీడే లేకపోతే మా జీవితాల్లో సంతోషం సందడీ ఏవీ? వీడిని ఇక్కడ ఉంచినందుకు నువ్వెన్నడూ తప్పు చేసాననుకోకూడదని నా ఉద్దేశ్యం అందుకే వీడికి బాగా చదువు చెప్పించాలని నా ఆశ ఆశయం కూడానూ అన్నాడు రామారావు బాబు తలపై ముద్దు పెట్టుకుంటూ

తాతయ్యా! టింకిల్ టింకిల్ చదవనా? అడిగాడు బాబు

చదూ నాన్నా!

టింకిల్ టింకిల్ లిటిల్ స్టార్

హవ్వాయి వండర్ వాట్యూ ఆర్ చదువుతున్నాడు బాబు

ఈ లిటిల్ స్టార్‌ని మీ నుంచి దూరం చేసే ధైర్యం నాకు లేదు నాన్నా! అనుకుంది స్వాతి మనసులో



సీరియల్

సూపర్ గర్ల్స్

వింజమూరి విజయ శాంభవి

(గత సంచిక తరువాయి)

ఆ దృశ్యాన్ని చూసిన షాక్‌లోనుండి క్షణం తరువాత తేరుకున్న రోజ్ వెంటనే టాక్సీని బాక్ చేసి వచ్చిన దారి పట్టించింది

వాళ్లే అయి వుంటారంటావా నుదుట పట్టిన చెమటని తుడుచుకుంటూ అంది కార్తి!

మాట్లాడలేదు రోజ్! ఆ దృశ్యం మళ్లీ కళ్ళ ముందు కదిలింది రోజ్‌కి! అందరూ శ్రీమంతులే నివసించే ఆ లొకాలిటీలో తమ యజమానుల ఐశ్వర్యాల్ని చాటుతున్న అందమైన భవంతులు ఇరుప్రక్కలా మధ్యలో విశాలమైన తారురోడ్డు కార్తి ఇంటికి పాతిక గజాల దూరంలో ఆ రోడ్డు మీద దారుణంగా హత్య చెయ్యబడివున్నాడు ఓ వ్యక్తి! ఆ హత్య జరిగి ఎంతో సేపు కాలేదన్నట్టు రక్తం ఇంకా అతని శరీరంలోని ఆ గాయాల్నుండి ప్రవహిస్తూనే వుంది సాధారణంగా ఏవో వాహనాలు తప్ప అంతగా మనుషుల రాకపోకలు తక్కువైన ఆ రోడ్డు మీద ఆ సమయంలో జనసంచారం అన్నది లేదు! ఈ భయంకర దృశ్యాన్ని చూసి ఇళ్లల్లో నుండి బయటికి రావడానికి జనాలు భయపడ్డారేమో! ఇంకా పోలీసుల దాకా ఈ వార్త వెళ్ల లేదేమో? ఒంటరిగా పడివుంది ఆ శవం!

హఠాత్తుగా అనిపించింది కార్తికి తన ఇంటికి వెదుక్కుంటూ రాలేదుగదా ఆ రెండు ముఠాలకి సంబంధించిన శత్రువులు? ఒకరికి ఒకరు ఇక్కడ తారసపడటంతో జరిగిన హత్యకాదుగదా ఇది?

ఆమె గుండె ఝల్లుమంది! వెంటనే తను చెయ్యబోయిన పొరబాటు గుర్తు వచ్చింది కార్తికి ఆలోచన అన్నది లేకుండా ఇంటికి వెళ్లిపొయ్యి తల్లిదండ్రుల్ని ఎలాగో ఒప్పించి ఏదో సాకుతో రేపు విజయవాడ బయలుదేరాలనుకుంది తను! తన ఉనికిని పసిగట్టి తన వెంట శత్రువులు తన ఇంటికి మాత్రం ఎందుకురారు? అన్న ఆలోచనే శూన్యమై పోయింది తనలో! తన తల్లి దండ్రి గుర్తువచ్చారు ఆమెకి! తనవాళ్ళయిన నేరానికి వాళ్లకేం అపకారం కలిగించరుగదా ఈ దుర్మార్గులు?

ఈ ఆలోచన రావటంతో వణికి పోయింది ఆమె! కానీ అద్భుతమైన విచక్షణాజ్ఞానం కలిగిన ఆమె అంతలోనే ధైర్యం చెప్పుకుంది తనకి తానే!

తను వాళ్ల దగ్గర లేనంత కాలం వాళ్ల క్షేమానికేం భయం వుండదు! వెంటనే ఓ నిర్ణయానికి వచ్చింది కార్తి! ఈ విషయం ఏదో తేలినంత వరకూ తను ఇంటికి వెళ్లకూడదు! మొదట ఇంట్లో తల్లి ఎలా వుందో తెలుసుకోవాలి! వెంటనే తన ఆలోచనని రోజ్‌కి చెప్పింది కార్తి!

రోజ్! టాక్సీ ఆపి ముందు మమ్మీ ఇంట్లో ఎలావుందో తెలుసుకో డాడీ సైతం ఇంట్లో లేరు ఆందోళనంగా అంది!

వెంటనే టాక్సీని రోడ్డు వారగా ఆపింది రోజ్

తమ ఫోన్ నెంబర్ చెప్పి నా ఫ్రెండ్‌లా మాట్లాడు హెచ్చరించింది!

తలూపి అక్కడున్న ఓ కూల్‌డ్రింక్ షాపులోకి వెళ్లింది రోజ్! రెండు నిముషాల తరువాత తిరిగి వస్తూనే ఆతృతగా ఆందోళనగా చూస్తున్న కార్తితో క్షేమంగా వున్నారు ఆమె! బయట హత్య జరిగిన విషయం కూడా ఆమెకి తెలీదు కాకపోతే ఉదయం ఇంటి నుండి వెళ్లిన నువ్వు ఇంకా తిరిగి రాలేదని కోప్పడింది! ఇంకా నువ్వు మీ అంకుల్ ఇంట్లోనే వున్నావనుకుంటోంది అని చెప్పింది రోజ్! రోజ్‌కి కార్తి అంకుల్ చైతన్యని గురించి తెలుసు!

ఆమె సమాధానం విని థాంక్ గాడ్ అని గుండెల మీద చెయ్యి వేసుకుంటూ ఇంకాసే పట్లో డాడీ ఇంటికి వచ్చేస్తారు! మమ్మీ పని వుంటే తప్ప ఇంట్లో నుండి బయటికిరాదు! నాలుగు రోజుల్నుండి పనిమనిషి రావటంలేదు! ఈ హత్య విషయం డాడీ వచ్చినదాకా ఆమెకి తెలీకుంటే బాగుణ్ను అంది

తరువాతయినా నువ్వు ఏమయ్యావన్న ప్రశ్న వస్తుందిగదా? అంది రోజ్

ఆలోచనలో పడిపోయింది కార్తి!

టాక్సీని స్టార్ట్ చేస్తూ అడిగింది రోజ్ వాట్ నెక్స్ట్?

అదే ఆలోచిస్తున్నాను అంది కార్తి!

పోనీ ఈ రెస్పాన్సిబిలిటీ మీ అంకుల్‌కి అప్పగిస్తేనో? ఆలోచనగా అంది రోజ్!

సమాధానం చెప్పలేదు కార్తి! అది ఆమెకి ఇష్టంలేదని గ్రహించింది రోజ్ ఆమెకి ఎంతో ఆశ్చర్య మనిపించింది! ఈ అమ్మాయి వయసెంత? చేస్తున్న సాహసం ఏమిటి? ఎవరికోసమో అదీ మంచో చెడో తెలీని బాధ్యతని నెత్తిన వేసుకుని రాక్షసుల్లాంటి శత్రువుల్ని కొని తెచ్చుకొన్న ఈ చిన్నారి ఇంకా ఇంకా ఎలాంటి భయంకర సంఘటల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది? ఒక్క క్షణం భయం వేసింది రోజ్‌కి! ఎంతో జాలి అభిమానం కలిగాయి కార్తిపట్ల!

అప్పుడు అడిగిందామె కార్తీ! కెన్ ఐ హెల్ప్‌యూ ఇన్ ఎనీవే? ఏమన్నా సాయం చెయ్యగలనా నీకు ఈ విషయంలో నేను ?

నో థాంక్యూ అనబోయిన కార్తి ఆగిపోయింది

ముందు నన్ను నా ఫ్రెండ్ ఇంట్లో డ్రాప్ చెయ్యి రోజ్ అంది

నీ గురించి తెలుసుకున్న వాళ్ళు నీ ఫ్రెండ్స్ గురించి కూడా తెలుసుకుని వెదుక్కుంటూ అక్కడికి రారని నమ్మకం ఏమిటి? అడిగింది రోజ్

ఓహ్ అంత దూరం ఆలోచించలేదు నేను మళ్లీ ఆలోచనలో మునిగిపోయింది కార్తి!

పోనీ మా యింటికి వెళదామా? తరువాత నెక్స్ట్ స్టెప్‌ని గురించి ఆలోచిద్దాం అంది రోజ్?

కార్తి ఆనందంగా చూసింది థాంక్యూ రోజ్ తన అంగీకారం తెలుపుతూ స్టీరింగ్ వీలుమీదున్న ఆమె చేతి మీద తన చెయ్యి ఆనించింది!

డోన్ట్ మెన్షన్ అంది రోజ్

చిక్కడపల్లి దగ్గరుంది రోజ్ ఇల్లు మధ్య తరగతి జనం నివశించే లొకాలిటీ అది అద్దె ఇల్లు అయినా చిన్నదిగా వున్నా ఒకరితో సంబంధం లేక చుట్టూ ప్రహరీ గోడతో నీట్‌గా వుంది!

ఆ ఇంటి తలుపులకి వ్రేలాడుతున్న తాళం కప్ప చూసి మీ ఇంట్లో ఎవరూ లేరు ఏమిటి? అడిగింది కార్తి!

అమ్మా చెల్లెళ్లు వెల్నారు వెళ్లారు పెళ్లికి! తమ్ముళ్ళు ఒకడు ట్యూషన్‌కి ఇంకోడు పిక్చర్‌కి వెళ్లి వుంటారు బహుశః అంది తన ఖాకీ డ్రెస్ విప్పుతూ

రోజ్ చీర కట్టుకుని వచ్చింది అంతవరకూ మగరాయుడిలా కనిపించిన రోజ్ యొక్క పాతికేళ్ల

జరిగిన కథ – 9 రాణికి సహాయం చేయాలనుకున్న కార్తిని సోఫియా ముఠా వెంబడిస్తుంది. రమేష్ వంటవాడు వినాయకం ఎత్తుకొనివెళ్ళిన రాణి తాలూకు సూట్‌కేస్‌కోసం వినాయకం వాళ్ళ వూరు వెళ్తుంది చైతన్య యింటిపై దాడికివచ్చిన యిద్దరు బందీ లవుతారు ప్రమాదంలో చిక్కుకున్న కార్తిని రోజ్ అనే ఆమె కాపాడుతుంది చైతన్య యింటికి తిరిగివచ్చేసరికి బందీలుగావున్న యిద్దరు దుండగులు పారిపోయివుంటారు

యవ్వన సౌందర్యం విరబూసిన ముద్ద మందారంలా వుంది ఆ చీరలో

రోజ్ ఇచ్చిన కాఫీ అందుకుంటూ అంది కార్తి

ఎన్నో సినిమాల్లో తన తల్లిదండ్రులు చెల్లెళ్ళు తమ్ముళ్ల కోసం హీరోయిన్‌లు చేసే త్యాగాలు చెప్పుకున్న బరువైన డైలాగులూ చూశాను విన్నాను! కానీ ఎవర్నీ మెచ్చుకోవాలనిపించలేదు నాకు! కానీ రోజ్! నీ తోబుట్టువుల భవిష్యత్తు కోసం నువ్వు ఎన్నుకున్న ఈ వృత్తి సమాజాన్ని లక్ష్యపెట్టకుండా నువ్వు నడుస్తున్న మార్గం ఓహ్, రోజ్ నిన్ను చూస్తుంటే నాకేమనిపిస్తుందో తెలుసా? నిజంగా చెబుతున్నాను! నువ్వు రియల్ లైఫ్ హీరోయిన్‌వే '

కార్తి కళ్ళల్లో మెరుస్తున్న గౌరవాభిమానాల్ని చూసి నిండుగా నవ్వింది రోజ్ " నేను త్యాగం చేస్తున్నానని గొప్పపనేదో చేస్తున్నానని ఎందుకు అనుకుంటావు? అదే నేను మగాడ్ని అయి వుంటే నువ్వు ఈ మాట అనగలిగేదానివి కాదు గదా? స్త్రీ పురుష భేదాలన్నవి నాకు గిట్టవు ఎవరి విలువైనా ఒక్కటే నా దృష్టిలో! అయినా నేనూ సమయం వచ్చాక నాదంటూ ఓ జీవితాన్ని ఏర్పాటు చేసుకోకపోను ' అంది కాఫీ సిప్ చేస్తూ!

"అందుకే నువ్వంటే నాకింత ఇష్టం?" అంది కార్తి

కార్తికి తెలుసు పవిత్రమైన వృత్తిని ఎన్నుకున్న రోజ్... మాన ప్రాణ సంరక్షణార్థం ఎప్పుడూ తనదగ్గర ఓ పిస్టల్‌ని వుంచుకుంటుందని

రోజ్! నేను అంకుల్‌తో మాట్లాడాలి! ఇక్కడెక్కడైనా ఫోన్ వుందా?" అడిగింది కార్తి

క్షణం ఆలోచించి 'ఇక్కడ ఒకే ఒక ఇంట్లో మాత్రం వుంది! పద వెళదాం ' అంటూ లేచింది రోజ్!

రోజ్ వెంట నడుస్తూ అంది కార్తి

' అంకుల్‌తో మాట్లాడాక నెక్స్ట్ స్టెప్‌ని డిసైడ్ చేద్దాం'

తలపంకించింది రోజ్

* * * * * * * * *

అద్దె టాక్సీలో నుండి దిగాడు చైతన్య! లోపలున్న గోవిందుని జుట్టు పట్టుకుని టాక్సీలో నుండి బయటకి ఈడ్చేశాడు టాక్సీ డ్రైవర్‌కి ఛార్జీ పేచేసి పంపేసి గోవిందుని అలాగే జుట్టు పట్టుకుని బరబరా ఇంట్లోకి ఈడ్చుకువచ్చి హాల్లో త్రోశాడు! నడుముకు వున్న బెల్ట్‌ని విప్పాడు వెంటనే!

వణికి పోతున్నాడు గోవిందు

బాస్టర్డ్ చెప్పు? ఎందుకు వేటాడేవని? ఎందుకు విడిపించావు వాళ్ళని? ఏం సంబంధం నీకూ వాళ్ళకి? '

'నాకేం తెలీదు బాబుగారూ మీ మాటలు నాకు అర్థంగావటంలేదు '

గోవిందు మాట పూర్తిగాక ముందే ప్రళయకాల ఝంఝా మారుతంలా ప్రచండంగా నాట్యమాడ సాగింది ఆ తోలు బెల్టు అతడి ఒంటి మీద!



బలవంతాన ఆ దెబ్బల్ని భరించసాగాడే గాని నోరు విప్పలేదు గోవిందు!

చెప్పరా నోరు విప్పవేంరా దర్మార్గుడా? ఎందుకు ఆ వెధవ పని చేశావు కోపంగా అడిగాడు నాయర్ కూడా!

వెర్రిగా మూలగ సాగేదేగాని నోరువిప్పలేదు గోవిందు! గోవిందు చైతన్య పనిమనిషి మంగమ్మ కొడుకు! చైతన్య దయా దర్మాల మీద చదువుకుంటు న్నాడు ఇంటర్‌మీడియట్ పాసై ఆపైన చదివే ఆర్థిక స్థోమత లేక ఇంట్లో గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్న అతనిమీద జాలిపడి కాలేజీలో చేర్పించి ఫీజులుకట్టి పుస్తకాలు కొనిఇచ్చాడతను! గోవిందు కూడా అతనిపట్ల ఎంతో విశ్వాసంగా గౌరవంగా వుండేవాడు! కాలేజ్ అయిన వెంటనే తల్లిని వెదుక్కుంటూ చైతన్య ఇంటికివచ్చి నాయర్‌కి తల్లికి పనిలో సాయం చెయ్యడం బజారు పనులు చేసి పెట్టడం చేస్తూ సొంత మనిషిలా ఇంట్లో తిరిగేవాడు! చైతన్యకీ వాడంటే అభిమానంగా వుండేది!

బుద్ధిమంతుడిలా కనిపించే వీడికి ఎందుకిలాంటి బుద్ధి పుట్టింది? చైతన్యకి గోవిందు ఈ పని చేశాడంటే నమ్మశక్యం గాకుండా ఆశ్చర్యంగా వుంది! ఎక్కడో లోపల రూమ్‌లో బందింపబడిన వ్యక్తుల్ని విడిపించాడంటే నిజంగా వీడికి వాళ్ళు అంతకు ముందు చెయ్యబోయిన దుర్మార్గపు పనిని గురించి తెలిసే వుండాలి! ఈ విషయం తలచుకొన్న కొద్దీ అతనికి ఆవేశం అదికమయిపోయింది వాడ్ని వదిలిపెట్టదలచుకోలేదు చైతన్య! గొడ్డుని బాదినట్టు బాదసాగాడు!

చెప్పరా విశ్వాసఘాతకుడా? తిన్న ఇంటి వాసాలు లెక్కబెట్టే రకాలంటే నీలాంటి వెధవలే కదరా? నువ్వు తింటున్నతిండి కడుతున్న బట్ట చదువుతున్న చదువూ ఆ బాబుగారి ధర్మమేనని మర్చిపోయావ్రా పాపానికి పోతావు నోరు విప్పి ఈ వెదవపని ఎందుకు చేశావో చెప్పు? నాయర్ గోవిందు ఒంటిమీద పడుతున్న దెబ్బల్ని చూడలేక పోతున్నాడు పాపం!

అంతలోనే గోవిందు చేసిన పనికి కోపం వస్తోంది అతడికి! మళ్ళీ అంతలోనే అనుకుంటున్నాడు గోవిందు ఈ పని చేశాడేమో నన్న అనుమానాన్ని తన యజమాని ముందు వెలిబుచ్చక పోయి వుంటే బాగుండేది అని!

గోవిందుని బెల్ట్‌తో చావబాది చైతన్య అలసి పోయ్యాడు. గోవిందు శరీరం మీది చర్మం చిట్లి రక్తం స్రవించసాగింది! ఒళ్ళంతా వాచిపోయింది అంతేగాని వాడు నోరువిప్పలేదు చివరికి స్పృహ కూడా పోయింది వాడికి

ఆశ్చర్యం ఆగ్రహం రెట్టింపయ్యాయి చైతన్యలో!

ఏమిటి వీడి మొండితనం? పోనీ ఆ పని చేసింది వీడు కాదేమో అనుకుందామన్నా ఒకే ఒక్కసారి తప్ప గట్టిగా నోరువిప్పి తనాపని చెయ్యలేదని మొర పెట్టుకోలేదు వాడు! తప్పు చేసిన నేరస్థుడు తప్పనిసరిగా శిక్షని అనుభవించినంత సహనంగా తెచ్చి పెట్టుకున్న ఓర్పుతో నిగ్రహంతో అన్ని దెబ్బలు బరించాడు!

వీడికేదో దయ్యం పట్టిందిసార్! లేకపోతే అంత నెమ్మదస్థుడికి బుద్ధిమంతుడికి ఈ దుర్బుద్ధి పుట్టడం ఏమిటి? మిమ్మల్ని దేవుడిలా భావించే వాడే మీకే అపకారం చెయ్యాలని చూడటం ఏమిటి? వాపొయ్యాడు నాయర్

అంతలో టెలిఫోన్ రింగయింది చిరాగ్గా దానివైపు చూశాడు చైతన్య! విసుగ్గా దాన్ని అందుకున్నాడు చేతిలోని బెల్టుని సోపాలో విసిరి

"హలో చైతన్య హియర్ బిగ్గరగాఅరిచాడు!

"నేను .. మీ శ్రేయోబిలాషిని మిస్టర్ చైతన్య ఎక్కడో విన్నట్టున్న స్త్రీ కంఠం!

చప్పున గుర్తువచ్చింది చైతన్యకి ఉదయం తనని రాబోయే ప్రమాదాన్ని గురించి ఫోన్‌లోనే హెచ్చరించిన కంఠంకదూ

"హలో ." పలకరింపుగా అన్నాడతను కంఠాన్ని అదుపులోకి తెచ్చుకొని మృదువుగా మాట్లాడటానికి ప్రయత్నిస్తూ "వాట్, ద మేటర్ ఏదైనా విశేషం వుందా?" అడిగాడు.

'ఓ చిన్న ఇన్ఫర్‌మేషన్ ఇవ్వాలని ఫోన్ చేశాను! నెమ్మదిగా అందా కంఠం!

చైతన్య కళ్ళు చురుగ్గా అయినాయి ఆ మాట వినగానే ఏమిటి

మీరు గోవిందుని అన్యాయంగా శిక్షించ నట్టున్నారు! అవునా?

తెల్లబోయ్యాడు ఆ మాటవిని చైతన్య మీ కెలా తెలుసు ?

దానికి సమాధానం చెప్పకుండా అందామె

గోవిందు అమాయకుడు! అతడో బయంకరమైన పరిస్థితిలో ఇరుక్కున్నాడు! అందువలన తప్పనిసరిగా

'కార్తి సాహసం'



దాదాపు 15 సంవత్సరములు క్రితం విషయం అది నేను ఇంటర్ చదువుకునే రోజులు ఒకసారి శెలవులకు నేను దగ్గరలో ఉన్న మా అమ్మమ్మగారి ఊరికి బయలు దేరాను మా నాన్నగారు నన్ను బస్సు ఎక్కించడానికి నా వెంట బస్ స్టాండుకు వచ్చారు

మేము బస్సు కోసం ఎదురు చూస్తుండగానే మేము వెళ్ళవలసిన బస్సు వచ్చి ఆగింది బస్సులోని ప్రయాణీకులు అందరూ బస్సు దిగారు ఇంక ఎక్కవలసినవారు ఒకరిపై ఒకరు తోసుకుంటూ ఎక్కుతున్నారు ఆ జనంతో ఎక్కలేక ఆఖరిలో ఎక్కాలని

ఒక తల్లి కళ్ళల్లోని కృతజ్ఞత

నేను క్రిందనే నిలబడ్డాను కాని జనం సీట్ల కోసం తోసుకోవడంలో ఆఖరిలో బస్సు ఎక్కుతున్న ఒక పసిపాప తల్లి పట్టుకోవడానికి అదారంలేక ముందు వాళ్ళు తోసిన తోపుకు చంకలోని పాపను, మరి ఒక చేతిలోని బ్యాగును వదిలి వేసింది

ఇది అంతా క్రింద నిలబడి చూస్తున్న



నేను గబాల్న నాకు తెలియకుండానే నా చేతిలోని సూట్‌కేసను క్రిందకు వదలివేసి పాపను క్రింద పడకుండా పట్టుకున్నాను అబ్బా, ఆ క్షణంలో ఆ తల్లి కళ్ళలోకనిపించిన కృతజ్ఞతాభావం నేను ఎప్పటికీ మరవలేను ఆరోజు నుండి ఆ సన్నివేశం గుర్తుకు వచ్చినప్పుడల్లా నేనూ, ఒక పసిపాపను రక్షించినానుకదా అనే ఆనందం నన్ను పులకింపచేస్తుంది

-సి లీలావతి, చిత్తూరు

ప్రశ్నావళి
- కె. రామలక్ష్మి

ఏ. వి. విజయవాడ
★ మానవులు దేవుళ్లను 'మీకు జయము గుగాక' అని స్తోత్రం చేయడం సమంజసమా? ఉదా: జయహనుమ...
● అది జయము గుగాక అని కాదు, జయము చేకూర్చువాడ అని.

వై. ఎస్. ఆర్. హన్మకొండ
★ మనదేశంలో సతీ సహగమనం కూడా అమలు పరుస్తే మన ప్రజల్లో మార్పు వస్తుందంటారా?
● రాదు.

వి. ఎస్. కె. హైదరాబాదు
★ మత్తు పదార్థాలను అలవాటుపడి జీవితం నాశనం చేసుకుంటున్న యువతపై మీ అభిప్రాయం.
● దారి తప్పిన వాళ్ళు తప్పొమని తెలిసి వెనుదిరగడం ఎలాగో తెలియని వాళ్ళు. వీరిని దారి మళ్లించడం సులభంకాదు. అలాఅని వదిలేయడం— మన మానవధర్మాన్ని మరిచిపోవడం అవుతుంది.
★ ఒక మంచి ఆశించి వల్లించాల్సింటే ఏం కావాలి?
● పట్టుదల

వి. వి. ఆర్. రాజమోలు
★ కులం, మతం పోవాలంటూ అభ్యుదయ వాదులనబడేవాళ్ళు ప్రాసే కథలూ, నవలలూ, నాటకలూ— అన్నిటా ఉన్నత కులంపిల్ల తక్కువ కులంవాడిని చేసుకోవడమే ఇతివృత్తంగా చిత్రిస్తున్నారు. మీ కోటిగాడు దగ్గర నుంచి 'యువసాహో నేనా మీ వాడినే' అనే సినిమాదాకా ఇదో ఫార్ములా. ఆ ప్రేమ్లైన ఉన్నత కులంవాళ్ళ నోరెత్తరనేనా?
● నేనెప్పుడూ ఎవరినీ కులం అడగను. నాకా అవసరం కనబడలేదు. ఇక మీరనే 'ఉన్నత' కులమంతా విశాలమైనది— వీభిన్నతలని గుర్తించేది— యింకో మతంగాని కులంగాని లేదు. అందుకే— ఇతివృత్తాలలో అభ్యుదయగామి అలాంటి కులానికి చెందడం— మరి మతకట్టుకుని— రచనల పరీక్ష చేసే— కష్టమేమో!

వి. డి. ఆర్. ప్రొంది
★ డిగ్రీ చేతికి వచ్చాక పురుషుడు ఉద్యోగానికి ప్రయత్నిస్తాడా? కట్నం ఎక్కువ రాబట్టడానికి చూస్తాడా?
● ఒకపక్క ఉద్యోగ ప్రయత్నం చేసూనే— యితర తాపత్రయం పడతాడు. ఏది ముందు? ఏది వెనక? ఎలా చెప్పడం?! సంబంధం కుదుర్చుకునేలోగా ఉద్యోగం వచ్చేస్తే— సునాయాసంగా ధర పెంచుకోవచ్చు కదా.
★ పెళ్ళయిన ఆడపిల్ల అత్తవారింటికి వెళ్ళేప్పుడామె ఆత్మరక్షణకై తుపాకి యిస్తే?
● ఇది మరీ బాగుంది! అటువంటి పెళ్ళి ఎందుకు చేయడం?!

కె. ఎన్. గుడివాడ
★ మానవజాతి సాంఘిక జీవితంలో మూడు ముఖ్యఘట్టాలు— జన్మ, వివాహం, మరణం.
● పెట మధ్యకాలం?! మరిచిపోతే ఎలా?

ఆ పని చెయ్యాల్సి వచ్చింది పాపం

"ఏమిటా భయంకరమైన పరిస్థితి?"

"వాడి తల్లిని మీ శత్రువులు చేజిక్కించు కున్నారు... తెలుసా?"

తృళ్ళిపడ్డాడు చైతన్య.... "నాశత్రువులా?"

"అవును! తమ చేతి కీలుబొమ్మలా ఆడిస్తున్నారు గోవిందుని. తల్లిమీద మమకారం... ఆమెకి ఏమవుతుందోనన్న భయం... వాడిచేత ఆ పని చెయ్యించాయి. అంతేగాని వాడు ఏదో స్వార్థం తోనో... మరేదో దురాశకి లొంగిపొయ్యో చేసిన పనిగాదు అది..."

వెంట వెంటనే రంగులు మారాయి చైతన్య మొహంలో ఆమె మాటల్ని వింటూనే.

"నా శత్రువులు ఎవరు? ఎందుకు నా మీద వారికి అంత శత్రుత్వం?"

"సారీ మిస్టర్ చైతన్యా! అది నేను మీకు చెప్పకూడదు! కానీ మీకో సాయం మాత్రం చెయ్యగలను నేను..." ఆమె ఆగి... మళ్ళీ అతనేదో అనబొయ్యే లోపల తనే అంది.....

"మీతో నాకూ ఓ అవసరం వుంది! నేను అడిగింది మీరు ఇవ్వగలనని అంటేనే..." ఆపేసిందామె!

"సర్వస్వం..." అప్రయత్నంగా అన్నాడు చైతన్య 'ఏమిటది'?

"చెప్పాక మళ్ళీ కాదంటే"

వెంటనే మాట్లాడలేదు చైతన్య!

"వాట్ డూ యూ సే? మరోసారి ఆలోచించు కోండి..."

ఈసారి "అంత కోరరాని కోరకూడని కోరిక, నేను కాదనాల్సినంత భయంకరమైన సాయం, నా నుండి మీరు ఆశిస్తారని నేను భావించడంలేదు" గడుసుగా అన్నాడు చైతన్య!

నవ్విందామె అవతల్నుండి! చిరునవ్వుల సవ్వడిలా సోకిందా నవ్వు అతని చెవులకి!

"నామటుకు నాకు అదేమీ కోరరాని కోరిక అనేం అనిపించటంలేదు! మీ విషయం నాకు తెలీదు! విని మీరే నిర్ణయించుకోండి! చెబుతున్నాను" ఆగిందామె!

చైతన్యలో క్యూరియాసిటీ పెరిగిపోయింది! ఏం అడుగుతుందామె?

చైతన్య కొద్ది క్షణాలపాటు తన చుట్టూ బిగుసుకుంటున్న క్లిష్ట పరిస్థితుల్ని గురించి మర్చిపొయ్యాడు!

నెమ్మదిగా.... అతి నెమ్మదిగా... స్పష్టంగా చెప్పిందామె....

"ఓ తియ్యని ముద్దు కావాలి...!"

ఉలిక్కిపడ్డాడు చైతన్య! మరుక్షణం తన చెవుల్ని తానే నమ్మలేనట్టు చూశాడు! ఆ తరువాత అతని కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవైనాయి!

"ఏమిటి? యూ ఆర్ జోకింగ్.." నమ్మలేనట్టు అడిగాడతను!

"నో! అయామ్ వెరీ సీరియస్" స్పష్టంగా చెప్పిందామె!

కొద్ది క్షణాలపాటు మాట్లాడలేక పొయ్యాడతను! ముక్కు మొహం తెలీని ఓ ఆడపిల్ల తనకు ఓ గొప్ప సాయం చేస్తానంటూ అందుకు ప్రతిఫలంగా తన నుండి ఓ ముద్దు ఆశిస్తోంది! ఈ విషయాన్ని ఆకళింపు చేసుకోవడానికి కొద్దిక్షణాల సమయం పట్టిందతనికి!

"భయంగా వుందా మిస్టర్ చైతన్యా?" కవ్వించిందామె కంఠం.

"భయపడటమా?" తేరుకుని మామూలుగా అవుతూ నవ్వాడు చైతన్య.

"ఓ ఆడపిల్ల తనే స్వయంగా ఓ ముద్దు కోరితే.... నేను భయపడటమా? ఐ డోన్ట్ అబ్జక్షన్! వెంటనే మిమ్మల్నోసారి చూడాలనిపుంది నాకు!"

"ష్యూర్! నేను అడిగింది తీసుకునేప్పుడు! అయినా యింతకుముందు నన్ను రెండుసార్లు చూశారుగా?"

"ఎప్పుడు? ఎక్కడ?" నమ్మలేనట్టు అడిగాడు చైతన్య.

"రెండోసారి.... కొద్దిగంటల క్రితం..... పార్కులో మిమ్మల్ని నా కార్లో ఎక్కించుకుని మీ యింటిదగ్గర డ్రాప్‌చేసినప్పుడు."

"ఓహ్! మీరా?" ఆమె మొహం గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించసాగాడతను.

"మొదటిసారి ఎక్కడ చూశాను?"

నవ్విందామె... సమాధానం చెప్పకుండా.

"ఈ సాయంత్రం మిమ్మల్ని కలుసుకుంటాను నేను! అప్పుడు కొన్ని విషయాలు చెబుతాను మీకు" అందామె తరువాత.

ఇంట్రెస్టుగా అడిగాడు చైతన్య "మే ఐనో యువర్ నైస్ నేమ్ ప్లీజ్?"

"బిందు మోహిని!"

తృళ్ళిపడ్డాడతను! మళ్ళీ అందామె...

"నన్ను ఇందిరా పార్కులో కలుసుకో నేస్తం ఈ సాయంత్రం" అల్లరిగా పలికిందామె కంఠం.

వెంటనే గుర్తు వచ్చింది అతనికి తను మొదటిసారి ఆమెని ఎక్కడ చూశాడో అన్న విషయం

'తెల్లబొయ్యాడు చైతన్య

(ఇంకావుంది)



శ్రీకృష్ణ కళ్యాణామృతం

ప్రయాగ రామకృష్ణ

"మునిమాపు వెలుగులో మురళీ గానం నిర్మలమైన మనోహరమైన బాలమురళిలాంటి దివ్య సంగీతం గాలిలో అలలు అలలుగా తేలివచ్చి భద్రను ముంచెత్తింది

ఆ పాటలో ఆ ఆలాపనలో ప్రతి పంపులో కాంచన కుసుమ వృష్టి కురిసింది

కేకయ రాజపుత్రి తన్మయిత్వంలో కళ్ళు మూసుకుంది

ఆమె ప్రాణం మెగిరిపోయి పాటను చుట్టేసుకుంది యమునకు అద్దరి నుంచి లాగుంది

ఎక్కడి యమున ఏమి కథ?

లేకపోతే మహేంద్ర లోకంలో ఏ గంధర్వుడన్నా ఒక చేత ప్రియురాలి ఎద మీటుతూ మరో చేత మురళి వాయిస్తున్నాడేమో! కాకపోతే ఈ పాటకు ఎంత తియ్యదనమేమిటి? పాట వింటున్నంత సేపు కళ్ళు తెరవాలనిపించలేదు భద్రకు

భద్ర కళ్యాణం

వెదురు ఎల్లన గ్రోవిలో నించేనా ఇంత మాధుర్యం ఈ సరిగమల సుగంధం

ఆ మురళి మోయించే మోహనమూర్తిని తను చూడాలి ఆ మురళి మోగుతున్న చోటుకి తను వెళ్ళాలి అతనితో కలిసి తనూ పాట పాడాలి

పిల్లన గ్రోవిని పిలుపును వింటే ఉల్లము ఝల్లున పొంగదటే

భద్ర లేచింది

తూలి పడబోయింది

పాదాల క్రింద పచ్చిక మెత్తని పట్టు పరుపులా పరచుకుంది

తీపి పాటతో గుండె సౌఖ్యసాగర తరంగాల పైన పూల తెప్పలాగ తేలిపోతోంది సంతోష భారంతో అడుగులు పడటం లేదు మెల్లగా నడుచుకుంటూ పొన్న చెట్టు క్రిందకు పోయి రాసనృత్యం ఆరంభించింది చీర కుచ్చెళ్ళు కాళ్ళకు అడ్డు తగలకుండా పక్కకు విరిచి నడుముకు దోపి కాళ్ళ పట్టీలు సరిచేసుకుని చేతుల గాజులు పైకి సవరించుకుని ఒకటి రెండు మూడు నాలుగు అడుగు తీసి అడుగు వేస్తూ తూకం నిలుపుతూ తాళం వేస్తూ, ఆడుతూ పాడుతూ తెలిసి తెలియని స్థితిలో చాల సేపు వుండిపోయింది ఆయాసంతో ఎద ఒగురుస్తోంది నెన్నొదుట చిరు చెమటలు ఒకటి రెండు మూడు నాలుగు అనే మాటలే క్రమంగా మాధవా మాధవా అనే పాటగా

మారిపోయాయి అలా పాడుతుంటే వెనుక నుంచి చిన్నగా ఒక చిలిపి నవ్వు వినిపించింది కంగారుగా భద్ర అటూ యిటూ చూసింది ఒక తుంటరి చెట్టుకు ఆనుకుని విలాసంగా నిలబడి వేణువు వాయిస్తున్నాడు ఇటురా అని భద్రకు చేతో సైగ చేశాడు

భద్ర భయంతో పరుగెత్తింది

ఆమె పరుగెత్తిన వైపు మరో చెట్టు క్రింద మళ్ళీ అతనే ప్రత్యక్షమయ్యాడు

అత్త కూతురా! బయపడకు రా అని పోకిరీగా పిలిచాడు

భద్రకు ఏం చెయ్యాలో పాలు పోలేదు చెలికత్తెలూ సావాసకత్తెలూ లేకుండా తోటలోకి రావడమే తను చేసిన పెద్ద తప్పు అనుకుంది

పులి నాకిన మేక ఎల్లలా వణికిపోయింది

ఎటు పారిపోవాలో తెలీక

తల త్రిప్పి చూస్తుంటే అన్ని దిక్కులూ అతనే కనిపించాడు ఒక మూర్తిలోంచి మరో మూర్తి కదిలి వలయాకారంలో తన చుట్టూరా నిలబడ్డారు

భద్రా! నీకేం బయం లేదు నేను నీ వాణ్ణే వుత్తప్పుడు నేనంటే చాలా ఇష్టమంటావు తీరా వచ్చాక ఇప్పుడు పారిపోతావేం అని అన్ని మూర్తులూ ఒకటై, చిత్ర విచిత్ర వర్ణ శోబితుడై శిఖిపింఛ మౌళై ముందుకు వంగి గట్టిగా కౌగలించుకున్నాడు భద్ర కురులు అతని చేతి వ్రేళ్ళలో చిక్కుపడ్డాయి భద్ర నుదుట నుంచి చెదరి జారిన కుంకుమ రేఖలు అతని బుగ్గల మీద మెరిశాయి

భద్ర పరవశించింది

అతని చేయి పట్టుకుని పరుగెత్తింది వెన్నెల వెలుగులో ఏటి ఒడ్డున అతనిని కూర్చోబెట్టి తను అతనిని ఆనుకోబోయింది

ఎడి ఎద దాగినాడో బృందావన విహారి కన్నా! కన్నా అంటూ కేకలు వేస్తూ తేనె పట్టు కదిపితే రేగే మదుపాన మత్త మధ్యపం లాగా ఏటి ఒడ్డున ఎచ్చిగా పరుగెత్తింది మురళీ మోహనుడు అందకుండా పారిపోయాడు ఆ మదుర కంఠ స్వరమే ఆ మనోహర రూపమే ఆ చిలిపి నవ్వులే ఆమెను వెంటాడాయి.

వసుదేవుడి చెల్లెలు శ్రుతకీర్తి కేకయ రాజైన దృతకేతుని వివాహమాడింది వాళ్ళకు భద్ర అనే కూతురు కలిగింది ఆ అమ్మాయిని వాళ్ళు అల్లారు ముద్దుగా పెంచారు కేకయ రాజు కూతురు కాబట్టి ఆ అమ్మాయిని కైకేయి అని కూడా పిలిచేవారు మేనమామ కొడుకు రసిక చక్రవర్తి అని ఇన్నాళ్ళూ వినటమే కాని ఇవేళ స్వయంగా చూసింది తను ఆ అల్లరి పిల్లాడు చిలిపి చింతకాయ ఏటి ఒడ్డున ఎన్నెన్ని వగలు పోయాడూ! ఆ గోపికా లోలుడూ కామిన చోరుడూ బగవంతుడట! కన్నె పిల్లల వేటగాడు దేవుడెలా అవుతాడు? ఇంతకన్నా చిత్రమేమైనా వుందా!

భద్రకు నవ్వొచ్చింది

కళ్యాణమే వైభోగమే

అదే మాట తల్లితో అంటే ఆమె నవ్వి వూరుకుంది నీకు తెలీదులే మా అన్నకొడుకు సామాన్యుడు కాదు బాగా చిన్నగా వున్నప్పుడే పాలు పీల్చి పూతనను చంపాడు శకటా సురుణ్ణి ఎడమ కాలితో ఒక తాపుతంతే ఆ రాక్షసుడి కాళ్ళు తల ముక్కలు ముక్కలయ్యాయి శ్రీమన్నారాయణుడే మా అన్నా వదినల గర్భపలంగా ఉదయించాడంటారు నిజంగా మీ అత్త ఎంత అదృష్టవంతురాలో అంది శ్రుతకీర్తి మేనల్లుడి గొప్పతనానికి పొంగిపోతూ ఆమె అలా అనేసరికి ఆకాశంలో అకస్మాత్తుగా ఒక నీల సూర్యుడు ఉదయించినట్టయింది పరిసరాలన్నీ ఆ కాంతిలో నిండిపోయాయి భద్ర కనుల ఎదుట ఒక దివ్యమోహన విగ్రహం ప్రత్యక్షమయింది

ఆ అతిలోక సౌందర్యమూర్తినీ ఆ దివ్య తేజస్సునీ చూస్తుంటే ఆమె కన్నులు మూతపడ్డాయి ఇప్పుడు ఆమె కన్నుల నిండా మనసు నిండా గోపాల! కృష్ణుడే తనువంతా వేణునాదమే భరించడానికి బారమై పోతున్న మహదానందం

ప్రభూ! నాకు సతిగా నాకు సహచరుడిగా తోడు నీడగా గురువుగా దైవంగా నిన్ను నాలో నిలుపుకోనీ – కృష్ణా! భువనైక మోహనా! నన్ను నీలో కలుపుకో అని కళ్ళతో నే మొక్కింది

శ్రీకృష్ణ బగవానుడు చల్లని చూపులతో ఆమెను అనుగ్రహించి అదృశ్యమయ్యాడు

భద్రకు పెళ్ళి చేయాలని దృతకేతు మహారాజా స్వయంవరం ప్రకటిస్తే కృష్ణుడే వచ్చి ఆమెను గెలుచుకున్నాడు ఆ జగన్మోహన విలాసమూర్తితో మోయలేని ఈ హాయిని మోయనీ అంటూ భద్ర తన బ్రతుకును పంచుకుంది ●

పెద్ద వంట పాత్ర!



పైన కనిపిస్తున్న వంటపాత్ర డిల్లీకి దక్షిణంగా 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న అజ్మీర్‌లో వుందట

మొఘల్ చక్రవర్తి అక్బర్‌పాదుషా అక్కడి ఖ్వాజ్ మొయినుద్దీన్ చిస్తి దర్గాకు యిది బహుమానంగా యిచ్చారట

దేశంలోనే యిది పెద్ద వంట పాత్రగా పేర్కొనబడుతోంది దీని ఎత్తు 10 అడుగులు కాగా వెడల్పు 12 అడుగులట

12 వేల మందికి సరిపడా 4 వేల కిలోల ఆహారాన్ని ఈ పాత్రలో వండే వీలుంది మరి ఆహారం తయారు చేయాలంటే కలియబెడ్తుండాలి కదా! 8 అడుగుల ఎత్తున కట్టిన మెట్లెక్కి వెళ్ళి ఆ పని పూర్తి చేసే విధంగా వంట చెరుకు పెట్టుకునేందుకు కొంత ఖాళీ వుంచి ఆ పాత్ర చుట్టూ మెట్లు కట్టారట

అసలు పాత్ర పాడైపోగా అదే పరిమాణంలో మరొక పాత్ర యిప్పుడు ఉపయోగిస్తున్నారట పెద్ద పెద్ద యినుపషీట్లను కత్తిరించి ఆగ్రా కార్మికులు ఎంతో నేర్పుతో ఆ పాత్రను తయారు చేశారట

ఈ పాత్రలో ఆహారం వండాలంటే 8 గంటలు పడుతుందట

మరి అంత సేపు వంటకి ఎంత వంట చెరకు పడుతుందో మనం ఊహించుకోవచ్చుకదూ!

1568లో చిత్తూరుపై సాధించిన విజయోత్సాహంలో మొఘల్ చక్రవర్తి ఈ పాత్రను దర్గాకు బహూకరించారని ప్రతీతి ●

తలనొప్పి ఎందుకు వస్తుంది?

మన ఆరోగ్యం — వైద్యం

"మన దేహంలోని ప్రతి భాగాన్ని నియంత్రణ చేసేది మెదడు తలనొప్పి వచ్చినా కళ్ళు తిరుగుతున్నా ఫిట్స్ వస్తున్నా దానికి కారణం మన మెదడే! కనుక దాన్ని ఆరోగ్యంగా వుంచుకోవాల్సిన బాధ్యత మనపైవుంది అని అంటున్నారు ప్రముఖ న్యూరాలజిస్టు డా ఎ గోపాలరావుగారు వివిధ వ్యాధులకు సంబంధించి మేమందించే వ్యాసపరంపరలో యిది ఒక వ్యాసం

—సం



న్యూరాలజిస్టు
డా. ఎ. గోపాలరావు., ఎం. డి.

ప్ర డాక్టరుగారూ! చాలామంది తరచు తలనొప్పి అంటుంటారు కదా! అసలు ఈ తలనొప్పి ఎందుకు వస్తుందో వివరిస్తారా?

జ తలనొప్పి చాలా కారణాల వలన రావచ్చు న్యూరలాజికల్‌గా పరిశీలించినప్పుడు నాలుగు రకాల కారణాలు ముఖ్యంగా పేర్కొనవచ్చు అందులో మొదటిది టెన్షన్ వలన వచ్చే నొప్పి రెండవది మైగ్రేన్ హెడ్డేక్ మూడవది క్లష్టర్ హెడ్డేక్ అంటే మత్తుపదార్థాలు తీసుకునేవారిలో ఇది వస్తుంది ఇక నాల్గవరకం బ్రెయిన్ ట్యూమర్స్ వలన వచ్చే తలనొప్పి ఇవికాక మెదడుపైవున్న కవరింగ్‌లో రక్త ప్రసరణలో మార్పు ఎర్పడినప్పుడు తల పై భాగంలో వుండే కండరాలలో రక్త ప్రసరణలో తేడా వున్నప్పుడు మజిల్ కంట్రాక్షన్ వల్ల కూడా తలనొప్పి రావచ్చును అలాగే ఎవైనా జ్వరంలాంటి వ్యాదులు వచ్చినప్పుడు రక్తపోటు షుగర్ వున్నప్పుడు కూడా తలనొప్పి రావచ్చు అలాగే మానసిక సమస్యలతో కూడా రావచ్చు

ప్ర పార్శ్వపు నొప్పి అంటే ఏమిటి? దాని లక్షణాలు ఎలా వుంటాయి? అది పూర్తిగా తగ్గిపోతుందా?

జ తలకు కుడివైపు భాగంన కాని ఎడమవైపు భాగంన కాని ఈ నొప్పి వస్తుంటుంది ఈ నొప్పి సాయింత్రంపూట ఎక్కువగా వుంటుంది కొంతమందికి భోజనం చేసిన తరువాత ఈ నొప్పి తగ్గటం పెరగడం కూడా వుంటుంది కొంతమందికి వాంతులు కూడా అవుతుంటాయి ఒక్కొక్కసారి కళ్ళు తిరగడం పడిపోవడం కూడా వుంటుంది అయితే ఈ రకమైన తలనొప్పి మందులు వాడినా పూర్తిగా తగ్గకపోవచ్చు కొంతమంది లాంగ్‌టరమ్ ట్రీట్‌మెంటు తీసుకోవాల్సి వుంటుంది మందులు వేసుకున్నంతకాలం ఉపశమనంగా వుంటుంది ఇటీవలకాలంలో మంచి మందులు వచ్చాయి

ప్ర కొంతమంది తల తిరుగుతుందంటారు, అలా ఎందుకు జరుగుతుంది? దీనికి ఎమి వైద్యం చేయించాలి?

జ దీన్నే డిజ్జినెస్ లేదా వర్టిగో అని కూడా అంటారు ఈ తల తిరగడమునేది అందరి వ్యక్తులకు ఒకేరకంగా వుండాలని లేదు ముఖ్యంగా బ్రెయిన్ ట్యూమర్ వల్ల రావచ్చు లేదా బ్రెయిన్ హెమరేజి వల్ల కాని బ్రెయిన్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా రావచ్చు అలాగే సెరిబెల్లమ్‌లో మార్పువలన దాంట్లో గడ్డలు వలన దానికి దెబ్బ తగలడం వలన రక్త ప్రసరణలో మార్పువలన కూడా రావచ్చు అలాగే రక్తపోటు అదికంగా వున్నవారిలో కూడా తల తిరగడం వుంటుంది ఒక్కొక్కసారి ఈ కారణాలు ఎవీ లేకుండా సైకలాజికల్ ప్రాబ్లమ్స్ వల్లకూడా తల తిరుగుచున్నట్లు వుండవచ్చు ఇలాంటి లక్షణాలు కనపడ్డప్పుడు వెంటనే న్యూరాలజిస్టు దగ్గర చూపించుకుంటే సరిఅయిన ట్రీట్‌మెంటు ఇస్తారు

ప్ర ఏ యే జబ్బులు న్యూరలాజికల్ ప్రాబ్లమ్స్ క్రిందకు వస్తాయో వివరిస్తారా?

జ తలనొప్పి ఫిట్స్ పక్షవాతం మెదడు నరాల బలహీనత తల తిరగడం మెంటల్ రిటార్డేషన్ వణుకు

పై సంచికలో.....

ముక్కు
చెవి
గొంతు



బిహేవియర్ చేంజి కండరాల జబ్బు నడకలో తేడా ఏకాగ్రత లేకపోవడం జ్ఞానశక్తి తగ్గడం నరాల తిమ్మిరులు మొదలైనవి న్యూరలాజికల్ ప్రాబ్లమ్స్‌గా వర్గీకరించవచ్చు

ప్ర చిన్నపిల్లలలో తలనొప్పి వస్తే ఎలా కనుగొనవచ్చు?

జ 3సం ల దాటిన పిల్లలు తలనొప్పిని చెప్పగల్గుతారు ఆలోపు పిల్లలైతే విపరీతంగా ఏడుస్తుంటారు అయితే ఏడుపుకు యితర కారణాలు కూడా వుండవచ్చు ప్రమాదకరమైన తలనొప్పి అయితే ప్రతిరోజూ అలాగే ఏడుస్తుంటారు అలాంటప్పుడు పెద్దవారికి చేసే పరీక్షలు అన్నీ చేయాల్సి వుంటుంది ఏమైనా పిల్లలలో తలనొప్పి తెలుసుకోవడం కొంచెం కష్టసాధ్యమే'

ప్ర చిన్నబిడ్డ నొప్పి అంటారు కదా' దాన్నిగూర్చి కొన్ని విషయాలు చెప్తారా?

జ దీన్ని కన్‌వల్షన్స్ ఆన్ ఇన్‌ఫెన్ట్స్ అండ్ చిల్డ్రన్స్ (పసిపిల్లల వ్యాధి) అని అంటారు కాళ్ళు చేతులు బిగుసుకుపోవడం మూతి వంకర పోవడం, నాలుక కొరుక్కోవడం, నోటివెంట చొంగ రావడం స్పృహ కోల్పోవడం జరుగుతుంది అలాంటి లక్షణాలు ఏర్పడ్డప్పుడు వెంటనే వైద్యుని దగ్గరకు తీసుకువెళ్ళాలి నాలుక కొరుక్కోకుండా చూడాలి. శరీరంపై బట్ట వదులు చేయాలి. తల ప్రక్కకు వాల్చి వుంచాలి త్వరగా వైద్యం చేయించకపోతే మెదడుకు సంబంధించిన జబ్బులు రావటానికి ఆవకాశం వుంది తద్వారా బుద్ధి మాంద్యం కూడా ఏర్పడవచ్చు.

ప్ర పిట్స్ ఎందుకు వస్తాయి? ట్రీట్‌మెంటు తీసుకుంటే పూర్తిగా తగ్గిపోతాయా?

జ ఇది న్యూరలాజికల్ ప్రాబ్లమ్. బ్రెయిన్‌లో ఎలక్ట్రికల్ వోల్టేజ్ మార్పునే పిట్స్ అంటారు దీనికి జనిటిక్ బయోకెమికల్ యాంజామెటిక్ ఎలక్ట్రోలైటిక్, ఎలక్ట్రిక్ రేంజిలో మార్పు వచ్చి ఫిట్స్ రావచ్చు ఎక్కువమందిలో జనిటక్ కారణమే వుంటుంది ఇ ఇ జి, సిటి బ్రెయిన్ స్కానింగ్ చేయడం ద్వారా ఫిట్స్‌కు

కారణం తెలుసుకోవచ్చు' కాళ్ళూ చేతులు కొట్టుకో వడం మూతి వంకరపోవడం సొంగ రావడం స్పృహ కోల్పోవడం జరుగుతుంది కొంతమందిలో తిరిగి స్పృహ వచ్చిన తరువాత మనిషి వింతగా ప్రవర్తించవచ్చు దీనినే పోస్టు ఎపిలెక్టివ్ ఆటో మేటిజం అంటారు' కొంతమందిలో ఈ పిట్స్ లైట్‌గా కూడా రావచ్చు అప్పుడు సొంగ రాదు నాలుక కొరుక్కోవడం కూడా వుండదు కొంతమందిలో పడిపోవడం మూతి వంకర్లుపోవడం లాంటివి లేకుండా వినికిడి చూపులలో తేడా వస్తుంది కళ్ళలో రంగులు కనపడుతుంటాయి వింతగా ప్రవర్తిస్తుంటారు దీన్ని టెంపోరల్ లోబ్ ఎపిలెప్సీ అంటారు 3 నుంచి 5 సంవత్సరాలు ట్రీట్‌మెంటు తీసుకోవాలి పరిస్థితిని బట్టి కొంతమంది జీవితకాలమంతా మందులు వాడాల్సివుంటుంది

(ఇంటర్వ్యూ హిప్నాటిస్ట్ టి ఎస్ రావ్)



మత్తు పదార్థాలవల్ల త్వరగా వృద్ధాప్యం

మత్తు పదార్థాలు రక్తపు పోటుకు ఉపయోగించే మందులు ఆస్ప్రిన్ వంటి నొప్పుల బాధా నివారిణులు – త్వరగా వృద్ధాప్యం రావటానికి దోహదిస్తాయట వీటిని తీసుకోవటం మానివేస్తే వృద్ధాప్యం మన చెంతకు అంత త్వరగా చేరదని అమెరికన్ పరిశోధకులు చెప్తున్నారు

ఈ విధంగా మత్తు పదార్థాలను, మందులను తీసుకున్న 308 మంది రోగులను అధ్యయనం చేసి వృద్ధాప్య లక్షణాలను కనుగొన్నారట ప్రతి విషయాన్ని మరిచిపోవటం చికాకు మాట కోల్పోవటం, కదలలేకపోవటం వంటి లక్షణాలకు వారు గురయ్యారట మత్తు పదార్థాల సేవనాన్ని తగ్గించిన 10 శాతం మందిలో మెరుగుదల కనబడిందట

మత్తు పదార్థాలు మొదలైన వాటి వల్ల 'కొంతమందికి మతిభ్రమించే అవకాశాలు కూడా లేకపోలేదట అందువల్ల వీటిని మానివేయటం మంచిదని లేకపోతే వృద్ధాప్యంతో 'పాటు మతిభ్రమణం కూడా కలుగుతుందని' వారు చెబుతున్నారు

ఫాల్గుణిడైరీ

బ్రెజిల్‌లో తరిగిపోతున్న జనాభా!

ప్రపంచం అంతా దాదాపు యీ పెరిగే జనాబాకి తల్లడిల్లిపోతూంటే బ్రెజిల్‌దేశంమటుకు జనాబా పెంచుకోడానికి ప్లానులు వేస్తోందట ఈ విషయాన్ని బాహియా విశ్వ విద్యాలయంలో పోర్చుగీసు బాషలో గణితశాస్త్రం బోధిస్తున్న ప్రొఫెసర్ గోనుల నారాయణరెడ్డిగారు ఇటీవల శలవుమీద స్వదేశం వచ్చిన సందర్భంలో తెలిపారట వార్త!

ప్రాణం తీసిన పుత్రోత్సాహం!

రాజంపేటకు చెందిన జానకిరామయ్య అనే ఆయన మొన్న శనివారం 18వ తేదీ తన కొడుకు చదువుతున్న స్కూలులో జరిగే ఆటల పోటీలు చూడ్డానికి వెళ్ళారట ఇన్‌పంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో ఆరోతరగతి చదువుతున్న ఆయన కొడుకు రన్నింగ్ రేసులో మొదటిస్థానం పొందేసరి కాయన సంతోషంతో ఎగిరి గంతేసి ఆ ఆనందంలో గుండె యిట్టే పట్టి అక్కడి కక్కడే చనిపోయారట

రహస్య ప్రేమాయణం - భార్య హత్య

వెత్రాపట్నీ హరిజన కాలనీకి చెందిన పూవన్ బార్య కుళ్ళసాకి అదే వూరుకు అదే కాలనీకి చెందిన వో యువకునితో రహస్య ప్రేమాయణం కామాయణం పెట్టుకున్నదట ఇది తెలుసుకున్న పూవన్ తన బార్యను చాలాసార్లు మందలించాడట అయినా ఆమె నిర్భయంగా కట్టుకున్నవాడితో వున్నంత దీమాగా అతనితో తిరుగనారంబించిందట ఒకరోజీ ఘర్షణలో పూవన్ తన బార్యను వో పెద్ద రాయి పెట్టి నెత్తి చితకేసి చంపేశాడట

కుటుంబ నియంత్రణపై విద్యార్థుల అభిప్రాయం!

ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ విద్యాలయాలలో చదువుకున్న విద్యార్థులలో చాలామంది కుటుంబ నియంత్రణ వుండడం చాలా అవసరమనే అంటున్నారట. తిరుపతి వెంకటేశ్వర విశ్వ విద్యాలయం జనాభా అధ్యయన విభాగం అధిపతి డాక్టర్ గురుమూర్తిగారు వివిధ కళాశాలల్లోని విద్యార్థులలో వో 1100 మందిని చేసిన సర్వేలో 50 శాతం మంది ఒక్క కొడుకైనా వుండాలని 34 శాతం మంది ఇద్దరు కొడుకులు కావాలని అన్నారట

పాకిస్తాన్‌లో కట్న పిశాచి విలయతాండవం!

పాకిస్థాన్‌లో కట్నాల విజృంభణ పెచ్రేగిపోతోందట. పెళ్ళి కూతురు వైపువారు పెళ్ళి కొడుకు వైపు వారందరికీ విధిగా బట్టలు పెట్టాలని కూడా చాలాచోట్ల నిబందన లున్నాయట సంపన్న కుటుంబాలలో 'షహాకిజోడా' అనే వధువు దుస్తులకే 50 నుంచి 80 వేల వరకూ సంపన్నులు ఖర్చు చేస్తున్నారట ఇవ్వలేనివారు యీ కట్న పిశాచి చేతుల్లో నలిగి చస్తున్నారట దీనికి కొంతవరకూ భారతీయ ప్రభావం ప్రసరించడం కూడా వొక కారణమేనని పాకిస్థాన్‌కు చెందిన అహమ్మద్ అనే ఆవిడ ఢిల్లీలో అన్నారట ఇదీ మరీ బావుంది

అదరగొడుతున్న కప్పకాళ్ళ వాసన!

చైనీయులు కప్ప కాళ్ళను లొట్టలు వేసుకుంటూ తింటారట ఆ దేశానికి యీ దేశం నుంచి రహస్య ఆదేశాలమీద యీ సరుకు పోవడాన్ని అరికట్టడాని కిటీవల విజయవాడ రైల్వే స్టేషనులో చేసిన హఠాత్తు సోధనలో వో అయిదు బుట్టల కప్పల కాళ్ళు దొరికాయట కలకత్తా ఎగుమతి కాబోతున్న యీ అయిదు బుట్టలనూ అరెస్టు చేసి అనక అలానే వదిలేశారట దాంతో కుళ్ళిపోయిన యీ కప్పకాళ్ళ బుట్టల్లోంచి వచ్చే వాసన ఒక్క విజయవాడ స్టేషనునేగాక వాడవాడనీ అదరగొట్టోందట ఈ బుట్టలు ఏ పోలీసూ తమ స్వాదీనంలోకి తీసుకోలేదట వార్త

ప్రాణంతీసిన కలర్ టి.వి.!

వెంకటేశపురి అనే గ్రామానికి చెందిన జయపాల్ అనే వో స్కూలు టీచరు మత్స్యసముద్రానికి చెందిన రంగస్వామివద్ద వో అయిదూ వేలు అప్పు చేసి దానిమీద తన వద్ద వున్న డబ్బుతో కలర్ టి వి కొనుక్కున్నాడట అనకతనికి పక్షవాతం రావడంతో అప్పు అనుకున్న ప్రకారం తీర్చలేకపోయాడట మొన్న ఫిబ్రవరి 22వ తేదీ వుదయం అయిదింటికి రంగస్వామి తమ్ముడుకు లోకనాదన్‌తో కలసి వో ట్రాక్టరు తోలుకుంటూ వచ్చి నానా గలాటా చేశాడట జయపాల్ వాళ్ళకు ఏదో సమాధానం చెప్పి పంపేశాడట అతను స్కూలుకు వెళ్ళాక మళ్ళీ వాళ్ళిద్దరూ జయపాల్ యింటికి వెళ్ళారట జయపాల్ బార్య చంద్ర మళ్ళీ అదే వార్త చెప్పి ఒక్క నిముషం కూర్చోండి కాఫీ యిస్తాను అని కాఫీ పెట్టి యిచ్చిందట కాపి త్రాగి వారు ఆమె వంటింట్లో వున్న సమయంలో రక్కున ఆ టి వి ని తమ ట్రాక్టరులో పెట్టేసుకు బయల్దేరారట బయటికి వచ్చిన చంద్ర యిది చూసి ట్రాక్టరు బయల్దేరనివ్వకపోయేసరికి ఆమెన్ను లాగి క్రింద పడేసి ట్రాక్టరు ఆమె మీంచి పోనిచ్చి ఆమెను చంపేసి నింపాదిగా అందరూ చూస్తుండగా వెళ్ళిపోయారట

కాల్పనిక సాహిత్యపు వాస్తవపు అంకెలు!

1966 మార్చిలో మొదటి సారి అచ్చయిన 'వాలీ ఆఫ్ డాల్స్' అనే నవల 1987 మార్చి నాటికి మొత్తం 2,87 12,000 ప్రతులు అమ్మకమయి ప్రప్రథమ స్థానంలో ఉంది ఈ నవలా రచయిత్రి జాక్విలిన్ సుసాన్ (శ్రీమతి ఇర్వింగ్ మాన్స్ ఫీల్డ్ 1921– 74) మొదటి ఆరు నెలల్లోనే బాంటమ్ ప్రచురణ సంస్థ ఈ నవల 68 లక్షల ప్రతులు అమ్మింది

డి హెచ్ లారెన్స్ రాసిన లేడీ చాటర్లీస్ లవర్ బ్రిటన్‌లో ఇప్పటి వరకూ ఒకేసారి అత్యధిక ప్రతులు అచ్చయిన పుస్తకం! పెంగ్విన్ బుక్స్ లిమిటెడ్ వాళ్ళు దాన్ని 30 లక్షల ప్రతులు ఒకే సారి అచ్చు వేశారు 1987 మే నాటికి ఈ నవల 47,35,000 ప్రతులు అమ్మకం అయింది.

అలిస్టేర్ స్టువార్ట్ మెక్‌లీన్ (1922– 87) మొత్తం 30 పుస్తకాలు రాశాడు వాటిలో 8 పుస్తకాలు ఒక్క బ్రిటన్‌లోనే పది లక్షల ప్రతులకు పైగా అమ్మకం జరిగాయి ఆయన నవలలు 28 భాషల్లోకి అనువాదం అయ్యాయి 13 నవలల ఆధారంగా సినిమాలు వచ్చాయి ప్రతి 18 సెకన్లకు ఒక మెక్‌లీన్ నవల అమ్ముడవుతుందని అంచనాలు తెలుపుతున్నాయి

నికోలస్ మొన్సారత్ (1910–79) రాసిన ది క్రుయెల్ సీ 1951 లో కాసెల్ ప్రచురణతో అచ్చయిన మొదటి కూర్పులోనే 12 లక్షల ప్రతులు అమ్మకం జరిగింది.








ఆ నొప్పికి స్ట్రాంగ్ చికిత్స అత్యంతావశ్యం

విపరీతమైన తలనొప్పులు వొళ్ళునొప్పులు భరించలేని నరముల తీపులు మరియు బెణుకులు—వీటన్నిటికీ అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్‌బామ్ వుపశమనము చేకూర్చగలదు


మీకు సుపరిచితమైన అమృతాంజన్‌లో యిమిడివున్న మూలపదార్థాములే మరింత శక్తివంతంగా సమ్మిళితం చేయబడినాయి అమృతాంజన్ స్ట్రాంగ్‌లో విపరీతమైన నొప్పులను బాధలను త్వరితంగా వుపశమింప జేయగలందులకే స్ట్రాంగ్‌గా తయారుచేయబడింది అమృతాంజన్ స్ట్రాంగ్

అమృతాంజన్ స్ట్రాంగ్



మిక్కిలి బాధాకరమైన నొప్పులకు

OBM 831 TG



అత్తగారు నూతి పళ్ళెంలో కూర్చుని ఆ కంచు మరచెంబుని చింతపండుతో తళతళలాడేలా తోముతూంటే సావిత్రి వొళ్ళు భగ్గుమని మండిపోయింది.

ఆవిడ కాపురానికి వెళ్తూంటే తల్లి ప్రయాణంలో మంచినీళ్ళు ఉండాలంటూ అత్యంత ఆప్యాయంగా ఇచ్చిందట ఆ మరచెంబున్ని అంతే ఆ క్షణం నుంచీ ఆవిడకా మరచెంబు అంటే ప్రాణప్రదం అయిపోయింది.

భోజనాల దగ్గర నుంచీ పడకటింటి వరకూ అదొక ప్రత్యేకమైన స్థానం ఆక్రమించుకుంది ఆమె జీవితంలో

మావగారు పోయాక వెనుకటి జ్ఞాపకాలకు మరీ ఆధారమై పోయిందా మరచెంబు ఆవిడకు.

కనీసం వారానికి ఒకసారైనా దాన్ని శుభ్రంగా తోమి ఎదురుగా ఉంచుకుంటేనే కాని ఆవిడకు తోచదు.

ఆ మరచెంబు అంటే ఆవిడకు అంతులేని మమకారం.

సావిత్రికి మాత్రం దాన్ని చూస్తుంటే భలే కోపం. గుండ్రాయిలాంటి దాన్ని చూస్తుంటే మోటుగా అసహ్యంగా అనిపిస్తుందామెకి అయినా అందమైన స్టీలు సామగ్రి ఫేషన్ అయిన ఈ రోజుల్లో అత్తగారు ఆ కంచు మరచెంబుని పట్టుకుని వ్రేలాడటం ఆమెకి సుతరాము నచ్చలేదు

పైగా దాన్ని తోమటానికి కనీసం వారానికి ఓ పంపు చింతపండు దండుగ ఖర్చు ఒకటి

అక్కడికీ ఒకసారి అత్తగారితో మంచిగానే-"ఏమిటత్తయ్యా ఆ మరచెంబుని పట్టుకుని వ్రేలాడతారింకానూ. హాయిగా మార్చేసుకుని ఓ స్టీలు మరచెంబు తీసుకోకూడదూ?... అదీకాక ఏ అర్ధరాత్రైనా చేయి జారి కాలి మీదో, చేతి మీదో పడితే ఇంకేమైనా ఉందా... ఎందుకొచ్చిన అవస్థలు చెబుదురూ?" అంది సావిత్రి.

ఆ మాటలకు ఆవిడ ఘక్కుమని నవ్వేసి-"అమ్మో... దాన్ని మార్చెయ్యటమే?... వద్దు తల్లీ... వద్దు... మీ మామగారు విడిచిపోయినప్పట్నుంచీ అదే నాకు తోడైంది. దాన్ని కళ్ళ ముందు ఉంచుకునే కాలం కడతేర్చుకోనీ" అంది.

సావిత్రి ఇక ఏం అనలేకపోయింది.

ప్రక్కకి వెళ్ళి పళ్ళు మాత్రం నూరుకుంది.

పిల్లలు నాయనమ్మ దగ్గర చేరి కబుర్లాడుతూ హాస్యంగా- "ఏం నాయనమ్మా... ఈ మరచెంబుని మోయటానికి తాతయ్య రోజూ కసరత్తు చేసేవాడా?" అంటూ అడిగితే-

"పొండిరా బడవాయిలూ . ఆ రోజుల్లో తిళ్ళు వేరు... మనుషుల ఓపిక వేరు. మీలా పిట్ట తిండి తిని బక్కరాయుళ్ళుల్లా ఉండేవారకునే వారేమిటి?" అనేది వాళ్ళ బుగ్గల్ని ముద్దుగా చిదుముతూ ఆవిడ.

అది ప్రక్క గదిలో భర్తకి ఏ కాఫీయో, టీనో అందిస్తున్న సావిత్రి వింటూ- "ఆ దిక్కుమాలిన మరచెంబుని మోయటానికి ఆయనగారు ఆస్తి అంతా హరించుకు పోయేలా ఆబగా ఘటోత్కజుడి తిండి తినటం... ఆ సంగతి సిగ్గు లేకుండా చెప్పుకోవటం .. ఛీ.. ఛీ" అని చీత్కరించుకునేది.

అతనికీ విషయం మామూలే కనుక ఏం పట్టించుకోకుండా తన ధ్యాసలో తనుంటే-

"ఏవండీ... నేను మళ్ళీ చెబుతున్నాను... ఆ దిక్కుమాలిన శనిగొట్టు మరచెంబుని నేను భరించలేను. దాన్ని ఏ కాలువలో నో, చెర్లో నో విసిరేసి రండి" అనేది అతను మౌనానికి వొళ్ళు రగిలిపోతూంటే.

అప్పటికీ అతను మాట్లాడేవాడు కాదు

సావిత్రి మరీ రెచ్చిపోయేది.

"ఛీ ఇంటికెవరు వచ్చినా దాన్ని చూసి నవ్వటమే. మొన్న హైదరాబాద్ నుంచి మా ఫ్రెండ్ రాజీ వచ్చినప్పుడు దాన్ని చూసి ఏమందో తెలుసా?.. ఏమే... ఆ గుండు చెంబు నాకు ఇవ్వకూడదూ.. తీసుకెళ్ళి సాలార్‌జంగ్ మ్యూజియంకి అమ్మేస్తాను మూడో పులకేసి తాతగారిదని చెప్పి.... అంటూ పకపకమని నవ్వటం మొదలుపెట్టింది తెల్సా?" అంది మరింత ఉక్రోషంగా

"ఏమిటి సావిత్రీ ఆ చిందులు?... అమ్మకి ఆ మరచెంబు ప్రాణం. దాన్ని ఆవిడ నుంచి ఎలా దూరం చేస్తావ్?" అంటూ విసుక్కుని అక్కడి నుంచి లేచి వెళ్ళిపోయేవాడు సావిత్రిలో కోపంకి మరింత ఆజ్యం పోస్తూ.

ఒకసారి మాత్రం సావిత్రి బాగా గట్టిగా నిశ్చయించుకుంది ఆ మరచెంబు పీడ వదుల్చుకోవాలని. ఆ అవకాశం కూడా అలాగే వచ్చిందామెకు.

అత్తగారు ఓ పది రోజులు ఖాయిలా పడటం జరిగింది. ఆ పది రోజులు ఆవిడ ఈ లోకంలో లేదనే చెప్పాలి. మగతగా పడుకుని మరో లోకంలో ఉండేది.

భర్తా, పిల్లలూ ఇంట్లో లేని సమయం చూసి అత్తగారి మంచం ప్రక్కన ముక్కాలిపీట మీద నున్న మరచెంబుని తీసి వీధిలోకి వచ్చిన ఇత్తడి సామాను వాడికి అమ్మేసి... వెంటనే బజారు వెళ్ళి ఓ స్టీలు మరచెంబూ, నాలుగు టిఫిన్ ప్లేట్లు కొని తెచ్చింది.

అప్పుడుగాని ఆమె హృదయం తేలికపడలేదు.

బామ్మగారి కంచు మరచెంబుని గురించి అడిగిన పిల్లల్ని గుడ్లురిమి చూసి నోళ్ళు మూయించింది.

మరచెంబు గురించి ప్రశ్నించిన భర్త మాటలు వినపడనట్టు నటించి కొత్తగా కొన్న స్టీలు మరచెంబూ, స్టీల్ గ్లాసు తెచ్చి చూపించి "బాగున్నాయి కదూ?" అంది ముచ్చటగా సావిత్రి.

"రాక్షసి" అనుకున్నాడు అతను లోలోపలే విస్తుపోయిగా.

సావిత్రి అత్తగారి ఆరోగ్యం కుదుటపడింది. ఆవిడకు తన మంచం ప్రక్కన ఉండవలసిన మరచెంబు కనపడలేదు.

కొడుకు ముఖం చాటు వేయటం-

మనవలు జాలిగా చూడటం-

కోడలు తను చూస్తుండగా స్టీలు మరచెంబు బీరువా నుంచి తీసి కొడుకు పక్కన ప్రక్కన పెట్టటం-

చెప్పకనే మరచెంబు ఏమైందో విషయం చెప్పాయి. ఆవిడ గుండెలు బరువెక్కాయి... దుఃఖంతోనూ, బాధతోనూ, బెంగతోనూ- భర్త పోయినప్పటి శూన్యత మళ్ళీ మరచెంబు కనపడక పోవటంతో ఆమెని ఆవహించింది.

ఏదో తోడు కోల్పోయినట్టు అనిపించసాగింది ఆవిడకు.

క్రమంగా మళ్ళీ క్షీణించింది ఆవిడ ఆరోగ్యం. రాత్రీ- పగలూ మరచెంబునే కలవరించిందావిడ. అలా కలవరిస్తూనే ఆవిడ ఓ రోజు కన్నుమూసింది.

ఆమె మరణం సావిత్రిని భర్త దృష్టిలోనూ- పిల్లల దృష్టిలోనూ నేరస్థురాల్ని చేసింది. చాలా రోజులు ఆవిడ్ని వాళ్ళు అదో మాదిరి చూపులతో వేధించేవారు.

కాలం మరింత ముందుకు సాగింది.

సావిత్రి భర్త హఠాత్తుగా మరణించాడు.

కూతురు పెళ్ళయి కాపురానికి వెళ్ళిపోయింది. కొడుక్కి పెళ్ళయి కాపురానికి వచ్చింది కోడలు.

వస్తూనే మార్పులూ- చేర్పులూ మొదలు పెట్టింది.

ఆమె చూపు మొదటగా పడింది ఆ ఇంట్లో ఉన్న పెద్ద సైజు పందిరపట్టె మంచం మీద.

"ఏమిటండీ ఈ దయ్యం మంచం?... పిచ్చైన వేసుకుని ఎక్కాలా ఏమిటి?" అని విసుక్కుంది ఆ కొత్త కోడలు.

సావిత్రి మనస్సు చివుక్కుమంది.

"అదేమిటమ్మా... అది మా పుట్టింటి వాళ్ళిచ్చిన మంచం. దాన్ని దయ్యం, భూతం అంటావేమిటి?" అంది సావిత్రి నొచ్చుకుంటూ.

కోడలు సమాధానం చెప్పలేదు.

మూతి మూడు వంకర్లు తిప్పి అక్కడ నుంచి లోపలకు వెళ్ళిపోయింది.

ఆ తర్వాత ఓ రోజు సాయంకాలం గుడికి వెళ్తున్న సావిత్రికి కొడుకుతో కోడలు అంటున్న మాటలు వినిపించి గుమ్మం దగ్గరే ఆగిపోయింది.

"ఏమండీ... ఆపాడు మంచం గదంతా ఆక్రమించి ఇరుగ్గా తయారయ్యిందండి... దాన్ని మార్చేసి హాయిగా ఓ డబుల్ కాట్ కొందామండీ. ఫేషన్‌గానూ ఉంటుంది... గదిలో కాస్తంత స్థలమూ మిగులు తుంది" అంటోంది కోడలు.

"ఫిఫ చెప్పమంటావ్ గద్దా?... అమ్మ బాధపడు తుందేమోనని ఆలోచిస్తున్నాను". అంటున్నాడు కొడుకు.

"ఆవిడ బాధపడతారని నన్ను ఆ దయ్యం మంచంతో యాతన పడమంటారా?... నా వల్ల కాదు". అంటోంది కోడలు.

నీరసంగా నిస్సత్తువగా లోపలికి వచ్చి తన గదిలో ప్రవేశించి మంచం ప్రక్కన ఉన్న స్టీలు మరచెంబు అందుకుంది మంచినీళ్ళు త్రాగటానికి.

ఆ మరచెంబుని చూస్తుంటే గతం గుర్తుకు వచ్చిందామెకు. దాని కోసం కంచు మరచెంబుని అమ్మేసినప్పుడు అత్తగారు పడిన వేదన మనసులో మెదిలి సావిత్రికి కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లాయి. తన తండ్రి కొత్త కాపురానికి ఇచ్చిన తాతలనాటి పందిర మంచం అంటే తనకి ఉన్న మమకారమే ఆవిడకు ఆ కంచు మరచెంబు పట్ల ఉండేదని తెలుసుకోడానికి ఎంత కాలం పట్టింది?

తను చేసిన అపచారానికి మనసులోనే లెంపలు వేసుకుంది సావిత్రి అత్తగారిని స్మరించుకుంటూ.


కోడలు ఆ మంచం జోలికి కనీసం తను బ్రతికి ఉండగానైనా పోకుండా ఉంటే బాగుండునని వేయి దేవుళ్ళకి మొక్కుకుంది సావిత్రి.

అయితే ఆమె ప్రార్థన ఏ దేవుడి చెవిన పడలేదు.

ఒక రోజు మధ్యాహ్నం పొరుగింటి ఆమెతో ఊళ్ళోకి వచ్చిన స్వాముల వారిని చూసేందుకు వెళ్ళి సాయంకాలం తిరిగి ఇంటికి వచ్చిన సావిత్రికి వ్రణంగి తనకి అత్యంత ప్రియమైన పందిరమంచాన్ని విడదీసి రంపంతో కోస్తూ కనిపించాడు.

ఆ కోత మంచానికి కాకుండా తన గుండెనే అన్నంత బాధపడింది సావిత్రి. ఆ దృశ్యం చూడలేని సావిత్రి అలాగే నేల మీదకు వాలి పోయింది.

❁





ఇదండీ! పద్మ మహల్!

అలనాడు శ్రీ కృష్ణదేవరాయలవారి కాలములో, ఆయన పాలనలో ఆంధ్ర దేశము మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగిపోయింది. విద్యానగరిలో అత్యంత విలువ గల రత్నాలు అంగళ్ళలో అరుబయట అమ్మేవారట. ప్రజలు చింతాకంత వికారములేకుండా హాయిగా కాలము వెళ్ళబుచ్చారు.

మరి నాటి రాజకుటుంబీకులు, ప్రత్యేకించి అంతఃపుర కాంతలు, కాంతులీనే పాలరాతి భవనాల్లో పట్టు పాన్పులపై పవ్వళించేవారు. ఉబుసుపోకకు సాయం సమయాల్లో కులాసాగా కబుర్లు చెప్పుకుంటు కాలము గడపడానికి, కళలకు కాణాచిగా నిలిచిన సుందర మందిరాల్లో విహరించేవారు. అటువంటి విహార భవనమే పద్మమహల్. రెండంతస్తులున్న ఈ విలాస భవనాన్ని రెండడుగుల ఎత్తున్న రాతివేదికపై, కాల్చిన ఇటుక, 'పాలగార'లతో నిర్మించారు. అది యిప్పటికీ గత వైభవాలకు దర్పాలకు, హోదాలకు ప్రతీకగా నిలిచి, పర్యాటకుల నానంద పరుస్తుంది. గత స్మృతుల నెమరువేసుకుంటూ నిలిచి వుంది. దీన్ని పద్మ గుచ్ఛములా నిర్మించడము చేత దీనికా పేరు వచ్చింది. దీనిలో మండు వేసవిలో నయితం నిండు పున్నమినాడు, మంచుపల్లకిలో నున్న అనుభవము కలిగిస్తుంది. ప్రక్కనున్న అంతఃపురం నామరూపాలు లేకుండ నశించి పోయినా, పద్మమహల్ మాత్రం పర్యాటకుల నానంద పరుస్తూ కాలగమనానికి తట్టుకొని నిలబడివుంది.

—శ్రీమతి పి. విజయలక్ష్మీరెడ్డి





మురికివాడలో పుట్టిన భీమసేనుడు!

బాక్సర్‌లు పింక్లన్ థామస్, టి బెర్బిన్ బొనిస్మిత్ టిరెల్ బిగ్స్ ...


ఇంకా మహమద్ అలీని ఓడించిన లారిహోమ్స్ మొదలగువారు మైక్‌టైసన్‌ను సవాలు చేసి చిత్తయిపోయారు ఇక 1976 ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని నెగ్గిన మైక్ స్పింక్స్ హెవీవెయిట్ టైటిల్ కొరకు మైక్‌టైసన్ను సవాలుచేశాడు జూన్ 88లో అట్లాంటిక్ సిటీలో జరిగిన ఈ పోరాటంలో టైసన్ కేవలం 93 సెకన్లలో స్పింక్స్‌ను నేలకూల్చాడు ఈ పోటీ బాక్సింగ్ చరిత్రలో అతి త్వరితంగా ముగిసిన నాల్గవ పోటి ఈ విజయంతో మైక్‌టైసన్‌కు 22 మిలియన్ల డాలర్లు లభించాయి

పిల్లల జైలు నుం[illegible] 'రంగ్'లోకి

— [illegible]

ప్రపంచ హెవీవెయిట్ బాక్సింగ్ ఛాంపియన్ మైక్‌టైసన్ జీవిత చరిత్ర చూస్తుంటే ఎంతో వీరోచితంగా వుంటుంది న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ మురికివాడల్లో పుట్టి పెరిగి, బాల నేరస్థుడుగా పేరుగాంచి తన 18వ ఏట ప్రపంచ హెవీ వెయిట్ ఛాంపియన్ అయి ఆశేషకీర్తి కోట్లాది రూపాయలు ఆర్జించిన బాక్సింగ్ క్రీడాకారుడు మైక్‌టైసన్

కిర్‌పాట్రిక్‌గా జన్మించిన మైక్‌టైసన్ తండ్రి చిన్నప్పుడే కుటుంబాన్ని విడిచి ఎటో జాడ తెలియకుండా వెళ్ళిపోయాడు తల్లితో బ్రూక్లిన్‌గెట్టో (మురికివాడ)ల్లో పెరిగిన మైక్‌టైసన్ బాల్యదశ చాలా ఒడుదుడుకుల్లో జరిగింది. బాల నేరస్థులు రౌడి మురాలతో అల్లరి చిల్లరగా తిరిగిన మైక్‌టైసన్ సర్బ్‌హైడ్ స్కూల్ (బాల నేరస్థుల ద్రువీకృత పాఠశాల)లో వుండగా బాక్సింగ్‌మీద ఆసక్తి కలిగింది. అక్కడే బాక్సింగ్‌లో కొంత ప్రావీణ్యత సంపాదించాడు. వసుధా బలవంతుడైన మైక్‌టైసన్ సర్బ్‌హైడ్ స్కూలు నుండి వచ్చాక మంచి బాక్సర్‌గా పేరుగాంచాడు. 1984 లాస్‌ఏంజిలిస్ ఒలింపిక్స్‌లో అమెరికన్ బాక్సింగ్ జట్టులో వుండాల్సింది కాని ట్రయల్స్‌లో టిరెన్‌బిగ్స్ మీద పాయింట్ల తేడాతో ఓడాడు. (ఎంపికయిన టిరెన్ బిగ్స్ లాస్ ఎంజిలిస్ ఒలింపిక్స్‌లో సూపర్ హెవీ వెయిట్‌క్లాస్‌లో బంగారుపతకాన్ని నెగ్గాడు.



బాక్సర్‌గా పేరు

1985లో మైక్‌టైసన్ ప్రొఫెషనల్ బాక్సర్‌గా మారాడు ప్రఖ్యాత బాక్సింగ్ మేనేజర్ కస్ డీ అమాటో మైక్‌టైసన్ సామర్థ్యాన్ని గుర్తించి అతన్ని తన పర్యవేక్షణలోకి తీసుకున్నాడు ఇక టైసన్ బాక్సింగ్‌లో మంచి ప్రావీణ్యత పదును పెరిగింది తాను ప్రొఫెషనల్‌గా మారిన 1985 సంవత్సరంలో నే మైక్‌టైసన్ ప్రపంచ హెవీవెయిట్ టైటిల్‌ను గెల్చాడు బాక్సింగ్ చరిత్రలో ఎవరు యింత చిన్న వయస్సులో ప్రపంచ హెవీవెయిట్ టైటిల్‌ను నెగ్గలేదు

రానురాను మైక్‌టైసన్ ఒక భయంకర బాక్సర్‌గా తయారయ్యాడు. అతని ముందు ఎవ్వరు నిలబడలేక పోయేవారు. అతను నెగ్గిన మొదటి 18 పోటీలు నాక్ ఔట్‌గా ముగిశాయి. ప్రముఖ

[illegible]గత జీవితం

అటు బాక్సింగ్ బరిలో టైసన్ ఘన విజయాలను సాధిస్తుంటే యిటు అతని వైవాహిక అంతరంగిక



సమస్యలు ఎక్కువయ్యాయి. ఫిబ్రవరి 1988లో మైక్‌టైసన్ నటి అయిన రాబిన్ గివెన్స్‌ను వివాహమాడాడు. అయితే నాజూకుగా కాలేజి విద్య వున్న గివెన్స్‌కు మొరటి ముష్టి యోధుడైన టైసన్‌కు ఏమి సరిపడలేదు. పెళ్ళయిన కొన్ని నెలలకే వారిలో వివాదాలు వచ్చాయి. తనను, తన తల్లిని హింసిస్తున్నాడని. తన ధర గల కారును చెట్టుకేసి కొట్టాడని న్యూజెర్సీలో వున్న తన బంగళాను నాశనం చేశాడని. టైసన్ మూర్ఖుడని ఒకరకమైన మానసిక వ్యాధులకు గురియై ఆత్మహత్య చేసుకునే లక్షణా లున్నాయని రాబిన్ గివెన్స్ ఆరోపణలు చేయడమేగాక విడాకులు కూడా కోరింది. ఇటువంటి సమస్యలు ఒత్తిళ్ళలో అసలు పోట్లాడగలడా అని అంద రనుకున్నారు. కాని స్పింక్స్‌ను 93 సెకన్లలో ఓడించి, తన మీద ఈ సమస్యల ప్రభావం ఏమీ లేదని ప్రపంచాన్కి రుజువుచేశాడు. టైసన్ స్పింక్స్ నోడించిన తర్వాత బ్రిటిష్ బాక్సర్ ఫ్రాంక్ బ్రూనో ప్రపంచ హెవీవెయిట్ టైటిల్‌కొరకు టైసన్ని సవాలుచేశాడు.

భీమబలుడు టైసన్

ఫ్రాంక్ బ్రూనో బ్రిటిష్, యిరోపా, కామన్‌వెల్త్ బాక్సింగ్ ఛాంపియన్. అతను పోరాడిన 35 పోటీల్లో 33 సునాయాసంగా నెగ్గాడు. ఈ దిగ్గజాల మధ్య పోటీ 1988లోనే లండన్‌లో జరగవలసింది. ఇంతలో టైసన్ అంతరంగిక సమస్యలు బాగా విషమించాయి.

ఒక వీధి పోరాటంలో చేతి వ్రేలు విరగ్గొట్టుకున్నాడు. తర్వాత ఒక కారు ప్రమాదం జరిగింది. పైగా భార్య రాబిన్ గివెన్స్‌తో విడాకుల తగాదా! ఈ సమస్యల వల్ల ఈ పోటీ అయిదు సార్లు వాయిదా పడింది.

25-2-89న లాస్‌వెగాస్‌లో జరిగే ఈ పోటీలో విజేత ఎవరా? అని ప్రపంచమంతా ఎంతో ఉత్కంఠతతో చూచింది. కాని అత్యంత బలశాలి అయిన టైసన్ అణుశక్తి వంటి పిడి గుద్దులతో బ్రూనోను 5వ రౌండ్లో చిత్తుచేసి తన బాక్సింగ్ పదవిని 36వ సారి నిలబెట్టుకున్నాడు. బాక్సర్‌గా టైసన్ ఆధిక్యత ఎంత వుందంటే ప్రొఫెషనల్‌గా అతను పోట్లాడిన 36 పోటీల్లో 32 పోటీలు నాక్ ఔట్‌లో నెగ్గాడు. అందులో 17 పోటీలు మొదటి రౌండులోనే నెగ్గాడు. నాలుగు పోటీలు మాత్రమే పాయింట్ల మీద నెగ్గాడు.

నేడు మైక్‌టైసన్ ఒక భయంకరమైన బాక్సర్. పైగా ప్రపంచ క్రీడాకారుల్లో అత్యంత ధనశాలి. ఉక్కు లాంటి శరీరం, అమిత శక్తి, ఆత్మ విశ్వాసం, నిర్దయతో ప్రత్యర్థిని ధ్వంసం చేయాలన్న దీక్ష టైసన్ విజయాలకు కారణాలు. "నే నొక బలమైన జంతువే గాదు చురుకైన జంతువుని" కూడా అని చెప్పుకుంటాడు. ఈ భూప్రపంచంలో తనతో పోరాడే సరియైన ప్రత్యర్థి లేడంటాడు టైసన్. 22 ఏళ్ళ టైసన్ యిప్పటికే బాక్సింగ్ చరిత్రలో అనేక రికార్డులు సృష్టించాడు. దివంగతుడైన రాకి మార్షియానో 1947 నుండి 56 వరకు 49 పోటీలు నెగ్గి అజేయుడుగా విరమించాడు. 22 ఏళ్ళలోనే 36 సార్లు నెగ్గిన మైకేల్ జిరార్డ్ టైసన్, రాకి మార్షియానోను అధిగమించగలిగితే ఆశ్చర్యపడ నక్కర్లేదు.

భళా చిత్రం!

కన్నుండగా "ఓపెన" రెందుకు?

మద్యం తాగే అలవాటున్న ప్రతి ఒక్కరూ తాము తాగవలసిన బాటిల్ మూత తెరవడానికి ఓపెనర్‌ను ఉపయోగిస్తారు. కాని బ్రిటన్‌కు చెందిన బాబ్ ఓల్స్‌హామ్ అనే పాతిక సంవత్సరాల యువకుడు కనుగుడ్డుమీద బాటిల్ మూతి ఉంచుకుని దాని మూత తెరుస్తాడు. ఈ పని చేస్తున్న 'బాబ్ ఓల్స్‌హామ్'ను బ్రిటన్ వైన్ షాపులవారు ఉచితంగా బీరు బాటిల్స్ ఇచ్చి తమ షాపు దగ్గర కంటితో మూత తీయమని ప్రోత్సహిస్తున్నారట. (పి. ఐ. యల్)







కొత్తది!

మీ కుటుంబానికి
అమృతాంజన్ సంస్థ
అందిస్తున్న
మరొక ఉత్పాదన

అమృతాంజన్ కోల్డ్ రబ్. మృదువైన, సున్నిత
మైన జలుబు నివారిణి — మేలుచేసే
యూకలిప్టస్(నీలగిరి తైలం) చేరినది.

అమృతాంజన్ కోల్డ్ రబ్
గుండెలలో కఫం పేరుకు పోవడం,
ముక్కు దిబ్బడ వేయడం నుంచి
శీఘ్రంగా నివారణ కలిగిస్తుంది.
ప్రత్యేకంగా పసిపాపల లేత
చర్మాలకు సున్నితమైనది
— తల్లి చల్లని స్పర్శలాగా.



కొత్త
అమృతాంజన్ కోల్డ్ రబ్

యువతి కవితా!



ఆకలికి అన్నం కాదు...!

పదినెలలు మోసిందట
పుడమిపై జన్మనిచ్చిందట
కెవ్వుమన్న నా ఏడ్పుకు లాలిపాడి
ఉగ్గు పట్టిందట!
కంటిపాపగా ఎంచి పెంచిందట
ఆకలన్న నా నోటికి ఆయి బువ్వ అందించిందట
తన నోరు కట్టుకు నన్ను పెంచిందట
తానే నాకు అమ్మట!

కాలికి ముల్లు కుడితే- కంటికి నీరొస్తుంది
నా కాలికి ముల్లు కుడితే- అమ్మ కంటికీ నీరొచ్చేది
కష్టమొచ్చిన ప్రతి చోటా- అమ్మే గుర్తొచ్చేది
సుఖసంతోషాల్లో జ్ఞప్తికి రాలేదు
అడ్డాలనాడు ఆడించింది అమ్మే
గడ్డాలనాడు ఆపదొచ్చినా అమ్మే!
అయినా
ఆలొచ్చింది- అమ్మను మరిచాను.
(మళ్ళీ) కష్టంలో అమ్మనే తలచాను
తలచినప్పుడు తల్లడిల్లేది
పిలువకున్నా పలుకరించేది. . క్షేమం అడిగేది
నరుని నాలుగో తనంలో తల్లి తల్లడిల్లుతుంటే
అమ్మ మాట మరిచి ఆలి ఒడిలో తలదాచుకున్న నన్ను
చావుకు చేరువలో వున్న అమ్మ పిలిచి అడిగింది
బాబూ- నాకు నువ్వేరా దిక్కు . పెడతావుగా అంది .
"ఆకలికి అన్నం" కాదు చితిలో తలకొరివి .!

- కర్నాటి అమరేశ్వరరావు

నేస్తం

"నేస్తం
నా మది తలుపులు తెరిచి చూడు
నీ ప్రతిబింబమే కనిపిస్తుంది
నా గుండె గోడలు తట్టిచూడు
నీ తలపే ప్రతిధ్వనిస్తుంది
అయినా ఎందుకు నేస్తం
పెంచుతావు మన మధ్య దూరం
తెంచుతావు నా చిన్ని హృదయం!"

–పతివాడ 'మోహన్‌శ్రీ'నివాసరావు

మరణంలేదు

మోడు వారనీ
చిగుళ్ళు తప్పవు
బీడు వారనీ
పచ్చిక బయళ్ళు తప్పవు
మరణంలో
కిరణం వుందని
తెలిసిన వారికి
మరణ మెక్కడిది?

ఒక రోజు ప్రపంచం

ఉభయ సంధ్యల
చీకటి మధ్యన
యుద్ధాలు చేస్తున్న దేశాలు!
ఉభయ సంధ్యల
వెలుగు మధ్యన
ఉరిపోసుకొంటున్న జనాలు!

– అడిగోపుల వెంకటరత్నమ్

నువ్.. నువ్వవుతావు

మనిషీ!!
అజ్ఞానం మోడుకు
విజ్ఞానం చిగురిస్తేనే
నువ్.... నువ్వవుతావు!
శిల్పీ!
హృదయంలేని బండరాయికి
జీవమున్న శిల్పం పుడితేనే
నువ్... నువ్వవుతావు!
విద్యార్థీ!!
ఆకలిగొన్న చిత్తు కాగితానికి
కూడు పెట్టే [illegible]
నువ్.... నువ్వవుతావు
కార్మికా!
నీ అశాశ్వత దేహానికి
శ్రమ మెరుగులు దిద్దితేనే
నువ్ నువ్వవుతావు!!
కర్షకా!
గుప్పెడు గింజలతో
గోనెడు పండిస్తేనే
నువ్ నువ్వవుతావు

–ఎ. యన్. యస్. శంకరరావు

"ఈలో కంలో ....!"

పొగచూరిన బతుకు
కుటీరాల్లో – ఆకటి
చిచ్చుల భగభగలు!
చీకుచింతల చిటపటలు!
ఘోర నైరాశ్య నిశిలో
సోలిన నిర్భాగ్య జీవనుల
కలత నిద్దురలో -
భయంకర పీడకలల
పిశాచాల నాట్య విన్యాసాలు!
ఈ దురాశాపూరిత
మూక, కాకలో కంలో –
పరకట్న బాధితుల
హృదయ విదారక
విలాపాలు! చావుకేకలు!
ఈ మారని మానవ
క్రూరమృగాల చెలగాటాలకి
అక్రమాలకు, అత్యాచారాలకు
నిత్యం బలైపోతూన్న
అబలల ఆర్తనాదాలు!
అశ్రుధారాపాతాలు!
ఇవన్నీ చూస్తున్న ఇలా దేవత
కళ్ళలో యుల్లో పొంగిపారే
దుఃఖ ప్రవాహాలు"!

–డి. సి. కేశవరావు

పెద్దకథ

మనిషి

ఉమాశశి

అతని కలం పేరు కవి. అసలు పేరు కరతలామలకపు వినాయకరావు.


ఇంటి పేరు, అసలు పేరు లోని మొదటి అక్షరాలు కలిపి 'కవి' అని పెట్టుకున్నాడు కలం పేరు.

కవితలల్లుతాడు. కవిత్వం చదువుతాడు. అతనికి చాలా గొప్ప కవిత్వం రాయాలని కోరిక, తపన... కవిత్వం మీద శ్రద్ధ జాస్తి.

భావుకుడు సహజంగా సున్నిత మనస్కుడు స్వతహాగా. అందుకే ఎంత చిన్న అందాన్ని చూసినా, ఎంత చిన్న అన్యాయాన్ని చూసినా కదిలిపోతాడు.

పేజీలు పేజీలు కవితలల్లేస్తాడు. బండ్లకొద్దీ రచనలు తయారు చేసేస్తాడు.

కవిని చూస్తే వాళ్ళింట్లో వాళ్ళకి బొత్తిగా వేళాకోళం అతని తల్లి వైపుగాని, తండ్రి వైపు గాని ఎవరూ కవిత్వం రాసిన పాపాన పోలేదు అందుకే



కవిత్వం రాసే వాళ్ళన్నా, కథలు రాసే వాళ్ళన్నా ఇది చదివే వాళ్ళన్నా వాళ్ళ ఇంటిల్లిపాదికీ నవ్వు, తమాషా, చిన్న చూపు. డబ్బు తప్ప మరో విషయం ప్రపంచంలో లేదని వాళ్ళ ఉద్దేశ్యం.


ఎలా వచ్చిందో కవికి మాత్రం పుట్టిదు సరదా కవిత్వమన్నా, రచనలన్నా... అంతే కాదు కవిత్వంతో బాటు అతనిలో కొంచెం సోషలిస్టు భావాలు. ఎవరు చిన్నప్పుడతన్ని ఉద్వేగపరచి ఈ భావాలు ప్రవేశపెట్టారో గానీ అతనిలో ఉవ్వెత్తున భావావేశం కవితోద్వేగం- మనకి కనిపిస్తాయి పరవళ్ళు తొక్కుతూ

ఇంట్లో అతనికి ప్రోత్సాహం లేకపోయినా, కాలేజీలో మాత్రం అతన్ని అందరూ కవిగానే గుర్తించి కవి అనే పిలిచారు.

చదువు పూర్తయేనాటికి అతను దేశ, విదేశీయ సాహిత్యాన్ని కొంతవరకు ఆకళింపు చేసుకున్నాడు.

అతనిలో జ్ఞాన తృష్ణని తృప్తి కలిగించుకుంటూ ఉండటం అతనికి ఇష్టమయిన పనుల్లో ముఖ్యమైనది.


ఆ సమయంలో నే అతనికి నేను పరిచయమయ్యాను అతనే నన్ను పనిగట్టుకుని పరిచయం చేసుకున్నాడంటె బావుంటుంది. మొదటి పరిచయంలో నే అతను నన్ను గురువు స్థానంలో నిలబెట్టేసుకున్నాడు. ఇష్టపడటమూ మొదలుపెట్టాడు. నిజంగానే అతని కన్న నేను పది పన్నెండేళ్ళు



పెద్ద కావడం ఒక విశేషం. అదేమిటో నాకు ఎక్కువగా రచయితలు, కవులు, సంగీత విద్వాంసులతోనే పరిచయం... కానివాళ్ళు కూడా నా స్నేహితులున్నారనుకోండి. ఒకటయి వుంటుంది. నేను పుస్తకాలు ఎక్కువ చదువుతాను. అందువల్ల కాబోలు ఈ పరిచయాలు అనుకున్నాను. కవితో పరిచయం కలిగినప్పుడు, పరిచయాన్ని మించి స్నేహంగా మార్చడానికి నేను ఎందుకో ఎప్పుడూ ఇష్టపడలేదు ఈ కవులు, రచయితలు, లాంటి వారితో... కొంచెంకవి మాత్రమే చేరువ కాగలిగాడు. నేనంత దూరంలో వుంచినా అతను స్నేహ పూర్వకంగా దగ్గర పడటం నేను గమనించకపోలేదు. మా పరిచయం రెండేళ్ళు గడిచేసరికి అతను నాతో కొంత చనువు సంపాదించుకున్నాడు స్నేహమని నేననుకోలేదు. అతననుకున్నాడు. నేను కాదనలేదు. వారానికోసారి తప్పకుండా కలుస్తాడు నన్ను.

నేను మంచివి అనుకున్న పుస్తకాలెక్కువ చదువుతాను. నాకు బాగున్న మంచి సంగీతం వింటాను. కవులు, రచయితలు, గాయకులు కాని స్నేహితులిద్దరు ముగ్గురున్నారు నాకు. వాళ్ళతోనే ఎక్కువగా చర్చిస్తాను. ఇది గమనించినట్లున్నాడు కవి.

ఓసారి మాటల సందర్భంలో అడిగాడు.



"మీకు రచయితలన్నా, గాయకులన్నా, కవులన్నా సదభిప్రాయం లేదనుకుంటాను" అడిగాడు.

తృప్తిపడ్డాను... ఫర్వాలేదు కుర్రాడు అనుకున్నాను.

"ఏమిటలా అనేసావు" అన్నాను.

"అహ... చూస్తున్నాను మీ వ్యవహారం" అన్నాడు నవ్వుతూ.

"అదేం లేదే" అన్నాను.

"ఆ... దబాయించకండి... మీరు ఆ కాశీపతిగారితోనూ, శోభనాద్రితోనూ బోలెడు విషయాలు చర్చిస్తారు... నాతో అంత బాగా మాట్లాడరేం... అన్నాడు ఉక్రోషంగా.

"నువ్వు కవివి... సృష్టిస్తావు... మేము రసజ్ఞులం ఆస్వాదిస్తాం... అందుకే మాలో మేము చర్చించుకుంటాం" అన్నాను హాస్యంతో తోసేస్తూ మాటని.

"అలా తీసి పారెయ్యకండి మాష్టారూ...నాకు సమాధానం కావాలి" అన్నాడు...

నిశితంగా అతనికేసి చూశాను... కవి అంటే నాకు అభిమానమే. అతనిలో నిజాయితీలున్నాయి...సంఘంలోని అసహజత్వాన్ని నేను ద్వేషించినట్లే అతనూ ద్వేషిస్తాడు. ఎవడో రచయిత భార్యని యాసిడ్ పోసి చంపాడని విని నాతో పాటు అతనూ బాధపడ్డాడు. మరో కవి, రచయిత కన్నెపిల్లని మోసం చేసాడని నేను వేచారిస్తే నాతో బాటు అతనూ విలవిల్లాడాడు. ఇలాగే చాలా విషయాలతో అభిప్రాయాలతో నాతో ఏకీభవించాడు.

నాకన్నా కొన్ని మంచి గుణాలున్నాయి. నా కన్నా మంచి మనసుంది. అందుకే నాలో వున్న కొన్ని మంచివో, చెడువో, కొన్ని అభిప్రాయాలు అతనితో చెప్పి అతని మనసు కష్టపెట్టటం అవసరమా?

రచయితలు కొందరు రచనల్లో నిజాయితీని కనబరచడం లేదు. రోజూ విషయాలన్నీ తామే నమ్మకుండా గుట్టలుగా రచనల్ని చిన్నతరహా పరిశ్రమగా మార్చేస్తూ ఆత్మవంచన చేసుకుంటే నాకు చిరాకు. మృదువైన సంగీతాన్ని అందిస్తూ కఠినంగా మాట్లాడే సంగీత కళాకారులంటే నాకు పరమ చిరాకు. ఏం చెప్పను? ఇవన్నీ ఇతనికి చెప్పడం సమంజసమేనా? ఏంతవరకు మంచిది ఇలా చెప్పడం... నాకే తెలీటంలేదు

"చెప్పండి మేష్టారూ. మీకెందుకు మంచి అభిప్రాయంలేదు మేమంటే" అన్నాడు కళాకారులందరికీ ప్రతినిధిలా నిలబడుతూ.

"నువ్వలా అందరికీ ప్రతినిధిలా నిలబడకు... అందులో ఈ కాలంలో"

"అదేం కాదు చెప్పండి మాష్టారూ".

వదిలేటట్టు లేదు. అనుకున్నాను. కవిలో చాలా పట్టుదల వుంది... అది మొండి పట్టుదల కాదు నాకు తెలుసు... ఈ పట్టుదలే అతనిలో నాకు నచ్చే గుణం.

కొందరి కవిత్వం గురించి, కొందరి రచనలు గురించి నాతో చర్చించాలని ఎప్పుడతను ఎదురు చూసినా నేను తప్పుకుపోవడం అతను చాలాసార్లు గమనించాడు. అందుకే ఆ ప్రశ్నట.

చెప్పాను.

"అందరూ అలా కాదుగా..."

"అందరూ అని నేనూ అనలేదు... కానీ ఎందుకో కవులు, రచయితలు కాస్త సంయమనంతో వుండాలని నేననుకుంటాను. ఇది తప్పు కావచ్చు... ఇలా అనుకోవడం నా బలహీనత కావచ్చు. ఇది నాదృక్పథం".

"అందురూ ఆదర్శాలు పాటించాలంటే ఎలా?"

"అందరూ పాటించాలా అన్న ప్రశ్నకు సమాధానమే లేదోయి. ఆలోచిస్తే తెలుస్తుంది. సమాజం నుంచి నువ్విలా రక్షణ కోరుకొంటావో అలాగే సమాజం కూడా నీ నుంచి కొంచెం ఆశిస్తుంది.సమాజం అంటేఏమిటి? మనలాంటి మనుషులు తయారు చేసుకున్నదే.... ఒక వ్యవస్థ... ఉదాహరణకు వైద్యుడున్నాడు... ఏమాశిస్తావు అతని నుండి... మంచి వైద్యం... అతను మననుంచి డబ్బు ఆశిస్తాడు... ఎంత డబ్బు? ఆ కొలత ఎవరు చెప్తారు. అది అతని సంస్కారం మీద ఆధారపడి వుంటుంది. ఆదర్శం అనేది అందరు పాటించరా అని అడిగితే నేనేం చెప్పను... టీచర్లు, డాక్టర్లు, లాయర్లు... అందరూ ఆదర్శంగా వుండాలి అనే నా ధోరణి పిచ్చిదే అయితే ఇంక నువ్వేం మాట్లాడకు.

"అర్థమయింది మేష్టారూ... కానీ ఇది కుదిరే వ్యవహారమంటారా? మీరు చెప్పినట్లు టీచర్లు, డాక్టర్లు, లాయర్లు, వగైరా- అందరూ సంఘంలోని వారే కదా.. అందరితో పాటే వాళ్ళూను". అన్నాడు.

"నిజమే... ఎందుకో నాకు టీచర్లు, రచయితలు- ఈ రెండు వర్గాల వాళ్ళైనా కాస్త ఆదర్శంగా వుండాలి అని అనుకుంటాను" అన్నాను.

కవి మాట్లాడలేదు.

"కానీ ఇలా ఆలోచిద్దాం కవి... పిల్లందరి కన్నా రచయిత గాని కవిగాని మెట్టు పైన వుండాలని అనుకుందామా వద్దా" అన్నాను.

"అనుకోవాలి తప్పదు... వారిలో మిగిలినవారికన్నా అదనంగా స్పందించి సృష్టించే హృదయం, మనసు వుంది కదా".

"మరి... వాళ్ళు ఉన్నతంగా ఉండాలని నాలాంటి మామూలు మనుషులు కోరుకోవడంలో అత్యాశ లేదు కదా?"

"ఎంత మాత్రం లేదు మేష్టారూ! కానీ దేశంలో అందరూ చెడిపోతూ వుంటే రచయితలు మాత్రం ఉన్నతులుగా ఉండటానికి అవకాశం ఉందంటారా?"

"ఉన్నంతలోనే అవకాశాలు కలిగించుకోవాలి. ఉన్నతంగాఉండాలని మనసులో అనుకుంటే చాలు... ఆ ప్రభావం జీవితం మీద పడుతుంది... ఆ అనుకోవడమే జీవితాన్ని నడుపుతుంది కూడా... ఒక్క విషయం ఆలోచించు కవీ... ఒక టీచరు మార్కులు వెయ్యడం కోసం డబ్బు తీసుకున్నాడంటే ఎంతమంది పిల్లలు లంచం ఇచ్చారో అంత మందిని [illegible]గా తయారు చేస్తున్నారన్నది నిర్వివాదమైన విషయం. ఇది [illegible]

మాట్లాడలేదు కవి.

"అటువంటి టీచరు మీద పిల్ల[illegible] ఉంటుందంటావా?"

"అసలు టీచరు అవిధంగా డబ్బు ఎం[illegible] ఆలోచించడం లేదా మీరు?"

"అందులోకి దిగకు. చాలా వాగ్వివాదాలు [illegible] రచిన జీతం చాలక పోయినందువల్ల నంటావు నువ్వు [illegible] చాలడం లే[illegible] నేను... కనక ఆ వాదంలోకి దిగకు... అధిక[illegible] అతనికి వ్యసనాలుండి ఉండచ్చు... ఇంతకన్నా బాగా జీ[illegible] కారణాలు ఏవయితేనేం... సమర్థించుకోడానికి. [illegible] తక్కువ జీతగాళ్ళు బతకడంలేదా? లంచం [illegible] బత[illegible]

రచయి[illegible] లో ఉండాలి అర్హతతో .."

మిగిలిన వాళ్ళు [illegible] అడొచ్చు... [illegible] వాళ్ళు

గొప్పగాఉండాలి".

"అవును... పిల్ల[illegible] రు, ప్రజను ఉత్తేజపరిచి చైతన్యవంతుల్ని చేసే రచయితలు [illegible] ఉన్నతంగా మానవత్వం మూర్తీభవించేటట్లు [illegible] ఇది నా ఉ[illegible]ం... అప్పుడే గొప్ప కవిత్వం పుట్టుకొస్తుంది. ఈ భావనలో తప్పు[illegible]చ్చు... నాతో వాదనకు దిగకు... నాకు ఆఫీసుకు టయిమయిపోతోంది. నన్ను వెళ్ళనీ" అన్నాను నవ్వుతూ.

"అంటే వ్యక్తిని వేరుగా [illegible] కవితను గానీ, రచనను గానీ వేరు వేరుగా చూడకూడదన [illegible]?"


"ఏమిటో గం[illegible] వాక్యం. నాకు [illegible] తప్పకుండా విడివిడిగానే చూడవలసి వస్తోంది [illegible] ఇప్పుడు [illegible] కవిత్వాన్ని [illegible]ంచవలసిన [illegible]లం, ఇది" నా[illegible]

[illegible]న్నబుచ్చుకున్నాడతను.

[illegible]ంతమంది స్నేహితులు కలిసి మాట్లాడుకుంటుండగా ఎవరయినా ఒక [illegible]సరించి ప్రస్తావన వచ్చినప్పుడు చాలా గొప్ప కవిత్వం రాస్తాడంటే అతను [illegible]లేవారండి మీరు నిన్ననే తప్ప తాగి రోడ్డు మీద పడి వుంటే [illegible]వేర్చాం... అతనలా పడిపోవడం మామూలేనట. అతని భార్య చెప్పింది. [illegible]... కవిత్వమట..! అని ఎవరైనా [illegible] ఎలా [illegible]టుంది నీకు... ఆ విషయం నిజమనీ నీకు తెలుసు.. అప్పుడతను [illegible]వి ఎలా అవుతాడు? అతనికేం గౌరవం... అతని కవిత్వానికే గౌరవం. [illegible] వేరుగా, రచనని వేరుగా చూడటం ఈ కాలం ప్రజలు నేర్చుకున్నారు. [illegible] మనమే ఇలా బాధపడి పోతున్నాం" నవ్వుకుంటూ వెళ్ళిపోయాను స్నానానికి [illegible] అలా వదిలేసి.

స్నానం చేసి వచ్చేసరికి కవి [illegible] ఆలోచిస్తూ.

"ఏమయ్యా బాబూ. లేవయ్యా నన్ను ఆఫీసుకి వెళ్ళనివ్వవా? నీకు కథలు రాయడానికి బోలెడు కథా వస్తు[illegible] కదా! చాలదా? [illegible]." అన్నాను



నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి
చర్మవ్యాధులు నుండి విముక్తులు కండి!



హస్త ప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, దాంపత్య సుఖం లేకపోవుట, సంతానము లేకపోవుట, ఉబ్బసం, సొరియాసిస్ పొడలు, మరద, తెలుపు (బొల్లి), నలుపు, ఎరుపు మచ్చలు, రసిపుండ్లు, ఎముకసంబంధమైనవ్యాధులు, స్త్రీలకుసుమ వ్యాధులు, బ్లడ్‌ప్రెషర్, పక్షవాతము, మెహపొడలు, సమస్త దీర్ఘ వ్యాధులకు, చర్మవ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టు ద్వారా కూడ లభ్యం కలదు

ప్రతినెల క్యాంపులు :-

ప్రతినెల క్యాంపులు:

రాజమండ్రి	1,16	తేదీలలో "అశోకాలాడ్జి", కోటగుమ్మం వద్ద.
కాకినాడ	2,17	తేదీలలో "వీనస్ AC లాడ్జి", కల్పనాటాకీస్ ఎదురు
భీమవరం	3,18	తేదీలలో "షణ్ముఖలాడ్జి"
ఒంగోలు	9 వ తేదీ	"హోటల్ పూర్ణిమ" AC, బస్టాండ్ దగ్గర
ఖమ్మం	25 వ తేదీ	"హోటల్ కిన్నెర" AC, బస్టాండ్ దగ్గర

Note: ప్రతికేంద్రంలో ఉ॥ 10-00 గం॥ నుండి రాత్రి 10-00 గం॥ వరకు పైతేదీలు మినహా మిగిలిన దినములలో డాక్టరుగారు గుడివాడలోని క్లినిక్‌లో వుంటారు.

SHAH

డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ-521 301 ★ ఫోన్స్: 2522 & 2540.

చాంప్ డిటర్జెంట్ కేక్ తెచ్చింది కొత్త మలుపు
అదే అత్యంత మెరుపు
మహిళా లోకానికి మేలుకొలుపు

చాంప్

డిటర్జెంట్ కేక్,
వాషింగ్ పౌడర్
బ్లూ లిక్విడ్ &
క్లీనింగ్ పౌడర్



MAX. RETAIL PRICE Rs 2.00
NET WEIGHT WHEN PACKED 125 G.
MADE IN INDIA

తయారుచేయువారు.
ఎవర్‌గ్రీన్ కెమికల్స్
కోయంబత్తూర్

ఆంధ్రప్రదేశకు డిస్ట్రిబ్యూటర్స్
శ్రీదుర్గా ఎంటర్‌ప్రైజెస్
డోర్ నెం: 58-22-1
పంట కాలువ సెంటర్
పటమట,
విజయవాడ-6

అంటుండగా కాశీపతి వచ్చాడు...నా స్నేహితుడతను.

"ఓహో కవిగారూ ఇక్కడున్నారే. పొద్దున్నే కవిత్వ రసాస్వాదనా?" అడిగాడు కాశీపతి.

నాకన్నా కాశీపతికి కవిత్వమన్నా, రచనలన్నా పిచ్చి ఎక్కువ. దొరికిన ప్రతి పుస్తకం చదువుతాడు.. విమర్శిస్తాడు. మన తెలుగు సాహితీ సామ్రాజ్యంలో మంచి రచయితలు, కవులు ఉన్నారుగానీ మంచి విమర్శకులే లేరయ్యా కవీ అంటూ కవిని రెచ్చగొడుతూ ఉంటాడు.

'కాశీపతిగారూ మీరయితే అలా అన్నారు గానీ మా గురువు గారయితే మంచి రచనలున్నాయి గానీ మంచి విమర్శలే లేవు అంటారండి అంటాడు కవి నన్ను ఉద్దేశించి.

వాళ్ళిద్దరూ అలా తమాషాగా మాట్లాడుకుంటుంటే వినడం నాకు సరదా.

"ఏవిటోయ్ కవీ . నీకు కాలేజీ లేదా?" అడిగాడు కాశీపతి.

"ఉందండి" అన్నాడు కవి లేస్తూ...

అతను కాలేజీలో జూనియర్ లెక్చరర్.

"ఇంక వెడతాను మేష్టారూ" అంటూ వెళ్ళిపోయాడు కవి.

మళ్ళీ పది రోజుల దాకా కనబడలేదు కవి.

ఓనాడు మేము ఆఫీసులో ఉండగా వచ్చాడు కవి. నేనూ, సీతాపతి మాత్రమే వున్నాం ఆఫీసులో... అందరూ భోజనాలకు వెళ్ళారు. ఒంటి గంటన్నర..

"ఏమిటోయ్.. ఆ రోజెళ్ళి ఈ రోజా తేలావు" అన్నాను.

నవ్వేశాడు కవి.

"ఏమిటయ్యా... ఇలా ఆఫీసుకి వచ్చావు" కాశీపతి అడిగాడు.

"ఇదిగో ఇది చెప్పడానికే... మీరిద్దరూ రేపు మా రచయితల సమావేశానికి రావాలి" అన్నాడు.

"ఏమిటి సంగతి?" అన్నాను.

"రచయితలేనా, రచయిత్రులు కూడానా?" కాశీపతి హాస్యం.


"అందరూను".

"అసలు సంగతి చెప్పవోయ్".

"మా సభ్యులలో ఒకరి కథకి బహుమతి వచ్చింది. అతన్ని సన్మానిస్తున్నాము... రసజ్ఞులు కొందరిని ఆహ్వానిస్తున్నాం అందులో మీరిద్దరూ ఉన్నారు" అన్నాడు కవి.

'థేంక్స్' అన్నాము ఇద్దరం ఆహ్వాన పత్రిక అందుకుంటూ-

'అయ్యా, బాబూ కవీ... ఇటువంటివి నాకు అంతగా పడవు కదా... నన్నొదిలెయ్యరాదా?" అన్నాను.



. "అదేం లాభం లేదు మేష్టారూ మీరు రావలసినదే".

"ఏమయ్యా కవీ... రంభ, ఊర్వశి, మేనక కూడా వస్తున్నారా?" కాశీపతి ప్రశ్న.

"ఆహా... మా జయంతి, వసంత, మన్మధ- కూడా వస్తున్నారు కాశీపతిగారూ.. మీరెల్లాగో మా గురువు గారిని తీసుకుని తప్పక రావాలి" అన్నాడు కాశీపతితో కవి.

"అది... సరే... ఆ పేర్లు..." అన్నాను.

"అవన్నీ కలం పేర్లు మాష్టారూ... వాటి సంగతి మికెందుగ్గానీ తప్పక రండి" అన్నాడు కవి.

"వస్తాము లేవయ్యా...భోజనాలున్నాయా?"

కాశీపతి ప్రశ్నకి సమాధానంగా నవ్వాడు కవి.

"భోజనాలు లేవు అల్పాహారం వుంది. సాయంకాలం ఆరు గంటలకి సభ... రావాలి మీరిద్దరూ... రాకపోతే ఊరుకోను" అంటూ సుడిగాలిలా వెళ్ళిపోయాడు.

అతనిచ్చిన ఆహ్వాన పత్రికను పరిశీలించాము.

'అగ్ని' గారికి సన్మానం... బహుమతి వచ్చిన రచయిత. 'సూర్య' గారి పరిచయ వాక్యాలు.. తర్వాత ముగ్గురు వక్తల ప్రసంగాలు.. ఆ తర్వాత అల్పాహారం.

"సూర్య వస్తున్నాడు వెళ్దాం!" అన్నాడు కాశీపతి

ఏమీ మాట్లాడాలనిపించ లేదు... ఈ సభలు, సన్మానాలు నాకు నచ్చవు... అన్నీ ఒకే మూస పోసినట్లుంటాయి . కొత్తగా ఏమీ ఉండదు... చప్పట్లు, పూలదండలు, శాలువలు... అంతే. .

'సూర్య' పేరు వినలేదానువ్వు... అతను కొంచెం ఫర్వాలేదు... బాగానే రాస్తాడు... రచయితే కాక మంచి విమర్శకుడు కూడా" అన్నాడు కాశీపతి.

"వెడతాం కదా, చూద్దాం" అన్నాను.

సగటు మనిషిని నేను. నాలాంటి వాళ్ళకీ గొప్ప ఏమిటో... ఈ గర్వమెందుకో.. ఏమిటి చూడడం? పాపం వాళ్ళు కష్టపడి రాస్తుంటే బాగేమిటో ఓగేమిటో ఒక్కసారి చదవగానే చెప్పెయ్యడం... ఏమిటీ పిచ్చి... అందులో నాలాంటి మామూలు మనుషులు. అదే అన్నాను కాశీపతితో.

"మంచివాడివే... మన కోసమే కదా వాళ్ళు రాసేది, మన కోసమే కదా గాయకులు పాడేది. కవులు రాస్తే చదివేది మనలాంటి వాళ్ళే... కనక మనకి బాగుండాలి. ఈ కళలన్నీ అంటే... సామాన్య జనానిక్కూడా అర్థమయ్యేటట్లు రాయడమే గొప్ప కదా.. అలాగని రచనా గౌరవానికి భంగం కలిగేటట్లు అసభ్యంగా కూడా రాయకూడదు. రచనంటే ఏమిటి.. తపస్సులాంటిది" అన్నాడు కాశీపతి.

ఆశ్చర్యపోయాను నేను. కథల గురించి కవిత్వాన్ని గురించి కబుర్లు చెప్పుకునే వాళ్ళం.. ఇతనిలో విమర్శనాత్మకతని ఇప్పుడే చూస్తున్నా...

"అలా చూడకు.. నాకేం వచ్చుని" అని నవ్వేశాడు.

"'సూర్య' అంటే నీకు ఇష్టమా?"

"ఊ" తల ఊపాడు.

ఇంతలో అందరూ వచ్చేస్తున్న సందడి ఆఫీసులో... ఆ ప్రసంగం అంతటితో తాత్కాలికంగా ఆగింది.

మర్నాడు సాయంత్రం... ఇంకా ఆలోచిస్తున్నాను. వెడదామా వద్దా అని సందేహంలో పడ్డాను.


కాశీపతి వదలడు. ఆ సంగతి తెలుసు నాకు.

"అగ్ని మాటకేం గాని సూర్యని నువ్వు చూడాలి... అతను మేధావుల్లో లెక్క" అన్నాడు కాశీపతి.


"నేను వినలేదే ఆ పేరు..."

"అతను విమర్శకుడు... సాహిత్య పత్రికల్లో విమర్శ రాస్తాడు. వ్యాసాలు ఎక్కువగా రాస్తాడు. కథల కన్నా, నవలల కన్నా... ఒకటి రెండు నవలలు బాగున్నాయి."

సంపూర్ణ ఆరోగ్యానికి-సంతృప్తికర మైన భోజనానికి




1




A. S. బ్రాండ్ పప్పునూనె మరియు **మాన్షన్ బ్రాండు** నువ్వులనూనెతో తయారయ్యే వంటకాలతో మీరు ఎన్నడూ చేయనంత సంతృప్తిగా భోజనం చేస్తారు. వంటకాల్లో వచ్చే రుచి, కమ్మదనం అద్వితీయం.

2




అన్నిరకాల ఊరగాయలను సంవత్సర పొడువునా మెత్తబడనీయకుండ, రుచికరంగా, ఘుమఘుమలాడుతూ, తాజాగా ఉంచుతుంది.

3



గుండెపోటు, రక్తపోటు అరికట్టడంలో గొప్పగా సహాయపడుతుంది. విటమినులు A & D కలిగినవి

15,5,2 కేజీల డబ్బాలలో ఇండియన్ గవర్నమెంట్ వారి అగ్‌మార్కు సీలుతో లభించును.



RAMANA

MFRS

అంబటి సుబ్బన్న అండ్ కో. సామర్లకోట, A.P.

బ్రాంచీలు: గడా. వుళ్ళుక్కి స్ట్రీటు, తెనాలి, ఫోన్: 3150; 1-3-166 రాజా ముదలియార్ స్ట్రీట్, కలాసిగూడా, సికింద్రాబాదు, ఫోన్: 76160. కలకత్తా (ఫోన్: 469941) జెంషెడ్‌పూర్, (ఫోన్: 23219) బరంపురం (ఫోన్: 2043)లలోను ఆంధ్రదేశము ముఖ్య కేంద్రములలోను మా ఏజెంట్లు కలరు.

"నాకు చెప్పలేదేం ఇన్నాళ్ళూ" అన్నా-

"ఇంకా ఎక్కడ! ఇప్పుడిప్పుడేపైకి వస్తున్నాడు"

నేను మాట్లాడక పోవడం చూసి అనుమానం వచ్చినట్లుంది సభకి రానేమోనని

"సూర్య మంచివాడు. ఆలోచనా శక్తి వున్న మనిషి. . వెళ్ళి చూస్తే ఏం పోయింది. కవికోపం వస్తుంది మనం వెళ్ళకపోతే.

"ఆహా... అలా చూడకు .. అతను నొచ్చుకుంటాడేమోనని' అన్నాడు హాస్యంగా నన్ను ఆటపట్టిస్తూ.

"అంతేనా లేక రంభా, ఊర్వశి .."

"అబ్బెబ్బె.. అదేం లేదు ..ఒట్టు నిజం... కేవలం కవి కోసమే"

"అల్పాహారం కూడా".

"అదీ నిజమే అనుకో".

"తప్పదంటావు".

"నిజానికి ఒక్క సాయంత్రమే కదా! ఇక్కడుండి ఏం చేద్దాం... ఇంతకంటే సత్కాలక్షేపం ఏవుంటుంది" అన్నాడు కాశీపతి.

చదువుతున్న సార్త్రేని బల్లపై పడేసి బయలుదేరాను. కాశీపతి మొహంలో ఆనందం. అతని కిలాంటివి సరదా.

ఆ హడావిడి... ఆ గోల... అదంతా అతనికి ఇష్టం అందులో ఇటువంటి రచయితల సభలు సమావేశాలు చాలా బాగుంటాయి అతనికి

మేము వెళ్ళేసరికి ఇంకా సభా ప్రారంభానికి సమయమవలేదు అందరూ వచ్చారుకానీ పరిచయ పత్రం చదవవలసిన 'సూర్య' రాలేదు సభా నిర్వాహకులందరికి కంగారుగా వుంది. అతని కోసం కవి కూడా వెళ్ళొచ్చాడు దొరకలేదతను. ఎక్కడికెళ్ళాడో అతను ఎవరికీ తెలీదు.

ముఖ్య అతిథిగా ఎవరినీ పిలవకుండా ఆ సంఘ అధ్యక్షుడు ఉపాధ్యక్షులతోనే సమావేశం జరపాలనుకున్న ఆ సంఘం ఉద్దేశం నాకు నచ్చింది

ఇంకో విషయం కూడా బాగానే ఉంది. రాజకీయ నాయకులను పిలవక పోవటం. వాళ్ళని పిలవటం తప్పని కాదు. వాళ్ళు వస్తే ఏమిటో హడావిడి కృత్రిమ వాతావరణం అసలు నాయకులు సాదా సీదాగానే ఉన్నా చుట్టూ ఉన్న వాళ్ళు హైరాన పడిపోతూ వుంటారు.

అలా కాకుండా సభ్యులందరితోనూ జరపబోయే ఈ చిన్న కార్యక్రమం ముచ్చటగా వుంది సభ్యులందరూ కలిసి మెలిసి పనులు చేసుకోడం, ఏర్పాట్లు చూసుకోవడం బాగుంది హంగామా ఎక్కువ లేకపోవడం వల్ల సహజంగా వుంది ఆ వాతావరణం.

"సూర్య రావడానికోసం సభను పదిహేను నిమిషాలు ఆలస్యంగా ప్రారంభిస్తామన్న ప్రకటన వినబడింది వేదిక మీద నుంచి. అందరం లేచి హాలు బయటకు వచ్చాము కాస్త గాలి పీల్చుకోవచ్చని హాలు బయట కూడా అలంకరణ బాగుంది. పెద్ద పెద్ద చెట్లు ఆవరణంతా.... పెద్ద ఆవరణ సాధారణంగా మీటింగులు జరిగే స్థలమే అది కానీ చిన్న చిన్న సమావేశాలే జరుగుతాయి హాల్లో.. పెద్ద మీటింగయితే హాలు బయటే ఏర్పాటు చేస్తారు. ఎవరైనా మంత్రిగారొస్తే ఆవరణలోనే పందిళ్ళు వేసి ఏర్పాటు చేస్తారు. అన్ని హంగులూ ఉన్నాయి ఇక్కడ.

కవి వచ్చి నాకు కొందర్ని పరిచయం చేశాడు కాశీపతి అతని అభిమాన రచయిత్రులతో, రచయితలతో బాతాఖానీ కొడుతున్నాడు కొంచెం దూరంలో నాకు కవి ముగ్గుర్ని పరిచయం చేశాడు.

కవి పరిచయం ఒక రచయిత పేరు శ్యాం.. కొంచెం పేరున్నవాడే అయితే వీళ్ళ సంఘంలో సభ్యుడు కాదు నాలాంటి ఆహ్వానితుడు అలాంటి వారే మిగిలిన ఇద్దరు.

మరొకతను జర్నలిస్టు వ్యాస్ . పత్రికల్లో వ్యాసాలు రాస్తాడు కానీ ఓపత్రికలో పని చేస్తాడు .. అలా అని చెప్పాడు కవి

"ఒకప్పుడు... ఇప్పుడు కాదు" అన్నాడు వ్యాస్ నవ్వుతూ.

"సరేలే .. ఇదిగో ఈవిడ సాగరి. . రచయిత్రి"

అందర్ని కలం పేరుతోనే పరిచయం చేశాడు... అసలు పేర్లకన్నా కలం పేరులంటేనే వాళ్ళకి ఇష్టమట

నమస్కారం చేస్తున్నప్పుడు ఆమె ముచ్చటగా వుంది మాటలో సభ్యతా

మనిషి నా సమర నాదం!

మనిషి !

దేనికీ తలవంచని మేరువు కన్నా ధీరుడు!
సద్దువింటేనే తుర్రున పారిపోయే 'పూరేడు'
కన్నా భీరుడు!!
పెనుగొండనైనా పిండి కొట్టగల
మహాబలుడు!
అల్పమైన తృణాన్ని సైతం పెకలించలేని
దుర్బలుడు!!
భయంకరమైన అణువును భేదించిన
విజ్ఞాన ఖని!
అర్థమైన రాయికీ, రప్పకీ మొక్కే అజ్ఞాన
వని!!

మనిషి!

భువికీ- దివికీ మధ్య బంగారు సేతువు
నిర్మించి
చందమామతో సయ్యాటలాడిన
అజ్ఞానాంధ నిర్మలి!
లోకానికే శకునాలు చెప్పి కుడితిలో పడి
చచ్చే బొద్దాడని గుడ్డిగాళి!!
బ్రతుకును కమ్మిన కారు చీకటిలో
కాంతికిరణ దీపం!
సంకుచిత కులమత మౌఢ్యాల తమసాంధ
కూపం!!

మనిషి!

ఒక్క కడకంటి చూపుతో
హృదయ విపంచిని మ్రోగించి
పలికించ గలడు శతకోటి రాగాలు!
ఒక్క కనుబొమ విరుపుతో
నిండు గుండెలను చీల్చి
సృష్టించగలడు అనంతకోటి ప్రళయాలు!!
ఒక్క శిరః కంపనతో అంపగలడు
మృత్యు సన్నిధికి అశేషజన సందోహాలు!!

మనిషి హృదయం!

అవధులే లేని అపార కరుణా సింధువు!
క్రోధ, లోభ, మోహ, మదమాత్సర్యాల కేంద్ర
బిందువు!!
అన్యాయంపై కవిసే అగ్రహోదగ్ర వీచిక!
స్వార్థం పిచ్చి ముండ్లు పూచే పూచిక!!

మనిషి హృదయం!

ఫెళఫెళమని ప్రిదిలే గాజు కన్నా పెళుసు!
అంతకన్నా పెళుసైన ఇరుకు నాళాలలో
ప్రవహించే
ఎర్రని ద్రవం కదిలిస్తుంది వాడీ- వేడీ గల
మనిషి నాడిని
ఈద్రవ చలనంతోనే టిక్కుటిక్కు మనే
పిడికెడంత గుండె గడియారం
శాసిస్తుంది మనిషి మస్తిష్కాన్ని!

అయితేనేం!


ఒక చిన్ని తూటా, ఒక్క పరుషవాక్కు
అమానుషమైన ఒక్క పరిహాసం
ఆపగలదు మనిషి గుండె గడియారం!
పలకగలదు మనిషి జీవిత చరమాంకం!!

అయినా,

మనిషి మహామహిమాన్వితుడు!
అపార మేథా భాస్వంతుడు!
అజేయుడు! అమరుడు!!
అందుకే మనిషి నా సమతా వేదం!
మనిషే! నా సమర నాదం!!!

—శ్రీకాంత్

మూన్ మూన్‌తో రాజేష్‌ఖన్నా ప్రణయం!?



చలన చిత్ర రంగంలో నటీ నటుల సంబంధాలు ఎంతో విచిత్రంగా వుంటాయి. ఈమధ్య ఢిల్లీలో జరిగిన ఫిల్మోత్సవ్‌కు సతీ సమేతంగా బయలు దేరిన రాజేష్‌ఖన్నా ఢిల్లీ విమానాశ్రయంలో మూన్‌మూన్‌సేన్ కనబడగానే డింపుల్‌ను వదిలేసి ఆమెతో చెట్టాపట్టా లేసుకొని చక్కా పోయాడట. పాపం! డింపుల్ ఒంటరిగానే ఫిల్మోత్సవ్‌కు హాజరైంది.

మూన్ మూన్– రాజేష్‌ఖన్నా ప్రణయం గురించి బొంబాయి నగరంలో అందరూ చెవులు కొరుక్కుంటున్నారట. ఇదే విషయమై మూన్‌మూన్‌ను కదిలిస్తే ఛఛ... అలాంటిదేం లేదని బుకాయిస్తోంది. పైగా మేము కలుసుకున్నప్పుడల్లా ఆంగ్ల నవలా రచయితల గురించే మాట్లాడుకుంటూంటాం అంటోందీ వన్నెలాడి. మరి ఎంత వరకు నిజమో...!

సంస్కారాలున్నాయి అంత పొట్టి కాదు కానీ బొద్దుగా వున్నందు వల్ల పొట్టిగా కనిపిస్తుంది చామనచాయ నవ్వు మొహం కళ్ళు లోతుగా ఆలోచించేవిగానే కనిపిస్తున్నాయి మరి రచన ఎలా వుంటుందో!

ఇంకా రాలేదేమిటండీ ఈ సూర్య' ఎప్పుడొస్తాడో ఎక్కడున్నాడో విసుక్కున్నాడు శ్యాం

ఏదో సంఘ సేవ చేస్తూ ఎక్కడో ఇరుక్కున్నాడేమో! కెమెరా సరి చేసుకుంటూ అన్నాడు వ్యాస్

ఫోటోలు కూడా మీరే తీస్తారా? అన్నాను

అవును జర్నలిజంతో పాటు ఫోటోగ్రఫీ కూడా నాకు ఇష్టం అందుకే వ్యాసాలతో పాటు ఫోటోలు పంపుతాను అన్నాడు నవ్వుతూ

మీకు ఏ రచయితలు ఇష్టం అడిగింది సాగరి మెల్లగా నా వైపు చూసి గొంతు మధురంగా ఉంది

చాలా ఇబ్బందికరమయిన ప్రశ్న అన్నాను

ఏం?

'ఇక్కడందరూ రచయితలు కవులే కదా ఏదో నా లాంటి కొందరు తప్ప

అవుననుకోండి సమాదానం చెప్పగలిగే ప్రశ్నే అంది నవ్వుతూ

ఎందుకండీ సాగరి గారూ ఆయన్ని ఇబ్బందిలో పెడతారు మీరు రచయిత్రి కదా! మీ పేరే చెప్తారులెండి అన్నాడు శ్యాం

అలా ఏం నేను చెప్పమనలేదు రోషంగా అంది సాగరి

మీకెందుకండీ మధ్యలో ఆమె ఆయన్ని అడిగింది ఆయన సమాదానం చెప్తారు మీరు చెప్పండి సార్ అన్నాడు వ్యాస్ శ్యామ్‌ని కోప్పడి సాగరిని సమర్థించి నన్ను సంబోధిస్తూ

నవ్వేశాం అందరం వ్యాస్ అన్న తీరుకి

నాకూ తమాషాగా ఉంది ఇక్కడ చాలా సహజంగా నడుస్తోంది సంభాషణ

చెప్పండిసార్ సాగరిగారు ఒదిలినా నేను ఒదలను అన్నాడు శ్యామ్

ఎవరు బాగా రాస్తే వాళ్ళే అన్నాను మాట తప్పించుకుంటూ

బాగా చెప్పారు శ్యాం ప్రశంస

తప్పించుకుంటున్నారు అంది సాగరి

ఇందులో తప్పించుకోడం ఏం లేదు ఇందాకనే చెప్పానుకదా ఇబ్బందికరమయిన ప్రశ్న అని అన్నాను

పోనీ ఏ ఏ పుస్తకాలు చదువుతారో చెప్పండి మామూలుగా శ్యాం లాయరులాగ అడగాడు

మా కాపతి దాగా చదువుతాడు నాకన్నా పిలుస్తాను అతన్ని ఎలవనా అన్నాయి ఓ అడుగటు వైపు వేస

అదేం కుదరదు మాకు మీరు దొరికారు సమాధానం చెప్పల్సిందే సరదాగా ఒట్టుకున్నారు నన్ను

సార్త్రే జేనాస్టిన్

అగండాగండి ఇంగ్లీషు కాదు తెలుగు

ఊ ఏ రచన లిష్టమో చెబుతాను ముందు చివరకు మిగిలేది మా బాబు రచయిత పేర్లు చెప్పమంటే

అడవి బాపిరాజు నవలలు చలం రచనలు

చాలు చాలు ఎంత గొప్ప అభిరుచో అంది సాగరి మెచ్చుకోలుగ

భలేవారండి నా పేరో సాగరిగారి పేరో చెప్తారనుకుంటే ఎంత నిరాశలో తోసేశారు అంటూ బాధ నటించాడు శ్యాం

ఇలా సరదాగా అందరం కబుర్లు చెప్పుకోడం బాగుంది నాకు ఈ వాతావరణం సరిపోయింది

అవేపు వెళ్ళి చూడండి మరి కొందరు పెద్ద గొప్ప ఆహ్వానితులు వచ్చారు సభకి ఆలస్యమయిపోతున్నందుకు ఎంత విసుక్కుంటున్నారో అన్నాడు శ్యాం

అలా నడిచి వెళ్ళాం శ్యామ్ వ్యాస్, సాగరి కవి నేనూ

కాశీపతి బాతాఖానీ ఇంకా పూర్తవలేదు

ఏమయ్యా ఏదీ సూర్య? అన్నాను కవితో

చూసి రావానికి మనిషి కూడా వెళ్ళాడు ఇలా ఎప్పుడూ జరగలేదు ఎక్కడి కెళ్ళాడో ఏదో అవసరమైన పని వుంటే తప్ప ఇలా రాకుండా ఉండడు అన్నాడు కవి

మంచి సమావేశమే మేమయితే చిన్న రచయితలం అటు చూడు వాళ్ళ ఉసరుస అన్నాడు శ్యాం

తప్పదుకదా! అన్నాడు కవి సహనంతో

మేమలా నడుస్తూ తిరుగుతూంటే ఓ వైపు నుంచి సంభాషణలో కాస్త భాగం మా చెవిన పడింది

ఉపన్యాసకుల్లో ఆ లావాటి ఆతన్ని చూశారా ఆతనికి ముగ్గురు అన్నా డొకతను

అవునా? అంటూ నవ్వు ఆ చుట్టుపక్కలవాళ్ళు నేను అప్రయత్నంగా కవి కేసి చూశాను

అతని మొహం చిన్నబోయింది

కవి సువ్విలాంటి చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదోయ్ అన్నాడు శ్యామ్

నా అదృష్టంకొద్దీ పరిచయం చేసిన వాళ్ళందరూ సరదా అయినవాళ్ళు అందుకే కులాసాగా వున్నాను నేను

నిజానికి వీళ్ళింత సరదాగా వున్నారు కనకే నేను ఉండగలుగుతున్నాను లేకపోతే పారిపోయేవాడిని ఇక్కడనుంచి అలా నడుచుకుంటూ వెళ్ళి ఓ చెట్టుకింద నిలబడ్డాం

(ఇంకా ఉంది)

సీరియల్

మైథిలి

కుందుర్తి ఇందిరాదేవి



(గత సంచిక తరువాయి)

"ఏమిటే మైథిలీ ఏం చేస్తున్నావు" శారదాంబ వచ్చింది

సాయంత్రం దొడ్లో మెట్లమీద కూర్చుని వ్రాసుకుంటున్న మైథిలి తలెత్తి "రా అత్తయ్యా" అంది.

"ఏమిటే ఇంకా మిథిలా నగరంలోనే ఉన్నావు అయోధ్య కెళ్ళవా ఏం?" శారదాంబ కూర్చుంటూ అంది

మైథిలి కలం ఆగిపోయింది అప్పటికి దాదాపు నెల రోజులవుతోంది పుట్టింటికి వచ్చి.

ప్రసాదరావు తన ప్రయత్నాలు తను చేస్తూనే ఉన్నాడు చిదంబరాన్ని బ్రతిమాలాడు.

"వాడిని గారాబంగా పెంచినందుకు ఫలితం మేం కూడా అనుభవిస్తున్నాము ఇక వాడితో తిట్లు కూడా తినమన్నావా" అని ముఖం చాటేశాడు.

"ఏమిటి వ్రాస్తున్నావు" పుస్తకంలోకి చూస్తూ అడిగింది.

మైథిలి ఉలికిపడి నోట్సు వ్రాస్తూ "మురళి సైన్సు పాఠాలు వ్రాసి పెట్టమంటే" అంది

"నీ చేతి వ్రాత బాగుంటుందేమ్మా"

"చేతివ్రాత బాగానే ఉంటుందత్తయ్యా! నుదుటి వ్రాతే బాగా లేదు."

శారదాంబ తెల్లబోయింది.

చప్టా దగ్గిర తోమిన గిన్నెలు కడిగి బోర్లిస్తోంది విమల

శారదాంబ కొద్ది రోజులుగా గమనిస్తోంది ఆ ఇంట్లో అలుముకుంటున్న నిశ్శబ్దాన్ని, నిర్లిప్తతనీ....

తింటున్నారు, తిరుగు తున్నారే గానీ ఎవరి ముఖంలో కూడా చిరునవ్వు అనేది ఉండటం లేదు.

చివరికి ఎప్పుడూ సరదాగా, పోట్లాడుకుంటూ ఇల్లంతా గంతులు వేసే అక్కా, తమ్ముళ్ళు కూడా అగిపోయిన గడియారాల్లా ఉంటున్నారు.

గిన్నెలు లోపలికి తీసికెడుతూ "వంటయిందా వదినగారు" అడిగింది విమల.

"ఆఁ! ఇప్పుడే ఏం తొందర తాపీగా చేయచ్చు. లింగు లిటుకూ మంటూ మేమిద్దరం మీ అన్నగారు తొమ్మిదయితే కానీ భోజనానికి రారు" అంది శారదాంబ.

"అది సరేగానీ విమలా. ఉండేది ఊళ్ళోనే గదా. తొమ్మిదో నెల వచ్చాకో, ఏడో నెల వచ్చాకో తీసుకురాక ఇప్పుడే పురిటికి తీసుకొచ్చా వేమిటి?" అంది

"ఆవిడ తీసుకు రాలేదత్తయ్యా. మా వారు పంపించారు నేను వచ్చాను." మైథిలి సమాధానం చెప్పింది

నిర్లిప్తంగా సమాధానం చెప్పే మైథిలిని, ముఖం త్రిప్పుకుని ఇంట్లోకి వెడుతున్న విమలని ఒక్క క్షణం అర్థం కానట్టు చూసిందావిడ.

తర్వాత ఏదో అనుమానం తోచి విమల కోసం లోపలికి వెళ్ళింది స్టౌమీద అన్నం పెట్టి కత్తిపీట ముందు కూర్చుని బెండకాయలు తరిగే ప్రయత్నంలో ఉంది విమల.

శారద నొక్కి నొక్కి అడిగేసరికి విమల ఇక తమాయించుకోలేక పోయింది. నెలల తరబడి క్రుంగదీస్తున్న దుఃఖం దిగులు ఒక్కసారి బ్రద్దలయ్యాయి.

విమల చెప్పేదంతా నోరు తెరుచుకుని వింటున్న శారదాంబ నిశ్చేష్టురాలై పోయింది.

ఆవిడనోట్లో నుండి ఒక్క మాటైనా పెగల్లేదు చాలా సేపటి దాకా.

దాదాపు ఎనిమిది సంవత్సరాలబట్టి ఉన్న పరిచయం కూతుళ్ళులేని ఆవిడ మైథిలిని చేరదీసింది. గారాబం చేసింది

అటువంటి మైథిలి సంసార జీవితం యిదీ అని తెలిసి విలవిల్లాడి పోయిందామె

లేడిపిల్లలా తిరిగే మైథిలిలో పెద్దరికం వచ్చిందనుకుంది గానీ, పెరిగింది వైరాగ్యం అనుకోలేదు.

నీలంగా వెలిగే స్టౌమంట విమల ముఖం మీద ప్రతిఫలిస్తోంది. ఆ వెలుగులో అశ్రుసిక్తాలయిన కళ్ళు తడిగా మెరుస్తున్నాయి.

"అన్నయ్య గారికి ఆ పేకాట వ్యసనమే లేకపోతే ఎంత బాగుండేది డబ్బుకోసం ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా?" చివరికి శారదాంబ అడిగింది

"పల్లెలో రెండెకరాల మెట్ట ఉంది అమ్మేదాం అనుకుంటున్నారు దాన్ని కొనే వారు కనబడటం లేదు."

శారదాంబకు ఏం మాట్లాడాలో తోచలేదు.

"పదివేలు పెట్టుబడితో ఏం బిజినెస్ చేస్తాడు. నమ్మకం ఏమిటి?" తిరిగి విమలే అంది,

శారదాంబ కూడా నిజమేనని పించింది. ఆవిడ నిట్టూర్చి వెళ్ళబోతూ వంటగది గుమ్మంలో నుంచి తొంగి చూసింది.

మైథిలి సీరియస్‌గా వ్రాసుకుంటోంది

ఆవిడ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

మరో వారం రోజులు భారంగా గడిచాయి.

ఉదయం తులసికోటలో నీళ్ళు పోసి ఎందుకో తలెత్తిన మైథిలి పెదవుల మీదికి అప్రయత్నంగా చిరునవ్వు వచ్చింది

డాబా మీద నిలబడి యిటే చూస్తున్నాడు రజని

"ఎప్పుడు వచ్చావు" అంది పలకరింపుగా.

"ఇంతకు ముందే" జవాబిచ్చాడు

తులసికోట చుట్టూ భారంగా ప్రదక్షిణాలు చేస్తున్న మైథిలిని చూసి అతను గాఢంగా నిట్టూర్చాడు.

"పని ఉంది. వెడతాను" చెప్పి ఇంట్లోకి వెళ్ళి పోయింది

మధ్యాహ్నం ఏం తోచటం లేదు. విమల శారదాంబ వాళ్ళింటికి వెళ్ళింది. పుస్తకా లేమైనా తెచ్చుకుందామని మైథిలి తలుపులు చేరవేసి తనూ బయలు దేరింది.

అసలు బైటికి రావాలంటేనే భయంగా ఉంది ఇరుగూ పొరుగూ మాట్లాడుతున్నట్టే ఉంటారు. అతి చలాగ్గా కుటుంబ విషయాలు కూపీలు లాగేస్తారు.

"అప్పుడే పురిటికి వచ్చేశావా?" ఎదురింటావిడ పలకరించింది.

మైథిలి అవునన్నట్టు చిరునవ్వు నవ్వి కదిలింది.

ముందు గదిలో ఎవ్వరూ లేరు. లోపలి నుండి మాటలు వినబడు తున్నాయి.

మైథిలి కర్టెన్ సందులో నుండి చూసింది.

ప్రకాశరావు పడక్కుర్చీలో పడుకుని ఏదో దీర్ఘాలో చనలో ఉన్నాడు. కుర్చీలో కూర్చున్న రజనీ అరచేతిలో గీతలు గీస్తున్నాడు.

విమల, శారదాంబ క్రింద కూర్చుని ఉన్నారు.

జరిగిన కథ – 6: కన్న దూతురు మున్నీ మాటలు మైథిలికి గతాన్ని గుర్తు చేస్తాయి. బంధువులమ్మాయితో, సన్నిహితంగావుండే మోహన్‌ను పెండ్లి చేసుకుంటుంది మైథిలి. తన పుట్టినరోజు పండుగనాడు భర్త త్రాగివచ్చి బలవంతంగా అనుభవిస్తాడు. కడుపుతోవున్న మైథిలిని చూసివెళ్తాడు రజనీకాంత్. అందాలకు అలవాటుపడిన మోహన్‌కు ఉద్యోగంపోతుంది. మైథిలికి సీమంతంచేసి పుట్టింటికి తీసుకువెళ్తుంది విమల.

విమల ముఖం దించుకుని కూర్చునుంది.

వాళ్ళేదో ముఖ్యమైన విషయం గురించి చర్చిస్తున్నారని గ్రహించింది మైథిలి.

వెనక్కి తిరగబోతూ ఆగిపోయింది. గోడ మీద ఫొటోలో రజనీ క్రికెట్ బాట్ చేతిలో పట్టుకుని నవ్వుతున్నాడు.

నెమ్మదిగా వచ్చి సోఫాలో కూర్చుంది.

"మాట్లాడరేం నాన్నగారూ" రజని అడుగుతున్నాడు.

"ఇది అంత తేలికైన సమస్య కాదురా" ప్రకాశరావు అంటున్నాడు.

"ఆ పదివేలు మీరు సర్దండి. ముందు దాని కాపురం బాగు పడాలి. మొగుడు వదిలేశాడంటే ఎంత అప్రదిష్ట." అంది శారదాంబ.

"ఆ పదివేలతో టే ఆగుతాడని నమ్మకం ఏమిటి"

"ఏమీ లేదు" విమల వెంటనే అంది.

"మరీ అంత కుండ బ్రద్దలు కొట్టేట్టు మాట్లాడకు విమలా. మైథిలి ఎంత దిగులు పడిపోతోందో చూస్తూ కూడా అలా మాట్లాడతావేం" శారదాంబ కసురుతున్నట్టుగా అంది. "బిజినెస్ ఏదో చేస్తానంటున్నాడుగా. చెయ్యనివ్వండి."

"అదే! ఏ బిజినెస్. అది ఎంతవరకూ నిజం" ప్రకాశరావు అడిగాడు.

"పోనీ ఆ బిజినెస్ ఏదో మనమే పెట్టిస్తే, అప్పుడు పేచీ ఉండదుగా" రజనీ అన్నాడు.

"ఈ పాయింటు బాగుంది" ప్రకాశరావు తల పంకించాడు.

"నాన్నగారూ అమ్మ మాటలు, అత్తయ్య మాటలు అలా ఉంచండి. మధూ సుఖపడాలంటే ఏం చేస్తే బాగుంటుందో మీరే నిర్ణయించండి. ప్రసాదరావు మామయ్య ఎంత క్రుంగి పొయ్యారో మీరూ చూశారుగా" రజని ఆరాటంగా అన్నాడు.

ఆత్రుతగా చూస్తున్న రజనిని ముగ్గురూ రెండు నిమిషాలు తదేకంగా చూశారు.

"ఆ పిల్లాడు బిజినెస్ కాదుగదా. రోడ్డు మీద మిరపకాయ బజ్జీలు కూడా అమ్మలేడు రజనీ ఎందుకు అనవసరంగా తాపత్రయ పడతావు. ఆపాటి తెలివే ఉంటే నిక్షేపం లాంటి ఉద్యోగం ఎందుకు పోగొట్టుకుంటాడు" విమల ఆవేశంగా అంది.

"ఇంకో ప్రయత్నం చేసి చూద్దాం. ఏం పోయింది."

"మీ డబ్బు పోతుంది. మా పరువు పోతుంది. కుక్కతోక వంకర తియ్యటం ఎవరి తరమూ కాదు రజనీ. అన్నీ పోగా మీ అప్పు మాత్రం మిగుల్తుంది.

అతను నిస్సహాయంగా చూశాడు.



దిగులుపడి కూర్చున్న రజనిని చూసి విమల అడిగింది–

"అసలు చదువుకునే పిల్లాడివి. నీ కెందుకీ కుటుంబ విషయాలు. హాయిగా చదువుకోక. ఇంత అర్థాంతరంగా ఎందుకు వచ్చావు...."


"అమ్మ ఉత్తరం చదివాక ఉండలేక పోయాను...."

"ఉత్తరమా" విమల నమ్మలేనట్టు చూసింది.

శారదాంబ తొట్రుపడింది. "ఏంలేదు విమలా... వాడికి మామూలుగా ఉత్తరం వ్రాస్తూ మైథిలి సంసారం ఏం బాగున్నట్టు లేదురా అని ఓ ముక్క రాశాను. చూసుకుని వెంటనే ఊడిపడ్డాడు.

మైథిలి ఇక వినలేక పోయింది. "అమ్మా ఏం చేస్తున్నావు" అని పిలుస్తూ కర్టెన్ తొలగించింది.

రజని మైథిలిని చూసి వెంటనే లేచి "కూర్చో మధూ" అన్నాడు కుర్చీలాగి.



"ఉహూ! పుస్తకాలేమైనా ఉంటే యివ్వు" అంది.

ప్రకాశరావు స్కూటర్ కీస్ తీసుకుంటూ "బజారు వెళ్ళాలన్నావుగా రజనీ. రా డ్రాప్ చేస్తాను" అని లేచాడు.

ఎంత ఆలశ్యమైనా ఆయన మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వస్తాడు.

"ఇంట్లో ఎవరూ లేరు. కుక్క లేమైనా జొరబడినయ్యంటే...." అంటూ విమల వెళ్ళి పోయింది.

మైథిలి షెల్ఫ్ దగ్గరికి వెళ్ళి పుస్తకాలు తీసింది.

"ఎప్పుడూ ఆ వారపత్రిక లేనా. ఆ గ్రంథాలు చదువు" అంది శారదాంబ.

మైథిలి తీసి చూసింది.

మనుచరిత్రము!

******

డాక్టర్ దగ్గరికి వెళ్ళి వస్తున్నారు విమల, మైథిలి.

"మైథిలీ.... మైథిలీ...."

ఎవరో బిగ్గరగా కేక వేయడంతో రిక్షా ఆపి చూసింది.

చేతిలో కూరల బుట్టతో ఆయాసపడుతూ వచ్చింది సుగుణ. బుట్ట క్రింద పెట్టి కోడల్ని దగ్గరకు తీసుకుని "బాగున్నావుటే, నువ్వు లేకపోతే ఇల్లంతా బావురు మంటోందేమ్మా" అంది.

ఆవిడ చేతుల్లో ఒరిగి పోయిన మైథిలికి జాలి వేసింది అత్తగారిని చూస్తే.

"వాడు బుద్ధి తక్కువై ఏదో అన్నాడు. నువ్వా అలా పంతం పట్టి కూర్చుంటే ఎలా. అందుకని నేనే వచ్చి నిన్ను తీసి కెడదామనుకుంటున్నాను, మీ మామయ్యగారు కూడా వెళ్ళమనే చెప్పారు."

"కానీ అత్తయ్యా మీ అబ్బాయి...."

"వాడికి కావలసింది డబ్బేగా. పొలం బేరం పెట్టడానికే నిర్ణయించు కున్నాము" సుగుణ చాటంత ముఖంతో అంది.

మైథిలి ముఖం క్షణం విప్పారింది.

ఆ పని వాళ్ళు ముందే చేస్తే ఇంత గొడవుండేది కాదుగా.

"మళ్ళీ రేపటిదాకా ఎందుకు? ఇప్పుడే వెళ్ళి పోదాం" అంది. ముగ్గురూ ఆ రిక్షాలోనే ఇల్లు చేరుకున్నారు.

విమల ముఖంలో ఎటువంటి మార్పూ లేదు. బట్టలన్నీ సర్ది పెట్టెలో పెట్టింది.

విమల బొట్టు పెడుతూ అతి మామూలుగా ఉన్న కూతురి ముఖం చూసి నిట్టూర్చింది.

మైథిలి బయలుదేర బోతుండే శారదాంబ హడావిడిగా వచ్చి, "ఏమిటే మైథిలీ... మీ అమ్మ చెప్పింది నిజమేనా?" అంది.

విమల పెరటి గోడమీద నుండి కేకవేసి చెప్పగానే ఆవిడ పరమానంద పడిపోతూ వచ్చింది.

వీళ్ళందరి కోసం, కేవలం వాళ్ళ తృప్తి కోసమైనా తను రాజీ పడాలి, భర్త ఎటువంటి వాడైనా సరే మైథిలి మనసులో గట్టిగా నిశ్చయించుకుంది.

ఇద్దరూ అదే రిక్షాలో బయలు దేరారు. సుగుణ మానసిక బాధంతా వెళ్ళబోసుకుంటోంది.

రిక్షా మలుపు తిరిగింది. పరధ్యానంగా కూర్చున్న మైథిలి కనుబొమలు ముడివడినయి. గుమ్మాల్లో నిలబడి చోద్యం చూస్తున్నా రందరూ.

సుగుణ వాక్ప్రవాహానికి అడ్డుకట్ట బడింది.

"ఏయ్ బాబూ రిక్షా ఆపు" మైథిలి రిక్షా దూరంగా ఆపించింది.

సుగుణ ఒళ్ళో బుట్టతో సహా దిగి "ఏమైంది" అని గబగబా ఇంటి వైపు నడిచింది.

గుంపుగా చేరిన పది మంది దూరంగా తొలగి పోయారు. మైథిలి కళ్ళు ప్రత్తికాయ లైనయి.

మోహన్ దుమ్ము కొట్టుకున్న బట్టలతో గుమ్మంలో వాలి పోయి బిగ్గరగా అరుస్తున్నాడు. ముద్ద ముద్దగా వస్తున్న మాటలు అతను ఏ స్టేజ్‌లో ఉన్నాడో తెలియజేస్తున్నాయి.

"మోహన్" తల్లి పాలిపోయిన ముఖంతో దగ్గరికి వెళ్ళింది.

అతడు తల్లి కాళ్ళు చుట్టేసి "నీ పాద కమల సేవయు, నీ పాదార్చకులతోడ...." అని పద్యం ఎత్తుకున్నాడు.

అప్పటికే అందరి చూపులు రిక్షాలో కూర్చున్న మైథిలి మీద పడినయి.

రిక్షావాడు నవ్వుతూ "దోసు బాగా ఎక్కువైంది గురుడికి. పద్యాలు కూడా అందుకున్నాడు" అన్నాడు.

సిగ్గుతో ఒంట్లో నరనరం మెలి తిరిగి పోయింది మైథిలికి.

"ఎక్కడికి తీస్కెల్ల మంటారమ్మా" అడిగాడు రిక్షావాడు.

"మైథిలి వచ్చిందిరా...." సుగుణ మొత్తుకుంటోం దక్కడ... తలుపులు తాళం తీస్తూ.

"ఎక్కడా! ఏమే మిథిలరాజ పుత్రీ...."

ఆగ్రహావేశాలతో వణికిపోతూ, "ఎక్కిన చోటికే తీస కెళ్ళు" అంది.

సుగుణ పిలిచే లోపే రిక్షా గిర్రున తిరిగి వెళ్ళి పోయింది.

శారదాంబను పంపి లోపలికి వెళ్ళబోతున్న విమల రిక్షా ఆగటంతో తిరిగి చూసింది.

కూతురు రిక్షాలోంచి దిగి కర్చీఫ్‌లో పెట్టిన అయిదు రూపాయల నోటు రిక్షా వాడికిచ్చి ఇంట్లోకి వచ్చింది.

విమల సూట్‌కేస్ అందుకుంటూ "నువ్వు తప్పకుండా వస్తావని నాకు తెలుసు మధూ. కాని ఇలా వెంటనే వస్తావనుకో లేదు" అంది.

మైథిలి లోపలికి వెడుతూ తను చూసింది చెప్పేసింది.

"అన్ని వ్యసనాల్లోకి త్రాగుడు భయంకరమైనది

మధూ. ఆది అలవాటయితే మిగిలినవి చాలా తేలిగ్గా అలవాటయి పోతాయి."

"ఇంకా సర్దుకు పోవాలా... చెప్పమ్మా."

విమల తల అడ్డంగా ఊపి లోపలికి వెళ్ళి పోయింది.

సాయంత్రం ఇంటికి వచ్చిన రజనితో శారదాంబ ఆనందంగా మైథిలిని అత్తగారు తీసు కెళ్ళిన వైనం చెప్పింది.

"అత్తగారు తీసికెళ్ళడ మేమిటి? ఇందాక ఇంట్లో కనిపిస్తే" అన్నాడతను తెల్లబోయి.

"ఇందా కేమిటి నా ముఖం. మధ్యాహ్నమే...." ఆవిడ కేదో అనుమానం తోచి దొడ్లోకి పరిగెత్తింది.

రజని దాబా మీదికి పరిగెత్తాడు.

దొడ్లో తీగెల మీద ఆరేసిన బట్టలు తీస్తోంది మైథిలి.

దొడ్లో గోడమీంచి చూస్తున్న శారదాంబను చూసి శుష్కహాసం చేసింది.

ఎందుకో అనుమానం కలిగి తలెత్తి చూసింది.

దాబా పిట్ట గోడ మీద కూర్చుని చూస్తున్నాడు రజని.

చలిగాలి వీచినట్టు జలదరించింది శరీరం,

క్షణంలో తేరుకుని చేతిలోని బట్టలతో సహా భారంగా కదిలి వెళ్ళి పోయింది.

* * * * * *

విమల మర్నాడు జ్వరం తగిలి అసలు లేవలేదు. మంచినీళ్ళు బైట కొళాయి నుండే తెచ్చుకుంటారు.

మైథిలి మంచినీళ్ళ బిందె తీసుకుని వస్తుంటే అప్పుడే బైటికి రాబోతున్న రజని చూశాడు.

అతడు పరిగెత్తు కొచ్చి "ఏం పని మధూ. ఇంత బరువు మొయ్యాలా" అంటూ బిందె అందు కున్నాడు.

అప్పటికే మైథిలి ఆయాసపడుతోంది. మీద చిందిన నీళ్ళు కొంగుతో తుడుచుకుంటూ "ఇంట్లో మురళీ కూడా లేడు. ట్యూషన్‌కి వెళ్ళాడు. ఒక్క బిందె కదాని...." నవ్వింది.

అలా వెళుతున్న యిద్దరినీ స్కూటర్ తీస్కుని బైటికి వచ్చిన ప్రకాశరావు, సందు మొదట్లో నిలబడి సిగరెట్టు తాగుతున్న మోహన్ చూశారు.

రజని బిందె వంట యింట్లో దింపి వెళ్ళి పోయాడు.

"అమ్మా కాఫీ యివ్వనా" అంది జ్వాల వెలిగిస్తూ.

"యివ్వు. ఇస్తే చాలా సంతోషిస్తాను."

మైథిలి అదిరి పడి చూసింది.

గుమ్మానికి ఆనుకుని మన్మథుడిలా నిలబడి ఉన్నాడు మోహన్.

మైథిలి కట్టాటే అయింది.

అతను చెప్పులు వదిలి లోపలికి వస్తూ "ఒట్టి మనిషివి కాదు. అంత బరువులు మోయకూడదని తెలీదా. ఎంత స్ట్రెయిన్ అయ్యావో చూడు" కర్చీఫ్‌తో నుదురు అద్దుతూ అన్నాడు.

అతని చేతులు బలంగా త్రోసెయ్యబోతే మోహన్ ఆ రెండు చేతులూ పుచ్చుకుని "ఇంటికి వచ్చే భార్యా మణివి ఇంటిదాకా రాకుండానే పారిపోయి వచ్చావేం" అన్నాడు.

"వీధిలో మీరిచ్చిన ఘనమైన స్వాగతం స్వీకరించ లేక...."

అతను నవ్వాడు చాలా అందంగా...

"నువ్వు చాలా మారిపోయావు సుమా. అమాయ కంగా ఉండే నా మైథిలివి కావిప్పుడు" రెండో చేత్తో ఆమె చెంపలు నిమిరాడు.

మైథిలి విదిలించుకుంటూ "మీ మైథిలా...." అంది.

"అవును. చిలిపి చిలిపి తగవులు వచ్చినంత మాత్రాన మనం భార్యాభర్తలం కాకుండా పోతామా"

"చిలిపి తగవా. సిగ్గులేదూ ఆ మాట అనడానికి."

"నీ ముందు సిగ్గెందుకే మైథిలీ. అసలు కడుపుతో ఉన్న ఆడవాళ్ళంటే నాకు మహా చికాకు. ఇప్పుడిట్లా కాశ్మీర్ యాపిల్ పండులా ఉన్నావు" అతను పట్టిన చేతులు వదిలి భార్య ముఖం అంది బలంగా ముద్దుపెట్టుకున్నాడు.

"అమ్మా.... అమ్మా...." మైథిలి కేకలు పెట్టింది.

"మీ అమ్మకి కనబడే వచ్చాలే. చాలా సంస్కారం గల వ్యక్తి. మన మధ్యకు రాదు" ఎత్తుగా ఉన్న పొట్ట నిమురుతూ అన్నాడు.


"ఛీ!ఛీ! ముట్టుకోకండి....." మైథిలి కంపరంగా అంది.

"ఏం ముట్టుకుంటే ఇక్కడ ఉంది నేనే కదోయ్"

మోహన్ బిగ్గరగా నవ్వాడు.

అసహ్యం నిండిన కళ్ళతో చూస్తూ వెళ్ళిపోతుంటే "కాఫీ ఇస్తానని ఆశపెట్టి ఇవ్వకుండానే వెడతా వేమిటి" అంటూ ఆపేశాడు.

ఇంతలో హాల్లో నుండి "మధూ కాఫీ యివ్వమ్మా" అని హెచ్చరించింది విమల.



అయతొల్లా మనసు మార్చితే 60 లక్షల డాలర్లు

వివాదాస్పదమైన "సాతానిక్ వర్సెస్" నవలా రచయిత సాల్మన్ రుష్దీని చంపిన వారికి బహుమతి ప్రకటించిన ఇరాన్ మత నాయకుడు శ్రీ అయతొల్లా ఖొమేనీని నాగరికునిగా మార్చినవారి కెవరికైనా ఆరు మిలియన్ల డాలర్ల బహుమతి ఇస్తానని లండన్ వార్తా పత్రికల ప్రముఖుడు శ్రీ రాబర్ట్ మాక్స్‌వెల్ ప్రకటించారు.

బైబిల్‌లోని "టెన్ కమాండ్‌మెంట్స్"లోని ఆరు, ఎనిమిది ఆదేశాలలో "ఎవరినీ చంపకు", "చెప్పుడుమాటలు వినకు" అనే బోధనలు ఖొమేనీకి వినిపించి, తన చెడ్డపనులకుగాను ఆయనను పశ్చాత్తాపపడేటట్లు చేసి, ఆ మాటలు ఆయనచేత అనిపిస్తే ఎవరికైనా నగదు బహుమతి ఇస్తానని శ్రీ రాబర్ట్ లండన్ వార్తాపత్రిక "ద మిర్రర్"లో ప్రకటించారు.

శ్రీ రుష్దీ గ్రంథం మత మౌఢ్యంతో కూడుకున్నదనీ, అందుకుగాను రుష్దీని, ఆయన గ్రంథం ప్రచురించిన ప్రచురణకర్తని ముస్లింలు చంపాలని శ్రీ ఖొమేనీ చాటింపు వేశారు. రుష్దీని చంపినవారికి ఇరాన్ మత నాయకులు ప్రకటించిన బహుమతికన్నా రెట్టింపు నగదు బహుమతిని శ్రీ ఖొమేనీకి యీ కరుణార్ద్రత నేర్పినవారికి తాను ఇస్తానని శ్రీ రాబర్ట్ చేసిన ప్రకటన గొప్ప విశేషం.

తన నవల ప్రచురించి ముస్లింలకు తీవ్ర మనస్తాపం కలుగజేసినందుకుగాను శ్రీ రుష్దీ విచారాన్ని వ్యక్తంచేస్తూ, క్షమాపణలు కోరుకున్నారు!

(12)

పాఠకులకో సవాల్!

టిట్ ఫర్ టాట్

–నాకు పైకి రావాలనుంది ఓ ఛాన్సు యివ్వకూడదూ?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్టవచ్చినట్లుండరాదు... కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం. సంచిక విడుదలైన వారంలోగా పంపాలి. మర్చిపోకండి. –సం.

ఈ సారి టిట్ ఫర్ టాట్‌లో కొన్ని వందలకి వందలు ఎంట్రీలు వచ్చాయి కాని అందరూ మంచినీళ్ళు లేవు బాబోయ్ అనో కరెంటు లేదనో వ్రాయడం చూస్తే– మన రాష్ట్రంలో నీటి కొరత యెంత దారుణంగా వున్నదో 'అర్థం అవుతుంది! అంచేతనే యీ సారి లక్కీ పేర్లు ఎక్కువ వేస్తున్నాం. ఒకే మాదిరి ఎక్కువైనందు వల్ల యిట్లా చేయక తప్పలేదు– "టిట్ ఫర్ టాట్" ద్వారా కూడా ప్రభుత్వానికి ప్రజల (పాఠకుల) ఆందోళన వినిపించగలిగే అవకాశం లభిస్తున్నందుకు కించిత్ "యిది"గా వుంది– సం.

"మల్లెపూలూ, మంచి గంధం చాలవా? ఎండా కాలానికి?"

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

అది మీ వంటి కంపుమీద ఆధారపడి వుంటుంది స్వామీ?

–కె. నటరాజ్, కొత్తగూడెం

రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"స్వామీ! ఇప్పుడు మీరు సన్యాసుల్లో కలిసిపోయారు. ఇలాంటివి యిప్పుడు పట్టించుకోకూడదు!"

–వీరంకి శేషగిరిరావు (కూరాడ)

మరి కొన్ని వాగ్బాణాలు

"శోభనానికైతే ఆ రెండు చాలవ్!"

–బి. వి. మోహనరావు (కందుకూరు)

విసనకర్ర కూడా కావాలి బాబూ!

–కె. లక్ష్మి (బొంబాయి)

"ఆ రెండూ చాలవండీ, సెంటుబుడ్డీ కూడా కావాలి. పవర్ కట్ రోజులుకదా!"

–డి. విజయకుమార్ (గుంటూరు)

లక్కీ పేర్లు

గుమ్మళ్ళ విఠల్ (మచిలీపట్నం), జి. శ్రీనివాసరావు (అనకాపల్లి), యు. జగన్నాథరావు (ముమ్మిడివరం), వి. వెంకటలక్ష్మి (విజయవాడ), వి. ఎం. రవిచంద్రారెడ్డి (ప్రొద్దుటూరు), ఎం. శ్రీవల్లి (ఏలూరు), జి. రవిశంకర్ (జమ్మలమడుగు), పి. ఎస్. రత్నమ్మ (కడప), ఎస్. వరసింగరావు (గవర కంచరపాలెం), ఎ. హరిబాబు (గూడూరు), ఆర్. శ్రీనివాస్ (శ్రీకాకుళం), కె. ఎన్నార్ నమ్మి (పెనుగొండ), టి. వి. చంద్రమోహన్‌దేవ్ (ఆమదాలవలస), ఎస్. వి. జి. మోహన్‌రావు (తామరకొల్లు), ఎల్. వి. నారాయణ (మల్లవరం), కోలపల్లి ఈశ్వర్ (నెల్లూరు), జి. నరసింహమూర్తి (అయిజ).

మైథిలి

"మధూ అత్తగారికి కాఫీట"

స్టౌ మీద గిన్నె పెట్టి డికాషన్ వంచుతున్న మైథిలి ఘర్రుమన్నట్టు చూసింది.

"నన్ను మీరు మధూ అన్నారంటే నేను ఒప్పుకోను."

"ఛ! ఛ! నేనెందు కంటాను నువ్వు నాకు మైథిలివే"

కాఫీ కలిపి గ్లాసులో పోసి అతని కోసమని క్రింద పెట్టింది.

మోహన్ వెంటనే ఆ గ్లాసు తీసికెళ్ళి అత్తగారికి ఇచ్చాడు.

విమల నొచ్చుకుంటూ లేచి కూర్చుంది.

కాఫీ ఇచ్చే వంకతో అతనికి దూరంగా వెళ్ళి తల్లి దగ్గర కూర్చుందాం అనుకుంది. అది అతను గ్రహించినట్టు ముందే జాగ్రత్త పడ్డాడు.

"నా కాఫీ ఏదీ" మోహన్ తిరిగివస్తూ అడిగాడు.

మైథిలి గ్లాసు చేతి కివ్వకుండా క్రింద పెట్టబోయింది.

"అరెరె! నువ్వలా అయిన దానికీ, కానిదానికీ గుంజీళ్ళు తియ్యగూడదే మైథిలీ" అంటూ మధ్యలోనే అందుకున్నాడు.

తప్పుకుని వచ్చెయ్యబోతే అటకాయించాడు.

మైథిలి నిస్సహాయంగా గోడకి ఆనుకుని నిలబడిపోయింది.

అతను త్రాగబోతూ "నీకో" అన్నాడు.

వద్దన్నట్టు తల ఆడించింది.

"ఫిఫ్టీ ఫిఫ్టీ షేర్ చేసుకుందాం" అతను ఇంకో గ్లాసులోకి వంచి యివ్వబోయాడు.

మైథిలి కంపరంగా త్రోసేసింది.

"అబ్బా" మోహన్ మూలిగాడు.

మైథిలి హడలిపోయి "మీద పడిందా" అని చప్పున వచ్చి చెయ్యి పట్టుకుంది.

మోహన్ పరిహాసంగా నవ్వాడు.

"ఎంత నాటకం" గొణుక్కుంటూ చెయ్యి వదిలేసింది.


"నాటకాల రాయుడిని కదా" అతను నవ్వుతూ భార్య మెడ చుట్టూ చెయ్యి వేసి "కాలిందని భయపడ్డావా. చూశావా ఎంతయినా భార్యాభర్తల బంధం. ఎక్కడికి పోతుంది" అన్నాడు.

ఫ్లోరింగ్ అంతా పిచికారీ చేసినట్టు పడింది కాఫీ. ఇప్పుడు అదంతా వచ్చినట్టు కడగాలి. మైథిలి నిప్పులు కురిసే కళ్ళతో చూసింది.


ఆమె భావం అర్థమైనట్టు "నీ చూపులకే శక్తి ఉంటే పెళ్ళయిన ఈ పది నెలల్లో కనీసం పదివేల సార్లన్నా భస్మం అయి ఉండేవాడిని. నీ శ్రావణ మాసం నోములు వృథాగా పోలేదు చూశావా. నీ మంగళసూత్రాలు చాలా గట్టివి సుమా" అన్నాడు.

"కొంపదీసి ఇప్పుడు ఆ మంగళ సూత్రాలు కోసం రాలేదు కదా. మైథిలికి సందేహం వచ్చింది.


(ఇంకా ఉంది)



భలే కవలలు



శ్రీనిధ వార్స్



కుడి వైపు ఉన్నవాడు శ్రీనివాస్, ఎడమ వైపు ఉన్నవాడు శ్రీధర్ వీరిద్దరు పది నిముషాల తేడాతో 1969 డిశంబర్ 15వ తేదీ సాయంకాలం జన్మించారు పుట్టినప్పుడు శ్రీనివాస్ బరువు 5 కిలోలు శ్రీధర్ బరువు 5 1/2 కిలోలు

చిన్నప్పుడు ఇంట్లో వాళ్ళకి తప్పిస్తే మిగత అందరికి వీరిని గుర్తు పట్టడం మహా కష్టమయ్యేదట స్కూల్లో ఇద్దరు ఒకటే సెక్షను కావడంతో ఇబ్బంది ఉండేది కాదట కానీ కాలేజీలో వేరు వేరు సెక్షనులు కావడంతో శ్రీధర్ స్నేహితులు శ్రీనివాస్ దగ్గరికి శ్రీనివాస్ స్నేహితులు శ్రీధర్ దగ్గరికి వచ్చేస్తుండేవారట

కాలేజిలో చదివేటప్పుడు జరిగిన సంఘటనలు

ప్రథమ శ్రీనివాస్ ఇంటర్ చదువుతున్న రోజులు, విశ్వేశ్వరరావు అనే శ్రీధర్ స్నేహితుడు తనను క్లాసులో కలిసి పైన వున్న లాబ్‌కు వెళ్తున్నానని వెళ్ళాడట మెట్లు దిగుతున్న వాళ్ళన్నయ్యని (శ్రీనివాస్) చూచి స్టన్ అయి పరుగెత్తుకుంటూ తన దగ్గరకి వచ్చాడట కాని శ్రీధర్ క్లాసులో ఉండటం చూచి మళ్ళీ శ్రీనివాస్ దగ్గరకి వెళ్ళి తిరిగి వచ్చి ఆ సంగతి గురించి అడిగితే శ్రీధర్ విషయం వివరించాడట! ఆ విషయం తల్చుకుంటే ఇప్పటికీ నవ్వాగదంటున్నాడు శ్రీధర్

అదే విధంగా లెక్కల మాష్టారు తికమకపడి "ఏమిటయ్యా శ్రీకృష్ణ పరమాత్మలా అక్కడా, ఇక్కడా కూడ దర్శనమిస్తున్నావ్' అని అడిగారట

సెకెండియర్ దాకా కలిసి చదువుకుంటూండగా శ్రీధర్‌కి ఎయిర్‌ఫోర్స్‌లోనే మెకానికల్ ఇంజనీరింగ్‌లో సీటు రావటంతో మద్రాసు వెళ్ళడంతో ఎడబాటు తప్పలేదు

ఇప్పుడు ఇద్దరి ఎత్తు 165 సెం. మీ. లే కాని బరువులో మాత్రం స్వల్ప తేడా ఉంది బరువులో శ్రీధరే చిన్నప్పటి నుంచి ఒక కె. జి. ఎక్కువ ఉండేవాడట రూపు రేఖలలో ఒక్కటిగా ఉన్నప్పటికీ శ్రీధర్ చదువులో, శ్రీనివాస్ క్రీడలలో ముందంజలో వుంటున్నారు

అతిగా ఔషధ సేవ అనర్థం?

జలుబుకి మందు వాడినా వాడకపోయినా వారం రోజులు పడుతుందనేది జగమెరిగిన సత్యం కాని నేడు చిన్నపాటి జబ్బులకే అతిగా మందులు వాడి అనర్థాలను కొని తెచ్చుకుంటున్నారని ఒక బెంగుళూరు డాక్టర్ అభిప్రాయం

ఈ విపరీతమైన మందుల వాడకం వల్ల వున్న జబ్బు నయం కాకపోవటం యేటి అటుంచి కొత్త జబ్బులు వచ్చేందుకు దారి తీస్తున్నాయట అందువల్ల అనవసరమైన మందుల వినియోగాన్ని తగ్గించుకోవటం ఆరోగ్యానికి మంచిదట తనకు వచ్చిన వ్యాధి ఏ రకమైనదో తెలుసుకొనేందుకు డాక్టరును సంప్రదించటం మంచిదే కాని, రోగ నిర్ధారణ కొన్నాళ్ళు ఆగుదామని డాక్టరు యిచ్చిన సలహాను ఎంతమంది పాటిస్తారంటారూ! కొద్దిపాటి జబ్బులకు అతిగా మందులను వినియోగించే సందర్భంగా ఆ మందులు తయారు చేసే కంపెనీ వాళ్ళు యిచ్చే ప్రోత్సాహకాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయనటంలో సందేహం లేదు కొత్త జబ్బులు రాకుండా చూసుకోవాలంటే ఔషధ సేవనాన్ని తగ్గించుకోవటం మంచిదట!

వారఫలం

17–3–1989 శుక్రవారం మొదలు 23–3–1989 గురువారం వరకు

మేషం: మీరు పాత్రికేయులా? మంచివారమే మీకు చిత్రరంగ ప్రవేశమున్నదా మేలే. నూతన వ్యాపారం ప్రారంభించనున్నారా? బాగే! పత్రికా ప్రకటనయందు చాకచక్యమున్నదా? లాభదాయకమే. స్త్రీలకు: సభామరియాద, వృత్తి యందభివృద్ధి.

★ **వృషభం:** మిత్ర సహాయ మున్నది. మీకు జరిగిన యిబ్బంది క్రమంగా సమసిపోనున్నది విద్యార్థి వర్గానికి ఆట పాటలందు ప్రావీణ్యం గల వారికి అనుకూలం. బంధువుల సంబంధం నిశ్చితం కాదని తెలిసికోగలరు. స్త్రీలకు: ధనవసతి, యత్న కార్యసిద్ధి, కళారంగప్రసిద్ధికి ఆస్కారమైనవారం.

★ **మిధునం:** ధన విషయంగా ఏ లోపం రాదు. వ్యాపార విషయంగా ఏమాత్రం యిబ్బందిలేదు.. వృత్తి విషయంగా అంతకన్నలేదు. అప్రయత్నాదాయం కూడా వున్నదనుటకు సందేహంలేదు. శుభవ్యవహారాలకు ఆస్కారమున్నది. స్త్రీలకు: ఆనందం, ఉద్యోగవృద్ధి, ధనాభివృద్ధికి ఆస్కారం. గ్రహించండి.

★ **కర్కాటకం:** బహు లాభదాయకమైన సమయం. మీ మాట నలుగురులో చెలామణి కాగలదు. వాస్తవానికి గౌరవమిచ్చే మీకు ఒకటి రెండు ఎదురుదెబ్బలు తగులవచ్చు. ఇది లోక నైజం స్త్రీలకు: ఇటీవల ఏర్పడిన తగాదా 'ప్రణయకలహం' లాంటిది సమసిపోవచ్చు. స్త్రీలకు : అభివృద్ధి కార్యక్రమయోగం, గృహవసతి ఏర్పడగలదు.

★ **సింహం:** ప్రజారంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. అనుకూల మిత్ర సమాగమమున్నది. రాజకీయాలు అనుకొన్నట్లుగా సాగిరావు. వృధా ప్రయాసకు లోనుగాకండి. దూరప్రాంతాలనుండి అయినా, విదేశాలనుండి అయినా బంధుమిత్రులు రాగలరు. గృహ నిర్మాణ కార్యక్రమం ఆశింపవచ్చు స్త్రీలకు: వస్తు, వాహన సేకరణ, ఆదాయ వృద్ధి

★ **కన్య:** బంధువర్గీయులతో గాని, మిత్ర సంఘంతో గాని, [illegible] తో గాని గొడవలకు రాకుండా [illegible] మున్నది. జాగ్రత్త! [illegible] భావ్యంగాదు. స్త్రీలకు: బంధు మిత్ర సమాగమం, వృత్తిరీత్యా అనుకూలం.

★ **తుల:** కృషితో నాస్తి దుర్భిక్షమ్! మీరు విన్నదేగా! సభారంగాన అనుకూలత, గౌరవం, పత్రికారంగ ప్రశంసల నందుకోగలరు. పత్రికాధిపతులైన మీకు లాభదాయకం. స్త్రీలకు. వస్తు వాహన సేకరణ, ఉద్యోగాభివృద్ధికి అనుకూలత గల వారంగా గ్రహించాలి.

★ **వృశ్చికం:** మాటల్లో, చేతల్లో ఎంతో జాగ్రత్తగా మెలగాలి. ఏది ముందో, ఏది వెనుకో గ్రహించి మెలగండి రాజకీయాలందు ఏమాత్రం అనుకూలత లేదు. సభా మర్యాదయున్నది పత్రికా రంగాన మీకు ప్రతిభ వున్నదా? అది రాణింపునకు రాగలదు. దూరప్రాంతాలకు హటాత్తుగా వెళ్ళవలసిన అగత్యం స్త్రీలకు ముఖ్యంగా వున్నదని గ్రహించాలి.

★ **ధనుస్సు:** అనుకొన్నదొకటి, అయినదొకటిగా ఒకానొక వ్యవహారాన, సాయంకాలమే గ్రహింపగలుగుతారు. రాజకీయాలు మీకు పెద్దగా అనుకూలించవు. వృధా శ్రమ. నూతన మిత్రులు కలసికోబోతున్నారు. గమనించి దిగండి. 22, 23 తా.లందు ఆదాయమున్నది. స్త్రీలకు: ఆనందదాయకమైన సమయం.


★ **మకరం:** అనుకూల మిత్ర సమాగమం. మీ రాజకీయ జీవితం సుకరం గాదు. సభాగౌరవం, పత్రికానుకూలత గల వారం సుఖ శాంతులుంటాయి. స్త్రీమూలక ఆనందమున్నది. ఇష్ట బంధు సహాయమున్నది. శుభదాయక దినాలుగా భావించాలి. 'కోర్టు' వ్యవహారా లున్నాయా? అనుకూలంగానే ముగుస్తాయి. ఎలా చూచినా మంచిదినాలే 17, 18 తా.లందు అప్రయత్నాదాయం.

★ **కుంభం:** శుభసమయం, అన్ని రోజులూ ఆనందదాయకంగా వుంటారు. మీరు సాగింపదలచిన ప్రయాణాలూ అనుకూలమే. ఆదాయమందు వృద్ధి యున్నది. ప్రజారంగాన ప్రసిద్ధి యున్నది. 21, 22 తా.లందు చిత్రరంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. స్త్రీలకు బహుళ ఆనందదాయకం

మీనం: గమనించండి. ఒక్క గురుగ్రహం తప్ప, తక్కిన కొన్ని గ్రహాలు లాభదాయకములు. తెలిసినవారికో, బంధు మిత్రులకో సహాయం చేయాలని, బాగా యిబ్బంది పడుతారు. రాజకీయ రంగం మీకు సర్వవిధాలా లాభదాయకం. కృషిచేసి మేలు పొందండి. 18, 19 తా.లందు యత్న కార్యానుకూలం. స్త్రీలకు: ఆదాయం, ఆనందం, ఉత్సాహజనకమైన సమయం.

– విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

తెల్ల మచ్చలు



ఇటీవలనే కనుగొన్న మా ఔషధాన్ని పై పూతగా వాడినట్లయితే 3 రోజులలో తెల్లమచ్చలు రంగు మారతాయి. క్రమేపి చర్మం మామూలు రంగుకి వస్తుంది చికిత్స కోసం పూర్తి వివరాలు వ్రాయండి.

SHYAM AYURVED BHAVAN (AP)
P O. KATRI SARAI (GAYA)

కళాక్షేత్ర కాటన్, సౌత్ కాటన్, బెంగాల్ కాటన్, మణిపూర్ కాటన్, కంచి కాటన్, పూనా కాటన్, షోలాపూర్ కాటన్ మరియు వెంకటగిరి, గుంటూరు, చీరాల, మాధవరం వెండిజరీ చీరలు సరికొత్త స్టాకు వచ్చియున్నవి

ఫోన్: 77142

విజయ షోరూమ్

విజయవాడ-2.

కాటన్ చీరలు ధరించండి వేసవి తీక్షతను ఎదుర్కోండి

వినయ్ కాటన్, బెంగాల్ కాటన్, స్విస్ కాటన్, చందేరి కాటన్ సౌత్ కాటన్, కరిష్మా రకములు చీరలు విత్ బ్లౌజ్‌తో సరికొత్త స్టాక్సు వచ్చియున్నవి

కొత్త L.I.C బిల్డింగు వద్ద, బీసెంట్ రోడ్డు
విజయవాడ-2, ఫోన్. 64844

క్షయ రోగంతో పోరాడండి

1. రెండు వారాలకు మించి ఎడతెరిపి లేకుండా మీకు దగ్గు ఉన్నప్పుడు లేక ఉమ్మిలో రక్తాన్ని గమనించినప్పుడు. ఊపిరి తిత్తులకు సంబంధించిన క్షయ రోగంతో మీరు బాధపడుతూ ఉండవచ్చు

2. మీ సమీప మందలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. డిస్పెన్సరీ లేక టి బి సెంటరులో ముఖ్యంగా మీ ఉమ్మితో సహా మిమ్మల్ని పరీక్ష చేయించుకోండి.




3 నిర్ధారిత సమయం వరకు. క్రమంగా డాక్టరు ఇచ్చిన సలహా ప్రకారం మందులను తీసుకున్నట్లయితే క్షయ రోగాన్ని నయం చేయవచ్చు

4. చికిత్స కంటె ముందు జాగ్రత్తలు తీసుకోవటం ఎప్పుడూ మంచిదే అందుచేత మీ బిడ్డకు బి సి జి టీకాలు వేయించండి.

సెంట్రల్ హెల్త్ బ్యూరో (డి జి హెచ్.ఎస్)
మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్
కోట్లా రోడ్డు. న్యూ డిల్లీ 110002

davp 88/787 TEL



భాగవతుల కుటుంబరావు

ఆఘమేఘాలమీద రైల్వేస్టేషనుకి చేరుకునేసరికి ప్లాట్‌ఫారంమీద రైలు కదలడానికి సిద్ధంగావుంది. హడావుడిగా పెద్ద పెద్ద అంగలేసుకుంటూ మధ్య మధ్యలో పరిగెడుతూ కోచ్ నంబరు చూసుకుని ముందుగా సూట్‌కేస్ పడేసి ఆ తర్వాత నేను ఎక్కేసరికి గార్డు విజిల్‌వేసాడు. ఒక క్షణంపాటు నిలబడే రిలాక్స్ అయ్యాను. గుండె వేగంగా కొట్టుకోవడం తెలుస్తోంది నాకు. అప్రయత్నంగా నవ్వొచ్చింది. నే నెప్పుడూ యింతే. ప్రతి పనికీ చివరి క్షణందాకా తాపీగా కూర్చుని తాత్సారంచేసి, ఇక అప్పుడు హడావుడిపడ్తూంటాను. రైలు కదలగానే మెల్లగా సూట్‌కేస్ చేతులోకి తీసుకుని ముందుకు నడిచి నా బెర్త్ నంబరు చూసుకుని సూట్‌కేస్ పడేసి తలకింద చేతులుపెట్టుకుని మేను వాల్చాను. మెల్లగా నా దృష్టిని చుట్టుపక్కలకి మరల్చాను. నా ఎదురుగా బెర్త్‌లో ఒకావిడ అటువైపు తిరిగి పడుకునివుంది. ఇంకో బెర్త్‌లో ఇద్దరు చిన్న పిల్లలు పడుకున్నారు. రాత్రి పదకొండు దాటింది. రాత్రి పన్నెండు. మళ్ళీ ప్రొద్దుటే అయిదింటికిలేవడం – ఇలా క్షణం తీరికలేకుండా అయింది. ఇలాంటి సెమినార్లకీ, గోష్ఠులకీ వెళ్ళడానికి తప్ప సాధారణంగా భార్యా పిల్లల్నీ వదిలివెళ్ళడం చాలా అరుదు..... నా మనసు యింటిమీదకు మళ్ళింది. వసంతా పిల్లలూ ఎలా వున్నారో. అమ్మాయి అయితే అసలు నేను లేకుండా ఒక్కరోజు కూడా వుండలేదు. నేనంటే తగనిబెంగ. వాళ్ళమ్మని ఎన్నిఎన్ని తిప్పలుపెడ్తోందో.... ఆలోచనల్లో నాకు నిద్రపట్టేసింది. మగత నిద్రలో ఏదో గొంతు వినబడ్తోంది. యిశూ నిద్రలే! ఇంకెంతసేపు మొద్దులా పడుకోవడం, ప్రణూ నువ్వులే. అది సుపరిచితమైన గొంతులాగే అనిపిస్తోంది. ఇంతలో కీచుమంటూ సడన్‌బ్రేక్ శబ్దంతో రైలాగింది. ఆ కుదుపుకు ఒక్కసారిగా మెలుకువొచ్చి కళ్ళు తెరిచాను. ఎదురుగా కనబడ్డ దృశ్యంచూసి కళ్ళు నులుముకుని మళ్ళీ చూసాను. అంతే..... నామతు ఎగిరిపోయింది. గుండె ఓ క్షణం కొట్టుకోవడం

యధాలాపంగా నన్ను చూసిన భావన ఒక్కసారిగా పులిక్కిపడి సంభ్రమాశ్చర్యాలతో కళ్ళు పెద్దవిచేసి చూసింది. అబ్బ..... ఎంత అందంగావుంది ఆ కళ్ళలో కాంతి ఇంకా చెక్కుచెదరలేదు అప్పుడు సన్నగా నాజూగ్గావున్న భావన ఇప్పుడుకాస్త ఒళ్ళుచేసి నిండుగావుంది. అప్పుడు ముగ్ధ. ఇప్పుడు ప్రౌఢ. ఎప్పుడు అందంగా వున్నదీ నిర్ణయించడం చాలా కష్టం. అలా ఒకర్నొకరు ఎంతసేపు చూసుకున్నామో తెలీదు. 'మమ్మీ. నాకు మెలుకువవొచ్చేసింది. బ్రష్ చేసుకుంటాను. బాత్రూమ్‌కి తీసుకెళ్ళు' అని పిల్లాడు భావనని కుదుపుతూంటే ఇద్దరం ఇహలోకంలోకి వచ్చాము. 'బావున్నావా భావనా.....' అన్న మాటలు నా హృదయంలోంచి మార్దవంగా వచ్చాయి. సమాధానంగా కళ్ళతో నవ్వుతూ తలూపింది. పిల్లలిద్దరి గొడవా ఎక్కువైంది. నిద్రలేచాక బ్రష్‌చేసుకోకుండా

ఆస్వాదించిన వాడిని బహుశా నే నొక్కడినేనేమో. యూనివర్శిటీ పార్కులో ఎంట్రన్స్‌లో నే ఓ పక్కగా కూర్చునేవాళ్ళం..... ముందున్న జీవితాన్ని గురించి ఎన్ని కలలు .... ఎన్ని ఆశలు . ఎన్ని ప్రణాళికలు. వీటినిగురించి నేను ఎక్కువగా మాట్లాడుతుంటే భావన మితంగా మాట్లాడుతూ అప్పుడప్పుడు నా చేతిని తన చేతుల్లోకి తీసుకుని అరచేతిని అతి మృదువుగా స్పృశిస్తూ ఎంత మధురంగా నా కళ్ళల్లోకి చూసేది మమ్మల్ని చూసి చాలామంది విద్యార్థులు నవ్వుకునేవాళ్ళు వయసు ఆకర్షణలకి లోబడి కేవలం శారీరక వాంఛల్ని తీర్చుకోవడంకోసం స్నేహం అనే ముసుగుని కప్పుకుని చీకటిపడుతున్న వేళకు పార్కులోపలికి వెళ్ళి ఎప్పుడో బయటికి తిరిగివచ్చేతరహాకి చెందిన విద్యార్థీ విద్యార్థినులకి మా వైఖరి ఏమిటో అంతుబట్టేదికాదు. చాలామంది నన్ను ఒంటరిగా దొరకబుచ్చుకుని అడిగేవాళ్ళు.

అంతా గాఢ నిద్రలో వున్నారు. పూర్తిగా మూసుకో బడని కిటికీ సందుల్లోంచి చల్లటిగాలి మేనుకి తగుల్తోంది. అహా.... ఎంత హాయిగావుంది. వారం రోజుల్నుంచీ అసలు విశ్రాంతే కరువైంది. ప్రొద్దున ఎనిమిది గంటలకి గొప్పలూ చర్చలూ మొదలైతే అయిపోయేసరికి రాత్రి ఎనిమిది. ఆ తర్వాత మరుసటిరోజు కార్యక్రమానికి ప్రిపేర్ అయ్యేసరికి ఆగిపోయింది. ఆ తర్వాత కొట్టుకుంటున్న గుండె చప్పుడు లయబద్ధంగాలేదు. కళ్ళల్లో సన్నటి ఒణుకు..... గుండెల్లో తీయనిబాధ..... ఈ పదేళ్ళ లోనూ యిలాంటి పరిస్థితి నేను దాదాపు మరచిపోయాను. యవ్వనం తొలి రోజుల్లో ప్రేయసిని చూడగానే వచ్చే కలవరం అది. ఆ ఎదురుగా వున్నది. నా ప్రేయసి..... భావన. ఎక్కువసేపు వుండరనుకుంటా...... ఇప్పుడే వస్తానన్నట్టు కళ్ళతో చెప్పి పిల్లల్నీ చెరోచేతో నడిపించుకుంటూ వాష్‌బేసిన్‌వైపు నడిచింది భావన.

అంత చక్కని భావ ప్రకటనాపూరితమైన కళ్ళని ఏన్నాళ్ళకి చూసాను. భావన నోటితో చాలా తక్కువ మాట్లాడేది. ఆమె మనసుని కళ్ళు అద్దంపట్టేవి. ఆ భావని అర్థం చేసుకుని ఆ అనుభూతిని పూర్తిగా 'ఇదెక్కడి సత్తెకాలపు ప్రేమరా బాబూ మీది? ఒకరెదురుగుండా ఒకరు కూర్చుని కళ్ళలోకి చూసుకుంటూ కాలం గడిపెయ్యడం. ఓ ఎంజాయ్ మెంటులేదు – పాడూలేదు......' సమాధానంగా నవ్వి తప్పుకునేవాడ్ని నేను. లోలోపల మాత్రం వాళ్ళ మాటలకి సమాధానం చెప్పుకునేవాడిని. వాళ్ళకి శరీరాన్ని బ్రతికించుకోవడానికి మాత్రమే గుండె.

'టిప్పుసుల్తాన్ కత్తి' ఒక్కటే మిగిలింది!



అది ఫిబ్రవరి 8వ తేదీ....

రాత్రి పది గంటల సమయం.

మైసూరు ప్రీమియర్ స్టూడియోలోకి అడుగు పెట్టిన వారికి ఒక ఫ్లోర్‌లో శ్మశానవాటిక కనిపించింది.

అది ఏ చిత్రం కోసమో వేసిన సెట్టింగ్ కాదు. ప్రముఖ నటుడు సంజయ్‌ఖాన్ టి. వి. కోసం నిర్మించ తలపెట్టిన 'ది సోర్డ్ ఆఫ్ టిప్పుసుల్తాన్' (టిప్పుసుల్తాన్ ఖడ్గం) అన్న సీరియల్ చిత్రీకరణ సెట్టు మీద జరిగిన ఘోరమైన అగ్నిప్రమాద దృశ్యం.

ఆ ప్రమాదంలో ఆ సెట్‌లో పనిచేస్తున్న సుమారు 200 మందిలో నలుగురు స్త్రీలతో సహా 48 మంది ఆహుతి కాగా అనేకమంది గాయపడ్డారు.

టిప్పుసుల్తాన్ పాత్రధారి సంజయ్ ఖాన్ తీవ్ర గాయాలకు లోనై ఆస్పత్రిలో వున్నాడు. ఇంత దారుణం జరిగి నప్పటికీ 'టిప్పు సుల్తాన్ కత్తి' మాత్రం చెక్కు చెదరలేదు. అలాగే వుంది.

ప్రమాదం జరిగినతీరు...


టిప్పుసుల్తాన్ వివాహ మహోత్సవం సందర్భంగా ఆనందోత్సాహాలతో బాణ సంచా కాలుస్తుండగా చిచ్చుబుడ్డి ప్రేలిపోయి, పూర్తి గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా తయారు చేసిన ఆ సెట్టింగ్ కన్ను మూసి తెరిచేలోగా బూడిదైపోయింది.

ఈ సెట్టింగ్‌కు రూపకల్పన చేసిన కలేల్కర్ (పాకీజా ఫేమ్) తన సహచరులను రక్షించబోయి పాపం! మృత్యువాత పడ్డారు.

బాణసంచాలు "ఫ్లోర్" మీద కాల్చేందుకు ఖాన్ ఎందుకు సాహసించారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఏదేమైనా భారత చలనచిత్ర పరిశ్రమలోనే అత్యంత విషాదకరమైన ఈ సంఘటన అందరినీ కలిచివేసింది. అందరూ మెచ్చే విధంగా సీరియల్‌ను చిత్రీకరించాలన్న సంజయ్‌ఖాన్ తలంపు ఈ విషాద సంఘటన రూపంలో ముగిసిపోయింది.

సాంకేతిక సిబ్బంది ఒక వైపు హెచ్చరిస్తున్నప్పటికీ నిర్మాతల మొండి వైఖరే ఈ దారుణానికి కారణ మైందంటున్నారు పరిశ్రమలోని వారు.



మరణించిన వారిలో ఎక్కువ మంది జూనియర్ ఆర్టిస్టులు, ఎక్స్ట్రా వేషాలు వేసేవారేనట.

తన యూనిట్ సభ్యులను రక్షించ బోయి 65 శాతం పైగా కాలిన గాయాలతో యిప్పటికీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంజయ్‌ఖాన్‌కు ప్రాణాపాయం తప్పించటున్నారు డాక్టర్లు. కాని తీవ్ర గాయాలకు లోనై [illegible] 'టిప్పుసుల్తాన్ ఖడ్గం' కదా! [illegible] టిప్పుసుల్తాన్ పాత్రలో నటిస్తున్న [illegible] ఆనంద్ మహాదేవన్, ముఖేష్ [illegible] కోకుండా అవసరమ్మో కాకుండా [illegible]

పని చేసే వేలాదిమంది [illegible] యూనిట్ సభ్యుల తగినంత భద్రతా ఏర్పాట్లు చేయాలనే [illegible] కాదన్న అవసరం [illegible] ప్రమాదం [illegible] యిప్పుడు [illegible]

ఈ [illegible] ఆ స్టూడియో [illegible] కేసులు పెట్టారు. టిప్పుసుల్తాన్ [illegible] అయితే [illegible] మాత్రాన మరణించిన [illegible] కదా!

[illegible] ప్రమాదం [illegible] ఆస్తి నష్టం సంభవించినా ఆ కత్తి మాత్రం చెక్కు చెదరక మిగిలి పోయిందట. మరి సీరియల్ పేరే [illegible] మిగిలిన నగా, నట్రా అక్కడ స్టూడియోలో పనిచేసే వాళ్ళు, వీళ్ళు కాజేశారట. ఇది కదా మానవ నైజం!

– తిలక్

మాకు హృదయాన్ని రక్షించుకోవడానికి మాత్రమే శరీరం. ఎటొచ్చీ ఈ విషయాన్ని వాళ్ళకి చెప్పేవాడ్ని కాదు. చెప్పినా వాళ్ళకి అర్థంకాదు. పైపెచ్చు నవ్వుతారు కూడా.


పిల్లల్ని నడిపించుకుంటూ భావన వచ్చేసరికి నాలోని ఆలోచనలు తేలిపోయాయి. డబుల్ బేరర్ ఫ్లాస్కులో ఒకవైపునుంచి పాలు కప్పుల్లోకి వొంపి పిల్లలిద్దరికీ ఇచ్చింది. ఫ్లాస్కు మూతతోమూసి ఓ క్షణం నావైపు చూసి 'బ్రష్‌చేసుకున్నారా?' అని అడిగింది. 'ఇంకాలేదు. ఇప్పుడే చేసుకొస్తాను' అని సూట్‌కేస్ తెరిచి టూత్‌బ్రష్, పేస్ట్ తీసుకుని నిలబడ్డాను. భావన నాతో మాట్లాడ్డం గమనించిన పిల్లవాడు మమ్మీ నీకు ఈ అంకుల్ తెలుసా అన్నాడు. సమాధానంగా తలాడించింది భావన. పిల్లాడి బుగ్గమీద చిటికేస్తూ 'నీ పేరేమిటి బాబూ' అన్నాను. 'యశస్వి' అన్నాడు కాస్త స్పష్టంగా పలకడానికి ప్రయత్నిస్తూ. వెంటనే పాపవైపు తిరిగాను. నేను అడక్కుండానే నా పేరు 'ప్రణతి' అంది పాప అదిరిపడి గిరుక్కున భావనవైపు తిరిగాను. అప్పటికే ఆమె నావైపు చూస్తోంది. అప్పటి మా పరిస్థితినీ, భావోద్వేగాన్నీ ఏ మేధావీ నిర్వచించలేడు. ఏ కవీ వర్ణించలేడు కానీ భావన కళ్ళు మాత్రం అద్దంపడుతున్నాయి.

యాంత్రికంగా వాష్‌బేసిన్‌వైపు అడుగులేసి బ్రష్‌చేసుకుంటున్నాను. మెల్లగా హృదయపు ముడుత లు విప్పుకుంటున్నాయి. మదిలో ఓమూల పదిలంగా దాచుకున్న భావన గుండెలంతా నిండుతోంది..... ఆ రోజుని తను మరచిపోలేదు. నా కన్న ముందుగా పార్కుకొచ్చి కూర్చుంది భావన. నే నొచ్చినప్పటినుంచీ ఏదో చెప్పబోయి ఆగి తటపటాయిస్తోంది. మధ్య మధ్యలో హాండ్‌బ్యాగ్ తెరవబోయి ఆగిపోతోంది. విషయం ఏదో వుందని అర్థం అయిందినాకు. అదే అడిగాను. భావన ఓ పట్టాన బయటపడలేదు. చివరికి నా బలవంతం మీద బ్యాగ్ తెరిచి మడతపెట్టిన ఓ గులాబిరంగు కాగితం బయటికి తీసింది. కొంచెం చొరవచేసి ఆమె చేతుల్లోంచి లాక్కుని మడతవిప్పాను. ఆ కాగితంలో రెండు వరుసల్లో వివిధ పేర్లు వ్రాసివున్నాయి. అక్షరాలు గుండ్రంగా పొందికగా వున్నాయి. అవి భావన అక్షరాలే. ఒక వరుసలో ఆడ పేర్లూ మరో వరుసలో మగపేర్లూ ఉన్నాయి. అన్నీ ఓసారి చూసి భావనవైపు తిరిగేసరికి ఆమె తల వంచుకునివుంది.

'ఎవరికోసం ఈ పేర్లు మీ అక్కకోసమా' అన్నాను. ఆమె అక్కకి డెలివరీ రోజులని అంతకుముందు నాతో అన్నట్లు గుర్తు 'ఎవరికోసమో అయితే మీ కెందుకిస్తాను?' అంది తలెత్తి ఒకసారి. అప్పుడుగానీ ఆమె ముఖాన్ని నేను పరీక్షగా చూడలేదు. అమితమైన సిగ్గు ముఖమంతా చోటు చేసుకుంది. అసలే గులాబివర్ణంలో వుండే ఆమె ముఖం ఆ క్షణంలో చిత్రకారుడి కుంచెకి కూడా అందని వింత శోభల్ని వెదజల్లుతోంది. విషయం అప్పటికి అర్థమయింది నాకు. మెల్లగా ఆమెకి కొంచెం దగ్గరగా జరిగి ఒక్కొక్కపేరులోని వంకలెంచడం ప్రారంభించాను. ఆమె కొన్నింటికి నవ్వింది. కొన్ని వంకలకి తాను ఏకీభవించడం లేదన్నట్లుగా తల తిప్పింది. కొన్నింటికి తనూ చిన్నగా కామెంట్స్ చేసింది. చివరికి మేం ఏకగ్రీవంగా సెలెక్ట్ చేసిన పేర్లు మగపిల్లల లిస్టులో యశస్వి, ఆడపిల్లల లిస్టులో ప్రణతి మెల్లగా బ్యాగ్‌లోంచి పెన్నుతీసి ఆ రెండుపేర్లూ అండర్‌లైన్ చేసింది. మెల్లగా ఆ కాగితం తన బ్యాగ్‌లో పదిలపరచు కుంది. ఆమెను చూస్తూ నవ్వుతూ అన్నానప్పుడు. 'మనకి ఒక ఆడపిల్లా, ఒక మగపిల్లాడూ మాత్రమే పుడతారని గ్యారంటీ ఏమిటి? వరుసగా మగపిల్లలతో లేకపోతే వరుసగా ఆడపిల్లలతో పుట్టొచ్చుగా? కాబట్టి ఓ అరడజను ఆడపిల్లల పేర్లూ, ఓ అరడజను మగపిల్లల పేర్లూ అండర్‌లైన్ చెయ్యి' నా మాటలకి వచ్చే నవ్వుని అపుకుంటూ కోపం నటిస్తూ గట్టిగా నా భుజంమీద గిచ్చింది.

రైలు సడన్‌బ్రేక్ కుదుపుకి పడబోయి తమాయించుకున్నాను. చూస్తే బ్రషింగ్ అయిపోయి చాలాసేపయినట్లుంది. గత స్మృతుల్లోపడి అలాగే వాష్‌బేసిన్ ముందు నిలబడిపోయానన్నమాట చిన్నగా నవ్వుకుని టవల్‌తో ముఖం తుడుచుకుంటూ నా బెర్త్ దగ్గరకొచ్చాను. నన్ను చూసిన భావన ఫ్లాస్కు తెరిచి కాఫీ రెండు కప్పుల్లోపోసి ఒక కప్పు నా చేతికిచ్చింది. ఆమెనుండి ఆ కప్పు అందుకుని మాట్లాడకుండా సిప్‌చేస్తూ ఆమెవంకే చూస్తున్నాను. పాప ప్రణతికి ఓ అనుమానం వచ్చింది. 'మమ్మీ నిద్రలేవగానే బ్రష్ చేసుకోవాలి లేకపోతే నన్ను బాడ్ గర్ల్ అంటావుకదా. మరి ఈ అంకుల్ బాడ్ బోయ్ కదా' అంది. ఆ మాటలకి నాతోపాటు భావన కూడా నవ్వింది..... ఆమె బుగ్గన సొట్టలు.... అలాగే చూస్తూ వుండి పోయాను. నవ్వుతున్నపుడు ఆమెను *ఎంతసేపు చూసినా తనివితీరదు. అలా ఆమెను చూస్తూ మళ్ళీ నాకు తెలీకుండానే గతంలోకి వెళ్ళాను.

మా యిద్దరి స్నేహంలో నే నెన్నడూ హద్దులు మీరలేదు. ఒకవేళ హద్దు మీరినా ఆమె వూరుకునే రకమూ కాదు. పుట్టబోయే పిల్లల్ని, వాళ్ళనెలా పెంచడం అనేలాంటి విషయాల గురించి సైతం ఎన్నో ఊహాగానాలుచేసినా, మా యిద్దరిమధ్యా, చూసే జనం అపోహపడనంత కనీసదూరం వుండేది. ఒకసారి మాత్రం పార్కులో చీకటి పడుతుండగా నే నన్న ఏదో మాటలకి ఆమె నవ్వింది...... బుగ్గన అందంగా సొట్టలు.... ఆ అందాన్ని మనసులో ఇముడ్చుకోలేక నా అరచేతితో ఆమె ముఖాన్ని కాస్త దగ్గరగా తీసుకుని ఒకవైపు చెక్కిలిమీద...... ఆ చెక్కిలిమీద పడ్డ సొట్టలమీద అతి సున్నితంగా ముద్దుపెట్టుకున్నాను. దానికామె ఎంత మండి పడిందని, మగాళ్ళ బుద్ధే ఇంతంది. ఆడపిల్లంటే కేవలం శారీరక వాంఛతోనే చూస్తారంది. అసలు ఇలా పార్కుకి రావడం తన బుద్ధితక్కువంది. ఇక తా నెక్కడికీ రానంది- నేను నా తొందరపాటుకు క్షమాపణ చెప్పుకుంటూ ఆమె వెంటపడ్డాను. తను వెళ్ళి బస్ స్టాప్ దగ్గర ఆగి ఇక నన్ను వెళ్ళమని శాసించింది. నేను కొంత దూరం ముందుకు నడిచి వెళ్ళిపోయినట్లు ఆమెను భ్రమింపజేసి కొంత దూరంలో వున్న చెట్టుచాటున నిలబడి ఆమెను గమనించసాగాను. బస్‌స్టాప్‌లో వున్న సిమెంట్ బెంచ్‌పై కూర్చుంది. ఆ క్షణంలో ఆమె ముఖంలోని భావాలు వర్ణనాతీతం. అంతకుముందు పార్కులో జరిగిన సంఘటనని ఆమె నెమరువేసుకుంటోందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది నాకు. మధ్య



మధ్యలో నవ్వుకుంటూ రాగరంజితమ్మైన ఆమె ముఖం ఈనాటికీ గుర్తుంది నాకు. అయితే ఆ తర్వాత ఆ మాత్రం సాహసం కూడా చేయలేదు నేను.

"కాఫీ కప్పిలా ఇస్తారా" అన్న మాటలకి తల విదిలించుకుని తలెత్తి చూసాను. ఎదురుగా నవ్వుతూ భావన. అంతదాకా నా నోటికి అనించుకుని ఉన్న కప్పులోకి చూసాను. అందులో ఒక చుక్క కూడా కాఫీ మిగల్లేదు. నా పరధ్యానానికి సిగ్గేసింది. వెంటనే నావాటర్ బాటిల్‌లోని నీళ్ళతో కప్పు కడిగి కిటికీగుండా బయటికి పారబోసి కప్పు ఆమె చేతి కిచ్చాను. అంతదాకా నన్నే చూస్తున్న భావన కప్పందుకుంటూ నా కళ్ళలోకి చూస్తూ అంది– "ఏ మాత్రం మార్పు లేదుఅంబ్సెంట్‌మైండెడ్ ప్రొఫెసర్." ఇది అప్పట్లో ఆమె నాకు పెట్టిన ముద్దు పేరు. కాస్త పరధ్యానంగా ఉన్నప్పుడల్లా నన్నలా పిలిచేది. ఒక క్షణం ఆగి ఎటో చూస్తూ "మీకు పిల్లలెంత మంది" అంది భావన. వెంటనే అన్నాను నేను. ఇద్దరు. ప్రణతి, యశస్వి. ఆడపిల్లే పెద్దది. ఉలిక్కిపడి నా వంక చూడటం ఈసారి భావన వంతయింది. అలా చూసిన ఆమె చూపులు అలాగే నిలచి పోయాయి. పది సంవత్సరాల క్రితం ఒక సంవత్సరం పాటు మా ఇద్దరి మధ్యా మానసికంగా పెన వేసుకు పోయిన అనుబంధం ఆమె కళ్ళలో చదవ గలుగుతున్నాను నేను.

అలా మేం ఒకర్నొకరు ఎంత సేపు చూసుకుంటూ ఉండి పోయామో తెలీదు. మధ్యలో ఏదో స్టేషనులో రైలాగింది. ప్లాట్‌ఫారం మీద గోడవకి నా వైపు నుంచి చూపులు మరల్చి ప్లాట్‌ఫారం వైపు చూసింది భావన. ఒక నిముషం పాటు ఆగి మళ్ళీ రైలు కదిలింది. అప్పుడు మెల్లగా అంది "నేను వైజాగ్‌లో దిగుతున్నాను" అని. నా పక్కలో బాంబు పడ్డట్టయింది. టైమ్ చూసుకున్నాను. ట్రైన్ వైజాగ్ చేరడానికి సరిగ్గా నలభై అయిదు నిముషాల టైముంది. నేను అదే ట్రైనులో ఒరిస్సా వెళ్ళాలి. ముప్పావు గంటలో భావన నన్ను వదిలి పోబోతోందా? ఈ ఆలోచన నాకు భరించలేనిదిగా ఉంది. వెంటనే ఆత్రంగా అడిగాను, "మీ వారేం చేస్తున్నారు" అని. "వైజాగ్‌లో బిజినెస్..." ముక్తసరిగా అంది భావన. ఒక క్షణం ఆగి "నేనేం చేస్తున్నానో తెలుసుకోవా?" అన్నాను. "తెలుసు" అన్న భావన మాటలకి ఆశ్చర్య పోయాను.

"ఎలా?"


"ఈ మధ్య మాగజైన్‌లో ఓ ఆర్టికల్ చదివాను. దానిలో మీ పేరు, రీడర్ ఇన్ సోషియాలజీ అని వ్రాసి ఉంది."

"అది నేనే అని ఎలా అనుకున్నావు. ఒకే పేరుతో ఎంత మందయినా ఉండొచ్చు."

"కానీ నేను ఆ ఆర్టికల్‌ని పూర్తిగా చదివాను కాబట్టి...." భావన మాటలకి నా నోట మాట రాలేదు. నేను సోషియాలజీలో ఎమ్. ఎ. చేస్తుండగా భావన

నలభీమపాకం

నలభీమపాకం



కోకో చాక్లెట్లు

కావల్సిన వస్తువులు :- 5 కప్పులు-పాలు, 1 కప్పు-మైదా, 2న్నర కప్పులు-పంచదార, 3/4 కప్పు-వెన్న, 1/2 కప్పు-కోకో పౌడరు.

తయారుచేయు విధానము :-పాలు, పంచదార రెండు కలిపి బాణలిలో పోసి స్టౌ మీద పెట్టి బాగా దగ్గిర పడేవరకు కలపాలి. అంటే ఇంచుమించు కోవా చేసినట్టుగా రావాలి. ఇది ఉడికేలోపు మైదా, కోకో పౌడరు కలిపి జల్లించుకుని వెన్నలో వేసి బాగా కలపాలి. అప్పుడు ఈ మిశ్రమాన్ని కోవాలా అయిన పాలల్లో వేసి, మళ్లా కలుపుతూ ఉండాలి. ఈ మిశ్రమం వేసిన వెంటనే కోవా కొంచెం పలచపడుతుంది. అందుకు మళ్లా గట్టి పడేవరకు త్రిప్పాలి. అంటే అది చేత్తో ముట్టుకుని చూస్తే చేతికి అసలు అంటకూడదు. అప్పుడు ఒక కంచం బోర్లించుకుని దానిమీద కొంచెం నెయ్యి రాసి ఈ గట్టిపడిన కోవానంతా వేసుకుని పూరీల కఱ్ఱతో వత్తితే పళ్ళెం అంతా సమానంగా వస్తుంది. అప్పుడు మనకు కావల్సిన విధంగా ముక్కలు చేసుకోవాలి. ఇవి అచ్చు బజారులో కొన్న కేడ్‌బరీస్‌లా ఉంటాయి. ఒకసారి చేసి చూడండి. కొంచెం ఓపికతో చేస్తే చాలా



బాగుంటాయి. నెల్లాళ్ళు నిలవ ఉంటాయి. కొలతలు చాలా కరక్టుగా ఉండాలి. పళ్ళెం బోర్లించి దానిపై మిశ్రమాన్ని పోయాలి.

-బి. శ్యామసుందరం

కూపన్

ఆంధ్రసచిత్రవారపత్రిక

మగవంటలు – నల"భీమపాకం" శీర్షికకి–

ఈ కూపన్ తప్పక జత చేయాలి ------

పేరు...

చిరునామా...

ఫోటో వున్నదా?...................................

లేదా?...

భావన

బి. ఎస్సీ చదువుతూండేది. అప్పట్లో నేను వ్రాసిన వ్యాసాల్ని ఆమె ఫెయిర్ చేస్తూండేది. అప్పుడప్పుడు నా రచనా శైలిని సరదాగా వెక్కిరిస్తూండేది నిజమే నా రచనలు ఆమెకి చాలా సుపరిచితం

టైమ్ చూసుకున్నాను. ఇంకా ముప్పై అయిదు నిముషాలు. ఈ లోగా ఏం మాట్లాడను ఆమెను నేనెందుకు పెళ్ళాడలేక పోయానో తెలియబరచనా? ఫైనలియర్ పరీక్షలయి ఎవరి ఊరుకి వాళ్ళు వెళ్ళిన కొంత కాలానికి ఆమె ఉనికిని తెలుసుకోవడానికి నేనెలా అవస్థలు పడి విఫల మయ్యానో వివరించనా? ఆమె నా ఉనికి గురించి తెలుసుకోవడానికి ఎందుకు ప్రయత్నించ లేదో ఎందుకు ఇంకొకర్ని పెళ్ళాడా ల్సొచ్చిందో ఆమె నుండి తెలుసుకోనా? ఆమె సంసారిక జీవితం గురించి వాకబు చెయ్యనా? నా ప్రస్తుత పరిస్థితుల్ని తెలియబరుచనా?– ఏం చెయ్యగలను ఈ అరగంటలో . నాకేం పాలు పోవడం లేదు... ఆమె వైపు చూసాను. నిశ్చలంగా నిబ్బరంగా నా వైపే చూస్తోంది నాలో భావోద్వేగం ఆగడం లేదు. పది సంవత్సరాలుగా గుండెల్లో దాచుకున్న బరువు ద్రవీకరిస్తోంది. నా కళ్ళలోంచి అప్రయత్నంగా ధారాపాతంగా నీళ్ళొస్తున్నాయి. ఏమిటిది, ముప్పై రెండేళ్ళ జీవితంలో ఎన్నో ఢక్కాముక్కీలు తిని నిబ్బరంగా ఎదురీది జీవితాన్ని సాధించి తెలిసిన వాళ్ళందరిలో ధీరోదాత్తుడిగా పేరు పొందిన నేనేనా ఇలా బేలలా రోదించేది. నాకే అర్థం కావడం లేదు. వర్షిస్తున్న నా కళ్ళలో భావన మసగ్గా కనబడుతోంది.

బుగ్గమీద పడ్డ చేతి స్పర్శతో ఉలిక్కి పడ్డాను. ఎదురుగా భావన మెల్లగా నా బుగ్గల్నీ కనురెప్పల్నీ మృదువుగా తుడిచింది. అప్రయత్నంగా ఆమె చేతిని కళ్ళ కద్దుకున్నాను. ముందుకు వంగి మెల్లగా రహస్యం చెప్తున్నట్లుగా ఒకమాట అంది చూడండి, జీవితంలో ఒక విషయాన్ని సాధించడం అసంభవం అయినపుడు, దానికి బాధపడి మిగిలిన జీవితాన్నీ చీకటిపాలు చేసుకోవడం కన్న సాధించలేనిదాన్ని కనీసం వచ్చే జన్మలోనయినా సాధిద్దామని ఆశ పడుట మంచిది. కదూ..." అంటూ మెల్లగా నా భుజాన్ని వాత్సల్యపూరితంగా తట్టింది. అంతే నా హృదయాంతరాళలో ఇంత కాలం ఏదో ఒకమూల కలుక్కుమని పొడుస్తున్న బాధకి ఉపశమనం కలిగినట్లయింది అజ్ఞానపు చీకట్లని పారద్రోలిన జ్ఞానోదయపు వెలుగు అవతరించి నట్లయింది. మనసులోని తాత్కాలిక జనిత ఉద్వేగం ఆగిపోయింది. ఒక క్షణం సర్దుకున్నాను. జీవితంలో ఇంత విలువైన క్షణాల్ని ఇక వృథా చేయరాదు. నా మనసంతా కళ్ళు చేసుకుని భావనని చూస్తున్నాను. ఆ చూపుల్లో కామం లేదు. మలినం లేదు. ఆ అందాన్ని సొంతం చేసుకుందామనే భావమూ లేదు. కేవలం ఒక అపురూపమైన వస్తువుని, ఒక దేవతని చూస్తున్న భావనే నాలో నిండి ఉంది.

భావన నన్ను చూస్తోంది. మళ్ళీ చూసుకోగలమో లేదో అన్న ఆర్తి కూడా ఆమెలో కనిపిస్తోంది. కానీ ఆ చూపులలోనే భావన లోని గాంభీర్యం, హృదయపు లోతూ ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

రైలు వైజాగ్ ప్లాట్‌ఫారం మీదకి చేరుకుంటుండగా భావన మెల్లగా ప్రశ్నించింది. "మీ శ్రీమతి అనుకూలవతేనా?" దానికి నేను బదులిచ్చాను. "నా సాంసారిక జీవితాన్ని స్వర్గమయం చేసినంత అనుకూలవతి." ఆమె కళ్ళు సంతృప్తితో మెరిశాయి. నేనప్పుడడిగాను "నువ్వు సంతోషంగా ఉన్నావా భావనా" అని సమాధానంగా నవ్వి ఊరుకుంది.

రైలు ప్లాట్‌ఫారం మీద ఆగింది అంతదాకా ఈ లోకాన్నే పట్టించు కోకుండా కిటికీ లోంచి బయటికి చూస్తూ కేరింతలు కొడుతున్న ప్రణతి, యశస్విలు వైజాగ్ చేరుకున్నామని తెలుసుకోగానే వాళ్ళమ్మ చేయి పుచ్చుకుని నాకు గుడ్‌బై చెప్పారు. ఇంతలో ఓ వ్యక్తి కోచ్ నంబరు చూసుకుంటూ లోపలికొచ్చాడు అతని చేతికి లగేజ్ అందిస్తూ "మీ అయ్యగారు రాలేదా" అంది భావన. "లేదు మేడమ్, ఆయనకి అర్జెంట్ పనుండి కారు పంపారు"– అంటూ లగేజ్ దించి పిల్లల చేతులు పుచ్చుకుని ప్లాట్‌ఫారం మీదకి దించాడతను.


అనుకున్న ఘడియ రానే వచ్చింది. అంతవరకూ నిబ్బరంగాఉన్న భావనలో మెల్లగా కలవరం బయలు దేరింది ఒక్క క్షణం నా కళ్ళలోకి లోతుగా చూసింది జీవితాంతం మదిలో దాచుకునే చూపు అది. రైలు దిగి మెల్లగా నడిచి వెళ్తోంది భావన. నాలోని చైతన్యం దూరమవుతోందా అనిపిస్తోంది.

కళ్ళు మూసుకుని వెనక్కి జారిగిల పడ్డాను. ఒక క్షణం ఆగి నిటారుగా కూర్చుని ధ్యానంలోకి వెళ్ళాను నాకు మెడిటేషన్ చేసే అలవాటు ఉండటం ఇలాంటి సందర్భాలలో ఎంతో అదుకుంటుంది. కొంత సేపటికి కళ్ళు తెరిచి చూసాను. మనసు నిర్మలంగా ఉంది. ప్లాట్‌ఫారం మీదున్న కొన్ని బొమ్మలు నా కళ్ళ బడ్డాయి చాలా అందంగా ఉన్నాయి. ఆ బొమ్మలమ్మే వ్యక్తిని దగ్గరకు పిలిచాను. బేరసారాలేం లేకుండా కొన్ని బొమ్మల్ని కొన్నాను. పిల్లల కోసం కాదు శ్రీమతి కోసం. ఆమెకి ఇలాంటి బొమ్మలంటే ఎంతో ఇష్టం.


అతనికి డబ్బు లిచ్చేసి బొమ్మల్ని జాగ్రత్తగా ఒక చేతి సంచీలో పెట్టు కుంటుంటే నాకో విచిత్రమైన మీమాంస మనసులోకి వచ్చింది. ఎవరు గొప్ప? భావనా? నా శ్రీమతా? వ్యక్తిత్వం విషయంలో ఎవరికి వారే సాటి. జీవితం మీద పరిపూర్ణమైన అవగాహన కలిగి నా పురోభివృద్ధికి అహర్నిశలూ కృషి చేస్తూ ఇంటిని స్వర్గసీమగా మార్చిన నా శ్రీమతి, భావనకేమాత్రం తీసిపోదు. మరి అలాంటప్పుడు ఎవరి ప్రేమ గొప్ప? భావన ప్రేమా? నా శ్రీమతి ప్రేమా?

ఆలోచించిన కొద్దీ ఒక విషయం అనిపిస్తోంది. నా శ్రీమతి ప్రేమ ఐహిక మైనది. సాంసారిక సుఖాల్ని చవి చూసిన ఆ ప్రేమలో తృప్తి ఉంది. ఆ తృప్తే ప్రేమకి పరాకాష్ఠ. అలాంటి పరాకాష్ఠ లేని భావన ప్రేమ అనంత మైనది. నిస్వార్థ మైనది. అపురూప మైనది. అజరామర మైనది. కాబట్టి భావన ప్రేమే గొప్పదేమో? నా యోచన నిజమేనన్నట్టు రైలు కూతేసింది.


●



నా ప్రపంచమే తలక్రిందులై పోయేది...



నేను న్యూ ఇండియాతో పంపుసెట్టు భీమా చేయించి వుండకపోతే



నా పంపుసెట్టు దొంగలెత్తుకొని పోయారు, కాని పని మాత్రం ఆగి పోలేదు ఎందుకంటే, న్యూ ఇండియా సహాయంతో కొత్త పంపుసెట్టు కొని పెట్టేసుకొన్నా

రైతుకు అతడి పంపుసెట్టు ఎంత విలువైనదో, అతడికీ, అతడి కుటుంబం వారికి బాగా తెలుసు. కాని ఆ పంపుసెట్టు కాలిపోతే, విరిగిపోతే. పాడైపోతే లేదా దొంగలెత్తుకు పోతే? అలాంటప్పుడు న్యూ ఇండియా ఎష్యూరెన్స్ ఒక మంచి నేస్తంలా మీకు ఆధారంగా నిలుస్తుంది.

న్యూ ఇండియా ఎష్యూరెన్స్ వారి పంపుసెట్టు భీమా

పంపు మోటారు యొక్క హార్స్ పవర్‌ను బట్టి, ఒక ఏడాదిలో 50 రూపాయల నుంచి 190 రూపాయల దాకా చెల్లిస్తే చాలు. దేశమంతటా న్యూ ఇండియా ఎష్యూరెన్స్ వారివి దాదాపు 1000 కార్యాలయాలు వున్నాయి. ఎక్కువ వివరాలకోసం నేడే

మీ ఏజెంట్‌ను కలవండి, లేదా మీకు దగ్గరలోని కార్యాలయానికి విచ్చేయండి.

JAWAHARLAL NEHRU CENTENARY 1889 1989

న్యూ ఇండియా ఎష్యూరెన్స్

జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ

పంపుసెట్టు భీమా–నష్టాలలో మీకు నమ్మకమైన ఆధారం!

R K SWAMY/NIA/3573/TI

అన్వేషి

చెక్కలం విజయలక్ష్మి

(గత సంచిక తరువాయి)

మాస్టారికి సహజంగా స్వాగతం 'కూడా చెప్పలేకపోయిన నేను యింతలేసి మాటలు మాట్లాడగలిగానా?

మాస్టారు లేచి లోపలకు వెళ్ళిపోయారు. హాల్లోని సోఫాలో కూర్చుని "ఏరీ వీళ్లెవరూ కనిపించరేం?" అన్నారు గట్టిగా

నేను నెమ్మదిగా హాల్లోకి వెళ్లాను వాళ్ళెవరూ లేరని అప్పుడే తెలియ నివ్వటం నా కిష్టం లేదు

"మీకు అభ్యంతరం లేకపోతే డిన్నర్ మొదలవుతుంది" అన్నాను.

"వచ్చిందే అందుకు. అభ్యంతరమేముంది" అని నవ్వి "శృతి ఏదీ? ఒంట్లో బాగాలేదా ఏమిటి?" అన్నారు కొంచెం ఆదుర్దాగా

"బాగుంది" అన్నాను ముక్తసరిగా

"పిలవని పేరంటానికి వచ్చినందుకు వీ ళ్ళిలా పాఠం చెబుతున్నారన్నమాట!" అంటూ కులాసాగా గట్టిగా నవ్వారు.

"ఎందుకు రావలసివచ్చింది" అని అడుగుదామనుకుని మానేశాను

"అబ్బే. అలాంటిదేం లేదు" అన్నాను

"నాకు తెలుసు' అన్నారు

"మీరు లేవండి" అన్నాను.

"వాళ్ళను పిలవండి గృహస్థు, గృహిణి లేకుండా హొటల్లోలా తినమంటారా?"

"కాసేపు నన్నే గృహిణి అనుకోండి' అన్నాను నవ్వడానికి ప్రయత్నిస్తూ.

"మరి గృహస్ . " అంటూ ఆగిపోయారు

నా గుండె చిలుకపలుకులా 'మీరు... మీరు . మీరు" అని కొట్టుకోసాగింది.

బి. పి. పేషంట్లా నిలబడలేని నిస్సత్తువతో ఆయన ఎదురు సోఫాలో కూలబడిపోయాను.

నా పద్ధతేమీ అర్ధం అయినట్లు లేదు మాస్టారికి. లేచి లోపలి గదుల్లోకి వెళ్ళి చూసివచ్చారు.

"వీళ్ళు లేరే! ఏమయ్యారు?" ఆశ్చర్యపోతూ అడిగారు.

"లేరు అర్జంటుగా వూరికి వెళ్ళవలసివచ్చింది" అన్నాను నెమ్మదిగా

"అయితే వీళ్ళు లేరా?" రెట్టించారు ఆశ్చర్యంగా

సమాధానం చెప్పవలసిన అవసరం లేదని యిద్దరికీ తెలుసు.

అంతవరకూ నవ్వుతూ, జాలీగా వుండిన మాస్టారు క్షణంలో సీరియస్‌గా ముఖకవళికల్ని మార్చుకున్నారు!

"సో, నేను వెళ్ళొస్తాను అమూల్యగారూ" అన్నారు

నేను తెల్లబోయాను

"అదేమిటి! వాళ్ళు కావాలని వెళ్ళలేదు. చాలా అవసరం వుండి వెళ్ళలేక వెళ్ళారు "

మాస్టారు మృదువుగా నవ్వుతూ "వాళ్ళను బ్లేం చేస్తూ వెళ్తున్నాననుకున్నారా? హోస్ట్ లేక యింటికి గెస్ట్ రావటం మర్యాదకాదు" అన్నారు వెళ్ళడానికి వుద్యుక్తులవుతూ.

నవ్వు తెచ్చుకుంటూ అన్నాను

"హొస్ట్‌గా 'నాకు అన్ని అధికారాలూ యిచ్చే వెళ్ళారు. అథారిటీ పత్రం మాత్రం లేదు."

ఆయన యిదివరకటిలా ఫ్రీగా నవ్వలేదు. అయినా నవ్వుతూ "మీకు అధికారాలున్నా వానిని వినియోగించుకునే అధికారం నాకు లేదు. మళ్ళీ వచ్చి కలుస్తానని చెప్పండి" అన్నారు.

"నో నో. మీరు వెళ్ళిపోతే వాళ్ళు నన్ను బ్లేంచేస్తారు. దయచేసి మీరు నాకోసమైనా డిన్నర్ తీసుకోవాలి. అదిగో చూడండి శృతి ఎంతో శ్రమ తీసుకుని అన్నీ అమర్చే వెళ్ళింది" నొచ్చుకున్నట్టుగా అన్నాను.

"ఓ కే, ఓ. కే" అంటూ డైనింగ్ టేబుల్ దగ్గరకు వచ్చారు

నిమ్మకాయ చెక్క వేసిన గాజు గిన్నెలో కెటిల్‌తో వేడి నీళ్ళు తెచ్చి పోశాను

మాస్టారు చేతులు కడుక్కున్నారు.

"మీకు అభ్యతరం లేకపోతే మీరూ కూర్చోండి" అన్నారు

"ఫరవాలేదు నేను సర్వ్ చేస్తాను" అన్నాను

"సర్వ్ చేయడాని కేముంది? అన్నీ కళ్ళ ముందే వున్నాయిగా. ప్లీజ్" అన్నారు బ్రతిమలాడినట్టుగా.

మరీ బెట్టు చేయకుండా కూర్చున్నాను.

మాస్టారే నాకు సర్వ్ చేయడం ప్రారంభించారు

నా చదువు గురించి అడిగారు పరీక్ష లెలా రాశానో అడిగి కనుక్కున్నారు చిరంజీవి దంపతుల మంచితనాన్ని, అన్యోన్యతను మెచ్చుకున్నారు. అన్నీ ఎంతో సీరియస్‌గా మధ్యలో నవ్వవలసివచ్చినా .. అదీ సీరియస్‌గా.

"ఈరోజు డిషస్ కొత్త రకంగా వున్నాయి" అన్నారు చేతులు కడుక్కుంటూ.

"ఔను పల్లెటూరి వంటకాలు ప్రత్యేకంగా చేసింది శృతి" అన్నాను.

"ఔను. ఆ కమ్మదనం కనిపిస్తూనే వుంది" అన్నారు లేస్తూ.

మాస్టారేమైనా తమాషాగా మాట్లాడాలన్పించింది. ఈ నిశ్శబ్దంలో ఆయన నవ్వు అలలు అలలుగా తేలాలన్పించింది. ఈ ఏకాంతంలో ఆయన నయన మౌన భాష నా మనసు మధుర మధురంగా గ్రోలాలన్పించింది. కానీ ఇవేవీ జరుగలేదు! శృతి వాళ్ళు లేరని మాస్టారికి అంత త్వరగా తెలియనివ్వకూడదనీ అందుకు నేనూహించిన కారణం తలచుకుని సిగ్గు పడ్డాను.

డిన్నర్ తర్వాత అతి సామాన్యంగా, సీరియస్‌గా రెండు మాటలు మాట్లాడి "థేంక్స్ అమూల్యగారు. మీకు చాలా శ్రమ ఇచ్చాను. వస్తాను" అంటూ వరండా మెట్లు దిగారు. చకచకా నడిచి వెళ్ళి గేటు దగ్గర ఆగారు. వెన్నెలలో ఆయన విగ్రహం ఉన్నతంగా, హుందాగా వెండితో పోత పోసిన గ్రీకు శిల్పంలా వుంది!

"అమూల్యా" అంటూ మాస్టారు అస్పష్టంగా గొణగడం నాకు స్పష్టంగా వినిపించింది. ఆయన వెనక గేటు దాకా వెళ్ళకుండా ఆగలేక పోయాను

మాస్టారు గేటు తీసుకుని అవతలికి వెళ్ళి నిలబడ్డారు. నేను ఒక తలుపుమీద చేయి వేసి నిలబడ్డాను

వెన్నెల కిరణాలు మాస్టారి కళ్ళలో పడి నక్షత్రాలుగా ఘనీభవించాయి. రెండు చేతులూ చాచి ఆ నక్షత్రాలను స్పృశించాలని బలమైన కోరిక కలిగింది. అంతలో ఓ విచిత్రం జరిగి పోయింది!

తెర్చుకుని అవతలికి వెళ్ళిన వాకిలిమీద చేయి వేసి, నా చేయి వున్న వాకిలి దగ్గరకు ఆ వాకిలిని జరిపారు మాస్టారు. రెండు వాకిళ్ళూ ఒకచోట చేరాయి. ఆ సందర్భంగా మాస్టారి చెయ్యి నా చేతిమీద పడింది. నా చిన్ని చేతిని పైనుండి మూసి వేసింది! చలికి వణికిపోతున్న శరీరాన్ని వెచ్చని

జరిగిన కథ – 11: జెనర్ మంచి ప్రేమలేఖ అందుకున్న అమూల్య వేరేగది అద్దెకుతీసుకుని చేరుతుంది. అక్కడ శృతి పరిచయమవుతుంది. తిరిగి తన గదికి చేరిన మైనా ఒక పాపకు తల్లి అని తెలుసుకుంటుంది అమూల్య. జ్వరంతో బాధపడుతున్న మైనా కూతురు సుచరితకు జ్వరం తగ్గేవరకు అనాథ శరణాలయంలో వుండి అమూల్య సేవలు చేస్తుంది. తెలుగు లెక్చరర్ ప్రసాదరావు శృతి యింటికి డిన్నరుకు వస్తాడు.

మధ్యలో నవ్వుతుంటూ రాగరంజితమైన ఆమె ముఖం ఈనాటికీ గుర్తుంది నాకు. అయితే ఆ తర్వాత ఆ మాత్రం సాహసం కూడా చేయలేదు నేను.

"కాఫీ కప్పులా ఇస్తారా" అన్న మాటలకి తల విదిలించుకుని తలెత్తి చూసాను. ఎదురుగా నవ్వుతూ భావన. అంతదాకా నా నోటికి అనించుకుని ఉన్న కప్పులోకి చూసాను. అందులో ఒక చుక్క కూడా కాఫీ మిగల్లేదు. నా పరధ్యానానికి సిగ్గేసింది. వెంటనే నావాటర్ బాటిల్‌లోని నీళ్ళతో కప్పు కడిగి కిటికీగుండా బయటికి పారబోసి కప్పు ఆమె చేతి కిచ్చాను. అంతదాకా నన్నే చూస్తున్న భావన కప్పందుకుంటూ నా కళ్ళలోకి చూస్తూ అంది- "ఏ మాత్రం మార్పు లేదుఅంబ్సెంట్‌మైండెడ్ ప్రొఫెసర్." ఇది అప్పట్లో ఆమె నాకు పెట్టిన ముద్దు పేరు. కాస్త పరధ్యానంగా ఉన్నప్పుడల్లా నన్నలా పిలిచేది. ఒక క్షణం ఆగి ఎటో చూస్తూ "మీకు పిల్లలెంత మంది" అంది భావన. వెంటనే అన్నాను నేను, ఇద్దరు. ప్రణతి, యశస్వి. ఆడపిల్లే పెద్దది. ఉలిక్కిపడి నా వంక చూడటం ఈసారి భావన వంతయింది. అలా చూసిన ఆమె చూపులు అలాగే నిలచి పోయాయి. పది సంవత్సరాల క్రితం ఒక సంవత్సరం పాటు మా ఇద్దరి మధ్యా మానసికంగా పెన వేసుకు పోయిన అనుబంధం ఆమె కళ్ళలో చదవ గలుగుతున్నాను నేను.

అలా మేం ఒకర్నొకరు ఎంత సేపు చూసుకుంటూ ఉండి పోయామో తెలీదు. మధ్యలో ఏదో స్టేషనులో రైలాగింది. ప్లాట్‌ఫారం మీద గొడవకి నా వైపు నుంచి చూపులు మరల్చి ప్లాట్‌ఫారం వైపు చూసింది భావన. ఒక నిముషం పాటు ఆగి మళ్ళీ రైలు కదిలింది. అప్పుడు మెల్లగా అంది "నేను వైజాగ్‌లో దిగుతున్నాను" అని. నా పక్కలో బాంబు పడ్డట్టయింది. టైమ్ చూసుకున్నాను. ట్రైన్ వైజాగ్ చేరడానికి సరిగ్గా నలభై అయిదు నిముషాల టైముంది. నేను అదే ట్రైనులో ఒరిస్సా వెళ్ళాలి. ముప్పావు గంటలో భావన నన్ను వదిలి పోబోతోందా? ఈ ఆలోచన నాకు భరించలేనిదిగా ఉంది. వెంటనే ఆత్రంగా అడిగాను, "మీ వారేం చేస్తున్నారు" అని. "వైజాగ్‌లో బిజినెస్..." ముక్తసరిగా అంది భావన. ఒక క్షణం ఆగి "నేనేం చేస్తున్నానో తెలుసుకోవా?" అన్నాను. "తెలుసు" అన్న భావన మాటలకి ఆశ్చర్య పోయాను.

"ఎలా?"


"ఈ మధ్య మాగజైన్‌లో ఓ ఆర్టికల్ చదివాను. దానిలో మీ పేరు, రీడర్ ఇన్ సోషియాలజీ అని వ్రాసి ఉంది."

"అది నేనే అని ఎలా అనుకున్నావు. ఒకే పేరుతో ఎంత మందయినా ఉండొచ్చు."

"కానీ నేను ఆ ఆర్టికల్‌ని పూర్తిగా చదివాను కాబట్టి...." భావన మాటలకి నా నోట మాట రాలేదు. నేను సోషియాలజీలో ఎమ్. ఎ. చేస్తుండగా భావన

నలభీమపాకం

నలభీమపాకం



కోకో చాక్లెట్లు

కావల్సిన వస్తువులు :- 5 కప్పులు-పాలు, 1 కప్పు-మైదా, 2న్నర కప్పులు-పంచదార, 3/4 కప్పు-వెన్న, 1/2 కప్పు-కోకో పౌడరు.

తయారుచేయు విధానము :-పాలు, పంచదార రెండు కలిపి బాణలిలో పోసి స్టౌ మీద పెట్టి బాగా దగ్గిర పడేవరకు కలపాలి. అంటే ఇంచుమించు కోవా చేసినట్టుగా రావాలి. ఇది ఉడికే లోపు మైదా, కోకో పౌడరు కలిపి జల్లించుకుని వెన్నలో వేసి బాగా కలపాలి. అప్పుడు ఈ మిశ్రమాన్ని కోవాలా అయిన పాలల్లో వేసి, మళ్ళా కలుపుతూ ఉండాలి. ఈ మిశ్రమం వేసిన వెంటనే కోవా కొంచెం పలచపడుతుంది. అందుకు మళ్ళా గట్టి పడేవరకు త్రిప్పాలి. అంటే అది చేత్తో ముట్టుకుని చూస్తే చేతికి అసలు అంటకూడదు. అప్పుడు ఒక కంచం బోర్లించుకుని దానిమీద కొంచెం నెయ్యి రాసి ఈ గట్టిపడిన కోవానంతా వేసుకుని పూరీల కఱ్ఱతో వత్తితే పళ్ళెం అంతా సమానంగా వస్తుంది. అప్పుడు మనకు కావల్సిన విధంగా ముక్కలు చేసుకోవాలి. ఇవి అచ్చు బజారులో కొన్న కేడ్‌బరీస్‌లా ఉంటాయి. ఒకసారి చేసి చూడండి. కొంచెం ఓపికతో చేస్తే చాలా



బాగుంటాయి. నెల్లాళ్ళు నిలవ ఉంటాయి. కొలతలు చాలా కరక్టుగా ఉండాలి. పళ్ళెం బోర్లించి దానిపై మిశ్రమాన్ని పోయాలి.

-బి. శ్యామసుందరం

కూపన్

ఆంధ్రసచిత్రవారపత్రిక

మగవంటలు – నల"భీమపాకం" శీర్షికకి–

ఈ కూపన్ తప్పకజత చేయాలి -----

పేరు : ....

చిరునామా ....

ఫోటో వున్నదా? ....

[illegible]? ....

భావన

బి. ఎస్సీ. చదువుతూండేది. అప్పట్లో నేను వ్రాసిన వ్యాసాల్ని ఆమె ఫెయిర్ చేస్తూండేది. అప్పుడప్పుడు నా రచనా శైలిని సరదాగా వెక్కిరిస్తూండేది. నిజమే... నా రచనలు ఆమెకి చాలా సుపరిచితం.

టైమ్ చూసుకున్నాను. ఇంకా ముప్పై అయిదు నిముషాలు ఈ లోగా ఏం మాట్లాడను. ఆమెను నేనెందుకు పెళ్ళాడలేక పోయానో తెలియబరచనా? ఫైనలియర్ పరీక్షలయి ఎవరి ఊరుకి వాళ్ళు వెళ్ళిన కొంత కాలానికి ఆమె ఉనికిని తెలుసుకోవడానికి నేనెలా అవస్థలు పడి విఫల మయ్యానో వివరించనా? ఆమె నా ఉనికి గురించి తెలుసుకోవడానికి ఎందుకు ప్రయత్నించ లేదో ఎందుకు ఇంకొకర్ని పెళ్ళాడా ల్సొచ్చిందో ఆమె నుండి తెలుసుకోనా? ఆమె సంసారిక జీవితం గురించి వాకబు చెయ్యనా? నా ప్రస్తుత పరిస్థితుల్ని తెలియబరుచనా?– ఏం చెయ్యగలను ఈ అరగంటలో .. నాకేం పాలు పోవడం లేదు... ఆమె వైపు చూసాను నిశ్చలంగా నిబ్బరంగా నా వైపే చూస్తోంది నాలో భావోద్వేగం అగడం లేదు. పది సంవత్సరాలుగా గుండెల్లో దాచుకున్న బరువు ద్రవీకరిస్తోంది. నా కళ్ళలోంచి అప్రయత్నంగా ధారాపాతంగా నీళ్ళొస్తున్నాయి. ఏమిటిది, ముప్పై రెండేళ్ళ జీవితంలో ఎన్నో ఢక్కాముక్కీలు తిని నిబ్బరంగా ఎదురీది జీవితాన్ని సాధించి తెలిసిన వాళ్ళందరిలో ధీరోదాత్తుడిగా పేరు పొందిన నేనేనా ఇలా బేలలా రోదించేది. నాకే అర్థం కావడం లేదు. వర్షిస్తున్న నా కళ్ళలో భావన మసగ్గా కనబడుతోంది.

బుగ్గమీద పడ్డ చేతి స్పర్శతో ఉలిక్కి పడ్డాను. ఎదురుగా భావన. మెల్లగా నా బుగ్గల్నీ కనురెప్పల్నీ మృదువుగా తుడిచింది. అప్రయత్నంగా ఆమె చేతిని కళ్ళ కద్దుకున్నాను. ముందుకు వంగి మెల్లగా రహస్యం చెప్తున్నట్లుగా ఒకమాట అంది చూడండి, జీవితంలో ఒక విషయాన్ని సాధించడం అసంభవం అయినపుడు, దానికి బాధపడి మిగిలిన జీవితాన్ని చీకటిపాలు చేసుకోవడం కన్న సాధించలేనిదాన్ని కనీసం వచ్చే జన్మలోనయినా సాధిద్దామని ఆశ పడుట మంచిది... కదూ..." అంటూ మెల్లగా నా భుజాన్ని వాత్సల్యపూరితంగా తట్టింది. అంతే. . నా హృదయాంతరాళలో ఇంత కాలం ఏదో ఒకమూల కలుక్కుమని పొడుస్తున్న బాధకి ఉపశమనం కలిగినట్లయింది. అజ్ఞానపు చీకట్లని పారద్రోలిన జ్ఞానోదయపు వెలుగు అవతరించి నట్లయింది. మనసులోని తాత్కాలిక జనిత ఉద్వేగం ఆగిపోయింది. ఒక క్షణం సర్దుకున్నాను. జీవితంలో ఇంత విలువైన క్షణాల్ని ఇక వృథా చేయరాదు. నా మనసంతా కళ్ళు చేసుకుని భావనని చూస్తున్నాను. ఆ చూపుల్లో కామం లేదు. మలినం లేదు. ఆ అందాన్ని సొంతం చేసుకుందామనే భావమూ లేదు. కేవలం ఒక అపురూపమైన వస్తువుని, ఒక దేవతని చూస్తున్న భావనే నాలో నిండి ఉంది.

భావన నన్ను చూస్తోంది. మళ్ళీ చూసుకోగలమో లేదో అన్న ఆర్తి కూడా ఆమెలో కనిపిస్తోంది. కానీ ఆ చూపులలోనే భావన లోని గాంభీర్యం, హృదయపు లోతూ ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

రైలు వైజాగ్ ప్లాట్‌ఫారం మీదకి చేరుకుంటుండగా భావన మెల్లగా ప్రశ్నించింది. "మీ శ్రీమతి అనుకూలవతేనా?" దానికి నేను బదులిచ్చాను. "నా సాంసారిక జీవితాన్ని స్వర్గమయం చేసినంత అనుకూలవతి." ఆమె కళ్ళు సంతృప్తితో మెరిశాయి. నేనప్పుడడిగాను "నువ్వు సంతోషంగా ఉన్నావా భావనా" అని. సమాధానంగా నవ్వి ఊరుకుంది


రైలు ప్లాట్‌ఫారం మీద ఆగింది అంతదాకా ఈ లోకాన్నే పట్టించు కోకుండా కిటికీ లోంచి బయటికి చూస్తూ కేరింతలు కొడుతున్న ప్రణతి, యశస్విలు వైజాగ్ చేరుకున్నామని తెలుసుకోగానే వాళ్ళమ్మ చేయి పుచ్చుకుని నాకు గుడ్‌బై చెప్పారు. ఇంతలో ఓ వ్యక్తి కోచ్ నంబరు చూసుకుంటూ లోపలికొచ్చాడు. అతన్ని చేతికి లగేజ్ అందిస్తూ "మీ అయ్యగారు రాలేదా" అంది భావన. "లేదు మేడమ్, ఆయనకి అర్జెంట్ పనుండి కారు పంపారు"– అంటూ లగేజ్ దించి పిల్లల చేతులు పుచ్చుకుని ప్లాట్‌ఫారం మీదకి దించాడతను.

అనుకున్న ఘడియ రానే వచ్చింది. అంతవరకూ నిబ్బరంగాఉన్న భావనలో మెల్లగా కలవరం బయలు దేరింది. ఒక్క క్షణం నా కళ్ళలోకి లోతుగా చూసింది. జీవితాంతం మదిలో దాచుకునే చూపు అది. రైలు దిగి మెల్లగా నడిచి వెళ్తోంది భావన. నాలోని చైతన్యం దూరమవుతోందా అనిపిస్తోంది.

కళ్ళు మూసుకుని వెనక్కి జారిగిల పడ్డాను. ఒక క్షణం ఆగి నిటారుగా కూర్చుని ధ్యానంలోకి వెళ్ళాను. నాకు మెడిటేషన్ చేసే అలవాటు ఉండటం ఇలాంటి సందర్భాలలో ఎంతో ఆదుకుంటుంది. కొంత సేపటికి కళ్ళు తెరిచి చూసాను. మనసు నిర్మలంగా ఉంది. ప్లాట్‌ఫారం మీదున్న కొన్ని బొమ్మలు నా కళ్ళబడ్డాయి. చాలా అందంగా ఉన్నాయి. ఆ బొమ్మలమ్మే వ్యక్తిని దగ్గరకు పిలిచాను. బేరసారాలేం లేకుండా కొన్ని బొమ్మల్ని కొన్నాను. పిల్లల కోసం కాదు శ్రీమతి కోసం. ఆమెకి ఇలాంటి బొమ్మలంటే ఎంతో ఇష్టం.

అతనికి డబ్బు లిచ్చేసి బొమ్మల్ని జాగ్రత్తగా ఒక చేతి సంచీలో పెట్టు కుంటుంటే నాకో విచిత్రమైన మీమాంస మనసులోకి వచ్చింది. ఎవరు గొప్ప? భావనా? నా శ్రీమతా? వ్యక్తిత్వం విషయంలో ఎవరికి వారే సాటి. జీవితం మీద పరిపూర్ణమైన అవగాహన కలిగి నా పురోభివృద్ధికి అహర్నిశలూ కృషి చేస్తూ ఇంటిని స్వర్గసీమగా మార్చిన నా శ్రీమతి, భావనకేమాత్రం తీసిపోదు. మరి అలాంటప్పుడు ఎవరి ప్రేమ గొప్ప? భావన ప్రేమా? నా శ్రీమతి ప్రేమా?

ఆలోచించిన కొద్దీ ఒక విషయం అనిపిస్తోంది. నా శ్రీమతి ప్రేమ ఐహిక మైనది. సాంసారిక సుఖాల్ని చవి చూసిన ఆ ప్రేమలో తృప్తి ఉంది. ఆ తృప్తే ప్రేమకి పరాకాష్ఠ. అలాంటి పరాకాష్ఠ లేని భావన ప్రేమ అనంత మైనది. నిస్వార్థ మైనది. అపురూప మైనది. అజరామర మైనది. కాబట్టి భావన ప్రేమే గొప్పదేమో? నా యోచన నిజమేనన్నట్లు రైలు కూతేసింది.



రగ్గులా వుద్వేగంతో స్పందిస్తున్న నా చేతిని బలంగా, వెచ్చగా వున్న విశాలమైన మాస్టారి చెయ్యి కప్పి వేసింది!

అక్కడ ఉన్నది బాహ్యంగా నా చెయ్యే అయినా మాస్టారి గుప్పిటిలో నా గుండె వెచ్చగా ఒదిగిపోయినట్లుగా అనిపించింది. స్వాంతన పొందినట్లుగా కళ్లు మూతలు పడ్డాయి. నా గుండెను పూల సరాలతో బిగించినట్లుగా అయింది.

ఇంత తీయని బాధ వుందా మనో ప్రపంచంలో!

పూల సరాలు వదులయ్యాయి. విడిచి పెట్టాయి. గుండె స్వేచ్ఛ పొందింది గాలి పీల్చుకుంది ఊహూ! ఇది అక్కరలేని స్వేచ్ఛ! అవసరంలేని విడుదల! ఒద్దు అన్నట్లుగా తల విదిల్చాను. కళ్ళు తెరిచిన పడ్డాయి. నా చేయి గేటు రెక్క మీద అలాగే వుంది. దూరంగా వెళ్తున్న మాస్టారి తెల్లటి విగ్రహం కనిపిస్తూ వుంది!!

ఆ పూలసరాలేవో, ఆ బంధనేదో స్వేచ్ఛ ఏదో నా కర్థమైంది.

మాస్టారు నొక్కి వదిలేసిన గేటు మీది నా చేతిని అప్యాయంగా బుగ్గకు రాసుకున్నాను.

ఇక్కడ... ఇక్కడ... నా మనసనే మొక్కకు ఉదకంగా వుపయోగపడినదేదో ఇప్పుడర్థమైంది.

****

మర్నాడు టెలిగ్రాం వచ్చింది. శృతి తండ్రికి కొంచెం నెమ్మదించిందనీ, రెండ్రోజుల్లో వస్తున్నామనీ, అంత వరకూ శ్రమ అనుకోకుండా ఆగవలసిందనీ.

అన్నట్లుగానే మూడో రోజు వచ్చేశారు. వాళ్ల రెండు తాళంచెవులు అప్పగించాను.

"ప్ర[illegible]డా?" అని అడిగారు చిరంజీవిగారు.

"వచ్చారు. మీరు లేరని తెలిసి వెళ్ళిపోతానంటే బలవంతంగా ఆపవలసి వచ్చింది" అన్నాను.

"మా నాన్నగారికి సీరియస్‌గా వుందని చెప్పలేదు కదా!" అంది శృతి.

"ఊహూ"

"అదే. ఆ విషయం తెలిస్తే అసలే భోంచేసి వుండేవారు కాదు. చెప్పొద్దని నీకు చెప్పడం మరచి పోయాను" అంది శృతి.

వాళ్ళు వచ్చిన నాటి సాయంకాలమే బయలుదేరి వూరికి వచ్చేశాను.

******

నేను వచ్చేసరికి కుసుమక్క వచ్చి వుంది. వచ్చి వున్నది కుసుమక్క అని ముందుగా తెలిసింది కాబట్టి ఆమెను కుసుమక్కగా గుర్తించానుగానీ లేకపోతే చచ్చినా నమ్మి వుండేదాన్ని కాదు. అసలే సన్నగా వుండే అక్క ఎముకల పోగులా తయారయింది. బాగా చిక్కిపోవటం వల్ల చర్మం ముడతలు పడ్డట్లుగా అయి నల్లబడింది. వెంట్రుకలన్నీ వూడిపోయి జబ్బు పడి లేచిన మనిషికి మళ్ళీ జబ్బు తిరగబెట్టినట్లుగా వుంది.

"దాని జబ్బేమిటో ఎవరికీ తెలియదు. ఏ జబ్బూ లేదని డాక్టర్లు అంటున్నారు. భార్యాభర్తలు



చూద్దామా ఎంతో అన్యోన్యంగా వున్నారు అత్తపోరు, ఆడపడుచుపోరు లేదు. ఎప్పుడూ ఏదో పరధ్యానంగా వుంటుంది ఎంత బుజ్జగించి అడిగినా ఏమీ లేదంటుంది. ఏమిటో ఆ పరంధాముడికే తెలియాలి" అంటూ అమ్మ కళ్లొత్తుకుంది.

అక్క నన్ను చూసి చాలా సంతోషపడింది. "చాలా రోజులయిందే నిన్ను చూసి. నేను వచ్చినప్పుడు నీ వుండవు. నీవు వచ్చినపుడు నాకు వీలుండదు."

"బ్రతికి బాగుంటే ఎప్పుడో ఓసారి చూసుకోక పోము" అన్నాను

"ఔ నౌను" అంది.

"ఏమిటి ఔ నౌను నిన్ను చూస్తూ వుంటే మళ్లీ మనం చూసుకుంటామనే నమ్మకం బొత్తిగా కలగడం లేదు" అన్నాను.

"నీవూ అలాగే అంటున్నావా? ఇప్పుడు నాకేమయిందని? డాక్టర్లే నేనెంతో హెల్తీగా వున్నానని సర్టిఫై చేశారు" అని నవ్వి, మళ్లీ "మనిషన్న తర్వాత ఎప్పుడూ ఒకేలా వుండటం సాధ్యమా? ఆరోగ్యాలూ, అనారోగ్యాలూవుంటాయి లావు కావడం, సన్నబడటం వుంటా యి" అంది.

"నిజమే అనుకో. కానీ ఏ జబ్బూ లేదని నీవే అంటున్నావు కదా? మరి ఇంత బలహీనానికి కారణం? ఏదైనా మానసిక వ్యధా?"

"బాగుందేవ్! నాకేం తక్కువని పైగా మీ బావగారు దేవుడి లాంటివారు"

"మరి పిల్లలు పుట్టలేదనా?"

"పిల్లలా! మా పెళ్ళయి ఎన్నేళ్ళయిందని!" అంటూ నవ్వింది

ఎన్నో రకాలుగా అడిగి చూశాను. ఎన్ని విధాల తరచి అడిగినా కుసుమక్క నుండి ఒక్క ముక్క కూడా రాబట్టలేనని తెలిసిపోయింది.

ఇంట్లో పరిస్థితులు కూడా నాకు తెలిసినదానికంటే అధ్వాన్నంగా వున్నాయి. విలువైన వస్తువులు చాలా వరకు అంతర్ధించిపోయాయి. పనిమనిషి లేదు. భోజనంలోని మార్పు కూడా కొట్టవచ్చినట్లు కనిపిస్తూ వుంది. నాన్న వ్యాపారం దెబ్బతిందనీ, పరిస్థితులు బాగా లేవనీ తెలుసుగానీ కేవలం ఒక కూరతో భోజనం ముగించేంత అధ్వాన్నంగా వుందని తెలియదు!

ఊరు కాని వూర్లో నా చదువు నాన్నగారికి ఎంత భారంగా వుండిందో తల్చుకుని సిగ్గుపడి పోయాను. ఆ విషయం నాన్నగారు ఒప్పుకోలేదు.

"నీవు ఏ మంత ఖర్చులు పెట్టావని? భోజనం ఖర్చు కూడా నీవు చాలా తగ్గించి చూపావు."

"నాన్నా! అప్పులన్నీ తీరినట్లేనా?"

"అప్పు మిగల్చలేదమ్మా కానీ ఆదాయము లేకుండా పోయింది. పెద్ద పనులు చేయడానికి అశక్తంగా, చిన్న పనులు చేయడానికి నామోషీగా వుంది. పువ్వు లమ్మినచోట కట్టెలమ్మటంలోని కష్టం పువ్వు లమ్మినవాడికే తెలుస్తుంది" అని భారంగా నవ్వుతూ "కట్టె లమ్మే పని అయినా దొరకాలి కదా?" అన్నారు.

నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

నా తల నిమురుతూ "నిన్ను బాధ పెట్టినట్లున్నాను. అయినా మన మూడు ప్రాణాలకు యింత అన్నం సంపాదించలేకపోను. దిగులుపడకు అమూల్యా" అన్నారు నాన్నగారు గాద్గదిక స్వరంతో.

★ ★ ★

నేను వచ్చిన వారం రోజుల తర్వాత మోహన్ బావ వచ్చారు.

బావను చూడగానే యిదివరకటిలాగే వులికిపాటు కలిగిందిగానీ, అదివరకటంత తీవ్రతలేదు. గుండె కొట్టుకుందిగానీ పైకి వినిపించేంత కాదు. నాలోని మార్పు నాకే స్పష్టంగా కనిపిస్తోంది!

బావ నన్ను ఎంతో ఆప్యాయంగా పలుకరించారు.

"బాగున్నావా అమూల్యా?"

"ఆహాఁ! మీరు?"

"ఓహో !"

అక్కతో పాటు ముగ్గురం నవ్వేశాం.

బావకు పూర్వంలా మర్యాదలు జరపడానికి యింట్లో వసతి లేదు బావ అవన్నీ ఏమీ పట్టించుకోవటం లేదు. అలుక అసలే లేదు. ఇంటి కొడుకులా వున్నదానితో సరిపుచ్చుకుంటున్నారు. పూర్వంలాగే అమ్మను, నాన్నగారిని గౌరవిస్తున్నారు. నాకెంతో సంతోషమనిపించింది.

అమ్మ అన్నట్లు అక్క, బావ ఎంతో అన్యోన్యంగా వున్నారు. అయినా నా కనుమానమే ఏమీ లేకపోతే అక్క ఎందుకలా అయిపోతుంది? బావ అందరిముందూ నటిస్తున్నారా? వాళ్ళిద్దరూ ఏకాంతంగా వున్నప్పుడు, వాళ్ళు నన్ను గమనించకుండా వాళ్ళను నేను గమనించడం ప్రారంభించాను.

ఆశ్చర్యం!

ఎవరూ లేని ఏకాంతంలో బావ మరీ ఆప్యాయత చూయిస్తున్నారు! అక్క తల నిమురుతూ, బుగ్గలు రాస్తూ, ముంగురులు సవరిస్తూ, మెల్లగా ఏవో మాటలు చెబుతూ, నవ్విస్తూ.

అక్క బావ చెయ్యి అందుకుని బుగ్గకు రాసుకుంటుంది! గుండెలమీద వుంచుకుంటుంది! బావ కళ్ళల్లోకి చూస్తూ అలాగే వుండిపోతుంది!

చూస్తే క్షణం ఎడబాటు సహించలేని పావురాయి జంటలా అనిపిస్తుంది!

అక్క విషయం అర్థంకాని పజిల్‌లా వుంది!

★ ★ ★


బావ వచ్చిన మూడోనాటి సాయంకాలం యథాప్రకారం డాబా మీదకు వెళ్ళి సూర్యాస్తమయాన్ని చూస్తున్నాను.

ఈ ఇల్లూ, ఈ డాబా, ఇక్కడి నుంచి అద్భుతంగా కనిపించే సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలూ నా కెంతో యిష్టం. నాన్నగారెప్పుడూ 'నీకు వచ్చే భాగంలో ఈ యిల్లు తప్పకుండా వుండేలా చూస్తాను అమూల్యా' అనేవారు.

బలవంతంగా నిట్టూర్పు ఆపుకున్నాను.

డాబా మీదకు యింటి ముందున్న చిన్న పూల తోట కనిపిస్తోంది. ఇంట్లోని కష్టాలు అర్థంకాని పసిపాపల్లా పూల పాపలు అందంగా తలలూపుతూ నవ్వుతున్నాయి. మన కష్టాలు వాటి కర్థం కావేమోగానీ, వాటి అందాన్నీ, ఆనందాన్నీ చూసి మనం కొంత బాధ మరచిపోతుంటాం.

(ఇంకా వుంది)



సినిమా సినిమా

— జి.వి.జి.

విశ్వామిత్ర ఆర్ట్ క్రియేషన్స్

"హార్సిలీ హిల్స్‌లో జనవరి 26న షూటింగ్ ప్రారంభించాం. ఫిబ్రవరి 10కి టాకీ పార్ట్ ముగిసింది. ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు పాటలు, పాచ్ వర్క్ పూర్తి చేశాం. నరేష్ హెల్త్ స్టేషన్‌లో ఎస్. ఐ... మోహన్, రాజ్యలక్ష్మిలు హనీమూన్‌కు వచ్చిన జంట. వీరి మధ్యకు విచిత్రంగా వచ్చి చేరే పాత్రను రంజని చేసింది. ఛం ఫొటోగ్రాఫర్. మల్లికార్జునరావు ప్రైవేట్ డిటెక్టివ్. కోట శ్రీనివాసరావు హెల్త్ స్టేషన్ క్లర్క్. పొట్టి ప్రసాద్ సహృదయ డాక్టరు. సినిమా సంపర్క్ వర్క్ షాపర్. గిరిజన యువతి స్మిత. కామెడీ ట్రీట్‌మెంట్‌తో సాగే సస్పెన్స్ చిత్రం." అన్నారు వారి అనుభవాలు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, ఛాయ, దర్శకత్వంలో శంకర మధుమురళి నిర్మించిన విశ్వామిత్ర ఆర్ట్ క్రియేషన్స్ చిత్రానికి మల్లాది వెంకటకృష్ణమూర్తి, సీతారామ శాస్త్రి, అమర్, కె. ఎల్. ధర్, జాదో దత్తం, వాసపల్లి బ్రహ్మాజీ, సుధీర్, వల్లూరిపల్లి రమేష్, ఉప్పలపాటి నారాయణరావు, ఎం. నరసింహారావు, ఎ. సోమసుందర్, శివన్, తమ్ముడు సత్యం తెరవెనుక కృషి చేశారు. మండవ గోపాలకృష్ణ సమర్పణ.

"గాంధీవారి 117" లో భానుప్రియ, మహేష్.




సినిమా

కమలహాసన్ “విచిత్ర సోదరులు”

"కమల్ మూడు విభిన్నమైన పాత్రలను అసమాన చాతుర్యంతో పోషించారు. అందులో ఒకటి సర్కస్ బఫూన్‌గా మరుగుజ్జు పాత్ర. సర్కస్ మేనేజరుగా ప్రముఖ దర్శకుడు, రచయిత, నటుడు మౌళి నిర్వహించారు" అన్నారు లక్ష్మీదేవి కంబైన్స్ "విచిత్ర సోదరులు" ప్రతిష్ఠాత్మక చిత్రానికి ప్రతిభావంతంగా దర్శకత్వం నెఱపిన సంగీతం శ్రీనివాసరావు, గౌతమి, రూపిణి, శ్రీవిద్య నాయికలు. నాగేష్, జనకరాజ్, నాజర్‌లాంటి ఆరితేరిన నటులు కూడా ఉన్నారు. రాజశ్రీ మాటలు, పాటలు రాశారు. ఇళయరాజా సంగీతం, శ్రీరాం ఛాయ, లెనిన్ కూర్పుతో టి. సీతా రామయ్య సమర్పించే ఈ చిత్రానికి ఎం. పురుషోత్తం నిర్మాత.

నాగార్జున, మణిరత్నంల “గీతాంజలి”

"వినూత్న, విభిన్న ప్రణయ గాథ" అన్నారు మణిరత్నం. "మౌనరాగం. నాయకుడు, ఘర్షణ" చిత్రాల దర్శకుడుగా ఈయన తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడే. ఈయన కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో భాగ్యలక్ష్మి ఎంటర్ ప్రైసెస్ అధినేతలు పి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పి. ఆర్. ప్రసాద్‌లు నిర్మించిన "గీతాంజలి" చిత్రంలో నాగార్జున, గిరిజ, విజయచందర్, వేలు, పి. ఎల్. నారాయణ, ప్రదీప్‌శక్తి, విజయకుమార్, షావుకారు జానకి, సుమిత్ర, డబ్బింగ్ జానకి నటించారు. రాజశ్రీ మాటలు, వేటూరి పాటలు, ఇళయరాజా సంగీతం, పి. సి. శ్రీరాం ఛాయ, తోట తరణి శిల్పం, సుందరం నృత్యాలు, సూపర్ సుబ్బరాయన్ సాహసాలు. లెనిన్ కూర్పుతో పి. ఎల్. నరసారెడ్డి సమర్పణ.



దాసరి, సుమన్, రమేష్‌బాబులతో శ్రీనివాసా ప్రొడక్షన్స్ చిత్రం

"ఇది మా 5వ చిత్రం. ఆగస్ట్ నుంచి అక్టోబర్ వరకు షూటింగ్. కొంత భాగం విదేశాలలో షూట్ చేయబడుతుంది" అన్నారు అట్లూరి రాధాకృష్ణ మూర్తి. ఈయనా, కొమ్మన నారాయణరావు నిర్మించే శ్రీనివాసా ప్రొడక్షన్స్ చిత్రంలో రమేష్‌బాబు, సుమన్‌లు హీరోలు. పరుచూరి సోదరులు కథకులు. స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వం : దాసరి నారాయణరావు.

"లైలా" లో దౌష్ట్యం

రేవు ప్రశాంతంగా ఉంది.... సదా నవ్వుతూ, నవ్విస్తూ ఏరుదాటించె పడవ తాత (రాజా) ఎందుకో ఖిన్నవదనంతో పడవలో కూర్చొని ఉన్నాడు. హఠాత్తుగా అలజడికి నిర్మలమైన నీరు అలలతో అల్లకల్లోలమై పోయింది. ఒక్క గెంతున వచ్చిన ఛైయిర్మన్ (కోట శ్రీనివాసరావు). తాత నడుంపై బలంగా తన్నాడు. తాత కళ్ళు బైర్లు కమ్మాయి. ఎవరు తన్నారో. ఎందుకు తన్నారో పాలుపోలేదు కొన్ని క్షణాలవరకు.

ఛైయిర్మన్ వికటాట్టహాసంతో "రేయ్! యీడికి – ఆ కిట్టిగాడికి ఆదరువు ఆ పొక్క పడవే. ఈ బక్కనా కొడుకుల పొగరు అణచాలంటే, యీ పడవ తగలెట్టాల. రేయ్! అలా సిన్మా సూసినట్టు సూత్తారేర్రా? కానీండి. సలిమంట యేసేయండి– ముసిలోడు సలితో వొణుకుతున్నాడు పాపం!" అనిగూండాలకు హుకుం జారీ చేసి వెళ్ళిపోయాడు.


పడవతాత గజగజ వణికి పోసాగాడు – "పేదల గతి ఇంతేలే" అన్నట్టు చూస్తూ,

సురేష్, రాశీసింగ్ నాయకా నాయికలుగా ఐమంది రామారావు దర్శకత్వంలో చదలవాడ శ్రీనివాసరావు నిర్మించిన ప్రణయకావ్యం "లైలా" చదలవాడ తిరుపతిరావు సమర్పణ.



"చైత్ర రాణి"లో భానుప్రియ

SARASWATA NIKETANAM VETAPALEM



బాపోయ్ నేనే హత్య చెయ్యలేదు

రాదార్గై రచన- ఇది కిందటి గురువారం ప్రారంభ మయింది.

ఈ వారం ఆనందరావు మాట్లాడిన ప్రతి మాటా డిటెక్టివ్ నవలా రచయిత రజనీకాంత్ వ్రాశాడట. ఇందులో ఈ వారం ఒక డాక్టరూ అతని భార్యా ప్రవేశ పెట్టబడ్డారు. రమణమూర్తి గారి నటన బాగుంది. ఫరవాలేని నాటిక. ఇంతవరకూ బాగుంది. సింగపూర్ ఫ్రెండ్ సస్పెన్సులో నే ఉన్నాడు. సోషల్ నాటికల్లో బాగుంది.

శుక్రవారంనాడు పాల్కురికి సోమనాథుని కవితా వైభవం- సాహిత్య కార్యక్రమం- ఇందులో పాల్గొన్న వారు శ్రీ ముదిగొండ శివప్రసాద్- ఓలేటి పార్వతీశం- నీళ్ళకు కాళ్ళు నిప్పుకు నోళ్ళు; గాళ్ళకు తలలు బసవయ్యకు భక్తి ఒళ్ళు లాటివి అసంఖ్యాకంగా ఉన్నాయి. ముఖ్యంగా ఎనిమిది భాషల కవితా శేఖరుడు సోమనాథుడు- ఆయన బసవ పురాణం చదవని వాళ్ళు శివభక్తులు కారేమో అనిపిస్తుంది. శివప్రసాద్ చాలా చక్కగా చెప్పాడు. బాగుంది.

రామాయణ్

వాల్మీకి ఆశ్రమంలో ఖజానా చాకుల్లాటి ఆడపిల్లలు ఒక ఇరవై మంది ఉన్నారు. సీతకి వావాగ్రటా ఏర్పాటు చేశారు. ఇక్కడ రాజభవనంలో రాముడు లక్ష్మణుడికి చెప్పి చాప వేయించు కుంటాడు. భార్య చాపమీద పడుకున్నందుకు. భార్యని... భార్య ఆజ్ఞ ప్రకారం దూరం చేసు కున్నందుకూ- చాపమీద పడుకున్నందుకూ దేవతలు పుష్ప వర్షం కురిపిస్తారు. సీత నిండు గర్భవతిగా లేదు. నెల తప్పినట్లుగా ఉంది. రామా నందసాగర్ చాలా అశ్రద్ధగా తీస్తున్నాడు. ఆశ్రమంలో ఎవరూ ఆమె మూట అందుకోరు. అది మోస్తూ నిలబడింది.

భారత్ ఏక్ ఖోజ్

ఈ వారం కాళిదాసు ఋతుసంహారం చూశాం. శూద్రక మహాకవి వ్రాసిన మృచ్ఛ కటిక నాటిక చూశాం. శకారుడిని గురించి చదువు కోవటమే గాని చూసే భాగ్యం నేడు శ్యాంబెనెగల్ ద్వారా దొరికింది. ఆ రోజుల నించీ ఈ నాటి దాకా రాజ శ్యాలకులూ జామాతలూ ప్రజల్ని పీడిస్తున్నారన్న మాట. ఇందులో జూదం ఆడిన చారుదత్తుడి సేవకుడి పాత్ర బాగుంది. వసంతసేన ఫరవాలేదు. అదృష్టం. ఆంధ్రులని మర్చిపోయినా మంచి నాటకాలు జరిగినయి. అయినా శాలివాహనుడి కాలంలో జరిగిందిట ఈ కథ. ఆయన ఆంధ్రుడే సార్.

కెనెడీ

అతని కాలంలో కూడా నీగ్రోలని నమ్మలేదు. వాళ్ళని సి. ఐ. ఎ. హింసించింది. కాని కెనెడీ పాత్ర- జాక్విలిన్ పాత్ర బాగుంది- తల్లీ తండ్రీ బాబీ కెనెడీ స్విమ్మింగ్‌పూల్‌లో అన్నదమ్ములు ఈదటం. అమెరికాలో సమిష్టి కుటుంబం బాగుంది. జాక్విలిన్ కెనెడీ భర్తకి సేవ చేసేది... కాని అతని అనంతరం ఒనాసిస్‌ని ఎలా చేసుకుంది? బహుశా భారతదేశం కాదు గనుక కాబోలు పెళ్ళిళ్ళూ ప్రేమలూ విడిపోవటాలూ. ప్రెసిడెంట్ భార్యకైనా తప్పవు. ఏదైనా ఈ సీరియల్ బాగుంది.

మహా సంకల్పం:

ఆత్మ కళ్యాణంతో లోక కళ్యాణాన్ని సాధించే మహా సంకల్పంతో దాతల సంపూర్ణ సహకారంతో రాజమండ్రి- జ్ఞాన మహాయజ్ఞ కేంద్రం వారు శ్రీ లలితా స్తోత్ర మంజరి శ్రీరామ రక్షా స్తోత్ర ప్రతులు 1989 దుర్గాష్టమి లోగా లక్ష ప్రతుల వంతున ఓ రూపాయి పోస్ట్ బిళ్ళ పంపు వారికి తిరుగు టపాలో 2 ప్రతుల వంతున అందజేయగలమని కేంద్ర సంచాలకులు తెలియ జేస్తున్నారు. 100 ప్రతులకు

అహో ఓహో అహా

మించి పంచి పెట్టుకొన దలచిన వారు ఏ. రాధాకృష్ణమూర్తి, జ్ఞాన మహాయజ్ఞ కేంద్రం, రాజమండ్రి- 4 అనే చిరునామాకు రాయవచ్చు.

ఇటీవల నెల్లూరు జిల్లాపరిషత్ భవనములో జరిగిన వికలాంగుల సదస్సులో తాంత్రిక చక్రవర్తి లయన్ కె. కృష్ణమూర్తి ఇంద్రజాల ప్రదర్శన చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని అధ్యక్షులు ఆచార్య పి. సి. రెడ్డి ఘనంగా సన్మానిస్తున్న దృశ్యం.





ఇటీవల భీమవరంలోని కస్తూరిబా జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో తాళ్ళపాక చిన్నన్న సాహిత్య సమీక్షపై పరిశోధనలు చేసి ఆంధ్ర యూనివర్సిటీ డాక్టరేటు (పి. హెచ్. డి.) అవార్డు నందుకున్న శ్రీ ఎస్. టి. వి. రాజగోపాలాచార్యులను భీమవరం పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ బొమ్మిడి నారాయణరావు సన్మానిస్తున్న దృశ్యం. శ్రీ సాగి వాసుదేవరాజు (సభాధ్యక్షులు) ను కూడ ఈ చిత్రంలో చూడవచ్చు.

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ళ నుడి కట్టు - 6

ఆధారాలు

నిలువు

1. కిరీటం గల వాడు ఒకప్పుడు నపుం-సకుడు.
2. విరవములో చప్పుడు.
3. ప్రేమికులకిదే స్వర్గం.
4. దివసములో స్వర్గం వుంది.
5. స్త్రీల అధరాల్ని దీనితో పోలుస్తారు కవులు.
7. పదిమంది పన్నాదయులు ఒకచోట చేరితే ఇలా అంటారు.
9. రాముని వంశము.
12. గదరా సుమతి!లో ఆయుధం.
14. కనకం ఇలా మ్రోగదు.
15. చివరి పురుషార్థం.
16. క్రింద నుండైనా పై నుండైనా ఒకటే అటవస్తువు
17. పుడక వేస్తే దీంట్లో మంచి సామె-త.

అడ్డం

1. విశ్వనాథవారి సాని పద్దు తిండి మిగిలింది.
3. ఇంగ్లీషు అవుకు ముసలితనం తోడ-యితే వెన్నెల.
5. కిటికీలో సంది వుంది.
6. చివరి దశ.
8. కృష్ణుని శత్రువు చంద్రగుప్తుని తల్లి.
10. వకుముకిలాంటి పక్షి.
11. ఆత్మాభిమానం కల వారికిది దుర్భ-రం.
13. అద్దంలో చూసుకుంటాం.
15. సంస్కృతం అద్దా.
17. ఇది వగపడితే ఇంతే సంగతులు.
18. నరులు, ఇవి స్థాన భ్రంశం పొందితే రాణించరు.
19. 16 నిలువుకి మధ్యలో కొమ్ము కొయ్యండి గుంటవుతుంది.

ఆధారాలున్నాయి. నుడి కట్టు గళ్ళు నింపండి! కూపన్ కత్తిరించిమీ చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్టు సొల్యూషన్ పంపిన వారికి రు.200/-లు బహుమతి లభిస్తుంది- ఒకరి కన్నాఎక్కువమంది కరెక్టు ఆన్సర్లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే ! -సం

గడువు : 22-3-1989

■	1		2	■	3		4	■
■		■		■		■		■
5		■	6	7		■	8	9
	■	■	■		■	■	■	
10				■	11			
	■	■	■	12	■	■	■	
13	14	■	15		16	■	17	
■		■		■		■		■
■	18			■	19			■

ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన వారిపేరు : ....

పూర్తి చిరునామా : ....

....

.... పిన్‌కోడ్ ....

సాహితీ పజిల్

గళ్ళ నుడి కట్టు - 4

బహుమతులు

1 సు	గ్రీ	వు	2 డు	■	3 వి	కా	స	4 ము
త్రా	■	■	భు	■	ర	■	■	ద్దు
ము	■	■	5 లో	6 కో	క్తి	■	■	గు
7 డు	ఋ	8 పా	■	తి	■	9 పూ	రె	మ్మ
■	■	10 ర	ము	■	11 తా	ర	■	■
12 సిం	హ	ము	■	13 రా	■	14 ము	శ	15 కు
ధు	■	■	16 అ	జు	17 డు	■	■	చే
ర	■	■	ఘ	■	ను	■	■	లు
18 ము	ర	కు	ము	■	19 భా	ర్గ	వు	డు

వందలాది పాఠకులు అమితోత్సాహంతో పాల్గొన్నారు అందరికీ అభివందనాలు! సరియైన జవాబులు ఎనిమిది మంది మాత్రం పంపగలిగారు బహుమతి మొత్తం రు 200/- లను ఈ ఎనిమిది మందికి సమానంగా పంచగా ఒక్కొక్కరికి రు 25/-లు వచ్చాయి త్వరలో ఈ బహుమతులు నగదు రూపంలో పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి ఒకరు ఎన్ని కూపన్లైనా పంపవచ్చును-తెల్ల కాగితం మీద రాయకూడదు

సరియైన జవాబులుపంపిన వారి పేర్లు

కె. లక్ష్మీనారాయణ (భీమవరం), ఆర్. రమేష్‌బాబు (వట్లి చెరుకూరు), వి వి. పార్వతీశం (వరంగల్), వి. కృష్ణమూర్తి (హైదరాబాద్), శ్రీమతి వి. సూర్యకుమారి (వరంగల్), ఎస్. వి. జె. మోహన్‌రావు (తామరకొల్లు), వి జగదీష్ (వరంగల్), వి కె. విశ్వనాథ్ (వరంగల్).

సరియైన జవాబులు

నిలువు

1. సుత్రాముడు
2. డుభులో
3. విరక్తి
4. ముద్దుగుమ్మ
6. కోతి
8. పారము
9. పూరము
12. సింధురము
13. రాజు
15. కుచేలుడు
16. అఘము
17. డునుభా

అడ్డం

1. సుగ్రీవుడు
3. వికాసము
5. లోకోక్తి
7. డుఋపా
9. పూరెమ్మ
10. రము
11. తార
12. సింహము
14. ముశకు
16. అజుడు
18. మురకుము
19. భార్గవుడు

బొమ్మల కొలువు

'తాజా కాలమ్'లో వీరాజీగారు 'ధీమారావు'గారి గురించి కడు ధీమాగా పలికిన పలుకులు పసందుగా వున్నాయి. ధీమారావుగారిని విశ్వామిత్రునితో పోల్చటం, 'తెలంగాణా నాది .' వంటి వారి పాత సినిమా పాటలను ఉటంకించటం, కొత్త మంత్రి-వర్గాన్ని బొమ్మల కొలువనటం కమ్మగా అనిపించింది. ధీమారావుగారికి వీరాజీ చప్పట్లు కొట్టి జేజేలు చెప్పేస్తున్న తరుణంలోనే, చాలాచోట్ల అప్పుడే కొత్త మంత్రులను పల్లకీలు ఎక్కించే, చప్పట్లు కొట్టేసి, కాకాలు పట్టేసి, జేజేలు చెప్పేస్తున్నారు జనం! ఆం స వార పత్రికలో వారం వారం తాజా-కాలమ్ మజా మజాగా వుంటోందనటంలో ఆవగింజంత అసత్యం లేదు.

-వక్కలంక రామారావు, అనపర్తి

కథలు

ముఖ్యంగా మూర్తి గారి కథ 'అంతరాలు' నిజంగా ఓ ఆణిముత్యం పంతులు పాత్ర యొక్క చిత్రీకరణ కథకి జీవంపోసింది పంతులుచేత అంటరాని వాడుగా అసహ్యించుకోబడి, ఆ తర్వాత కష్ట కాలంలో పంతుల్ని అదే అంటరానివాడు (నీచ కులంవాడు) ఆదుకున్నట్టు కథని ముగించడం ఎంతో బావుంది. కథనంలో కూడా చక్కటి శైలి అగుపించింది. ఇంతమంచి కథ ఏ కొందరికైనా మార్పుగలిగితే అంటే కొంతమందైనా ఈ కుల, మత, జాతి మొదలైన అంతరాలను విస్మరించి కథలో పంతులు అన్నట్టుగా మనుషులు రెండే రెండు రకాలు ఉన్నవాళ్ళు, లేనివాళ్ళు అని తెలుసుకొని మనిషి ఏ కులానికి చెందిన వా డన్నదికాదు; ఎంత మంచివా డన్నది ముఖ్యం అన్న విషయం గ్రహిస్తే రచయిత ధ్యేయం కొంతైనా నెరవేరుతుందేమో!

– ఎస్. వి. మహేష్‌బాబు (ప్రొద్దుటూరు).

జోకులు

ఆంధ్రపత్రికలో ఈ వారం నుండి జోకులను ప్రచురించి నా లాంటి జోకుల రచయిత లందరికీ కలానికి పని కల్పించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు.

– పోలాని రమేష్‌బాబు, హైదరాబాద్.

మార్పులు

కాలానుగుణంగా ఎంతో ఆకర్షణీయంగా వెలువడుతున్న "ఆంధ్రపత్రిక"ను చూశాను. ఎన్నో క్రొంగొత్త శీర్షికలు, ముఖ్యంగా యువతను ఆకర్షించే విధంగా వున్నాయి. అయితే సాహితీ వ్యాసాలకు, చర్చలకు పెట్టింది పేరు అయిన మీ

వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

(మా) పత్రికలో నేడు మచ్చుకైనా అవి కానరావటం లేదు. కాబట్టి చక్కని సాహిత్య శీర్షికలు ప్రవేశ పెట్టండి. "గత మెంతో మేలు" అని పాఠకులు అనుకోకుండా చేసే బాధ్యత మీ భుజస్కంధాలపై వుంది.

– కె. ప్రభాకరరావు (భద్రాచలం)

ఆలస్యం

ఇతర ప్రముఖ వార పత్రికలతో పోలిస్తే మన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఒక్కవారం వెనకబడు తోంది. 17–23 ఫిబ్రవరి 89 సంచిక ఇవాళ అందుకున్నాం. ఈ లోటు మినహా, పత్రిక 'గెటప్', సరికొత్త ఫీచర్లు అలరిస్తున్నాయి.

– కె. సుబ్రహ్మణ్యం, (బెంగుళూరు)

– ఇకమీదట ఆ ఆలస్యం కూడా వుండదు – సం.

ఎక్సలెంట్

అభినేత్రి రాధ, వెంగీల ముఖపత్రం ఎక్సలెంట్‌గా వుంది. అయితే సంచిక మొత్తమూ 'అబ్జర్వ్' చేస్తే చప్పగా వుంది. కార్టూన్లు లేకపోవడం పెద్ద లోటు.

అమ్మా! నేను కూడా సిన్మాల్లో "క్యాబ్రే" చేస్తా నే!



పాఠకుల్ని 'కొన్ని' శీర్షికల ద్వారా చైతన్యవంతుల్ని చేయడం అభినందనీయం. వీరాజీగారి "తాజా కాలమ్" ఉపయుక్తంగా వుంది. 'ఉత్తరం' కథ జోవియల్‌గా వుండి అలరించింది

– శ్రీహిత (నేలకొండపల్లి)

పొగడ్తలు

వారెవ్వా! మారిన ఆంధ్రపత్రికని చూసి ముచ్చటేసి ఈ మాట అనలేకపోతున్నాను. సర్వాంగసుందరంగా ముస్తాబయి 80వ ఏట కొత్త సింగారాలు సింగారించుకొని మా హస్తాల్లో అలంకారమయిన పత్రికని చూస్తుంటే వెన్నెల్లో మల్లెపూల వర్షంలో మంచుముక్కల స్పర్శలో సుందరలోకాలు దర్శిస్తున్నట్టుగా వుంది. నాకు తెల్సు పొగడ్తలకు 'ఆంధ్రపత్రిక స్థానం కల్పించడంలేదని. కాని వున్న మాటను నిర్మొహమాటంగా చెప్తున్నాను.

ఆంధ్రపత్రికలో సీరియల్స్‌కు, కథలకు వేస్తున్న చిత్రాలు పేలవంగా వుంటున్నాయి సమర్థవంత మయిన రచనలకు ధీటుగా బొమ్మలను కూడ వేయండి

– బాణాల రమేష్‌బాబు (ఖమ్మం).

లిపి?

ఆంధ్ర సచిత్రవారపత్రిక సంపాదక! నమోవాక్కములు మారుతున్న కాలాని గుణంగా పత్రికను మార్చి తీర్చి దిద్దుతున్నందుకు ధన్యవాదాలు. ఇంకా మే మాశించిన మార్పు రాలేదు ముఖ్యంగా మీరు వాడే లిపి బాగుండటంలేదు. కథలు, శీర్షికలు బాగుంటున్నాయి. సిన్మాలకు ప్రత్యేక పత్రికలున్నాయి కనుక సిన్మా శీర్షికను తగ్గించి మరేదైనా ఉపయోగపడే శీర్షిక వేయాలి. కార్టూ న్లేమాత్రం బాగోట్లేదు. సీరియల్స్ బాగా వుంటున్నాయి. నేను రు. 0–4–0 (నాల్గణాల వెలగల) సంచిక నుండి పత్రిక చదువుతున్నాను.

– తురగా సీతారామయ్య (దానవాయిపేట)

ఉత్సాహభరితం

ప్రస్తుత పత్రికారంగ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మా పత్రికలో చేసిన మార్పులు స్వాగతయోగ్యమైనవి. పోటీ ప్రపంచంలో పత్రిక బ్రతకాలి – అంటే 'మాస్' పంథాలో నడవడం తప్పనిసరి. అయితే ఆంధ్రసచిత్ర వారపత్రిక ప్రవేశపెట్టిన శీర్షికలు ముఖ్యంగా మా లాం యువకులను ఎంతో ఆక ట్టుకుంటాయి. ప్రస్తు పత్రిక పాఠకుల పత్రిక. పాఠకుల అభిరు కనుగుణంగా సాహితీవిలువల నేపథ్యంలో సంచిక మనోరంజకంగా వుంటోంది.

– జో గారావ్ (ఖరగ్‌పూర్)

Printed and Published for Nageswararao Estates Ltd; by S. Nageswararao at the Andhra Patrika Press, Gandhinagar, vijayawada-3, Chief Editor : S. Radhakrishna, Advisory Editor : Veeraji, Editor : M. Madhavarao, Phones: Bussiness: 61247, 61248, 75569 and Editorial : 75667.

Ugadi –
the time for
celebration with
KSIC
Mysore Silk

A range of
pure Jari crepe sarees.
Jari printed sarees.
New designs in
printed silk sarees.
Kurta-pyjama sets.
Salwar-kameez sets.

And all these with our
regular traditional range.

KSIC Silk
for
special occasions.



KSIC

KARNATAKA SILK INDUSTRIES CORPORATION LTD.
(A Government of Karnataka Undertaking)
3rd & 4th Floors, Public Utility Building,
M.G. Road, Bangalore-560 001. Phone: 566053

AUTHORISED DEALERS :

బహుమతి పొందిన లేఖ

శీర్షికలు

సృజనాత్మకమైన సాహిత్యం. మారుతున్న కాలానుగుణంగా పాఠకుల అభిరుచి మేరకు రూపు దిద్దుకుంటున్న దృష్ట్యా పత్రికా రంగంలో వస్తున్న మార్పులు గర్వించదగ్గవి. అయితే అసంఖ్యాకమైన పాఠకుల మదిలో తనకంటు ఓ ప్రత్యేకమైన స్థానాన్ని అలవర్చుకున్న మీ (మా) ఆంధ్ర సచిత్ర వారపత్రికలో శృతిమించుతున్న శృంగార సాహిత్యం చోటు చేసుకోనందుకు ఆనందంగా ఉంది. 'సెక్స్' అనేది బహుశ జీవితంలో ఓ భాగమైనా నేడాపదానికి అర్థం లేకుండా పోయిందంటే అతిశయోక్తి కాదు. మాతృత్వపు మధురిమలో మైమరిపించే మాతృమూర్తి సాన్నిధ్యంలో 'సెక్స్' అనురాగంతో అన్నయ్య చేతికి రాఖీకట్టే చెల్లాయిలో 'సెక్స్'... అలా వివిధ కోణాల్లో చిత్రీకరిస్తున్నారు. నేటి రాకెట్ యుగంలో పాఠకులకు స్ఫూర్తినిచ్చే వినూత్నమైన 'ఫొటో వ్యాఖ్య పోటీ, కిరీ(?) సాహసం, నవ్వు నాలుగు విధాల ఆరోగ్యం, కవిత– యువత, టిట్‌ఫర్ టాట్ 'రిపోర్టు' ఇత్యాది శీర్షికలు ప్రవేశ పెట్టినందులకు సర్వదా కృతజ్ఞులం. పత్రికా యాజమాన్యానికి మా అభివందనం. అన్ని వయస్సులవార్ని అలరించే రీతిలో మరిన్ని శీర్షికలు ప్రవేశపెట్టగలరని ఆశిస్తూ–

—ఎం. త్రివేణి, బి. ఏ. ఇ. (హైదరాబాద్)

వీక్లీ పోస్ట్

మోహిని

ఈ వారం రజని ముఖచిత్రంతో మా చేతుల్లో వాలిన పత్రికలో – కథల్లో ఆణిముత్యంలాంటి కథ– మోహిని. ఈ నాటి యువతరం సొంబాబు పాత్రద్వారా తెలుసుకోవలసిన సందేశాలు మూడు. డబ్బుకమ్ముడు పోయేతత్వం వున్నవాళ్ళు పశువులకీ తమకీ తేడా తెలుసుకోవాలి. ఇతరుల డబ్బుతో బాగుపడాలనుకునే వాళ్ళు – వ్యక్తిత్వం లేనివాళ్ళు. వాళ్ళెప్పటికీ బాగుపడరు కాబోయే భార్య కేరెక్టర్ గురించి నమ్మకం లేక ఎంక్వయిరీ చేసేవాళ్ళు ముందు తమకసలు కారెక్టర్ వుందా? అని ఆత్మ విమర్శ చేసుకోవాలి. తన భార్య పవిత్రంగా వుండాలని పురుషుడు కోరుకున్నట్టే తన (కాబోయే) భర్త కూడా పవిత్రంగా వుండాలని ప్రతిస్త్రీ కోరుకుంటుందనే విషయం నేటి యువకులు విస్మరించరాదు. దశరధరామయ్య ప్రతి మాటా సొంబాబు లాంటి వాళ్ళ గుండెల్లో ఈటిల్లా దిగుతాయనడంలో అతిశయోక్తి లేదు.

—ఎమ్. వి. కళ్యాణి, (బెండమూర్లంక)

మాండలీకాలు

రచయిత డాక్టరు కేతుబుచ్చిరెడ్డిగారు అనంతపురం మాండలికంలోని వ్యవహార పదాలు "రాయదుర్గం షంకాయలాగ" "ఎండి చిలిన అనంతపురం చెఱువు లాగా" మొదలైనవి అక్కడక్కడ గుప్పించడంవల్ల కథ నిండుదనాన్ని సంతరించుకుంది. అంతే కాకుండా రచయిత తాను అనంతపురం నివాసి అని కూడా తెలిపినట్టయినది.

యస్వీ గోవిందరాజులు (ధర్మవరం)

వినిపించని కేక

17–2–89 సంచిక ఆంధ్రపత్రికలో 'వినిపించని కేక' డాక్టర్ కేతురెడ్డి బుచ్చిరెడ్డిగారి కథానిక చదివాను. ఒకే కథలో కాలనీలో వివిధ మనస్తత్వాలు గల వ్యక్తులు, వారి అభిరుచులు, పాపారావు– పరిమితం లేని కుటుంబం, పుత్రుడు పున్నామనరకం నుండి కాపాడ్తాడు అనే భావంతో మగబిడ్డ కోసం ఎదురు చూస్తూ అందర్నీ ఆడ పిల్లల్ని కని, చివరిగా అభివృద్ధి పొందిన శాస్త్ర విజ్ఞానం ద్వారా 'పుట్టబోయే బిడ్డ ఆడమగా అంటూ తెలుసుకొని ఆడబిడ్డయితే అబార్షన్ చేయించుకోవడం, ఒక వేళ ఆడబిడ్డ పుట్టినా రెండో కంటికి తెలీకుండా పాపారావు లాంటి వాళ్ళెందరు చెత్తకుండీల పాలు చేస్తున్నారో ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ప్రతీ విషయాన్నికళ్ళముందు ప్రత్యక్షంగా కనిపించేటట్టు వాస్తవంగా రచయిత రచించారు కథానిక.

శ్రీమతి వారణాశి జానకీదేవి (అమలాపురం)

గమనిక

3/10 మార్చి 89 సంచికలో ప్రచురించి "మోహిని" కథా రచయిత పేరు భమిడి వేంకటేశ్వర్లుగా గమనించవలసింది.

-సం

పదండి తోపలికి!

విడి ప్రతి వెలరు. 3.50

ఈవారం ప్రత్యేకం:–

కథలు :–

సీరియల్ నవలలు:–

వ్యాసాలు, శీర్షికలు :



(కాజాన్) ముఖచిత్రం :

"గోరింటాకు పెట్టుకుని తలంటుకున్నా?" శ్రీ దుర్గ